ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
19-3-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 46 పేజీలు: 16 వెల: 6.50

ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు
నేడు బిల్‌గేట్స్‌తో భేటీ

లండన్‌లో చిరంజీవి
నేడు బ్రిటిష్ పార్లమెంటు పురస్కారం
2లో

## ఆధార్ + ఓటర్ కార్డు అనుసంధానం
### కేంద్రం గ్రీన్ సిగ్నల్




**న్యూఢిల్లీ, మార్చి 18:** ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసేందుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనితో ఆధార్‌కార్డుతో ఓటర్ ఐడి అనుసంధాన ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రారంభించింది. దీనికోసం మంగళవారం సిఇసి జ్ఞానేశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఓటరు గుర్తింపుకార్డుల్లో అవకతవకలు జరుగుతున్నాయని అనేక విమర్శలు వెల్లువత్తాయి. ఈక్రమంలోనే ఓటరుకార్డును, ఆధార్ కార్డుతో అనుసంధానంచేసే అంశంపై మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం అత్యున్నతస్థాయి సమావేశం నిర్వహించింది. నిర్వాచన్‌సదన్‌లో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్, ఇసిలు డాక్టర్ సుఖ్‌బీర్‌సింగ్ సంధు, డాక్టర్ వివేక్‌జోషి, కేంద్ర హోంశాఖ కార్యదర్శి లెజిస్లేటివ్ డిపార్టుమెంట్ కార్యదర్శి యుఐడిఎఐ, ఇసిఐ సాంకేతికనిపుణులు భేటీ అయ్యారు. ఈభేటీ ప్రధాన ఉద్దేశ్యం అర్హులైన అందరికీ ఓటర్లుగా నమోదుచేసుకునే అవకాశం కల్పించడంతో పాటు నకిలీ ఐడికార్డులను తొలగించడం వంటి అంశాలపై చర్చజరిగింది.

ఈ చర్చలో ఓటర్ కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఎపిక్‌కార్డు ఆధార్‌తో లింక్‌చేయడంకోసం 326 అధికరణం ప్రజాప్రాతినిధ్య చట్టం 1950, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం ఆధార్‌కార్డు ఓటరు కార్డు అనుసంధానికి ఎన్నికల సంగం నిర్ణయించింది. ఇసి నిర్ణయంతో త్వరలో యుఐడిఎఐ, ఇసిఐ నిపుణులమధ్య సాంకేతికప్రక్రియ ప్రారంభం కానుంది. రాజ్యాంగంలోని 326 అధికరణం ప్రకారం భారత పౌరుడికి మాత్రమే ఓటుహక్కు, ఆధార్‌కార్డు ద్వారానే పౌరుడి గుర్తింపు నిర్ధారణ. ఓటరు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయడం రాజ్యాంగంలోని 326 నిబంధన, ప్రజాప్రతినిధ్యచట్టం 1950లోని సెక్షన్ 23(4), 23(5)23(6)లోని నిబంధనలప్రకారం సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా మాత్రమే జరుగుతుందని కేంద్ర ఎన్నికల సంఘం ఒక ప్రకటన విడుదలచేసింది. మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విపక్షాలు ఓటర్ల జాబితాల్లో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, మహారాష్ట్ర ఓటర్లను >>2

# ప్రతి కుటుంబానికి ఇంటిస్థలం

గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇస్తాం
26 జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక వ్యూహాలు
అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయాల్లో సౌర విద్యుత్ ఫలకాలు
- మీడియాతో సిఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నియోజకవర్గాలన్నింటిలోను ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం ఉండాలన్నదే ప్రభుత్వ ఆశయమని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇస్తాం. గత ప్రభుత్వం సెంటు పట్టాను ఊరికి దూరంగా ఇచ్చింది. దాంతో అవి ఎవరికీ పనికిరాకుండా, చాలీచాలనట్టుగా ఉండటంతో నిరుపయోగం అయ్యాయి. సెంటు పట్టా ఉన్నచోటనే స్థలం కావాలంటే రెండు సెంట్లు స్థలం ఇస్తాం. 2029 నాటికి ప్రతి కుటుంబానికి సొంతిల్లు నిర్మిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతని ప్రతి కుటుంబానికి ఇళ్లు, పారిశుధ్య సౌకర్యం, నీటి సరఫరా, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, డిజిటల్ కనెక్టవిటీ, ఎలక్ట్రిసిటీ, సోలార్ రూఫ్ టాప్, రహదారుల అనుసంధానం, డ్రైనేజీ నెట్వర్క్, వేస్ట్ టు వెల్త్, స్ట్రీట్ లైటింగ్, సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం భవిష్యత్తు రాష్ట్ర ప్రయోజనాలను రూపొందిస్తున్న కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. శనివారం ఢిల్లీ ప్రయాణానికి ముందు చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, గుంతలు లేని రోడ్ల కోసం మిషన్, ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు. గత దుర్భలపాలన, దుష్పరిపాలన నుంచి బాధ్యతాయుతమైన, సుపరిపాలనద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో గత ఎనిమిది నెలల్లో మా ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించింది. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించి రూ.9,371 కోట్ల అప్పులు తీర్చాం. ఆర్థిక కార్యకలాపాలను పునరుద్ధరించడానికి, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి నీటిపారుదల, రోడ్లు, ఇతర పనులకు సంబంధించి రూ.10,125 కోట్ల బిల్లులను క్లియర్ చేశాం. దీర్ఘకాలంగాపెండింగ్‌లో ఉన్న రూ.2,488 కోట్ల ఆర్థిక సంఘం గ్రాంట్లను విడుదల చేయడం ద్వారా స్థానిక పాలనను బలోపేతం చేశాం. 2024-25 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ గత సంవత్సరం రూ.14.22 లక్షల కోట్ల నుండి రూ.16 లక్షల కోట్లకు విస్తరించింది.

ఇది 12.94 నామమాత్రపు వృద్ధి రేటు. మన తలసరి ఆదాయంకూడా గత సంవత్సరం లోని రూ.2.37 లక్షల నుంచి రూ.2.68 లక్షలకు పెరిగింది. వ్యవసాయం, అనుబంధ రంగాలు 15.86, పరిశ్రమలు 6.71, సేవల రంగం 11.70 చొప్పున వృద్ధి చెందాయి. ఈ ప్రగతి అన్ని కీలక రంగాలలో గణనీయమైన పనితీరు వల్ల సాధ్య మయింది. సుస్థిర ఆర్థిక వృద్ధిక, మానవ వనరుల అభివృద్ధికి నైపుణ్యం, ఆరోగ్యకరమైన శ్రామిక శక్తి మూలస్తంభమని నా ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుంది. సుమారు రూ.1770 కోట్లమేర పెండింగ్‌లో ఉన్న అప్పులనుతీర్చి, ఎన్ టిఆర్ వైద్యసేవ, ఉద్యోగుల ఆరోగ్య పథకం వంటి కీలక >>2

## అమరావతి రీలాంచ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం
### సిఆర్‌డిఎ సమావేశంలో నిర్ణయం

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** స్వయం సమృద్ధి నగరంగా అమరావతి రాజధానిని తీర్చిదిద్దాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. రాజధాని నిర్మాణంలో మనం అనుసరిస్తున్న విధానాలు సంపదసృష్టిలో అంతర్భాగాలన్నారు. రాజధాని నిర్మాణ పనులకు ప్రధానిని ఆహ్వానిస్తున్నామన్నారు. అసెంబ్లీలోని ఛాంబర్‌లో మంత్రి నారాయణ, సిఆర్‌డిఎ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం సమావేశమయ్యారు. రాజధాని పనుల పున:ప్రారంభంపై ప్రధాని నరేంద్ర మోడీ ముందు ఉంచాల్సిన ప్రతిపాదనలపై చర్చిస్తున్నారు. అలాగే ప్రధాని అనుకూల సమయం, అందుబాటులో ఉన్న ముహూర్త సమయాలు తదితర అంశాలపై సిఎం సమావేశంలో చర్చించారు.. ప్రధాని కార్యక్రమంకోసం స్థలంఎంపిక ఇతర అంశాలపైనా చర్చించారు. నవ నగ >>2

# మరిన్ని ప్రైవేటు, విదేశీ వర్సిటీలు

## విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టాం
## అమరావతిలో బిట్స్ ఏర్పాటుకు కృషి
### రాజధానిలో డీప్‌టెక్, విశాఖలో ఎఐ వర్సిటీలు: అసెంబ్లీలో మంత్రి లోకేష్

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని అనేక సంస్కరణలు చేపట్టామని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఎపి ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్దీకరణ చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ శాసనసభ ఆమోదం తెలిపింది. మన రాష్ట్ర విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం లేకుండా ఎపిలోనే నాణ్యమైన విద్యను అందించేలా సంస్థలను తీసుకురావాలని ఎమ్మెల్యేలు కోరారు. దీనికి స్పందించిన మంత్రి లోకేశ్ భారత్‌లో ఉన్న అత్యుత్తమ విశ్వవిద్యాలయాలక్యాంపస్‌లు ఎపివ్యాప్తంగా ఏర్పాటుఅయ్యేలా చర్యలు చేపడతామన్నారు. బిట్స్ పిలానీకి అమరావతిలో 70 ఎకరాలను కేటాయించామని టాటా లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు కూడా వస్తాయన్నారు. డీప్ టెక్ వర్సిటీ ఏర్పాటు చేయాలన్నదే లక్ష్యమని మంత్రి తెలిపారు.విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ వర్సిటీలు స్థాపిస్తామని అన్నారు. ప్రైవేట్ స్కూల్ టీచర్ల సమస్యల పరిష్కారానికి ఆన్‌లైన్ మెకానిజం ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు మంత్రి లోకేశ్ చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో ఆటస్థలాలు, అగ్నిమాపక భద్రతా పరికరాల ఏర్పాటుకు గల నిబంధనలు, ప్రైవేటు స్కూల్ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, పాఠశాలల్లో ఎన్‌సిసి అభివృద్ధికి చేపడుతున్న సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ప్రైవేటు స్కూళ్ల అనుమతులకు సంబంధించి ఫైర్ ఎన్ఓసీని అగ్నిమాపకశాఖ, బిల్డింగ్ పర్మిషన్స్ పంచాయతీ, లోకల్ బాడీస్ ఇస్తాయన్నారు. జీఓ 88 ప్రకారం అడ్మిషన్లను బట్టి ఎంత ఆటస్థలం ఉండాలనే విషయమై నిబంధనలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. ఈ జిఓ ప్రకారం సరిపడనంత ఆటస్థలం లేకపోతే మున్సిపల్ గ్రౌండ్స్‌తో టైఅప్ కావచ్చని అది కూడా అందుబాటులో లేకపోతే వేరే స్కూళ్లతో టైఅప్ కావచ్చని అన్నారు.

ప్రైవేటు స్కూళ్ల పర్మిషన్ల విషయంలో కొన్ని లోటుపాట్లు ఉన్నట్లు తన దృష్టికి వచ్చాయని ఇందుకు ట్రాన్సపరెంట్ మెకానిజం ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రైవేటు స్కూల్ టీచర్ల జీతాల విషయమై ప్రైవేటు యజమానులతో సమావేశం కాగా, కొన్ని పత్రాలు ఇచ్చేందుకు ప్రైవేటు టీచర్లు నిరాకరిస్తున్నట్లు తమ దృష్టికి తెచ్చారన్నారు. వచ్చేవారం ప్రైవేటు టీచర్లతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకోనున్నట్లు మంత్రి లోకేష్ చెప్పారు.పలు ప్రైవేటు వర్సిటీలు ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డుతో చర్చలు జరుపుతున్నాయి. యూనివర్సిటీ ఆఫ్ టోక్యో, ఎఎంఇ వర్సిటీ ఫిలిప్పీన్స్ ఆసక్తి కనబర్చాయి. ఇతర వర్సిటీల ప్రతినిధులు కూడా చర్చలకు వస్తున్నారు. పెద్దఎత్తున ప్రైవేటు రంగంలో భారత్‌లో టాప్ వర్సిటీలతోపాటు విదేశీ యూనివర్సిటీలను ఎపికి తెచ్చేవిధంగా ప్రోత్సహిస్తాం. కేవలం అమరావతి, విశాఖపట్నంకే కాకుండా అన్నిప్రాంతాలకు తెస్తాం. ఇన్సెంటివ్‌లు అధికంగా ఇచ్చి రాయలసీమకు కూడా వర్సిటీలు రప్పించేందుకుకృషి చేస్తున్నాం. కనిగిరి ప్రాంతానికి ట్రిపుల్ ఐటి ఏర్పాటు >>2



## ప్రభుత్వ విభాగాల సర్‌ఛార్జి మాఫీ

**విజయవాడ,మార్చి 18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాలు,సంస్థల విద్యుత్ సర్‌ఛార్జి మాఫీ చేస్తున్నట్లు ఎపి విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సీ) ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు వన్‌టైం సెటిల్‌మెంట్ స్కీం(ఒటిఎస్) కింద సర్‌ఛార్జి మాఫీ చేసేందుకు అనుమతిచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ విభాగాలు,సంస్థలన్నీ విద్యుత్ వినియోగం క్రింద రూ.3,176కోట్ల మేర డిస్కంలకు బకాయి పడ్డాయి. బకాయిలపై విధించిన సర్‌ఛార్జిను మాఫీ చేయాలంటూ ప్రభుత్వం లేఖ వ్రాసింది. 2024 డిసెంబరు 31 నాటికి ప్రభుత్వం మొత్తం పెండింగ్ బకాయిలు రూ.12,169 కోట్లుగా ఉన్నట్లు ఇఆర్సీ వెల్లడించింది. ఇందులో కరెంటు బకాయిలు రూ.9,010 కోట్లమేర చెల్లింపుల ఆలస్యంపై విధించిన సర్‌ఛార్జి రూ.3,158 కోట్లు ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇందులో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కరెంటు బకాయిలు రూ.4,782 కోట్లుగా వెల్లడించింది. వీటిలో రూ.1605 కోట్ల మేర సర్‌ఛార్జి కట్టాల్సి ఉందని ఇఆర్సీ స్పష్టం చేసింది. ప్రభుత్వ విభాగాలు,సంస్థలు కరెంటు బకాయిలు చెల్లించేందుకు కాను 2024-25 ఆర్థిక సంవత్సరానికి సర్‌ఛార్జీని మాఫీచేసేందుకు ఇఆర్సీ అనుమతించింది. ప్రత్యేక కేసుగా పరిగణించి ఒటిఎస్ క్రింద రూ.1605 కోట్ల >>2

## ఏప్రిల్ 1దాకా వల్లభనేనికి రిమాండ్

**విజయవాడ,మార్చి 18,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేత వల్లభనేని వంశీని పిటీ వారెంట్‌పై అరెస్ట్‌చేసి గన్నవరం కోర్టులో హాజరుపర్చారు. విచారణ జరిపిన న్యాయస్థానం ఏప్రిల్ 1 వరకు వంశీకి రిమాండు విధించింది. అనంతరం గన్నవరం కోర్టు నుండి విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ప్రస్తుతం సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో అరెస్ట్ అయి విజయవాడ జిల్లా జైలులో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు పిఎస్ పరిధిలో ఓ ముస్లిం మహిళకు చెందిన భూమిని ....ఆమె కుమారులమని పేర్కొంటూ ఇద్దరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేశారు. భూమిని >>2

## విజయసాయికి మళ్లీ సిఐడి నోటీసులు

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి సిఐడి అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు ఈ నెల 25వ తేదీన విజయసాయి రెడ్డి మళ్లీ విచారణకు రావాలని నోటీసులో తెలిపారు. కాకినాడ సీ పోర్ట్, సెజ్ వ్యవహారంలో గత బుధవారం విచారణకు సిఐడి అధికారులు పిలిచిన విషయం తెలిసిందే. విజయవాడ సిఐడి కార్యాలయంలో 5 గంటలపాటు విజయసాయి రెడ్డిని విచారణ చేశారు. అవసరమైతే మళ్లీ రావాలని సిఐడి అధికారులు చెప్పారు. ఆ మేరకు విజయసాయి రెడ్డికి సిఐడి అధికారులు మళ్లీ నోటీస్‌లు జారీ చేశారు.కాకినాడ సీపోర్టు ప్రైవేటు లిమిటెడ్ అధిపతి కేవీ రావు నుంచి అక్రమంగా వాటాలను బదిలీ చేసుకున్నారన్న ఆరోపణలపై విజయసాయిరెడ్డిని గతంలో మంగళగిరి సిఐడి పోలీసులు ప్రశ్నించారు. వాటాలు ఏ విధంగా తీసుకున్నారు, బలవంతంగా లాక్కున్నారా, బలవంతంగా తీసుకుంటే ఇందులో ఎవరెవరి పాత్ర >>2



క్రీడా మైదానంలో అఖండ క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

## మానసిక ఒత్తిడికి క్రీడలు ఉపశమనం
### ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ క్రీడాపోటీలను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు
### టగ్ ఆఫ్ వార్‌లో పురుషులపై మహిళా ప్రజా ప్రతినిధులు విజయం

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు తీవ్ర మానసిక వత్తిడికి ఈ రోజుల్లో గురవుతున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. క్రీడలు రాజకీయ నాయకులకు కొంత మనోల్లాసాన్నిస్తాయన్నారు. దాంతోపాటు శారీరక వ్యాయమం లభిస్తోందన్నారు. శాసనసభ్యులకు క్రీడా పోటీలు నిర్వహించడం కొత్త సంప్రదాయం కాదన్నారు. తాము పాత సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలక క్రీడా మైదానం శాసనసభా, శాసనమండలి సభ్యులకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌ను అయ్యన్న పాత్రుడు సోమవారం సాయంత్రం ప్రారంభించారు. క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు విజయవాడ నగరానికి అసెంబ్లీ ప్రాంగణానికి తీసుకుని వచ్చిన క్రీడా జ్యోతిని స్పీకరు స్వీకరించారు.మైదానంలోకి అఖండ క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో జ్యోతిప్రజ్వలన చేసిన తరువాత ప్రసంగించారు.

ఆటల పోటీలను క్రికెట్ బ్యాట్‌తో తొలి షాట్ ఆడుతూ ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.."ఎన్టీఆర్ గారి హయాంలో వీటిని నిర్వహించేవారు. అప్పట్లో కల్చరల్ ప్రోగ్రాంలు, ఆటల పోటీలుజరిగేవి. రవీంద్రభారతిలో నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రాంలో నేను కూడా ఎమ్మెల్యేనే కదా,నాకు అవకాశంఇవ్వండి అని ఎన్టీఆర్ గారిని అడిగాను. పోటీలో పాల్గొంటానని >>2

# లోకాయుక్తకు 2597 ఫిర్యాదులు
### ప్రజావ్యాజ్యాల పరిష్కారంలో ప్రజల విశ్వాసం పొందిన సంస్థ: జస్టిస్ పి. రజిని

**కర్నూలు, మార్చి 18, ప్రభాతవార్త :** ప్రజా వ్యాజ్యాలపరిష్కారంలో లోకాయుక్త ప్రజల విశ్వాసం పొందిందని ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ పి రజిని పేర్కొన్నారు. ఈ మేరకు ఆ సంస్థ వార్షిక నివేదికను మంగళవారం సాయంత్రం మీడియాకు విడుదల చేసింది. 2024 సంవత్సర వార్షిక నివేదికను ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టంలోని సెక్షన్ 12 (5) ప్రకారం సోమవారం ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించారు. జస్టిస్ పి. రజని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొదటి మహిళా ఉప లోకాయుక్తగా 24-02-2024న ప్రమాణ స్వీకారం చేశారు. 15-09-2024న జస్టిస్ లక్ష్మణ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా పదవిరమణ చేయడంతో జస్టిస్ పి.రజని, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త (పూర్తి అదనపు బాధ్యతలు)గా బాధ్యతలు చేపట్టారు. 2024లో లోకాయుక్త 2597 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో ఎక్కువ ఫిర్యాదులు కర్నూలు జిల్లా నుండి నమోదు అయ్యాయి. తక్కువ ఫిర్యాదులు అల్లూరి సీతారామ రాజు జిల్లా నుండి రిపోర్టు చేయబడ్డాయి.

దుర్వినియోగమైన ఆర్థికనిధుల రికవరీలో లోకాయుక్త ద్వారా రూ.61,27,64,314ల. నిధులను ప్రభుత్వ ఖాతాకు తిరిగి కట్టించారు. వాటి వివరాలు 1). రూ. 52,78,48,436 కేంద్ర ప్రభుత్వ నిధులను అక్రమంగా మళ్లించారు, 2). రూ.1,97,65,412.లు అదనపు నిధులు వివిధ సందర్భాలలో దుర్వినియోగం చేయబడ్డాయి. 3). రూ.1,25,87,000 ల లైబ్రరీ సెస్ జిల్లా గ్రంథాలయ సంస్థలకు మున్సిపాలిటీ/ పంచాయితీల ద్వారా చెల్లించబడ్డాయి. 4). సహకార సంఘ అధ్యక్షుడి నుండి రూ.43,73,600 లు మరియు నిర్లప్యంగా వ్యవహరించిన వైద్యాధికారులనుండి మూడు లక్షలు రికవరీ చేసి ప్రభుత్వ ఖజానాకు జను చేయించడం జరిగింది. ఇది ప్రజల సొమ్మును పరిరక్షించడంలో ఈ సంస్థ యొక్క తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం అని చెప్పవచ్చు. కాలుష్యం, పర్యావరణ మరియు భూమి సమస్యలపై అనేక క్రియాశీలక చర్యలు తీసుకున్నారు.

**భూ వివాదాల్లో పారదర్శకత**

2024లో వచ్చిన ఫిర్యాదులో సగానికి పైగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి. భూస్వామ్య నమోదు అనుచిత మార్పులపై లోకాయుక్త చర్యలు తీసుకున్నారు. భూమి మ్యుటేషన్లలలో జరిగిన అవకతవకలు, మండల స్థాయి అధికారులు భూ రికార్డులలో అనాధికారిక మార్పులపై లోకాయుక్త సంస్థ ప్రధానంగా ద్రుష్టి సాధించింది. అందులో భాగంగా భూవర్గీకరణ ప్రక్రియలో పారదర్శకత మరియు జవాబుదారితనం కోసం సమగ్ర సర్క్యులర్ సూచనలను అందించాలని లోకాయుక్త భూపరిపాలన ప్రధాన కమీషనర్ మరియు ప్రధాన కార్యాదర్శి ఆంధ్రప్రదేశ్ వారిని ఆదేశించారు... అవినీతి అక్రమాలకు పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు. అవినీతి మరియు అక్రమాలపై లోకాయుక్త/ ఉపలోకాయుక్త నిరంతర చర్యలు కొనసాగించారు. ఫలితంగా అవినీతి అక్రమాలకు పాల్పడిన >>2

# 8 జిల్లాల్లో స్టేడియంల నిర్మాణం
### కొత్త క్రీడా వికాస కేంద్రాలు కూడా నిర్మిస్తాం: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**సచివాలయం,మార్చి 18,ప్రభాతవార్త :** ఎస్ఏఏపి నియంత్రణలో రాష్ట్రంలోని జిల్లా ప్రధాన నగరాల్లో స్టేడియాలు 25 ఉన్నాయని, 44 క్రీడా వికాస కేంద్రాలున్నాయన్నారు. మంగళవారం శాసన మండలిలో జరిగిన ప్రశ్నోత్తరాల క్రార్యక్రమంలో పిడిఎఫ్ సభ్యులు వెంకటేశ్వరరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వివరిస్తూ నూతన జిల్లాల్లో కూడా స్టేడియాల నిర్మాణం చేపడతామని తెలిపారు.ఇప్పటికే కొత్తస్టేడియంలు మంజూరు కోసం ప్రజాప్రతినిధుల నుండి 31ప్రతిపాదనలు అందాయన్నారు.ఇప్పటి లెక్కల ప్రకారం రాష్ట్రంలో 8జిల్లాల్లో స్టేడియాలు,క్రీడా వికాస కేంద్రలు లేవన్నారు.సింథటిక్ ట్రాక్‌ల ఏర్పాటు పరిశీలిస్తున్నామన్నారు.రైల్వేల్లో సైతం క్రీడాకారులకు కన్సెషన్ ఇచ్చేలా చర్చలు ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వం పెట్టిన పే అండ ప్లే విధానంను తొలగించనున్నా మనా న్నరు. 50 ఏళ్లకు ఫించను పథకంపై లేళ్ల అప్పిరెడ్డి, తూమాటి మాధవరావు, బొమ్మి ఇజ్రాయేల్‌లు అడిగిన ప్రశ్నకు ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్నారై సాధికారత, సంబంధాల శాఖ మంత్రి సమాధానం చెబుతూ 2024-25 సంవత్సరంలో పింఛన్ పథకం క్రింద 50-59 సంవత్సరాల వయస్సుగల 12,09,732 మందికి ఫించన్లు అందించామని,రూ.4709.77కోట్లు పింఛన్ అందించామన్నారు. 50ఏళ్ల దాటిన అర్హులందరికీ పింఛన్ అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉద్యానవన రైతులకు ప్రోత్సాకాలు పై భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ,బి.తిరుమల నాయుడు, దువ్వారపు రామారావులు >>2

19-03pg2exHMNWJQE.qxd:19-03pg2exHMNWJQE.qxd 1/1/02 8:03 AM Page 1





మంగళవారం తానా సభలకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందిస్తున్న ఆ సంస్థ ప్రతినిధులు

## తానా సభలకు సిఎం చంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ, మార్చి 18,ప్రభాతవార్తప్రతినిధి :**అమెరికాలోని డెట్రాయిట్‌లో జరిగే ఈ ఏడాది జులై 3 నుంచి 5 వరకు తానా సమావేశాలు రావాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తానా ప్రతినిధులు ఆహ్వానించారు. తానా ఛైర్మన్ గంగాధర్ నాదెళ్ల, తానా కాన్ఫరెన్స్ డెరక్టర్ సునీల్ పాంత్రా, మాజీ ప్రెసిడెంట్ జయరాం కోమటి పలువురు ఎన్నారైలు ముఖ్యమంత్రి గారిని కలిసిన వారిలో ఉన్నారు.

## ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు

### నేడు బిల్‌గేట్స్‌తో భేటీ

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం 4 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయలు దేరి ఢిల్లీ చేరుకున్నారు. రోజు రాత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుటుంబంలో జరిగే విహాహ రిసెప్షన్ కు హాజరు అవుతారు. ఈ సందర్భంలో ఆయన పలువురు మంత్రులను కలుసుకునే అవకాశం ఉంది. ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్‌తో ఢిల్లీలో సమావేశం అవుతారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించనుంది. ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఒప్పందాలు చేసుకుంటాయి. 19తేదీ సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి బయలుదేరి అమరావతికి తిరిగి వస్తారు. 20వ తేదీ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొంటారు. 20వతేదీ రాత్రికి అమరావతి నుంచి తిరుమల వెళతారు. 21వ తేదీ తిరుమలలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణం అవుతారు.

## లోకాయుక్తకు 2597 ఫిర్యాదులు

>> ప్రభుత్వ ఉద్యోగులపై గణనీయమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడ్డాయి. అందులో కొన్ని కేసు నెంబర్లు మరియు వివరాలు (474/2012/బి1 మరియు 1217/2012/బి1). కమ్యూనిటీ ప్రయోజనాల కోసం రిజర్వు చేసిన ఇంటి ప్లాటులను అక్రమంగా కేటాయించి, విక్రయించినందుకు విశాఖపట్నం అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ (ఉడా) మరియు రెవెన్యూ శాఖలోని ప్రభుత్వ ఉద్యోగులపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ సంస్థ యొక్క నిరంతర ప్రయత్నాల ఫలితంగా అవినీతి నిరోధకశాఖ నిందితులపై చార్జిషీట్ దాఖలు చేసింది మరియు అక్రమంగా కేటాయించిన ప్లాట్లకు సంబంధించిన సేల్ డీడ్లను రికవరీ చేయడానికి మరియు రద్దు చేయడానికి చట్టపరమైన చర్యలు కూడా ప్రారంభించబడ్డాయి. లోకాయుక్త సంస్థపై అవగాహన పెంచడాని మరియు ప్రజలు తమ ఫిర్యాదులను సులభంగా నమోదు చేయడానికి విజయవాడ మరియు విశాఖపట్నంలలో ప్రాంతీయ గ్రీవియన్స్ క్యాంపులు ఏర్పాటు చేయడానికి సిఫార్సు చేయబడింది.ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థ ప్రజా విశ్వాసం పెంచటానికి, అవినీతి నిరోధానికి క్రుషిచేస్తూ పారదర్శకతకు ప్రాధాన్యతనిచ్చి ప్రజా ఫిర్యాదులను సమర్థవతంగా పరిష్కరించడం ద్వారా సుపరిపాలన ప్రోత్సహించడానికి అంకిత భావంతో ఉన్నది.

## లండన్‌లో చిరంజీవి

### నేడు బ్రిటిష్ పార్లమెంటు పురస్కారం



**లండన్, మార్చి 18:** టాలివుడ్ మెగాస్టార్ చిరంజీవికి బ్రిటన్ పార్లమెంట్‌లో గౌరవ సత్కారం జరగనున్నది. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి సమాజానికి చేసిన సేవలకుగాను బ్రిటన్‌కి చెందిన అధికార లేబర్‌పార్టీఎంపి నవేందు మిశ్రా చిరంజీవిని ఇతర ఎంపిల సమక్షంలో 19వ తేదీ సత్కరించనున్నారు. సోజన్‌జోసెఫ్, బాబ్‌బ్లాక్‌మన్‌సహా ఇతర పార్లమెంటు సభ్యులు కార్యక్రమంలో పాల్గొంటారు. అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ, సినిమా మరియు ప్రజాసేవ ధాతృత్వానికి చిరంజీవిచేసిన కృషిని గురించి కల్చరల్ లీడర్‌షిప్‌ద్వారా ప్రజాసేవలో ఎక్స్‌లెన్స్‌కోసం జీవితసాఫల్యపురస్కారం కూడా ప్రధానంచేస్తోంది. బ్రిడ్జి ఇండియా సంస్థ యుకెలో ఒక ప్రముఖ సంస్థ. పబ్లిక్ పాలసీ రూపకల్పనలో కృషిచేస్తుంది. యుకెకి చెందిన పార్లమెంటు సభ్యులు, బ్రిడ్జ్ ఇండియా వంటిప్రఖ్యాత సంస్థ అంతర్జాతీయ వేదికపై చిరంజీవిని సతనకరించడం ఆయనకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఇవ్వడం అనేది ప్రత్యేక సందర్భం.

## ప్రతి కుటుంబానికి ఇంటిస్థలం

>> పథకాలను పునరుద్ధరించడం జరిగింది. జల్‌జీవన్ కోసం రూ.80,000ల కోట్లు కావాల్సి ఉంటే అప్పటి సర్కార్ కేవలం రూ.20,000ల కోట్లు అడిగిందని విమర్శించారు. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మిస్తామని స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే తమ లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు.రాష్ట్రంలోని 686 మండలాలకు సంబంధించి బలాలు, అవకాశాలు గుర్తించాం. మండల స్థాయిలో ప్రాథమిక రంగంపైనా, కీ గ్రోత్ ఇంజిన్స్‌పైనా దృష్టి పెట్టాం. 2028- 29 కల్లా విభాగాల వారీగా ఐదేళ్ల లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో ఇవి రూపొందించాం. రాష్ట్రంలోని 26 జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక వ్యూహాలు అమలు చేస్తున్నాం. మౌలిక వసతులు, ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధి చేయడంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, గవర్నెన్స్‌కు లక్ష్యాలు ఈ విజన్ డాక్యుమెంట్‌లో సుస్పష్టంగా ఉన్నాయి. వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించుకున్నాం. దీనికి అనుగుణంగా ప్రతి ఏటా 15 శాతం వృద్ధి రేటు లక్ష్యాంగా పెట్టుకున్నాం. 2047 నాటికి రాష్ట్రాన్ని రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనేది మా ప్రభుత్వ ఆశయం. తలసరి ఆదాయం రూ.55 లక్షలకు చేరుకునేలా ప్రణాళికలు అమలు చేస్తాం.. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, ఇప్పుడు నియోజకవర్గస్థాయిలో విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం. ఎపిలోనూ సౌర విద్యుత్ ఫలకాల ఉత్పత్తిపైనా ప్రభుత్వం దృష్టి పెట్టిందని వివరించారు. సోలార్ మాడ్యూల్స్ ఉత్పత్తి కోసం వచ్చే పరిశ్రమలకూ పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రకటించారు. విద్యుత్ భారం తగ్గించడానికి కరెంటు స్వాపింగ్ అనే విధానానికి కూడా స్వీకారం చుట్టామన్నారు. 600 మెగావాట్ల విద్యుత్ ప్రస్తుతం ఇతర రాష్ట్రాల నుంచి స్వాపింగ్ ద్వారా వస్తోందని వెల్లడించారు. విద్యుత్ స్వాపింగ్ ద్వారా రోజూ 7 కోట్ల రూపాలయలకు పైగా ఆదా అవుతోందని చెప్పారు. సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు ఏపీకి గేమ్ చేంజర్ అని అన్నారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతి ఇంటిలోనూ విద్యుత్ ఉండనుందన్నారు. 2 కిలోవాట్ల సామర్థంతో సౌర ఫలకాలను ప్రతి ఇంటిపైనా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వందశాతం మేర సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీ మారాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ రావాలని అన్నారు. ప్రతి ఇంటికీ 240 యూనిట్ల మేర విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు వినియోగం 100 యూనిట్ల మేర ఉంటోందని తెలిపారు. మిగతా విద్యుత్ అంతా డిస్కమ్‌లు కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తాయని అన్నారు. 20 ఏళ్లపాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి ఉంటుందని తెలిపారు.

అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల్లోనూ సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది 20 లక్షల ఇళ్లపై ఈ తరహా రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్లు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తద్వారా 1440 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటు సోలార్ పంప్ సెట్ల వద్ద కూడా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అన్నారు. రైతులు కూడా ఈ సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సబ్ స్టేషన్లను కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం ద్వారా పంపిణీ నష్టాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## విజయసాయికి మళ్లీ సిఐడి నోటీసులు

>> ఎంత ఉందనే విషయాలపై అధికారులు విచారణ జరిపారు. కెవి రావు ఫిర్యాదు మేరకు విజయసాయిరెడ్డితో పాటు మెత్తం ఐదుగురిపై సిఐడి అధికారులు కేసు నమోదు చేశారు ఈ కేసులో ఏ 1 విక్రాంత్ రెడ్డి,ఏ2 విజయసాయిరెడ్డి, ఏ3 శరత్ చంద్రారెడ్డి, ఏ4 శ్రీధర్, ఏ5గా అరబిందో రియాల్టీ ఇన్‌ఫ్రా ఉన్నారు. గతంలో ఇచ్చిన నోటీసుల్లో 506, 384, 420, 109, 467, 120(బి) రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్లను సీఐడీ అధికారులు ప్రస్తావించారు.

## ప్రధాని మోడీకి ఆహ్వానం

>> రాల్లో ఇంకా పనులు ప్రారంభించాల్సినవి ఏంటి, వాటిల్లో ప్రధానితో ఏవి శంకుస్థాపన చేయించాలి అనే అంశాలపై సిఎం నివేదిక తయారు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. నేడు, రేపటి ఢిల్లీ పర్యటనలో మోడీని కలిసి రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించనున్నారు. ఇప్పటికే రూ.22 వేల కోట్లకు పైగా అమరావతిలో పనులు చేసేందుకు నిన్న కేబినెట్ కూడా ఆమోద ముద్ర వేసింది.

అదే విధంగా ప్రధాని చేతుల మీదుగానే అమరావతి పనులు పున:ప్రారంభిస్తామని ఇప్పటికే ఓ కార్యక్రమంలో సిఎం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ముహూర్త సమయాన్ని సిద్ధం చేసుకుని ఢిల్లీ వెళ్లాలని సిఎం నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ఏ సమయం బాగుంటుందనే దానిపైనే ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ప్రధాని మోడీ ఎపిలో పర్యటన దృష్ట్యా సిఆర్‌డిఎ అన్ని ఏర్పాట్లను ఇప్పటికే ప్రారంభించింది.

మోడీ పర్యటనకు సంబంధించి సిఎం చంద్రబాబుతో సమీక్షా సమావేశం ముగిసిన అనంతరం సిఆర్‌డిఎ కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు సచివాలయం వెనుక స్థలాన్ని పరిశీలించారు. ఇక రాజధానిలో నవ నగరాల నిర్మాణాలకు సంబంధించిన పనులకు ప్రధాని శంకుస్థాపన చేసేందుకు ఆయన సంసిద్ధత వ్యక్తంచేసారంటున్నారు. ప్రధాని పర్యటన కోసం రాజధానిలోని ఉద్ధండరాయుని పాలెం, సచివాలయం వెలుపల ఉన్న హెలిపాడ్లను సైతం వినియోగించాలని నిర్ణయించారు. ప్రధాని పర్యటన ఖరారు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. ఒకవేళ ఇది ఖరారైతే సీఆర్డీఏ అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తారు.

## సర్‌ఛార్జి మాఫీ

>> మాఫీకి డిస్కంలకు అనుమతినిస్తూ ఇఆర్సీ ఉత్తర్వులు ఇచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన కరెంటు బకాయిలను మాత్రం 2025 ఏప్రిల్ 17వ తేదీ లోపు చెల్లించాల్సిందిగా ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ గడువు తేదీని పొడిగించవద్దని డిస్కంలకు సూచిస్తూ ఎపి ఇఆర్సీ ఉత్తర్వులు జారీ చేసింది.

### వారం - వర్జ్యం

తేది : 19-03-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
పంచమి రా.12.38
విశాఖ రా.8.49
వర్జ్యం రా.1.16-3.03
దు.ఉ.12.00-12.48
శుభసమయం : సా.6.00-8.00
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృషభం:**కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మిథునం:**దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**సింహం:**అనుకోని అవకాశాలు లాభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసు కొంటారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కన్య :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. రుణవత్తిడులు చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వాహనయోగం.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు. వస్తువులు కొనుగోలు.

**మకరం:** పాతమిత్రులు కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ప్రయాణాలలో లాభాలు పొందుతారు.

**మీనం :** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



టగ్ ఆఫ్ వార్‌లో గెలిచిన మహిళల జట్టు

## క్రీడలు ఉపశమనం

>> చెప్పి దానవీరశూర కర్ణ ఏకపాత్రాభినయాన్ని ప్రదర్శించి అవార్డు దక్కించుకున్నాను" అని గుర్తు చేసుకున్నారు. కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉంటున్నారని, వారికీ ఆటవిడుపుగా ఉండేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని స్పీకర్ తెలిపారు.ఇలాంటి ఆటపాటలు మనకు స్ఫూర్తి కలిగిస్తాయని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు. యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటివి దోహదం చేస్తాయని చెప్పారు. నియోజకవర్గాల్లో గేమ్స్‌ను ప్రోత్సహిద్దామన్నారు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంచి సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని శాప్ ఛైర్మన్ రవినాయుడు స్పష్టంచేశారు. చంద్రబాబు సీఎం అయ్యాక క్రీడలకు మరింత ప్రోత్సాహం లభిస్తోందని క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టంచేశారు. "మూడురోజుల పాటు ఈ పోటీలు జరుగనున్నాయి. అందరూ ఉత్సాహంగా పాల్గొనాలి. రాష్ట్రంలో చాలా మంది యువ క్రీడాకారులు ఉన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ, ఆటలకు పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తాం" అని అన్నారు. 20వ తేదీన నిర్వహించే కల్చరల్ ప్రోగ్రాంలో అన్ని రంగాలకు చెందిన శాసనసభ్యులు పాల్గొనాలని స్పీకర్ పిలుపునిచ్చారు. శాసనసభ్యులకు నిర్వహించిన క్రీడాపోటీల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో విజయకేతనం శాసనసభ్యులకు నిర్వహించిన ప్రత్యేక క్రీడా పోటీల్లో భాగంగా, స్పీకర్ అయ్యన్నపాత్రుడు వాలీబాల్ పోటీలో పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు యువకుల తరహాలో మైదానంలో చురుకుగా కదలాడి, ప్రత్యర్థి జట్టుపై ఆధిక్యత చూపించారు. వాలీబాల్ ప్లేయర్‌గా గతంలో మంచి అనుభవం కలిగిన స్పీకర్, అదే నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ తన జట్టుకు గెలుపును అందించారు. సభ్యులకు షటిల్, త్రోబాల్, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్యారమ్స్, కబడ్డీ, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, టెన్నికాయిట్, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్ (పరుగు పందెం, షాట్‌పుట్) పోటీలు నిర్వహించనున్నారు. మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు 100 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్, క్యారమ్స్, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నిస్, టెన్నికాయిట్, త్రోబాల్, టగ్ ఆఫ్ వార్ క్రీడలు ఉండనున్నాయి. ఇందులో పాల్గొనేందుకు మొత్తం 173 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు పోటీలకు దూరంగా ఉన్నారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ ఎమ్మెల్సీలు శివరామరెడ్డి, వంకా రవీంద్రనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ పోటీ నీదా నాదా అంటూ సాగింది. ఇందులో పురుష సభ్యులపై మహిళా ప్రజాప్రతినిధులు గెలిచారు. అదేవిధంగా మహిళా సభ్యులకు జరిగిన టగ్ ఆఫ్ వార్ పోటీలో హోం మంత్రి బృందంపై సంధ్యారాణి నేతృత్వంలోని టీం గెలుపొందింది. పురుష సభ్యులకు టగ్ ఆఫ్ వార్ పోటీ అచ్చెన్నాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరిల మధ్య జరిగింది. ఇందులో బుచ్చయ్య చౌదరి నేతృత్వంలోని జట్టు గెలిచింది.

## షటిల్‌లో విజేతగా నిలిచిన దగ్గుపాటి జట్టు

### దగ్గుపాటి ప్రసాద్ వర్సెస్ నాదెండ్ల మనోహార్ మధ్య పోటీలు , జనసేన జట్టుపై టిడిపి జట్టు విజయం

**అనంతపురం, మార్చి 18, (ప్రభాతవార్త బ్యూరో):** విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన షటిల్ పోటీల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జట్టు విజయం సాధించింది. టిడిపి ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, వెనిగళ్ళ రాము ఒక జట్టుగా, జనసేన ఎమ్మెల్యేలు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్, బొమ్మిడి నాయకర్లు ఒక జట్టుగా షటిల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి మంచి షాట్స్‌తో ఆకట్టుకున్నారు. జనసేన జట్టుపై టిడిపి జట్టు విజయం సాధించింది. ఎంతో స్నేహపూర్వకంగా జరిగిన ఈ పోటీలు తమకు ప్రత్యేక అనుభూతిని నింపాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ఓటర్ కార్డు అనుసంధానం

>> జాబితాలోచేర్చడంద్వారా ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి లబ్ధిపొందిందని కాంగ్రెస్ ఇతర విపక్షాలు భారీ ఎత్తున నిరసన వ్యక్తంచేసాయి. ఎన్నికల కమిషన్‌ను కూడా కలిసి ఫిర్యాదులుచేయడంతో పాటు పార్లమెంటు సమావేశాల్లోకూడా ఈ అంశంపై చర్చ జరగాలని పట్టుబట్టాయి. వీటన్నింటినీ అధిగమించేందుకు తాజాగా ఎన్నికల సంఘం ఓటరు గుర్తింపుకార్డును ఆధార్‌తోఅనుసంధానంచేయడంద్వారా అన్ని అక్రమాలను అరికట్టవచ్చని భావిస్తోంది. ఈప్రక్రియకు ఇపుడు కేంద్రం కూడా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ఎన్నికల సంఘం ఈప్రక్రియను చేపట్టింది.

## అమ్మాయితో మాట్లాడదామని పిలిపించి హత్య

### నిందితుల్ని అరెస్టు చేసిన పోలీసులు

**నెల్లూరు క్రైమ్, మార్చి 18, ప్రభాతవార్త :** నగరంలోని పొదలకూరు రోడ్డు ప్రాంతంలో ఈనెల 14వ తేదీ రాత్రి జరిగిన అరవ భూమి సుజన్ కృష్ణ అలియాస్ చింటూ హత్య కేసులో నిందితుల్ని వేదయపాలెం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను నగర డిఎస్పి సింధు ప్రియ మంగళవారం వేదయపాలెం స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు.. మృతుడు సుజన్ కృష్ణ (28) పై వివిధ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు ఉన్నాయి. మృతునికి అతను స్నేహితులైన ఇరా నగర్‌కు చెందిన శివకృష్ణ సాయి, షేక్ మహబూబ్ బాషా, రామకోటయ్య నగర్‌కు చెందిన సయ్యద్ కరీముల్లా, రావు నగర్‌కు చెందిన గొలగమూడి పవన్, మనుబోలుకు చెందిన కోసూరు సాయి తేజ, వెంగళరావు నగర్‌కు చెందిన అనిక్ రాజులతో ఇటీవల కాలంలో స్వల్ప వివాదం ఏర్పడింది. ఈ క్రమంలో ఒకరోజు శివకృష్ణ సాయి ఇంటికి వెళ్లిన మృతుడు సృజన కృష్ణ అతనితోపాటు ఇతర స్నేహితులతో ఘర్షణ పడి వారి అంతు చూస్తానని బెదిరించి వచ్చాడు. తన ఇంటికి వచ్చి తన అంత చూస్తానని చెప్పడంతో సుజన కృష్ణని ఎలాగైనా అంతం అందించాలని నిందితులు నిర్ణయించుకుని ప్లాన్ ప్రకారం సుజన్ కృష్ణతో ఒక అమ్మాయి విషయం మాట్లాడాలని పొదలకూరు రోడ్డు వద్దకు పిలిపించారు. అక్కడికి ఒంటరిగా వచ్చిన సృజన్ కృష్ణపై నిందితుల ఆరుగురు కత్తులతో రాడ్డులతో విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలు పాలైన సుజన్ కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న వేదయపాలెం సిఐ శ్రీనివాసరెడ్డి ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో వెంగళరావునగర్ సమీపంలో తచ్చాడుతున్న ఆరుగురు నిందితులను మంగళవారం ఉదయం అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు డీఎస్పీ తెలిపారు.

## ఏప్రిల్ 1దాకా వల్లభనేనికి రిమాండ్

>> కొనుగోలు చేసేందుకు తాను మహిళతో అగ్రిమెంటు చేసుకున్నానని శ్రీధర్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా రాము, వల్లభనేని వంశీ, రంగా మరొకరిపై ఆత్కూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో వంశీ ఎ-2గా ఉన్నారు.గన్నవరం కోర్టులో ఆత్కూరు పోలీసులు ఇటీవల పిటి వారెంట్ దాఖలు చేశారు. కోర్టు అనుమతించడంతో మంగళవారం విజయవాడ నుండి గన్నవరం తీసుకెళ్ళి కోర్టులో హాజరుపర్చారు. తనకు జైలులో ఇనునప మంచం ఇచ్చారని, పరుపు,ఫైబర్ కుర్చీ ఇచ్చేందుకు జైలు అధికారులను ఆదేశించాలని వంశీ న్యాయమూర్తిని కోరారు. ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక కోర్టులో ఈ అంశంపై విచారణ జరిగిన నేపథ్యంలో తాను వాటిపై ఆదేశాలివ్వలేనని గన్నవరం కోర్టు తెలిపింది. సంబంధిత కోర్టులోనే పరిష్కరించుకోవాలని వంశీకి సూచించింది. మెడికల్ రిపోర్టులు పొందుపరిస్తే వాటి ఆధారంగా ఫైబర్ కుర్చీ ఇచ్చే అంశంపై ఆదేశాలిస్తామని కోర్టు తెలిపింది. విచారణ అనంతరం వంశీని విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

## స్టేడియంల నిర్మాణం

>> అడిగిన ప్రశ్నకు వ్యవసాయ శాఖమంత్రి కింజారపు అచ్చన్నాయుడు సమాధానం చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథాకల ద్వారా ఉద్యానవన రైతులకు ఉద్యానవన శాఖ ఆర్థిక సహాయం ద్వారా ప్రోత్సహకాలను అందిస్తుందన్నారు.క్రెడిట్ లింక్డ్ బ్యాంక్ ఎండెడ్ సబ్సిడీగా 5000 మెట్రిక్ టన్నుల గరిష్ట పరిమితితో శీతల స్టోరేజి నిర్మాణం నిమిత్తం రైతులకు రూ.1.40కోట్ల ఆర్థిక సహాయం అంటే ప్రాజెక్టు వ్యయంలో 35శాతం అందించడమవుతుందన్నారు.గత ప్రభుత్వం ఐదేళ్ళలో సూక్ష్మ సేద్య పరికరాలు అందించలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 8నెలల్లోనే లక్ష హెక్టార్లకు డ్రిప్ పరికరాలు అందచేశామన్నారు.

## ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఫొటో సెషన్

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎమ్మెల్సీల ఫొటో సెషన్ వేదికగా రాజకీయ సందడి నెలకొంది. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్సీలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఏపీ అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఫొటో సెషన్ నిర్వహించారు. మొదటి వరుసలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు పాల్గొన్నారు. సీనియారిటీ ప్రకారం ఎమ్మెల్యేలు 2, 3, 4 వరుసల్లో కూర్చున్నారు. అనంతరం ఎమ్మెల్సీల ఫొటో సెషన్ జరిగింది. అసెంబ్లీ వద్ద డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పలకరించారు. ఎమ్మెల్యేలు ఫొటో సెషన్‌ను ముగించుకుని వెళ్తున్న సమయంలో వైఎస్సార్సీ ఎమ్మెల్సీలు ఎదురొచ్చారు. ఈ క్రమంలో పవన్‌ను ఎలా ఉన్నారు, బాగున్నారా అని బొత్స పలకరించారు. ఈ సందర్భంగా నేతలిద్దరూ కరచాలనం చేసుకున్నారు. ఎమ్మెల్సీల ఫొటో సెషన్‌లో ఆసక్తికర ఘటనలు చోటు చేసుకున్నాయి. మీతో ఫొటో దిగడం నా అదృష్టం అంటూ డిప్యూటీ ఛైర్మన్ జకీయా ఖానం సిఎం చంద్రబాబుతో అన్నారు. డిప్యూటీ ఛైర్మన్ మాటలకు వైఎస్సార్సీ ఎమ్మెల్సీలు ఖంగుతిన్నారు. మీతో విడిగా ఫొటో దిగాలంటూ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు సిఎంని కోరారు. ఇటీవల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజాపై లక్ష్మణరావు ఓడిపోయారు. లక్ష్మణరావు అడిగిన వెంటనే సిఎం ఫొటోకు అవకాశం కల్పించారు. మండలిలో ఛైర్మన్ తమకు సరిగా మైక్ ఇవ్వట్లేదని సీఎంతో ఛైర్మన్ సమక్షంలో లోకేశ్ సరదా వ్యాఖ్యలు చేసారు. పట్టుబట్టి మీరే మైక్ తీసుకోవాలంటూ లోకేశ్ తో సిఎం సరదాగా వ్యాఖ్యానించారు. ఫొటో సెషన్‌లో తనకు ముందు వరుసలో అవకాశం ఉందా అని బొత్స అడగ్గా, మండలి ప్రతిపక్ష నేతగా మీకు ముందు వరుసలో సీటు ఉందని చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ చెప్పారు. కానీ బొత్స పొరపాటున వేరే కుర్చీలో కూర్చున్నారు. ఉపముఖ్యమంత్రి కూర్చునే సీటుకు ఇబ్బంది అవుతోందని గమనించి, బొత్సని కూర్చున్న స్థానం నుంచి లేపకుండా లోకేశ్ మరో కుర్చీ ఏర్పాటు చేయించారు.

## మరిన్ని ప్రైవేటు, విదేశీ వర్సిటీలు

>> అంశాన్ని పరిశీలిస్తాం. ఆంధ్రకేసరి యూనివర్సిటీని 2022లో ఎటువంటి శాంక్షన్ పోస్టులు లేకుండా ఎలాంటి పోస్టులు లేకుండా ప్రకాశం జిల్లాలో ఏర్పాటుచేశారు. దీనివల్ల ప్రొఫెసర్లు, సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతానికి దాతలు కూడా ముందుకు వస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన మెకానిజం ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆంధ్రకేసరి యూనివర్సిటీనికూడా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అంతకుముందుకు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రైవేటు విదేశీ విశ్వవిద్యాలయాలను రాష్ట్రంలోకి అనుమతించే విషయమై పరిశీలించాలని కోరారు. బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ... రాష్ట్రం నుంచి లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకోసం ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారు. దీనివల్ల రాష్ట్ర సంపద కూడా పొరుగు రాష్ట్రాలకు తరలిపోతోంది. కొన్ని వర్సిటీలు ఇక్కడ ఏర్పాటుచేసినా ఐటి, జిఎస్‌టి రిజిస్ట్రేషన్ వేరే ప్రాంతాల్లో ఉండటం వల్ల ఆదాయం అక్కడకు వెళుతోంది. ప్రైవేటు యూనివర్సిటీలు ఇంకా పెద్దఎత్తున రాష్ట్రానికి రప్పించేందుకు సబ్సిడీపై వారికి భూములు ఇవ్వాలి. మన రాష్ట్రంలోకూడా ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున జాతీయ, అంతర్జాతీయస్థాయి వర్సిటీలను ప్రోత్సహించాలని కోరారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ... కనిగిరిలో ట్రిపుల్ ఐటి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది, తిరిగి ప్రారంభించాలని కోరారు. చేనేత కళాకారులకు 200 యూనిట్లు, పవర్ లూమ్ ఉన్నవారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదముద్ర వేయడం తనకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన 9 నెలలలోగానే తాను ఇచ్చిన మాటను మంత్రి మండలి కార్యరూపంలో పెట్టడం ఎన్డీఏ ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేతలందరూ పడుతున్న ఇబ్బందులు కళ్లారా చూశాక చేనేతలకు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చానని నేడు మాట నిలబెట్టుకుని చేనేతలకు చేదోడుగా నిలిచామని పేర్కొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని అనేక సంస్కరణలు చేపట్టాం. విద్యార్థుల మానసిక వికాసానికి ఫిజికల్ ఎడ్యుకేషన్ కీలకపాత్ర వహిస్తుంది. విద్యార్థుల సంఖ్యను బట్టి పిఇటిలను నియమించే విషయమై సమీక్షిస్తున్నాం. క్రీడాస్థలాల విషయంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్దీకరణ సవరణ బిల్లు - 2025 ను మంత్రి నారా లోకేష్ శాసనసభలో ప్రవేశపెడుతూ... దేశంలో విదేశీ విశ్వవిద్యాలయాలను కేంద్రప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది, వివిధ ఫారిన్ వర్సిటీల క్యాంపస్‌లను రాష్ట్రానికి రప్పించాలన్నది సభ్యుల మనోగతం.

# రైల్వే లోకో ఇన్‌స్పెక్టర్ల బదలీలు

### గుంతకల్లు సిసిసిగా మనీష్

### సిఎల్ఐ ఓపెన్ లైన్‌గా జె ప్రసాద్

**గుంతకల్లు రైల్వే,మార్చి 18,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ విద్యుత్ టిఆర్ఎస్ఓ విభాగం లోకో రన్నింగ్‌లో పని చేస్తున్న పలువురు చీఫ్ లోకో ఇన్‌స్పెక్టర్ (సిఎల్ఐ)లను బదిలీలు చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు డివిజనల్ కేంద్రంలో హెడ్‌క్వార్టర్స్ సిఎల్ఐగా పనిచేస్తున్న పి మనీష్‌ను గుంతకల్లు చీఫ్ క్ర్యూ కంట్రోలర్(సిసిసి)గా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న జి నారాయణ స్వామిని ఆర్‌సిడి సిఎల్ఐగాను,స్థానిక ఆర్‌సిడిసిఎల్ఐగా పనిచేస్తున్న జె ప్రసాద్‌ను ఓపెన్ లైన్ సిఎల్ఐగా, స్థానిక ఓపెన్ లైన్ సిఎల్ఐగా పనిచేస్తున్న కె వెంకటేశ్వర్లును గుంతకల్లు హెడ్ క్వార్టర్ ్స సిఎల్ఐగా,ఇక్కడ సిఎల్ఐగా పనిచేస్తున్న డిల్లీబాబును ఓపెన్ లైన్ సిఎల్ఐగా,గుత్తి ఓపెన్ లైన్ సిఎల్ఐలుగా పనిచేస్తున్న యస్‌కె అబ్దుల్ ఘనీ,ఆర్ రాజశేఖర్‌లను గుంతకల్లు ఓపెన్ లైన్ సిఎల్ఐలుగా, గుంతకల్లు ఓపెన్ లైన్ సిఎల్ఐలుగా పనిచేస్తున్న బి నాగప్ప నాయక్,వెంకటేశ్వర్లులను గుత్తి ఓపెన్ లైన్ సిఎల్ఐలుగా బదలీ చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 18,ప్రభాతవార్త:** రానున్న వేసవి సీజన్‌లో తెలుగు రాష్ట్రాల్లో రాకపోకలు సాగించే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి-అకోలా-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07605/06 వీక్లీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఏప్రిల్ 4నుంచి జూన్ 29వరకు,పూర్ణ-తిరుపతి-పూర్ణ మధ్య తిరిగే నెంబర్ 07609/10 వీక్లీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఏప్రిల్ 7నుంచి జూలై 1వరకు,కాకినాడ టౌన్-లింగంపల్లి-కాకినాడ టౌన్ మధ్య తిరిగే నెంబర్ 07445/06 త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఏప్రిల్ 2నుంచి జూలై 1వరకు, తిరుపతి-వికారాబాద్-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07481/82 వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను ఏప్రిల్ 6నుంచి జూన్ 30వరకు నడుపుతున్నట్లు తెలిపారు.

# దివాన్ చెరువు సమీపంలో రాష్ట్ర ఫారెస్ట్ అకాడెమీ: డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** అటవీ శాఖ సిబ్బందికి సంబంధించిన శిక్షణను బలోపేతం చేసే దిశగా తూర్పు గోదావరి జిల్లా దివాన్ చెరువు సమీపంలో రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిరయించింది. దివాన్ చెరువు దగ్గర ఉన్న రక్షిత అటవీ ప్రాంతంలో అకాడమీని ఏర్పాటు చేస్తే సిబ్బందికి అవసరమైన శిక్షణ, అటవీ వాతావరణాన్ని కల్పించడంతోపాటు రవాణా, తత్సంబంధిత మౌలిక సదుపాయాలూ ఉంటాయని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. రక్షిత అటవీ ప్రాంతాన్ని వినియోగించుకొనే విషయంలో కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ నుంచి స్పష్టత తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. దీనిపై కేంద్రానికి లేఖ రాశారు. దివాన్ చెరువులోని రక్షిత అటవీ ప్రాంతంలో రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ ఏర్పాటు చేసుకో వచ్చంటూ స్పష్టత ఇచ్చింది. కేంద్రం స్పష్టత ఇచ్చిన క్రమంలో అకాడమీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు వేగంగా చేపట్టాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు పవన్ దిశానిర్దేశం చేశారు.

# కృష్ణా ప్రాజెక్టులు కెఆర్ఎంబికి అప్పగించాలనే కేంద్రం నోటిఫికేషన్‌పై సుప్రీంలో విచారణ

**విజయవాడ మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టులను అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టేఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# 30న ఉగాది ఆస్థానం

### 25న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల,మార్చి 18ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 30వతేదీ ఆదివారం తెలుగు నూతన "విశ్వావసునామ సంవత్సర"ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఈ సందర్భంగా 30వ తేదీవిఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది. అలాగే 29వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

**25న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం:** తిరుమలేశుని ఆలయంలో ఉగాది పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం 25వతేదీ మంగళవారం ఉదయం నిర్వహిస్తున్నారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. 24వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. ఆరోజు అష్టదళపాద పద్మారాధన సేవ కూడా రద్దు చేశారు. తిరుమలలో ఏటా నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతార. ఉగాది ఆస్థానం, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం ఈ మహాయజ్ఞం చేపట్టడం సాంప్రదాయం.

**30న బంగారు వాకిలిలో ఆస్థానం:** శ్రీనివాసుడు కొలువైన ఆనందనిలయంలో బంగారువాకిలిలో 30వతేదీ ఆదివారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది.

# అసెంబ్లీ ప్రాంగణంలో అరకు కాఫీ స్టాళ్లు

### ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పాల్గొన్న సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులు



అరుకు కాఫీ స్టాల్‌ను ప్రారంభిస్తున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**విజయవాడ.మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ ప్రాంగణంలో 2 అరకు కాఫీ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాం గణంలో అరకు కాఫీ స్టాల్‌ను స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు, ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌లు పాల్గొన్నారు. అరకు ప్రాంతం నుంచి సేంద్రీయ విధానంలో ఉత్పత్తి చేసిన ఈ కాఫీ ప్రత్యేకమైన రుచిని కలిగి ఉందని స్పీకర్ స్పష్టం చేశారు. అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ఇలాంటి ఉత్పత్తులను ప్రభుత్వ పరంగా మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. అరకు కాఫీని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్న పాత్రుడు డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేశారు.

శాసనమండలి ప్రాంగణంలో మరో అరకు కాఫీ స్టాల్ ను ఛైర్మన్ మోషన్ రాజు ప్రారంభించారు.ఇక అరకు కాఫీ స్టాల్స్ ప్రారంభ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు గిరిజన శాఖా మంత్రి సంధ్యా రాణి అరకు కాఫీ కిట్స్ అందజేసారు.

# బాలల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం: మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాలల సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రశ్నా సంఖ్య 819 కింద జరిగిన చర్చలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సభ్యులు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. రాష్ట్రంలోని అంగన్వాడీ బాలల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.ప్రస్తుతానికి 55,607 అంగన్‌వాడీ కార్యకర్తలు,5,31,446 సహాయకులు సేవలందిస్తున్నారు. రాష్ట్రంలో 55,67 అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తుండగా 5,31,446 గర్భవతి బాలింత తల్లులు, 13,03,384 మంది 3 సంవత్సరాల లోపు పిల్లలు, 7 లక్షల మంది 3 నుండి 6 సంవత్సరాల మధ్య వయసు పిల్లలకు అంగన్వాడి సిబ్బంది ఆరోగ్య పోషకాహారం సేవలు అందిస్తున్నారు.రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేశారు.జీతాల పెంపు, విధుల భారం తగ్గింపు, పనిసమయాల అనిశ్చితి వంటి సమస్యలపై చర్యలు.201419 మధ్య 18,301 అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలను మెరుగుపరిచారు.55,607 అంగన్‌వాడీ కేంద్రాలకు తగిన నిధుల కేటాయింపు. 17,984 నూతన అంగన్ వాడీ కేంద్రాలను నిర్మిస్తామన్న జగన్ రెడ్డి ఆర్భాటపు ప్రకటనలు కాగితాలకి పరిమితం అయ్యాయని మంత్రి విమర్శించారు. కోటము ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్ వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ ఐదు రకాల స్కీముల కింద ఒక్కో అంగన్వాడికి రూ.లక్ష చొప్పున నిధులు మంజూరు చేసింది అని మంత్రి తెలిపారు.

# ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ఒంటిమిట్ట

### టూరిజం మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రముఖ దేవాలయమైన ఒంటిమిట్ట రామాలయాన్ని అధ్యాత్మిక పర్యాటకం (టెంపుల్ టూరిజం) పరిధిలోకి తీసుకువచ్చే ప్రతిపాదన ఉందని, త్వరలోనే ఒంటిమిట్ట పుణ్యక్షేత్రాన్ని అధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనమండలిలో సభ్యులు వి.రామచంద్రారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి దుర్గేష్ స్పష్టమైన వివరణ నిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ టెంపుల్ టూరిజం క్రింద ఒంటిమిట్ట సీతారామ స్వామి దేవాలయాన్ని పూర్తిస్థాయిలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనను కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. ఆ దేవాలయం క్రింద చుట్టు ప్రక్కల ఉన్న దేవుని గడప లక్ష్మి వెంకటేశ్వర స్వామి టెంపుల్, పుష్పగిరి చెన్నకేశవ స్వామి టెంపుల్, బ్రహ్మంగారి మఠం, ఒంటిమిట్ట కోదండరామాలయం టెంపుల్, గండి శ్రీవీరాంజనేయ స్వామి టెంపుల్, యాగంటి ఉమామహేశ్వర స్వామి టెంపుల్, నందవరం చౌడేశ్వరి మఠం, మహానందీశ్వర స్వామి టెంపుల్ లను కలుపుతూ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మార్చాలన్న ఆలోచనను చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఒంటిమిట్ట సీతారామ స్వామి వారి దేవాలయం తిరుపతి తిరుపతి దేవస్థానం ఆధీనంలో నడుస్తోందని తెలిపారు. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన పాలసీ ద్వారా ఆధ్యాత్మిక టూరిజంకు కొన్ని టెంపుల్స్ ని, ఎకో టూరిజం, అడ్వెంచర్ టూరిజం, వెల్ నెస్ టూరిజం ఇలా వివిధ రకాల టూరిజం లతో పాటు విభిన్న సర్క్యూట్‌లను ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. గడిచిన ఐదేళ్లలో ఒంటిమిట్ట సమీపంలోని హరిత రిసార్ట్స్ నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం అక్కడ హరిత రిసార్ట్స్ లో కేవలం 4 గదులు మాత్రమే ఉన్నాయని, వాటిని శుభ్రపరిచి, వాటి సంఖ్యను పెంపొందించి మరిన్ని సౌకర్యవంతమైన రూమ్స్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఈ మధ్యనే రాష్ట్ర పర్యాటకాభివృద్ధి విషయమై కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను ఢిల్లీలో కలిసి చర్చించానని గుర్తుచేశారు. రాష్ట్రంలో చాలా టూరిజం ప్రాజెక్టులకు ప్రతిపాదనలు రూపొందించామని, తమ ప్రతిపాదనలకు కేంద్రమంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధికి మంచి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తమతో అన్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఏప్రిల్ తర్వాత ఒంటిమిట్ట క్షేత్రంపై పూర్తిస్థాయిలో దృష్టిసారించి అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా శాసనమండలిలో మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

# ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం: మంత్రి వాసంశెట్టి సుభాష్



జహ్నవి తండ్రికి రూ.50వేల సాయం అందిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

**విజయవాడ మార్చి 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద లో ఉన్నవారు ఎవరైనా సరే వారిని ఆదుకొని న వాకరించడవే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తు న్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంకి చెందిన పట్టణాల శివ కు మార్తె జాహ్నవి కిడ్నీల సమస్యతో బాధపడు తోంది. ఈమె దయాలసిస్ నిమిత్తం తిరుపతి ఆసుపత్రికి చేర్పించాల్సి ఉంది. ఇందుకు ఆమె వైద్య సేవలు దారి ఖర్చులు గురించి మంత్రి దృష్టికి తీసుకురావడంతో చలించి పోయిన మంత్రి వాసంశెట్టిసుభాష్ ఆమెకు 50 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని మంగళవారం జహ్నవి తండ్రికి తన కార్యాలయంలో అంద`జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అనేకమందికి ఇలాంటి సహకారం అందించడం జరిగిందని భవిష్యత్తులో యువ కులు పేదరికంతో అనారోగ్య సమస్యల మూలంగా ఇబ్బంది పడకూడదన్న లక్ష్యం ప్రభుత్వాన్నిదన్నారు. ఎవరైనా పేదవారు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు తీసుకుందని చెప్పారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇచ్చిన హామీలు నెరవేర్చే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని తెలిపారు.

# నవతరానికి అన్నమాచార్యుల కీర్తనలను అందించాలి: టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,మార్చి 18ప్రభాతవార్తప్రతినిధి:** నవత రానికి అందుబాటులో ఉండేలా, మరింతగా జనబాహుళ్యంలోనికి తాళ్ళపాక అన్నమా చార్య కీర్తనలను తీసుకెళ్ళేలా చర్యలు చేప ట్టాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదే శించారు. ఎస్వీరికార్డింగ్ ప్రాజెక్టు ప్రత్యేక అధి కారి డాక్టర్ ఆకెళ్ల విభీషణశర్మ ఆధ్వర్యంలో టిటిడి పరిపాలన భవనంలో మంగళవారం సాయంత్రం తెలుగురాష్ట్రాలతోబాటు బెంగ ళూరు, చెన్నైకి చెందిన గాయకులు, సంగీత దర్శకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ అన్నమయ్య 32వేల కీర్తనలలో ఇప్పటివరకు 14,932 కీర్తనలను టిటిడి అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ఇందులో 4,750 కీర్తనలను ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్టు రికార్డుచేసి 4,610 కీర్తనలను టిటిడి వెబ్‌సైట్‌లో పొందుపరి చామన్నారు. మొదటి దశలో 290 కీర్తనలను 29సిడిలను పూర్తిచేయగా, రెండోదశలో 210 కీర్తనలను 21 సిడిలను రూపొందించార న్నారు. మరో 130 కీర్తనలతో 13 సిడిలను త్వరలోనే భక్తులకు అందుబాటులోకి తీసు కు వస్తామన్నారు. మరింత నాణ్యతగా అన్నమయ్య కీర్తనలను అందించేలా ఒక కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

# తిరుమల సమాచారం



# రేపు తిరుమలకు సిఎం చంద్రబాబు

### 21న మనవడు దేవాన్ష్ పుట్టినరోజున శ్రీవారి దర్శనం

### రూ.44లక్షలు అన్నప్రసాదానికి విరాళాలు


**తిరుమల,మార్చి 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబంతో కలసి 20వతేదీ గురువారం సాయంత్రం తిరుమలకు వస్తున్నారు. 21వతేదీ మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబసభ్యులు నారా భువనేశ్వరి, కుమారుడు, రాష్ట్రమంత్రి నారాలోకేశ్, కోడలు నారా బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్‌తో కులదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకుంటారు. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంకు చేరుకుని 44లక్షల రూపాయలు విరాళాలందిస్తారు. ఆ రోజంతా దేవాన్ష్ పేరున భక్తులకు అన్నదానం చేస్తారు. ఇందులో స్వయంగా సిఎం చంద్రబాబు కుటుంబం పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు తిరుమల పద్మావతి అతిథి గృహం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు, భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. 21వతేదీ తిరుమలలోనే సిఎం టిటిడి అభివృద్ధిపై, తిరుమల విజన్ 2047పై సమావేశమవుతారు. పిపిసి 5 కూడా ప్రారంభించే అవకాశం ఉంది. ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు, సామాన్యభక్తులకు తక్కువ సమయంలో దర్శనం, ఆలయ పవిత్రతను పరిరక్షించాల్సిన అంశాలపై సమీక్షించనున్నారు. 21వతేదీ మధ్యాహ్నం తిరుమల నుండి తిరుగుప్రయాణం కానున్నారు. సిఎం చంద్రబాబు కార్యక్రమాలపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధనరాజు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.



# టిటిడికి కర్ణాటక భక్తుడు భూరివిరాళాలు

### రూ.1.23కోట్లు పలు పథకాలకు అందజేత

**తిరుమల,మార్చి 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో దాతలు తమవంతుగా పలు పథకాలు, ట్రస్టులకు విరాళాలు ఇస్తున్నారు. మంగళవారం ఉదయం కర్నాటక బళ్ళారికి చెంది ఓ దాత 1.23కోట్ల రూపాయలు విరాళాలను పలు పథకాలకు డిడిలను అందించారు. బళ్ళారిలోని శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు తిరుమలలో మంగళవారం ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కలసి 1,23,33,333 కోట్లరూపాయల డిడిలు అందజేశారు. ఇందులో ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు 1,01,11,111 కోట్ల రూపాయలు, ఎస్వీ ప్రాణదానంట్రస్ట్‌కు 11,11,111లక్షల రూపాయలు, ఎస్వీ విద్యాదానం ట్రస్ట్‌కు 11,11,111 లక్షల రూపాయలు ఆ సంస్థ ప్రతినిధులు అందజేయడంతో వారిని అదనపు ఇఒ చౌదరి అభినందించి సత్కరించారు.



# ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,మార్చి 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా,శుచిగా నిరంతరాయంగా అందిస్తున్న అన్నప్రసాదాల ట్రస్ట్‌కు ఓ దాత తనవంతుగా విరాళాలందించారు. టిటిడి నిర్వహిస్తున్న ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు మంగళవారం ఉదయం దాత తిరుపతికి చెందిన కెఎస్పీటాకీస్ ఛైర్మన్ కేతన్ శివప్రీతమ్ 10లక్షలు రూపాయలు డిడిని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి విరాళాలందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్
గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.
ఫోన్ : 0891-2700200

స్వాధీనత ప్రకటన

(Appendix - IV) రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1. మెస్సర్స్ శ్రీ సాయిసుధ కర్రుగేటెడ్ ఎంటర్‌ప్రైజెస్, ఏకైక ప్రొప్రయిటర్ : బొడ్డు సుధ అర్చన,** భర్త: బి. కోటేశ్వరరావు, డి.నెం.125/6, నరవ, నందం గ్రామం, గంట్యాడ మండలం, విజయనగరం జిల్లా - 535215. **2. శ్రీమతి బొడ్డు సుధ అర్చన,** భర్త : బొడ్డు కోటేశ్వరరావు, **3. శ్రీ బొడ్డు కోటేశ్వరరావు (హామీదారు),** తండ్రి : బొడ్డు దేముడు, **ఇరువురి చిరునామా - 1 :** డోర్ నెం. 125/6, నరవ, నందం గ్రామం, గంట్యాడ మండలం, విజయనగరం జిల్లా - 535215, **చిరునామా -2:** ఇంటి నెం.6-55/1, ఉప్పగండివారి వీధి, ఎస్‌బిఐ ఎటిఎమ్ దగ్గర, పరవాడ - 531021, పరవాడ మండలం, విశాఖపట్నం జిల్లా. వారు మా **గాజువాక శాఖకు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.87,93,495/-** (అక్షరాల ఎనభై ఏడు లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.17.12.2024** నుండి వడ్డీ మరియు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.16-12-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.13-03-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.87,93,495/-** (అక్షరాల ఎనభై ఏడు లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.17.12.2024** నుండి వడ్డీ / ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

**హైపోథికేటెడ్ ఆస్తులు :** విజయనగరం జిల్లా, గంట్యాడ మండలం, నరవ గ్రామ పంచాయితీ, నందం గ్రామ ఎస్.నెం.125/6 వద్ద 131.82 లక్షల కొరకు మంజూరు టికెట్ తేది.28.03.2018 ప్రకారం హైపోథికేషన్‌లో ఉన్న ప్లాంట్ & మెషినరీ, స్టాక్స్ మరియు బుక్ డెట్స్.

**తనఖా ఆస్తులు : ఆస్తి -1:** సమాన తనఖాలో గల విజయనగరం జిల్లా, గంట్యాడ మండలం, నరవ గ్రామ పంచాయితీ, నందం గ్రామం, ఎస్.నెం.125/6 లోని 3600 చ॥గ॥లు లేదా ఎ.0.75 సెంట్లు విస్తీర్ణం గల ఆఫీస్ మరియు ఫ్యాక్టరీ షెడ్‌తో గల యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** నీటి పారుదల కాలువ, **దక్షిణం :** కొత్తాల రామచంద్ర నాయుడు మరియు ఇతరుల ఆస్తి, **పడమర :** కొత్తాల రామచంద్ర నాయుడు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** సంక్రాన నారాయణమ్మ మరియు ఇతరుల ఆస్తి.

**ఆస్తి -2:** సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా ఇప్పటి అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, మెయిన్ రోడ్డు, సబ్బవరం ఎస్ఆర్‌ఓ, పరవాడ గ్రామం, ఎస్.నెం.162/8 లోని 290.4 చ॥గ॥లు లేదా 243.936 చ॥మీ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** బండారు రామునాయుడు గారికి చెందిన భూమి, **దక్షిణం :** బండారు రాము నాయుడు గారికి చెందిన భూమి, **పడమర :** కాలువ మరియు దారి, **ఉత్తరం :** ఇల్లపు కిల్లాడి గారి ఆస్తి.

**ఆస్తి -3:** సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా ఇప్పటి అనకాపల్లి జిల్లా, లంకెలపాలెం ఎస్ఆర్‌ఓ, పరవాడ గ్రామం, ఎస్.నెం.135 లోని 49.33 చ॥గ॥లు లేదా 41.24 చ॥మీ॥ల విస్తీర్ణంలో డి.నెం.6-55/1తో, క్రింది, మొదటి మరియు రెండవ అంతస్తులతో, మొత్తం 1332 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఇంటి యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** ఆర్ & బి రోడ్డు, **దక్షిణం :** పూల అచ్చమ్మ గారి పెంకుటిల్లు, **పడమర :** చిరికి సన్యాసిరావు గారి ఇల్లు, **ఉత్తరం :** పంచాయితీ రోడ్డు.

**తేది : 13-03-2025**
ప్రదేశం : గాజువాక

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

# ఇక 16కాళ్ల మండపంలో నిత్యకళ్యాణం సంకల్పం స్థలం మార్పునకు అభ్యంతరం

## వేసవిలో భక్తులకు సకల సదుపాయాలు: బదిలీలకు కసరత్తు: ఇఒ బాపిరెడ్డి


ఇఒ బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి,మార్చి 18 ప్రభాతవార్త:** ఎంతో కాలంగా ముక్కంటీశ్వరుని పక్కన నిర్వహిస్తున్న స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణం వేదికను ఇక మీదట 16కాళ్ల మండపంలో నిర్వహించేందుకు నిర్ణయం చేసినట్లు సమాచారం. శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఒ డి.బాపిరెడ్డి అధ్యక్షతన ఆలయ అర్చకులు, అధికారులు,సిబ్బంది,వేదపండితుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు మార్పులు చేర్పులకు సంబంధించి ఇఒ బాపిరెడ్డి తన సిబ్బందితో సమీక్షించారు. ముఖ్యంగా వివిఐపి వచ్చినపుడు 'సంకల్పంతో' కొంత ఇబ్బంది ఏర్పడుతుందని కాబట్టి సంకల్పాన్ని ఇక మీదట 'శిఖరదర్శనం'కు వెళ్లే మార్గం కుడి వైపు ఏర్పాటుకు ప్రతిపాదించారు.అయితే ఇందుకు అభిషేక ప్రధాన గురుకుల్, అలంకార, అభిషేక గురుకుల్స్ అభ్యంతరం చెప్పటంతో ఈ ప్రతిపాదన తాత్కాలికంగా వాయిదా పడినట్లు సమాచారం. అయితే స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణం ఎంతో కాలంగా పాత వాహానాల మండపం ఎదురుగ నిర్వహించే వారు. అయితే దానిని ఆలయ ప్రాకారంలో గల 16కాళ్ల మండపంలో నిర్వహించుటకు నిర్ణయించారు.ఒకటి రెండు రోజుల్లో ఈ ప్రతిపాదన అమలు జరగనున్నట్లు తెలిసింది. అర్చకులు,సిబ్బంది సమావేశంలో ఇఒ మాట్లాడుతూ అదుపు తప్పుతున్న వారి మీద చర్యలు తీసుకోక తప్పదు. అయితే మీలో మార్పు పరివర్తన వస్తుందనుకుంటున్నాను. ఆలయంలో ఏం జరుగుతుందో తాను ఇంటి వద్ద ఉన్నా చూస్తున్నానన్నారు. కానీ కొందరు ఇప్పటికే దశాలు దండా మానటం లేదు. పైగా ఓ ఉద్యోగి నడిబజారులో దాడి చేసిన సంఘటనపై ద్వితీయశ్రేణి అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.తాను ఒక్కడు మారితే సరిపోదు పరిపాలనలో అందరిలోనూ పరివర్తన రావాలి! మనం స్వామి దయతో బతుకుతున్నాము. ఆయన దర్శనానికి వచ్చే భక్తుల్ని మనం భగవంతులుగా చూడాలన్నారు. అలాకాకుండా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని సునిశితంగా హెచ్చరించారు.

**వేసవిలో సకల సదుపాయాలు:** క్యూలైన్లలో భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా క్యూలైన్లలో ప్రవేశించిన తరువాత కనీసం ఒక గంట పాటు అయినా ఉండాల్సి వస్తుంది. కాబట్టి వారికి చల్లటి గాలికి ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అలాగే మంచినీటి సదుపాయాలు చల్లటి నీటి కోసం కూలర్లు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఇక అంతరాలయానికి వచ్చే అతిథులను ఎక్కువ సమయం నలపకూడదు. పేరు, సంకల్పం అంటూ నిలబెట్టవద్దు. ఎవ్వరైనా సరే ఒకే ఒక నిముషం మాత్రమే లోపల ఉండాలని ఇఒ ఆదేశించారు. లోపలకు వస్తానే హారతి ఇచ్చి బయటకుపంపాలని సూచించారు. ఇక అంతర్గత బదిలీలకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.


సర్వేయర్లు, రీసర్వే డిటిలు, తహాశీల్దార్‌లు, సచివాలయ సర్వేయర్లుకు సూచనలిస్తున్న ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి

# అన్నదాతలకు నష్టం లేకుండా రీ సర్వే

## శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి

**తొట్టంబేడు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఆర్డీవో కార్యాలయంలో రీ సర్వేపై అన్నదాతలకు ఎలాంటి నష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందని శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయ పరిధిలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కెవిబిపురం, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, ఏర్పేడు, రేణిగుంట మండలాల పరిధిలోని 8 మండలాల తహాశీల్దార్‌లు, మండల సర్వేయర్లు, రీసర్వేడిటిలు, సచివాలయ సర్వేయర్లతో సుదీర్ఘంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయ డిఐ రాఘువయ్యతో పాటు మండల సర్వేయర్లు, సచివాలయ సర్వేయర్లు హాజరయ్యారు. అనంతరం ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ రీ సర్వే పైల్ గ్రామాలు, ఎఫ్‌పోలార్, బిఎస్‌ఎల్‌ఏ ఇన్ ఏపి సేవ సర్వీసెస్, రెవెన్యూ సదస్సులల్లో వచ్చిన వినతుల పెండింగ్, జివో ఎంఎస్ నం.30, ఆర్‌ఓఆర్ కేసులు, ల్యాండ్ అక్విజేషన్, ఇంటి స్థలాల లబ్దిదారులు గుర్తింపు, మండలంలో ఉన్న సమస్యలు, రీ సర్వేపైలట్ ప్రాజెక్టుల్లో భాగంగా ఎంచుకున్న గ్రామాలు, అక్కడ జరుగుతున్న పనుల వేగవంతంపై చర్చించారు. తొట్టంబేడు మండలంలో కొన్నలి గ్రామం పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైనందని తెలిపారు. ఇక్కడ సత్వరం భూములు రీసర్వేను సక్రమంగా అమలు జరిగేలా చర్యలుతీసుకోవాలన్నారు. పాతపద్ధతిలో చైన్ల లింకులతో కొలిచే వారని కానీ నేడు రోవర్‌తో రైతులకు ఖచ్చితమైన పొలాన్ని చూపించవచ్చన్నారు. తహాశీల్దాలు కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని రీసర్వే గ్రామాల్లో క్షేత్రస్థాయిలోపర్యటించాలని ఆదేశించారు. ఏపి రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వ స్థలం ఎంత, డికెటి పట్టాలు ఎంత, ప్రభుత్వ భూములు ఎన్ని ఉన్నాయో సమగ్రంగా పరిశీలించాలన్నారు. ఇటీవలే నాలుగు రోజుల క్రితం బోనుపల్లిలో రీసర్వే సమస్యలు ఉన్నాయని జిల్లా కలెక్టర్‌వచ్చిన విషయం గుర్తించుకోవాలన్నారు. ప్రతి మండలంలోని గ్రామంలో ఎంతెంత ప్రభుత్వ, పట్టా భూములు, ప్రభుత్వ భూములు, డికెటి భూమలు ఉన్నాయో సమగ్రంగా వివరించాలని ఆదేశించారు. రీసర్వేలో పొరపాట్లు చోటులేకుండా చూడాలన్నారు. బోనుపల్లిలో ఎందుకు రీసర్వేలో సమస్యలు వచ్చాయో తెలుసుకున్నారు. రీసర్వేలో ఒకవేళ ఏదైనా సమస్యవస్తే వెంటనే తమకు తెలియజేయాలని వివరించారు.

రీసర్వేలో కొందరు సమస్యలు ఉన్నాయని బోనుపల్లిలో సమస్యలు వెల్లువెత్తడంతో గుర్తించిన ఆర్డీవో ఇలాంటి పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. ఇటీవల కలెక్టర్ బోనుపల్లి పర్యటనకు వచ్చిన ప్పుడు రీసర్వేలో కొందరి భూములు ఎక్కువరావడం, తక్కువగా రావడంతో బ్యాంకు లోన్లకు ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నదాతలు కలెక్టర్‌కు విన్నవించిన సంగతి తెలిసిందే. అయితే ఇవేమీ తలెత్తకుండా చర్యలుతీసుకోవాలని మండల సర్వేయర్లు, సచివాలయ సర్వేయర్లను ఆదేశించారు. తహాశీల్దార్‌లు, రీ సర్వే డిటిలు కూడా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఉండాలన్నారు. రోవర్‌తో సమావేశంలో డిఐ రాఘవయ్య, కార్యక్రమంలో 8మండలాలకు చెందిన తహాశీల్దార్‌లు, రీసర్వే డిటిలు, మండల సర్వేయర్లు, సచివాలయ సర్వేయర్లు, పాల్గొన్నారు.


మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం సమర్పిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, పార్థసారధి, ఎమ్మెల్సీ బి టి నాయుడు

# వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చండి

## సిఎంని కలిసిన ప్రజాప్రతినిధుల బృందం

**అనంతపురం, మార్చి 18,ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన వాల్మీకి, బోయలను షెడ్యూల్ తెగల్లో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వాల్మీకి సామాజికవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ల బృందం విన్నవించింది. భావితరాల భవిషత్‌ను దృష్టిలో ఉంచుకొని కేంద్రానికి త్వరగా సానుకూల నివేదిక అందించాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు గుమ్మనురు జయరాం, పార్థసారథి, ఎమ్మెల్సీ బిటి నాయుడులు మంగళవారం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబరులో ఆయనకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని వాల్మీకి, బోయలు సామాజికంగా, ఆర్థికంగా చాలా వెనుకపడ్డారని గుర్తు చేశారు. ఆరు దశాబ్దాలకు పైగా తమ న్యాయమైన సమస్యకు పరిష్కారం లభించలేదని తెలియచేశారు. ఎన్డీయే కూటమి బలపర్చుతున్న ప్రభుత్వమే కేంద్రంలోనూ అధికారంలో ఉన్నందున మీ మీదే సామాజికవర్గ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని చంద్రబాబుకు వివరించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే ఈ అంశంపై రాష్ట్ర శాసనసభ, శాసన మండలిలో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకి బోయలను ఎస్టీ.లుగా గుర్తించాలని ఏకగ్రీవ తీర్మానాన్ని కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సత్యపాల్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని నియమించారని వివరించారు.

# అంతర్‌జిల్లా దొంగల ముఠా అరెస్టు

## రూ.35 లక్షల విలువైన బంగారం, 3 కేజీల వెండి, 2 ద్విచక్రవాహనాలు స్వాధీనం: ఎస్పీ మణికంఠ చందోలు

చిత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త: పూతలపట్టు పోలీసులు మంగళవారం ఒక అంతర్‌జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసి వారి నుండి 35 లక్షల రూపాయల విలువైన 316 గ్రాముల బంగారం, 3.150 కేజీల వెండి, రెండు ద్విచక్రవాహనాలు, ఒక టివిని స్వాధీనం చేసుకొని ఐదు మంది సభ్యులు గల ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు పోలీసు గెస్టుహౌస్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఎస్పీ మణికంఠ చందోలు వివరాలను వెల్లడించారు. మార్చి 6న పూతలపట్టు మండల పరిధిలో జరిగిన ఒక ద్విచక్ర వాహనం దొంగతనం జరుగడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఇన్స్‌పెక్టర్ కృష్ణమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారన్నారు. ఈ మేరకు నిందితులు పూతలపట్టు మండలం పి.కొత్తకోట పాత రోడ్డులో వున్నట్లు సోమవారం పోలీసులకు సమాచారం అందడంతో ఇన్స్‌పెక్టర్ కృష్ణమోహన్ సిబ్బందితో కలిసి వెళ్ళి ఐదు మంది అంతర్ జిల్లా దొంగల ముఠాను వలపన్ని పట్టుకున్నారు. ఈ మేరకు వారి నుండి పోలీసులు 2.30 లక్షల రూపాయల విలువైన రెండు ద్విచక్ర వాహనాలు, 25.28 లక్షల రూపాయల విలువైన 316 గ్రాముల బంగారు ఆభరణాలు, 3.50 లక్షల రూపాయల విలువైన 3,1050 కేజీల వెండి అభరణాలు, ఒక ఎల్ఇడి టివిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన వారిలో తవణంపల్లి మండలం పల్లెచెరువు పంచాయతీ జెట్టిపల్లి గ్రామంకు చెందిన గల్లా హేమచంద్ర(27), ప్రకాశం జిల్లా సిఎస్ పురం మండలం కొండరాజుపల్లి ఉప్పలపాడు దళితవాడుకు చెందిన కొండరాజు సురేష్(27), తిరుపతి జిల్లా పుత్తూరు టౌన్ కామ రాజనగర్‌కు చెందిన షేక్ మస్తాన్(24), సత్య సాయిజిల్లా ఓడిసి మండలం ఇంగటూరు పంచాయతీ మిట్టపల్లి గ్రామంకు చెందిన పోలి వరప్రసాద్(20),చిత్తూరు రూరల్ మండలం తాళంబేడు హారిజనవాడకు చెందిన సంజయ్‌కుమార్(23)లు వున్నారు.మొదటి నిందితుడు హేమచంద్రపై సుమారు 60కేసులు వుండగా 20కి పైగా వారెంట్‌లు పెండింగ్‌లో వున్నాయి. సురేష్‌పై 27 కేసులు వుండగా హేమచంద్ర, సురేష్‌లు ఇద్దరిపై గాజులమాండ్యం పోలీస్ స్టేషన్‌లో 2022 సంవత్సరం పిడియాక్ట్ కేసు నమోదు అయ్యింది. అలాగే షేక్ మస్తాన్‌పై 57 కేసులు వున్నాయి. వీరిపై కడప, కావలి, కర్నూలు, బద్వేలు, ఇతర పోలీస్ స్టేషన్లలో సైతం పలు కేసులు వున్నాయి. ఫిర్యాదు అందిన పది రోజుల్లో నిందితులను అరెస్టు చేసి 35 లక్షల రూపాయల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్న పూతలపట్టు పోలీసులకు ఎస్పీ మణికంఠ చందోలు ప్రసంశాపత్రాలు అందజేశారు.


మంగళవారం మీడియా సమావేశంలో వరాలు వెల్లడిస్తున్న ఎస్పీ మణికంఠ చందోలు

# ఐక్యరాజ్యసమితిలో హిందీకి మరింత ప్రాధాన్యం

## విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు యార్లగడ్డ

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఐక్యరాజ్యసమితిలో హిందీ భాష వినియోగాన్ని ప్రోత్సహించే ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నదని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో శాశ్వత భారత రాయబారి కార్యాలయ ప్రధాన అధికారి పర్వతనేని హారీష్‌తో న్యూయార్క్‌లోని ఆయన కార్యాలయంలో సమావేశయ్యారు. హిందీ వినియోగానికి సంబంధించిన అనేక అంశాలను వీరిరువురు చర్చించారు. ఐక్యరాజ్యసమితి నుంచి హిందీలో వార్తలను ప్రసారం చేయడంతో పాటు హిందీ భాషను మరింత మందికి చేరువ చేసే ప్రాజెక్టును మరో 5 సంవత్సరాల పాటు పొడిగించేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి భారత్ ప్రతి ఏడాది ..13 కోట్లు అందజేస్తుందని, ప్రస్తుతం వెబ్‌సైట్ ద్వారా కొనసాగుతోన్న ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో ఒక ప్రత్యేక యాప్ ద్వారా మరింత బలోపేతం చేయాలని యోచన జరుగుతోందని తెలిపారు.ఆచార్య యార్లగడ్డ మాట్లాడుతూ, విదేశాంగమంత్రిగా అటల్ బిహారీ వాజ్‌పేయి ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించిన తొలి నేత అని, మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు కూడా హిందీలో ప్రసంగించారని గుర్తుచేశారు. అలాగే, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటనల సమయంలో వివిధ దేశాధినేతలతో హిందీలోనే చర్చలు జరుపుతున్నారని తెలిపారు.


భారత రాయబారి కార్యాలయ ప్రధాన అధికారి పర్వతనేని హారీష్‌తో యార్లగడ్డ

ప్రస్తుతం ఐక్యరాజ్యసమితిలో అరబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్ భాషలు అధికార భాషలుగా ఉన్నాయని, హిందీని కూడా అధికార భాషగా గుర్తింపు పొందేలా చేయడం అటల్ బిహారీ వాజ్‌పేయి కలగా ఉందని ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ ద్వారా చిరుధాన్యపు ఉత్పత్తుల విక్రయాలకు అవకాశం

## రాష్ట్ర వ్యవసాయశాఖ సంచాలకులు డిల్లీ రావు

**విజయవాడ,మార్చి 18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో జాతీయ ఆహార, పోషక భద్రతా పథకంలో చిరుధాన్యపంటల సాగు,ఉత్తమ యాజమాన్యం పద్ధతులు,నూతన ఆవిష్కరణలు అనే అంశం పై కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయశాఖ సంచాలకులు డిల్లీ రావు ప్రారంభోపన్యాసం చేస్తూ మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు సరైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించటానికి మధ్యాహ్నం భోజన పథకంలో రాగి జావను తప్పనిసరి చేసిందన్నారు.అందువలన రాగి పంట విస్తీర్ణం ,ఉత్పత్తి పెంచే దిశగా పరిశోధన , విస్తరణ విభాగాలు కార్యచరణ చేపట్టాలి అని తెలిపారు. చిరుధాన్యాలు సాగు చేసిన రైతులు వారి పంట ఉత్పత్తులను ప్రభుత్వపు ఆన్లైన్ వేదిక ఓయన్‌డిసి యాప్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.ఇందు వలన వారి ఉత్పత్తులు ఆ ఆప్ ద్వారా అందరి దృష్టిలో వుండటం జరుగు తుందన్నారు. తద్వారా సరియైన ప్రచారం జరిగి మంచి ధర పొందే అవకాశం వుందని తెలిపారు. తిరుపతి పరిశోధన స్థానం శాస్త్రవేత్త కరీముల్లా మాట్లాడుతూ మెషీన్‌కోత వల్ల పంటకోత వ్యర్థముల మిశ్రమాలు,మట్టి ,ఇసుక ,కలుపు గింజలు మొదలగునవి పంట ఉత్పత్తులలో కలిసి మార్కెట్ ధర రైతులుసరిగా పొందడం లేదన్నారు.

వాటిని అరికట్టడానికి మెషీన్ హార్వెస్ట్ యంత్రములతో కోతకు ముందే పంటలో కలుపు తీయటం ద్వారా ఈసమస్యను అదిగమించవచ్చుని తెలిపారు. రైతునేస్తం సంస్థ ప్రతినిధి కొర్రపాటి శ్రవణ్ వారి సంస్థ యొక్క చిరుధాన్యాలుతో తయారుచేసిన విలువ ఆధారిత ఉత్పత్తులైన కొర్ర బిస్కట్లు ,చిరు ధాన్యాలు మురుకులు ,పొడులు ప్రదర్శించారు .ప్యాకింగ్‌లో చేబట్టాల్సిన జాగ్రత్తలు తెలియ చేశారు. శాస్త్రవేత్త మాధవీలత మాట్లాడుతూ రాగి పంటలో తిరుమల 1096 రకము కంటే వకుళ రకానికిపంట దిగుబడికి ఎక్కువగా వస్తుం దని , మెడ విరుపు తెగులును తట్టుకుంటుందని తెలిపారు.శాస్త్ర వేత్తలు ప్రతిభశ్రీ కలుపు యాజమాన్యంపై, నాగ మణి తెగుళ్ల యాజమాన్యం పై ప్రసంగించారు.

ఏపీ సీడ్స్ జనరల్ మేనేజర్ డాక్టర్ జలంధర్ రామ్,తమ కేంద్రం వద్ద రాగులు లలో ఇంద్రవతి ,వేగవతి రకాలు 1000 క్వింటాళ్ల వరకు,కొర్రలలో యస్ఐఎ 3156,3159 రకాలు 90క్వింటాళ్లవరకు పూర్తిస్థాయిలో అందుబాటులో వున్నాయని తెలిపారు.

# గత ప్రభుత్వంలో రైతులకు అన్యాయం: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఐదేళ్లూ రైతులకు అన్నివిధాలా అన్యాయం చేశారని యాంత్రీకరణ పరికరాలు ఇవ్వలేదని కేంద్ర సాయంతో నిర్వహించే అనేక పథకాలను నిలిపేశారని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణపై శాసనసభలో మంత్రి మాట్లాడారు. 2014-19లో తెదేపా ప్రభుత్వం 3.27 లక్షల మంది రైతులకు రూ.1227 కోట్లతో యాంత్రీకరణ సాయం చేసింది. వైకాపా ప్రభుత్వం చివరి మూడేళ్లలో రూ.360 కోట్లే వెచ్చించింది. కమ్యూనిటీ హైర్ సెంటర్లు పేరిట వైకాపా నాయకులకు , కార్యకర్తలకు ట్రాక్టర్లను ఇచ్చారు. ట్రాక్టర్లు సరఫరా చేసిన కంపెనీలకు బకాయిలు పెట్టారు. డ్రిప్‌ను పూర్తిగా మూసేశారు. చివరి ఏడాది డ్రిప్ పరికరాలకు చెందిన రూ.1114 కోట్లు బకాయిలు పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.417 కోట్లు చెల్లించాం. లక్షహెక్టార్లలో 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పెట్టాం. గత ఐదేళ్లలో వ్యవసాయ అనుబంధ శాఖలకు చెందిన 80 పథకాలకు కేంద్రం నిధులిస్తే పైసా ఖర్చు చేయలేదు. కేంద్రం ఇచ్చిన 60 శాతం వాటా నిధులను మళ్లించడంతో ఆ పథకాలు మూతపడ్డాయి. ఈ పథకాలను మళ్లీ పునరుద్ధరించాం.ఈ నెలాఖరులోపు రూ.80కోట్లతో 42 వేల మంది రైతులకు యంత్ర పరికరాలు ఇవ్వనున్నాం. వైకాపా ప్రభుత్వం ఒక్క భూసార పరీక్షనూ చేయలేదు. మేం 3 లక్షల పరీక్షలు చేసి, కార్డులు ఇచ్చాం. రూ.70 కోట్లతో 875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ బ్యాంకులను స్థాపించేందుకు ప్రణాళిక రూపొం దించాం అని అచ్చెన్నాయుడు వివరించారు. రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదు అని కథనం వచ్చింది. మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాల్సి ఉంది. మార్క్ ఫెడ్‌కు బకాయిలు ఉన్నాయి. దానికి డబ్బులు ఇవ్వాలంటే కష్టంగా ఉంది. అయినా సరే కేంద్రంతో కలిసి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తాం అని చెప్పారు. అంతకుముందు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో తెదేపా హయాంలో అమలుచేసిన పథకాలన్నీ మళ్లీ అమలు చేస్తారని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. వైకాపా ప్రభుత్వం డ్రిప్‌ని నిలిపేసి రాయలసీమకు తీరని అన్యాయం చేసిందన్నారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డ్రోన్ల నిబంధనలు కఠినతరంగా ఉన్నాయని, సులభతరం చేయాలని కోరారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రైతులు బర్లీ పొగాకును ఎక్కువగా సాగుచేశారని ధర పడిపోయి ఇబ్బందులు పడుతున్నారని పొగాకు బోర్డు పట్టించుకోవడంలేదని న్యాయం చేయాలని కోరారు . కొందరు సభ్యులు నేరుగా సభలో ఫోన్లు మాట్లాడుతున్నారని, అత్యవసరం అయితే బయటకు వెళ్లి మాట్లాడాలని డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు సూచించారు. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో సహకార కేంద్ర బ్యాంకుల్లో భారీస్థాయిలో అవినీతి చోటుచేసుకుందని దీనిపై విచారణ సాగుతోందని దోషులు ఎంతటివారైనా చర్యలు తప్పవని మంత్రి చెప్పారు.

# పిచ్చిమ్మకు నివాళులర్పించిన వైఎస్ జగన్

## కుటుంబసభ్యులకు పరామర్శ

**కొరిశపాడు, మార్చి 18, ప్రభాతవార్త:** ఆదర్శ రైతు స్వర్గీయ యర్రం చినపోలిరెడ్డి సతీమణి, రాజ్యసభ సభ్యులు, వైసిపి రాష్ట్ర నాయకులు వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి యర్రం పిచ్చిమ్మ సోమవారం మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మంగళవారం మేదరమెట్ల చేరుకుని యర్రం పిచ్చిమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. వైవి సుబ్బారెడ్డి స్వయాన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చిన్నాన్న మంగళవారం యర్రం పిచ్చిమ్మ పార్థివ దేహానికి ఒంగోలులోని వైవి భద్రారెడ్డి స్వగ్రహం నుండి యర్రం చినపోలిరెడ్డి స్వగ్రామమైన మేదరమెట్లలోని వారి స్వగృహానికి తరలించి, బంధు మిత్రులు, గ్రామస్థులు, దర్శనార్థం మధ్యాహ్నం వరకు వుంచారు. ఈ నేపద్యంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి నుండి మంగళవారం హెలికా ఫ్టర్‌లో మేదరమెట్లకు చేరుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కన్వాయ్‌తో వైవి వారి నివాసానికి చేరుకున్నారు. యర్రం పిచ్చిమ్మ పార్థివదేహానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడే వున్న వైవి సుబ్బారెడ్డి, వైవి భద్రారెడ్డిలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలను ప్రత్యేకంగా ఆలింగనం చేసుకుని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యుల అందరితో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కూర్చుని మాట్లాడారు.

**పిచ్చిమ్మకు నివాళులర్పించిన విజయమ్మ:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సతీమణి, ప్రస్తుత తాజా మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తల్లి వైఎస్ విజయమ్మ కూడ యర్రం పిచ్చిమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అమె సోమవారమే ఒంగోలుకు చేరుకున్నారు. మంగళవారం మేదరమెట్లకు కూడ వచ్చి పిచ్చిమ్మకు నివాళులర్పించి, కుటుంబసభ్యులందరినీ పరామర్శించారు.

**పిచ్చిమ్మకు పలువురు నేతల నివాళి:** యర్రం పిచ్చిమ్మకు రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన వైసిపి నేతలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపిలు, మాజీ ఎమ్మెల్యేలు నివాళులర్పించిన వారిలో వున్నారు. ప్రధానంగా ప్రకాశంజిల్లా జడ్‌పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, భూమన కరుణకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మేరగ నాగార్జున, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, అన్నారాంబాబు, కె.నారాయణ స్వామి, ఆదిమూలపు సురేష్, కరణం వెంకటేష్, చుండూరి రవిబాబు, రవీంద్రర్‌రెడ్డి, అంబటి రాంబాబు, టిజె సుధాకరర్ బాబు, పానెం చిన హనిమిరెడ్డి, జి.మధుసుధానరెడ్డి, వరికూటి ఆశోక్ బాబు, విడదల రజని, జంకె వెంకటరెడ్డి, రాంరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, కెవి రమణరెడ్డి, ఎస్ శ్రీనివాసరెడ్డి, ఎం.వెంకారెడ్డి, తూమాటి మాధవరావు, జోగి రమేష్, తోపాటు అద్దంకి నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతి నిధులు, మాజ ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు ,అభిమానులు వున్నారు.


యర్రం పిచ్చిమ్మ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న వై.ఎస్.జగన్, విజయమ్మ

# జిల్లా గెజిట్‌లో గ్రామపంచాయతీల ఆస్తుల వివరాలు

**విజయవాడ మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ పంచాయతీల ఆస్తుల వివరాలను జిల్లా గెజిట్‌లో ప్రచురించేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌ను రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. చర్యల వివరాలను తదుపరి విచారణనాటికి న్యాయస్థానికి చెప్పాలని స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, పంచాయతీరాజ్ కమిషనర్, భూపరిపాలన ప్రధాన కమిషనర్, జిల్లా కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు తదితరులకు ఈ మేరకు నోటీసులిచ్చింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. పిటిషనర్ తరపు న్యాయవాది ఏలూరు శేష మహేష్‌బాబు వాదనలు వినిపిస్తూ ఏపీ గ్రామ పంచాయతీ నిబంధనలు-2011 ప్రకారం గ్రామ పంచాయతీకి సంబంధించిన భూముల జాబితాను సిద్ధం చేసి గెజిట్‌లో ప్రచురించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు, తహాసీల్దార్, జిల్లా పంచాయతీ అధికారి, కలెక్టర్లపై ఉందని పేర్కొన్నారు. గెజిట్ ప్రచురిస్తే ఆస్తుల రక్షణతోపాటు ఆక్రమణలపై చర్యలకు అవకాశముంటుందని తెలిపారు. వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం పంచాయతీ ఆస్తులను గుర్తించి జిల్లా గెజిట్‌లో ప్రచురించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ కమిషనర్‌ను ఆదేశించింది. విచారణను ఏప్రిల్ 30కి వాయిదా వేసింది.

# ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల సస్పెన్షన్

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇరిగేషన్ శాఖ.జారీ చేసింది. బదిలీలలో భాగంగా శ్రీశైలం ప్రాజెక్ట్ కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గా ఎస్. మల్లిఖార్జున రావు, ఎస్. లక్ష్మీనాయక్‌లు బదిలీ అయ్యారు. అయినప్పటికి వారు విధుల్లో చేరలేదు.దాంతో ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుకు ఇరిగేషన్ శాఖ ఉన్నతా ధికారులు సంజాయిషీ నోటీసులు జారీ చేసారు.అయినప్పటికి వారు ఇంక విధులలో చేరనందున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎస్. మల్లిఖార్జునరావు, ఎస్. లక్ష్మీనాయక్ లను క్రమశిక్షణా చర్యల కింద సస్పెండ్ చేసారు.

# అత్త మీద కోపం దుత్త మీద చూపిస్తారా సిఎంగారు: వైఎస్ షర్మిల

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లుంది ముఖ్యమంత్రి చంద్రబాబు తీరు ఉందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆరోపించారు. అనాడు జగన్ చేసిన తప్పే నేడు చంద్రబాబు చేస్తున్నారు. ఆరోగ్య విశ్వవిద్యాలయానికి అధికారంలో ఉండగా స్వర్గీయ ఎన్టీర్ పేరు మార్చి వైకాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొందన్నారు. జగన్ అప్పుడు ఎన్టీఆర్ అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా చేస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం మహానేత వైఎస్సార్ పేరు చెరిపి ప్రతీకారం తీర్చుకుంటుందన్నారు. కోట్లాది మంది తెలుగు ప్రజల హృదయాలను గాయపరిచింది. వైఎస్సాఆర్ జిల్లాను తిరిగి వైఎస్సార్ కడప జిల్లా పేరుతో సవరించడంలో అభ్యంతరం లేకపోయినప్పటికి, కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరును తీసెయ్యడాన్ని ఖండిస్తున్నామన్నారు. వైఎస్సాఆర్ అంటే చంద్రబాబుకు ఎందుకింత కక్ష అని అడుగుతున్నామన్నారు.వైఎస్సార్ జిల్లాలో తిరిగి కడప పేరు చేర్చినప్పుడు విజయవాడ కేంద్రంగా ఉన్న ఎన్టీఆర్ జిల్లాకు ఎన్టీఆర్ విజయవాడ అనో లేక పాత కృష్ణ జిల్లాకు ఎన్టీఆర్ కృష్ణా జిల్లాగా పేరు ఎందుకు మార్చలేదు అని ప్రశ్నిస్తున్నామన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి.దేశంలోనే సంక్షేమ పథకాలకు ఆధ్యుడు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నేత.ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు , పెన్షన్లు లాంటి ప్రజాకర్షక పథకాలకు రూపశిల్పి మహానేత. ఇంట్లో దేవుడి ఫోటోల పక్కన వైఎస్సార్ ఫోటో పెట్టుకొని.. పూజిస్తున్న గొప్ప నేతకు రాజకీయాలు ఆపాదించడం సరైంది కాదన్నారు.ఇది ఆయనకు ఇచ్చే గౌరవం అంతకన్నా కాదు. ఆయన ఏ ఒక్కరి సొత్తు కాదు. తెలుగు వారందరి సొత్తు అన్నారు.

19-3Pg5.qxd:19-3Pg5.qxd 1/1/02 5:49 AM Page 1



# గాజాపై మళ్లీ ఇజ్రాయెల్ భీకర దాడులు

## 300 దాటిన మృతుల సంఖ్య



**టెల్ అవీవ్, మార్చి 18:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమవడంతో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఓవైపు కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపుపై చర్చలకు సిద్ధమవుతుండగా.. గాజాపై టెల్‌అవీవ్ వైమానిక దాడులతో విరుచుకు పడింది. సోమవారం రాత్రి నుంచి పలు ప్రాంతాల్లో జరిపిన ఈ భీకర దాడుల్లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకు కనీసం 330 మంది మృతి చెందినట్లు గాజా సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ వెల్లడించింది.
మృతుల్లో అత్యధికంగా మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఏజెన్సీ పేర్కొంది. ఈ దాడుల కారణంగా మరో 150 మందికిపైగా గాయపడినట్లు తెలిపింది. ఖాన్‌యూనిస్, రఫా, ఉత్తర గాజా, గాజాసిటీ ప్రాంతాల్లో ఈ వైమానిక దాడులు చోటుచేసుకున్నాయి. గాజా స్ట్రిప్‌లో జరిగిన దాడుల్లో హమాస్ పోలీసు, ఇంటర్నల్ సెక్యూరిటీ హెడ్ మహ్మద్ అబు వత్ఫా కూడా మరణించినట్లు తెలిసింది.

**ఒప్పందాన్ని అంగీకరించకపోవడం వల్లే..**

దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులకు ఆదేశించినట్లు తెలిపారు. 'మా బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోంది. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ ప్రతిపాదించిన కాల్పుల ఒప్పందం కొనసాగింపును తిరస్కరించింది. ఈ నేపథ్యంలోనే దాడులకు ఆదేశించాం. యుద్ధం లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోంది' అని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటి నుంచి హమాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**తూర్పు గాజాను ఖాళీ చేయండి..**

అటు ఐడీఎఫ్ కూడా దీనిపై ప్రకటన చేసింది. హమాస్ ఉగ్ర ముఠాకు చెందిన ప్రాంతాలను లక్ష్యంగా చేసుకునే భీకర దాడులకు పాల్పడుతున్నట్లు పేర్కొంది. మరోవైపు, హమాస్ నుంచి ప్రతీకర దాడుల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో గాజా సరిహద్దు ప్రాంతాల్లోని స్కూళ్లను మూసివేయాలని ఇజ్రాయెల్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఇక, ఈ దాడుల దృష్ట్యా తూర్పు గాజాలోని ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ మిలిటరీ ఆదేశించింది. ఆ ప్రాంతంలో మరిన్నిదాడులు చేపడుతామని హెచ్చరించింది.
తాజా పరిణామలను హమాస్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడులతో ఇజ్రాయెల్ తమ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఇటీవల ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. దాదాపు 30 మందికిపైగా తమ చెరలోని బందీలను మిలిటెంట్ సంస్థ విడుదల చేయగా.. ప్రతిగా 2 వేల మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. ఈ క్రమంలోనే రెండో దశ కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. అయితే, అవి అమలు దిశగా అడుగులు పడలేదు. మరోవైపు రంజాన్ నేపథ్యంలో తొలి దశ ఒప్పందాన్ని ఏప్రిల్ 20 వరకు కొనసాగించాలని అమెరికా ప్రత్యేక రాయబారి ప్రతిపాదించారు. దీనికి టెల్‌అవీవ్ అంగీకరించగా.. హమాస్ నిరాకరించింది.
ఈ నేపథ్యంలో హమాస్‌పై ఒత్తిడి తెచ్చేందుకు నెతన్యాహు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా గాజాకు వెళ్లే మానవతా సాయాన్ని అడ్డుకోవడంతో పాటు కరెంటు సరఫరాను ఇజ్రాయెల్ నిలిపివేసింది.



# బలోచ్ వేర్పాటువాదుల అణచివేతకు చైనా బలగాలు?

**బీజింగ్, మార్చి 18:** పాకిస్థాన్‌లో బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ దాడులు పెరుగుతున్న వేళ చైనా కీలక చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. బీజింగ్‌కు చెందిన ప్రైవేటు భద్రతా దళాలను పాక్‌కు మద్దతుగా మోహరించాలన్నది దీని సారాంశం. ఇటీవల సీపెక్ ప్రాజెక్టులోని వర్కర్లను, ఇంజినీర్లను కాపాడేందుకు తమ దేశానికి చెందిన ప్రైవేటు భద్రతా బృందాలు, మిలిటరీ సిబ్బందిని నియమించేందుకు వీలుగా ఓ ఒప్పందంపై సంతకం చేసింది. దీని కింద డెవ్వే సెక్యూరిటీ ఫ్రాంటియర్ గ్రూప్, చైనా ఓవర్సీస్ సెక్యూరిటీ గ్రూప్, హుయాక్సిన్ ఝూంగ్‌షాన్ సెక్యూరిటీ సర్వీస్ సంస్థలు పాక్‌లోని చైనా జాతీయుల భద్రతను పర్యవేక్షించనున్నాయి. బలోచ్ తిరుగుబాటుదారుల దాడుల నేపథ్యంలో చైనా జాతీయుల భద్రత ప్రధానంగా మారింది. గతేడాది ఇద్దరు చైనా జాతీయులపై ఆత్మాహుతి దాడి జరిగిన విషయం తెలిసిందే. తాజాగా బీఎల్ఏ కార్యకలాపాలు ఊపందుకున్న నేపథ్యంలో పాక్‌లో బీజింగ్ దళాలను మోహరించే అవకాశాలున్నట్లు ఇంటెలిజెన్స్ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రాంతంలో చైనా బలగాల మోహరింపులో ఇది కీలక అడుగుగా మారనుంది.
మరోవైపు పాక్-చైనా సంయుక్త సెక్యూరిటీ కంపెనీ ఏర్పాటు చేయాలని బీజింగ్ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. సీపెక్‌లోని ప్రాజెక్టులు, ఉద్యోగుల రక్షణ బాధ్యతల కోసం దీనిని వినియోగించాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో యాంటీ టెర్రరిజం కోఆపరేషన్ అగ్రిమెంట్‌పై సంతకం చేయాలని చైనా కోరుతోంది. ఇదే జరిగితే డ్రాగన్ సైన్యం అధికారికంగా అడుగుపెట్టేందుకు అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం చైనా-పాక్ ఎకనామిక్ కారిడార్‌లో దాదాపు 30 వేల చైనా జాతీయులు పనిచేస్తున్నారు. వారి భద్రతే ప్రధానఅంశంగా మారింది. ముఖ్యంగా బలోచిస్థాన్, గ్వదార్ ప్రాంతాల్లో ముప్పు మరింత తీవ్రంగా ఉంది.



# దిహులి మారణకాండలో ముగ్గురు నిందితులకు మరణశిక్ష

## ప్రయాగరాజ్ సెషన్స్‌కోర్టు సంచలన తీర్పు

**ఫిరోజాబాద్(యూపి), మార్చి 18:** దాదాపు 44 ఏళ్లనాటి దళితుల సామూహిక హత్యల కేసులో ప్రత్యేక కోర్టు ముగ్గురు దోషులకు కోర్టు మరణశిక్ష విధించింది. ఇద్దరు దోషులకు ఒక్కొక్కరికి రూ.2లక్షలు, మరో దోషికి రూ.లక్ష జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించింది. ఫిరోజాబాద్‌లోని జస్రానాలోని దిహులి గ్రామంలో 1981 నవంబర్ 24న జరిగిన 24మంది దళితుల ఊచకోత కేసులో కోర్టు తీర్పును వెల్లడించింది. ఆ తర్వాత నిందితులను మైన్‌పురి జిల్లా జైలుకు తరలించారు. ఈ కేసులో నిందితులైన కెప్టెన్ సింగ్, రాంసేవక్, రాంప్‌లను భారీ భద్రత మధ్య మెయిన్‌పురి జిల్లా నుంచి పోలీసులు ఉదయం 11.30 గంటలకు ఏడీజే స్పెషల్ రాబరీ ఇందిరా సింగ్ కోర్టులో హాజరుపరిచారు. విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ తరఫున రోహిత్ శుక్లా కోర్టు ఎదుట వాదనలు వినిపించారు. మారణ హోమం కేసులో సాక్ష్యాలను పరిశీలించి.. నిందితులకు మరణశిక్ష విధించాలని కోర్టును కోరారు. కేసులో వాదనలు విన్న కోర్టు దోషులుగా తేలిన కెప్టెన్ సింగ్, రాంసేవక్, రాంపాల్‌కు మరణశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించింది. న్యాయమూర్తి తీర్పును ప్రకటించిన తర్వాత ముగ్గురు దోషులు కోర్టులోనే విలపించారు. వారి బంధువులు సైతం కంటతడిపెట్టారు. కోర్టు నిందితులకు 30 రోజుల్లోగా మరణశిక్షకు వ్యతిరేకంగా హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. కోర్టుతీర్పు నేపథ్యంలో 14 రోజుల పాటు దోషులు జైలులోని క్వారంటైన్ బ్యారక్‌లో ఉండనున్నారు.

# పిస్టల్‌తో వైష్ణోదేవి ఆలయంలోకి భక్తురాలు

**జమ్ము, మార్చి 18:** ఢిల్లీనుంచి వచ్చిన ఒక భక్తురాలు లోడెడ్ పిస్టల్‌తో వైష్ణోదేవి ఆలయంలోకి ప్రవేశించడం వివాదాస్పదం అయింది. ఆలయంలో భద్రత కొరవడిందని భక్తులు మండిపడుతున్నారు. జమ్ములోని రైజీజిల్లా త్రికూట పర్వతంపై నెలకొన్న మాతా వైష్ణోదేవి ఆలయాన్ని లక్షలాదిగా భక్తులు దర్శనానికి వస్తుంటారు. జ్యోతి గుప్తా అనే రిటైర్డ్ పోలీస్ కానిస్టేబుల్ ఆరు రౌండ్ల గుళ్లతో ఉన్న పిస్టల్‌ను తీసుకుని వచ్చింది. ఈనెల 14-15 తేదీల్లో తెల్లవారు జామున గుప్తా ప్రధాన మందిరం చెక్‌పాయింట్ వద్ద తనిఖీల్లో బయటపడింది. అధికారుల వివరాలప్రకారం గుప్తాకు ఉన్న తుపాకి లైసెన్స్ రెండేళ్లక్రితమే కాలంచెల్లిందని అధికారులు తెలిపారు. ఈ మహిళ ఢిల్లీ పోలీస్ శాఖలో పనిచేస్తున్నట్లు చెప్పిందని భద్రతా అధికారులు చెప్పారు. ఎస్పీ పరమీందర్‌సింగ్ మాట్లాడుతూ ఢిల్లీ మహిళను అరెస్టు చేసామని, అయితే విచారణలో ఆమె ఢిల్లీపోలీస్‌శాఖలో పనిచేయడం లేదని తేలిందన్నారు. ఆమె తుపాకీకి లైసెన్స్ ముగిగిపోయిందని, రైజీ పోలీసులు ఆమెను అరెస్టు చేసి తుపాకిని స్వాధీనంచేసుకున్నారని చెప్పారు. ఇందుకు సంబంధించి ఖాత్రాలోని భావన్‌పోలీస్‌స్టేషన్‌లో ఇందుకు సంబంధించి కేసునమోదయిందన్నారు. ఆయుధచట్టం కింద కూడా మరో కేసునమోదు చేసినట్లు ఎస్ఎస్‌పీ చెప్పారు.

# ప్రభుత్వ సిబ్బంది ఖాతాల్లోకి ప్రకృతి వైపరీత్యాల నిధులు

## రూ.23.81 కోట్ల నిధులు మళ్లింపు జరిగిందని కాగ్ చురకలు

**భోపాల్, మార్చి 18:** ప్రకృతి వైపరీత్యాల్లో బాధిత కుటుంబాలకు సాయం అందించేందుకు కేటాయించిన 23.81 కోట్ల సొమ్ములు ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాల్లోకి మళ్లించారని నిబంధనలకు విరుద్ధమని కమ్‌ట్రోలర్ ఆడిటర్‌జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని నిలదీసింది. ప్రభుత్వ ఉద్యోగులు, వారి బంధువులు, ఇతర అనధికారిక, అర్హతలేని వ్యక్తులకు 13 జిల్లాల్లో ఈ పంపిణీజరిగిందని కాగ్ తన నివేదికలో పొందుపరిచింది. మధ్యప్రదేశ్‌లోని 13జిల్లాలు అంటే సియోని, షియోపూర్, సేహోర్, శివ్‌పురి, దేవాస్, ఛతార్‌పూర్; ఖాండ్వా, మంద్‌సౌర్,రైసెన్, దామోహ్, సాత్నా, అగర్ మాల్వా, విదిశా జిల్లాల్లో ఈ అక్రమ పంపిణీలు జరిగినట్లు కాగ్ వెల్లడించింది. మొత్తంలో 238.81 కోట్లు, 21.14 కోట్లు సొమ్ములను అనధికారిక, అనర్హుల ఖాతాల్లోకి మళ్లించారని, 2.67 కోట్లు మాత్రం ప్రభుత్వ ఉద్యోగులు, వారి బంధువుల ఖాతాల్లోకి మళ్లించినట్లు తేలింది. వాస్తవానికి ఈ సొమ్ము ప్రకృతి వైపరీత్యాల్లో సర్వం కోల్పోయిన బాధితులు, ఉరుములు, పిడుగుపాటుకు మృతిచెందినవారు.తుపానులు, కరవు కాటకాల్లో బాధితులు, వర్షాలు, వరదలు, ప్రమాదాలకు గురయిన బాధిత కుటుంబాలతో పాటు పాముకరిచి మృతిచెందిన కుటుంబాలకు అందించాల్సిన సాయం నిధులు అని కాగ్ తేల్చింది. ప్రభుత్వ సిబ్బంది గ్లోబల్ బడ్జెట్ వ్యవస్థలో ఉన్న అవకతవకలను ఆసరాగా చేసుకుని సమీకృత ఆర్థిక పర్యవేక్షణ సమాచార వ్యవస్థలోని లొసుగుల ఆధారంగా సొమ్ముచేసుకున్నట్లు తేలింది. బోగస్ మంజూరు ఉత్తర్వులను సిద్ధంచేసి బోగస్ లబ్ధిదారులను కూడా ఎంపికచేసి వారికి ఈపేమెంట్‌చేసేందుకుగాను ఉద్యోగులు, వారి బంధుల ఖాతాల్లోకి ఈ సొమ్మును బదలాయించారు. ఒక్క సియోని జిల్లాలోనే 11.79 కోట్లు ఇలా బదలాయింపు జరిగింది. 59 ఖాతాల్లోకి 291 నకలీ ఉత్తర్వులు 201 పిడుగుపాటు మృతులు, 90 పాముకరిచి మృతిచెందిన కుటుంబాలకు అన్నట్లుగా పంపిణీ చేసారు. షియోపూర్‌లో కూడా 3.36 కోట్ల మేర ఇలా అనర్హులకు, బోగస్ లబ్ధిదారులకు పంపిణీ చేసారు. డ్రాయింగ్, డిస్బర్సింగ్ అధికారులు కుమ్మక్కయితేనే ఈ వ్యవస్థనడుస్తుందని ట్రెజరీ అధికారుల హస్తం లేకుండా ఇలా జరగదని కూడా కాగ్ తేల్చింది. నివేదిక వెల్లడికాగానే నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు ఒక తహసీల్దార్, మరో నాయిబ్ తహసీల్దార్‌లనున సియోని జిల్లాలో సస్పెండ్‌చేసారు. ఒక ఉద్యోగిపై కేసు కూడా నమోదయింది. శాఖాపరంగా ఈ మొత్తం సిబ్బందిపై దర్యాప్తునుప్రారంభించాడు. అలాగే మరోక కేసుపరంగా మెజిస్టీరియల్ విచారణ కూడా ప్రారంభించారు. షియోపూర్ జిల్లాలో పునరావాసం సొమ్ము ప్రభుత్వ సిబ్బందికి బదలాయించారు. 2021లో వరదబాధితులకు ఇవ్వాల్సిన ఈ సొమ్ము మొత్తం ఇతరులకు లాభపడింది. జిల్లాస్థాయిలో ఒక టీమ్‌ను ఏర్పాటు చేసి ఈమొత్తం భాగోతంపై దర్యాప్తునకు ఆదేశించారు. ఇప్పటికే 11 లక్షలు రికవరీచేసారు. పొరుగుననే ఉన్న శివపురి జిల్లాలోకూడా కరువుబాధితులకు ఇవ్వాల్సిన నిధులు బదలీ చేసారు. ప్రభుత్వ ఉద్యోగి సస్పెండ్ కాగా మరో ముగ్గురిని కేసులో నమోదుచేసారు.

# ఎంఎన్‌జీరేగా నిధులకోతపై సోనియా మండిపాటు

## యుపిఎ ప్రభుత్వం తెచ్చిందని కోతలు పెడుతున్న సర్కార్



**న్యూఢిల్లీ, మార్చి 18:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజీఎన్‌రేగాకు బడ్జెట్‌లో నిధుల కోతపై రాజ్యసభ ఎంపి సోనియాగాంధీ తీవ్రనిరసన తెలిపారు. బడ్జెట్ అనంతర చర్చలోభాగంగా మంగళవారం రాజ్యసభలో ఆమె మాట్లాడారు. ప్రస్తుత యంత్రాంగం ఈపథకాన్ని నిర్వీర్యంచేయాలని చూస్తోందని యుపిఎ ప్రభుత్వంలో డా.మన్మోహన్‌సింగ్ హయాంలో ఈ పథకం ప్రారంభించిన అంశాన్ని ఆమె గుర్తుచేసారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ఈపథకాన్ని కనుమరుగు చేయాలని చూస్తోందని, బడ్జెట్‌కేటాయింపులు 86 వేల కోట్ల వద్దనే నిలిచిపోయాయని ఆమె ప్రశ్నించారు. వాస్తవానికి కేటాయింపులు నాలుగువేల కోట్లు తగ్గించారని, అంచనాలు మాత్రం కేటాయించిన నిధులకంటే 20శాతం ఎక్కువ ఉన్నాయని ఈ నిధులు పెండింగ్ బకాయిలు చెల్లించేందుకు మాత్రమే సరిపోతాయని ఆమె అన్నారు.
ఎంఎన్జీరేగా పథకంలో అనేక సమస్యలు, సవాళ్లు ఎదురవుతున్నాయని, ఆధార్‌సహిత చెల్లింపుల వ్యవస్థ తప్పనిసరి చేసారని నేషనల్ మొబైల్ మానిటరింగ్ వ్యవస్థలో చెల్లింపుల్లో ఎక్కువ జాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఈపథకం మరింత విస్తరించేందుకు వీలుగా రోజువారి భృతిని రూ.400కు పెంచాలని సోనియా విజ్ఞప్తిచేసారు. అంతేకాకుండా ప్రభుత్వం తప్పనిసరి నిబంధనలను తొలగించాలని, ఆధార్ చెల్లింపులు, ఎన్బీఎంఎస్ వ్యవస్థలను తొలగించాలని కోరారు. ఎంఎన్జీరేగాలో పనిదినాలు 100 నుంచి 150 రోజులకు పెంచాలనికోరారు. గ్రామీణప్రాంతంలో ఉన్న లక్షలాది మంది నిరుపేద కూలీలకు ఈ పొడిగింపు ఎంతో మేలు చేస్తుందని ఆమె కోరారు. ఆర్థికభద్రతను ఇస్తుందన్నారు.

# లెబనీస్ వైద్యురాలిపై అమెరికా బహిష్కరణ వేటు





## ట్రంప్ ఫొటోతో బైబై

**వాషింగ్టన్, మార్చి 18:** రోడ్ ఐలాండ్‌లో కిడ్నీ మార్పిడి స్పెషలిస్టుగా పనిచేస్తున్న లెబనీస్ డాక్టర్ రాషా అలవీకి హెజ్‌బొల్లాతో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ.. అమెరికా తమ దేశం నుంచి బహిష్కరించింది. ఈ నేపథ్యంలో వైట్‌హౌస్ చేసిన పోస్టు వైరల్‌గా మారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బై చెప్తున్నట్లుగా ఉన్న ఫొటోను షేర్ చేస్తూ.. బైబై రాషా అంటూ రాసుకొచ్చింది. గతవారం బోస్టన్ లోగాన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న రాషాను అమెరికా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల లెబనాన్ పర్యటనకు వెళ్లిన రాషా ఫిబ్రవరి 23న జరిగిన 'హెజ్‌బొల్లా' మాజీ అధినేత హసన్ నస్రల్లా (64) అంత్యక్రియలకు హాజరయినట్లు దర్యాప్తులో అంగీకరించిందని అన్నారు. అంతేకాకుండా ఆమె ఫోన్‌లో నస్రల్లా, ఇతర హెజ్‌బొల్లా నేతల ఫొటోలు ఉన్నాయని.. కాగా బోస్టన్ చేరుకునే ముందు రాషా వాటిని తొలగించారని పేర్కొన్నారు. ఈ విషయంపై ప్రశ్నించగా వారి రాజకీయ కార్యకలాపాల గురించి కాకుండా.. మతపరమైన, ఆధ్యాత్మిక బోధనల విషయంలో తాను హెజ్‌బొల్లా నేతలను అనుసరిస్తానని పేర్కొన్నట్లు తెలిపారు. తీవ్రవాద సంబంధాలు ఉన్న వీసాదారులపై విస్తృత చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఆమెకు హెజ్‌బొల్లాతో సంబంధాలు ఉన్నాయని తెలియడంతో దేశం నుంచి బహిష్కరించినట్లు వెల్లడించారు.
వీసా అనేది ఒక ప్రత్యేక హక్కు అని.. కానీ అమెరికన్లను హతమార్చే ఉగ్రవాదులకు మద్దతు ఇవ్వడం వల్ల రాషా వీసా జారీని తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. ఇదేవిధంగా ఇటీవల కొలంబియా విశ్వవిద్యాలయంలో ఒక పాలస్తీనా కార్యకర్తను అరెస్టు చేశామని, మరొక విద్యార్థి వీసా రద్దు చేశామన్నారు. 34 యేళ్ల రాషా బ్రౌన్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్‌గా పనిచేయడానికి హెచ్-1బి వీసా ద్వారా అమెరికాకు వెళ్లింది. ఆమెను హెజ్‌బొల్లా మద్దతుదారుగా గుర్తించిన యుఎస్ అధికారులు వెంటనే దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు చేపట్టారు. అయితే హఠాత్తుగా ఆమెను దేశం నుంచి బహిష్కరించడాన్ని రాషా తరఫు లాయర్లు వ్యతిరేకించారు. ఈ విషయంపై చట్టపరమైన పోరాటాన్ని కొనసాగిస్తామని రాషా తరఫు న్యాయవాది పేర్కొన్నారు.

# లోక్‌సభ విపక్షనేతను కూడా మాట్లాడేందుకు అనుమతించలేదు

## ఎల్వోపీ నేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, మార్చి 18:** మహాకుంభ్‌పై మోడీ ప్రకటన తర్వాత నిరసనల మధ్య వాయిదా పడిన లోక్‌సభలో ప్రతిపక్ష నేత మాట్లాడేందుకు అవకాశం కూడా ఇవ్వకుండా వాయిదా పడుతోందని లోక్‌సభ ఎల్వోపీ రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. విపక్షనాయకుడికి మాట్లాడే అవకాశం ఉంటుందని ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉందని, నవీనభారతావనిలో ఎల్వోపీకి అవకాశం మాత్రం రాదని ఆయన ఎద్దేవాచేసారు. వాయిదాపడిన తర్వాత పార్లమెంటు బయట మీడియాతో మాట్లాడిన రాహుల్‌గాంధీ ప్రధాని మహాకుంభ్‌ప్రస్తావన తెచ్చేముందు జనవరి 29న జరిగిన తొక్కిసలాటలో మరణించిన 30 మందికి కనీసం సంతాపంఅయినా ప్రకటించాల్సి ఉందని పేర్కొన్నారు. అవేమీలేకుండా మహాకుంభ్ ఐక్యత తెచ్చిందని, ప్రపంచాన్ని మొత్తం ఏకంచేసిందంటూ ప్రసంగించారని ఆయన అన్నారు. మహాకుంభ్ విజయవంతంగా నిర్వహించామని మోడీచేసిన వ్యాఖ్యలపై లోక్‌సభలో విపక్షం మండిపడిన సంగతి తెలిసిందే. తీవ్రనిరసనల మధ్య లోక్‌సభ బుధవారానికి వాయిదాపడింది. ప్రధాని వ్యాఖ్యలకు నిరసన తెలుపుతూ అనేకమంది ప్రతిపక్ష ఎంపిలు తమ సీట్లవద్దనుంచే నిరసన తెలిపారు. కకుంభ్ అనేది మన సంస్కృతి సాంప్రదాయానికి నిదర్శనమని, చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబిస్తుందని రాహుల్ పేర్కొంటూ అలాంటి భారీ ఎత్తున నిర్వహించినట్లు చెపుతున్న ప్రధానిమోడీ మహాకుంభ్ తొక్కిసలాటలో మృతులకు కనీసం సభలో సంతాపం కూడా తెలియజేయకపోవడం విచారకరమని రాహుల్ అన్నారు. మహాకుంభ్‌కు వెళ్లిన యువతకు ఉపాధి ప్రస్తావన కూడా తీసుకురాలేదని, మహాకుంభ్‌తోపాటు నిరుద్యోగంపైనా ప్రధాని స్పందించాలని కాంగ్రెస్‌నేత రాహుల్ అన్నారు. మమ్మల్ని మాట్లాడేందుకు కూడా అనుమతించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా మాట్లాడుతూ ప్రతిపక్షాన్ని మాట్లాడేందుకు అనుమతించాలని కోరారు. మహాకుంభ్‌లాంటి అత్యంత భారీ కార్యక్రమం భారత్‌నిర్వహించే సామర్థ్యం ఉందా అని ప్రశ్నించినవారికి సమాధానంగా మహాకుంభ్ విజయవంతం అయిందని మోడీ తన ప్రసంగంలోపేర్కొన్నారు. వికసితభారత్ స్ఫూర్తిని మహాకుంభ్ చాటిచెప్పిందన్నారు.

# చిన్నకేసుల్లోకూడా బెయిల్ తిరస్కృతి మంచిదికాదు

## దిగువ కోర్టులకు సుప్రీం బెంచ్ చురకలు

**న్యూఢిల్లీ, మార్చి 18:** దిగువకోర్టుల్లో బెయిల్ పిటిషన్లను లెక్కకు మించి తిరస్కరణకు గురవుతుండటంపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. తీవ్రస్థాయి కేసులు కాకపోయినప్పటికీ బెయిల్ అభ్యర్థనలను తిరస్కరించడంపై సుప్రీం కోర్టు తీవ్రంగాపరిగణించింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, ఉజ్జల్‌బూయాన్‌లతోకూడిన బెంచ్ ప్రజాస్వామ్య దేశం ఎంతమాత్రం పోలీస్ ప్రభుత్వంగా కొనసాగకూడదని, చట్టం అమలుచేసే సంస్థలు ఏకపక్షంగా అధికారాలను ప్రయోగించి వ్యక్తులను ఎలాంటి సహేతుకమైన కారణం లేకుండా అదుపులోకి తీసుకోవడం ఎంతమాత్రం మంచి సాంప్రదాయం కాదన్నారు. రెండు దశాబ్దాల క్రితం బెయిల్ అభ్యర్థనలు చిన్న కేసుల్లో అత్యంత అరుదుగా హైకోర్టువరకూ వచ్చేవని, ఇపుడు నేరుగా సుప్రీం కోర్టు వరకూ వస్తున్నాయని, దీనిపై ట్రయల్ కోర్టుల పనితీరును సందేహించాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తంచేసారు. బెయిల్ అభ్యర్థనలను ట్రయల్ కోర్టు స్థాయిలోనే పరిష్కరించాలని, బెయిల్ అభ్యర్థనల్లో అనవసర భారం పెంచుతున్నారని జస్టిస్ ఓఖా చురకలువేసారు. బెయిల్ అభ్యర్థనలపై సుప్రీంకోర్టు మండిపడటం ఇదేమీ కొత్త కాదు. పదేపదే దిగువకోర్టులు, హైకోర్టులకు బెయిల్‌మంజూరులో సడలింపుల వైఖరితో ఉండాలని సూచించింది. మైనర్ తీవ్రతలేని కేసుల్లో బెయిల్ ఎందుకు మంజూరుచేయడం లేదని మండిపడ్డారు. ఒక మోసం కేసులో నిందితుడుగా ఉన్న వ్యక్తిని రెండేళ్లుగా కస్టడీలోనే కొనసాగించడంపై సుప్రీంకోర్టు మండిపడింది. నిందితుడి బెయిల్ అభ్యర్థన దిగువకోర్టు, గుజరాత్ హైకోర్టులు రెండూ తిరస్కరించాయని, దర్యాప్తు పూర్తి అయి ఛార్జిషీటు దాఖలయినా కూడా నిందితుడికి ట్రయల్‌కోర్టు బెయిల్ అభ్యర్థన పరిగణనలోనికి తీసుకోలేదని తిరస్కరించారు. శిక్షార్హమైన నేరాల్లో అరెస్టుచేసిన నిందితులు ఏడేళ్ల జైలుశిక్ష పడే తీవ్రస్థాయి కేసులున్నవారికి కూడా నిరంతర కస్టడీ అనేది వీలుకాదన్నారు. వ్యక్తులస్వేచ్ఛను కూడా పరిగణనలోనికి తీసుకుని బెయిల్ మంజూరు అభ్యర్థనలు పరిశీలించాలని సూచించింది. నిందితుడు దర్యాప్తునకు పూర్తిసహకారం అందించిన పక్షంలోను, దర్యాప్తుసమయంలో అరెస్టుచేయకపోయినా ఛార్జిషీటు దాఖలుచేసిన తర్వాత కస్టడీలో కొనసాగించడం మంచి సాంప్రదాయం కాదని బెంచ్ స్పష్టంచేసింది.

# మోడీ మహాకుంభ్ వ్యాఖ్యలపై విపక్షం నిరసన

## వాయిదా పడిన లోక్‌సభ



**న్యూఢిల్లీ, మార్చి 18:** మహాకుంభ్‌పై నరేంద్రమోడీ చేసిన వ్యాఖ్యలపై విపక్ష సభ్యుల ప్రశ్నలకు జవాబివ్వాలనికోరుతూ ప్రతిపక్షం నిరసనలమధ్య మంగలవారం లోక్‌సభ వాయిదా పడింది. అంతకు ముందుకూడా మధ్యాహ్నం ఒంటిగంట వరకూ సభా కార్యక్రమాలు వాయిదాపడ్డాయి. మహాకుంభ్‌పై ప్రధానిమోడీ చేసిన ప్రకటనపై వివరణ ఇవ్వాలని కోరుతూ విపక్ష సభ్యులు తమ సీట్లనుంచే లేచి నిరసన తెలిపారు. ప్రధాని మోడీ ప్రకటనలో తొక్కిసలాట, మరణాలను కూడా ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. 30 మందిచనిపోయారని ప్రపంచం మొత్తానికి తెలుసునని విపక్షం ఆరోపించింది. వాయిదా తర్వాత మళ్లీ ప్రారంభం అయిన సభలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తన మంత్రిత్వశాఖ డిమాండ్స్ ఫర్‌గ్రాంట్స్‌పై చర్చను లేవనెత్తారు. జలశక్తి మంత్రిత్వశాఖ గ్రాంట్లపై చర్చనుప్రారంభించగా విపక్ష సభ్యులు వెల్‌లోకి వచ్చి నిరసన తెలిపారు. వెంటనే ఈచర్చను వాయిదా వేయాలనికోరారు. ఇదిలా ఉండగా మధ్యాహ్నం మళ్లీ సమావేశం అయిన లోక్‌సభలోప్రధాని సభను తప్పుదోవ పట్టించేందుకు మహాకుంభ్ ప్రకటనచేసారని, మోడీ ప్రకటనలో మృతుల వివరాలు, తొక్కిసలాట సమాచారమే లేదని ఆరోపిస్తూ పెద్ద పెట్టున నినాదాలుచేసారు. దీనితో స్పీకర్‌ఓంబిర్లా సభను వాయిదావేసారు.

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జి సి సి కాఫీ స్టాల్ ప్రారంభం

### పాల్గొన్న సీఎం, డిప్యూటీ సీఎం, స్పీకర్

పాడేరు, మార్చి 18, (ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో గిరిజన సహకార సంస్థ (జి సి సి) కాఫీ స్టాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణం రాజు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అసెంబ్లీ చీఫ్ విప్ జి వీ ఆంజనేయులు,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి. సంధ్యారాణి, హెూమ్ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. జి సి సి కాఫీ స్టాల్ ప్రారంభించడం ద్వారా గిరిజన రైతులకు నేరుగా మార్కెట్ అవకాశాలు కల్పించి, న్యాయమైన ధరలను అందించడమే లక్ష్యం. ఈ స్టాళ్ల ద్వారా గిరిజనులు ఉత్పత్తి చేసే కాఫీ నేరుగా వినియోగదారులకు చేరుతుంది, తద్వారా మధ్యవర్తుల దళారీల ప్రభావం తగ్గి, రైతులకు మంచి లాభం అందుతుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి, వారికి న్యాయం జరిగేలా చూడడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి శ్రేయస్సు కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకొస్తాం అని పవన్ కళ్యాణ్ తెలిపారు. గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజనుల ఉత్పత్తులకు స్థిరమైన మార్కెట్ అవకాశాలు కల్పించడంలో జి సి సి అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుందని మంత్రి సంధ్యారాణి ప్రశంసించారు. జి సి సి చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన రైతుల కష్టానికి తగిన గౌరవం లభించేందుకు, వారి కృషిని ప్రోత్సహించేందుకు ఈ స్టాళ్లు దోహదపడతాయని శ్రావణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి కార్పొరేటర్లు

(7వ పేజీ నుంచి తరువాయి)

ఏర్పడిన తర్వాత 11 మంది కార్పొరేటర్లు నేరుగా టిడిపిలో చేరారు. జనసేనకు ముగ్గురు కార్పొరేటర్లు ఉండగా ఏడుగురు వైసిపి, స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచినవారు జనసేనలో చేరారు. బిజెపి నుండి ఒక కార్పొరేటర్ ఉండగా వైకాపా నుంచి మరో కార్పొరేటర్ ఆ పార్టీలో చేరారు. దీంతో కూటమి బలం 52 కు చేరింది. దీంతోపాటు మరో 9 మంది టిడిపిలో చేరేందుకు సిద్ధమయ్యారు. వీరితోపాటు విశాఖ, అనకాపల్లి ఎమ్మెల్యేలు 8, ఇద్దరు ఎమ్మెల్సీలు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. దీంతో 109 ఓట్లు గాను 73 కి చేరింది సిపిఐ కి చెందిన స్టాలిన్ తో పాటు, మాజీ మంత్రి అవంతి కుమార్తె ప్రియాంక కూటమికి మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. మేయర్ గా ఎన్నుకున్న తర్వాత, డిప్యూటీ మేయర్లను ఎన్నుకుంటారు. ఈనెల 19న అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ , జీవీఎంసీ ఇన్చార్జ్ హరేంద్ర ప్రసాద్ ను కలసి లేక సమర్పించనున్నారు.

### టైమ్ బ్యాంక్ కాన్సెప్ట్‌తో వయోవృద్ధుల్లో

## ఒంటరితనం పోతుంది

(7వ పేజీ నుంచి తరువాయి)

పాస్ బుక్ పొందడం మొదలైనవన్నీ ఉచితంగా లభిస్తాయని తెలిపారు. యువకులు మాత్రమే కాకుండా, సహాయం అందించడానికి అర్హులైన వారందరూ స్వచ్ఛందంగా సేవ చేయవచ్చని, ఆ మేరకు వారి సమయం వారి పాస్ పుస్తకాలలో జమ అవుతుందని, వారు అవసరమైనప్పుడు ఇతరుల నుంచి సహాయం పొందవచ్చని పేర్కొన్నారు. నమోదిత సభ్యులను స్థానిక నిర్వాహకుల ద్వారా వారి %ఖ్జ% ధృవీకరిస్తామని, పోలీస్ వెరిఫికేషన్ కు కూడా పంపిస్తామని స్పష్టం చేశారు. తర్వాత పిన్ కోడ్, ప్రాక్సీలో ఉన్న చిన్న ప్రాంతాలను ఒక యూనిట్‌గా తీసుకొని వెబ్ లో లేదా మొబైల్ యాప్ లో వచ్చిన రిక్వెస్ట్ మేరకు ఒకరికొకరు సహాయం చేసుకుంటారని వివరించారు. పైలట్ జిల్లాగా ఎంపికైన విశాఖపట్టణంలో ఈ కాన్సప్ట్ అమలుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని, ప్రజల సహకారం కావాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ వారు జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను సత్కరించారు. కార్యక్రమంలో క్రైం డీసీపీ రాజ్ కమల్, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు, వి.ఎస్. కళాశాల ప్రిన్సిపాల్ విజయ బాబు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్ త్వరితగతిన ప్రారంభించాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

మారడం పెరిగింది. దీన్ని సమతుల్యం చేసేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ తగిన విధాన మార్పులు చేయాలని ఆయన సూచించారు. సరుకు రవాణా రైళ్ల తక్కువ వేగం రవాణా సమర్థతపై ప్రభావం చూపుతుందని పేర్కొంటూ, గంటకు 50 కి.మీ. సగటు వేగం లక్ష్యంగా పెట్టుకోవాలని కోరారు. ఇది సరుకు రవాణా సమయాన్ని గణనీయంగా తగ్గించి, మెరుగైన లాజిస్టిక్స్‌కు దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాన రంగాలైన గనులు, పెట్రోకెమికల్స్, సిమెంట్, ఉక్కు, ఎరువులు, టెక్స్టైల్స్, డ్రై పోర్ట్స్, మరియు భారత ఆహార సంస్థ సరఫరా వ్యవస్థకు అనుగుణంగా, విశ్లేషణాత్మక రైల్వే భౌగోళిక అంచనాలను చేపట్టి కారిడార్‌లను సమర్థవంతంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని సూచించారు. శ్రీభరత్ సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు టెండర్లను పిలవడాన్ని హర్షిస్తూ, జనరల్ మేనేజర్ మరియు డివిజనల్ రైల్వే మేనేజర్ నియామకాల్ని త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు. రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు సరుకు రవాణా సామర్థ్యం పెంపుకు తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పేర్కొన్న శ్రీభరత్, సరుకు రవాణా వ్యూహాన్ని మెరుగుపరచడం, వేగవంతమైన సరుకు రవాణా సేవలు అందించడం, పోటీ ధరలను అమలు చేయడం ద్వారా భారతీయ రైల్వేను సరుకు రవాణాలో మొదటి స్థానం లో మార్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# భయానకంగా మహిళ హత్య

(7వ పేజీ నుంచి తరువాయి)

సమాచారాన్ని విశ్లేషించి, నిందితులను గుర్తించే చర్యలు చేపట్టామన్నారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం, ఈ ఘటనకు సంబంధించి ఏదైనా ఆధారాలు తెలిసినవారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని, ఏ విధమైన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక కశింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు సెల్ నెంబర్ 94407 96088 లేదా డయల్ 100/112 అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ దారుణమైన సంఘటనపై జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. నిందితులు గుర్తించి త్వరలోనే అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.

**ముఖ్య గమనిక:**

దయచేసి మీ పరిసరాల్లో ఈ కేసుకు సంబంధించి ఏవిధమైన సమాచారం గాని, అదృశ్యమైన మహిళ యొక్క వివరాలు గాని తెలిసిన వారు తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం తెలియచేయాలని అన్నారు. మహిళ మృత దేహం వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటాయన్నారు. శరీర భాగాలపై ఉన్న గుర్తులు. కుడి తొడపై 1.5 అంగుళాల నల్ల మచ్చ, వెండి తొడుగులు, తెలుపు ఛాయ కలిగిన మహిళ, కుడి చేతి మణికట్టుపై టాటూ, 4 బంగారు రంగు గాజులు తదితర గుర్తులు ఉంటాయని తెలిపారు. అనంతరం ఇంచార్జ్ ఎస్పీ ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురీ ని సందర్శించి మహిళ శరీర భాగాలను పరిశీలించి, వైద్యులతో సమీక్ష జరిపారు. జిల్లా ఇన్చార్జి విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ తో పాటు అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, ఇన్స్పెక్టర్లు స్వామి నాయుడు, విజయ్ కుమార్, అశోక్ కుమార్, కోటేశ్వరరావు, పైడుపునాయుడు, అప్పలరాజు మరియు అప్పలనాయుడు తదితర అధికారులు వెంట ఉన్నారు.

# మైండ్‌ఫుల్‌నెస్ ద్వారా ఒత్తిడి దూరం

(7వ పేజీ నుంచి తరువాయి)

తెలిపారు. చిన్న చిన్న క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఏకాగ్రతను ఎలా పెంచుకోవచ్చో ఆయన వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడిరచారు. కార్యక్రమంలో గీతం ప్రో%-%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు, జిమ్సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, గీతం విద్యార్థి విభాగం డీన్ డాక్టర్ బాలాకుమార్ మరియు వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ పీఠంపై వైకాపాకు పరీక్ష

### కార్పొరేటర్లను కాపాడుకునే పనిలో నాయకులు

విశాఖపట్నం, మార్చి 18 ప్రభాతవార్త

మేయర్ పీఠాన్ని ఏ విధంగానైనా దక్కించుకోవాలి అని కూటమి వేస్తున్న పాచికులను అడ్డుకునేందుకు వైసిపి నాయకులు మంత్రాలు జరుపుతున్నారు. మంగళవారం సాయంత్రం వైసిపి పార్టీ కార్యాలయంలో వైకాపా కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు ల తో ఆ పార్టీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 19న అవిశ్వాస తీర్మానం పెట్టి మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని కూటమి ప్రభుత్వ సన్నాహాలు చేయడంతో ఆ పార్టీ నాయకులు బుజ్జగింపు పనిలో పడ్డారు. కార్పొరేషన్ ఎన్నికలు జరిగిన సమయంలో ఆనాడు 69 కార్పొరేట్ స్థానాలను దక్కించుకున్నామని వాటిలో ఇప్పటికే 11మంది కార్పొరేటర్లు వెళ్లిపోయారని మిగతా వారిని ఏ విధంగాన నిలిపేందుకు ప్రయత్నాలు చేయాలని అన్నారు.

## ఐటిడిఏ సబ్సిడీ స్పెయర్‌లో అర్జీదారులకు అన్యాయం



### హార్టీకల్చర్ అధికారులకు అనుకూలమైన వారికే స్పెయర్లు

### గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు, సర్పంచ్ లోతా రామారావు

రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాత వార్త

ఐటిడిఏ తొంబై శాతం రాయితీపై గిరిజన కొండరెడ్డి తెగకు చెందిన వారికి అందించిన పవర్ స్పెయర్ల లో అర్జీదారులకు తీవ్రమైన అన్యాయం చేశారని, అధికారులకు ఉపయోగపడే వారు సూచించిన వారికి మరొక జాబితా ప్రకారం స్పెయర్లు ఇచ్చారని రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షులు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలతో ఎన్నికైన మేము అధికారులకు కనిపించడం లేదా అని అన్నారు. గ్రామ సచివాలయాల్లో ధరకాస్తు అవకాశం లేకపోవడం, గ్రామాలకు అధికారులు రాకపోవడంతో 40 కి. మీ దూరంలో ఉన్న రాజవొమ్మంగి వెళ్లి ధరకాస్తు చేసుకొన్నవారికి కనీస సమాచారం ఇవ్వడానికి కనీసం ఖాళీ లేదన్నారు. గ్రామాల్లో హార్టికల్చర్ అధికారులకు అనుకూలమైన వారిని పథక అర్హులుగా ఎంపిక చేసి అర్జీదారులకు అన్యాయం చేసారన్నారు. ప్రతీ గ్రామంలో సెల్ టవర్స్ ఉన్నా,అర్జీదారులకు డి. డి. చెల్లించాలని ఫోన్ చేసి ఎందుకు చెప్పలేదని ఆయన అన్నారు. అర్జీ దారులు జాబితా కాకుండా వేరొక జాబితా ఎవరి లబ్ధికోసం మార్చారన్నారు. హార్టీకల్చర్ అధికారులు కార్యాలయంలో ఉంటూ గ్రామాల్లో వారికి అనుకూలంగా ఉపయోగపడే వారికి ఎంపిక చేసుకొని వారి సూచించిన వారికే స్పెయర్లు ఇవ్వడం ఎంత వరకూ న్యాయమని రామారావు అడుగుతున్నారు. కేవలం రూ. 17, 340 లు విలువైన స్పెయర్ సబ్సిటీ పై రూ. 1,734లు కట్టుకోలేని స్థితి లో గిరిజనులు లేరని అన్నారు. అలా సమాచారం అర్జీదారులకు చెప్పినట్లుగా లిఖిత పూర్వక సమాచారం వెల్లడి చేయాలన్నారు. మంగళవారం లోదొడ్డి పంచాయితీ కేంద్ర గ్రామంలో స్పెయర్లుపై వచ్చిన రంపచోడవరం పి. హెచ్. ఓ అక్కడే ఉన్న కనీసం సర్పంచ్ కు సమాచారం ఇవ్వలేదని అన్నారు. స్పెయర్లు అర్జీదారులు, ఎంపిక, పంపిణీ సమాచారం సర్పంచ్ కు ఇవ్వలేదంటే గిరిజన ప్రజాప్రతినిధులు పట్ల అధికారులకు ఉన్న గౌరవం ఏమిటో తెలుస్తోందన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి ఉంటే అర్జీ చేసుకొన్న గ్రామాల్లో అర్జీదారుల కోసం సర్పంచులు సమక్షంలో గ్రామ సభలు పెట్టి తెలుపాలన్నారు. అధికారులు కార్యాలయంలో ఉంటూ ఇలా పథకాలను వారికి ఇష్టమైన రీతిలో చేయడంపై సమగ్ర దర్యాప్తు చేయించాలని రామారావు జిల్లా కలెక్టర్, ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారిని కోరుతున్నారు.

## మేజర్ పంచాయతీ చింతపల్లిలో దాహం కేకలు...

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన

చింతపల్లి మార్చి 18 ప్రభాతవార్త.



చింతపల్లి మేజర్ పంచాయితీ సాయి నగర్ కాలనీలో ప్రతిరోజు త్రాగు నీటిని సరఫరా చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సాయి నగర్ వాసులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సాయి నగర్ మెయిన్ రోడ్డు మీదుగా ఎంపీడీవో కార్యాలయం వద్దకు కాళీ బిందెలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న తమను పట్టించుకోకుండా నాయకులు ఉన్నారన్నారు. ప్రభుత్వాలు పార్టీలు మారుతున్నాయి గాని తమ సమస్య పరిష్కారం కావడం లేదని మండల స్థాయి అధికారులు గానీ పంచాయతీ అధికారులు గానీ రాజకీయ నాయకులు గాని పట్టించుకోవడం లేదన్నారు. కనీసం రెండు రోజులకు వచ్చే వాటర్ ట్యాంకు వారం రోజులకు కూడా రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం త్రాగడానికి కూడా మంచినీరు లేకపోతే ఎలా బ్రతకాలని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. తామంతా కూలి పనులు చేసుకునే వారమని ఎనిమిది గంటలు దాటిన తర్వాత తమ అంతా కూలి పనులకు వెళ్లిపోతామని ఆ సమయంలో ట్యాంకర్ తో నీళ్లు పంపిస్తే తాము ఎలా నీటిని పట్టుకోగలమని అన్నారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఎంపీడీవోను ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ వారు నిర్బంధించారు. మూడు రోజుల్లో గా సమస్యకు పరిష్కారం చూపకపోతే నాలుగవ రోజు ఎంపీడీవో ఆఫీసుకు వచ్చి వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అంతేకాకుండా బుడతల వనం నుంచి అంతర్ల చెంచుంపూడి డైలీ నగర్ వరకు గ్రావిటీ స్కీం కింద నిరంధిస్తున్న ఆ నీరు చాలక డైలీ నగర్ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనంగి చిన్నయి కూడా మండల నాయకులు సాగిన చిరంజీవి స్థానిక నాయకులు కోటి మరియు మహిళలు పాల్గొన్నారు.

## సాంప్రదాయ పద్ధతి నుంచి శాస్త్రీయ పద్ధతులకు రైతులు మక్కువ చూపాలి

### శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. ధ్రువ.



చింతపల్లి మార్చి 18 ప్రభాతవార్త.

సాంప్రదాయ పద్ధతి నుంచి శాస్త్రీయ పద్ధతులకు రైతాంగం మారడం వల్ల ఎక్కువ లాభాలను ఆర్జించవచ్చని కెవికె అధిపతి డాక్టర్ యస్ ధ్రువ అన్నారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో తేనెటీగల పెంపకం పై జరుగుతున్న శిక్షణ కార్యక్రమానికి రెండవ రోజు అయిన మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తేనెటీగల బాక్సులు అందులోని రకాలు వివిధ అమరికలు వాటి ప్రత్యేకతలు గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగలు పెంచడం వల్ల వర్షాకాలం ఎండాకాలంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆచరించవలసిన శాస్త్రీయ పద్ధతులు గురించి ఆయన వివరించారు. తేనెటీగలకు ప్రధాన శత్రువులు ఎవరు? వాటిని ఎలా ఎదురుకోవాలని పద్ధతులను శాస్త్రీయ పద్ధతులు మేలకులను తెలిపారు. తేనెను శాస్త్రీయ పద్ధతిలో సాగు చేసినప్పుడు రైతాంగం ఎలా ముందుకు వెళ్లాలి బాక్సులను ఎలా అమర్చుకోవాలి ఈగ జాతిని ఎలా సంరక్షించుకోవాలని దానిపై ఆయన మెలకువలను ఇచ్చారు. తేనెటీగలు ఉమ్మడిగా కలిసి ఉన్నప్పటికీ వాటికి ప్రత్యేకమైన బాక్సులను అమర్చినప్పుడు అవి వేటికవే కుటుంబాలుగా ఏర్పడతాయని, ఒక బాక్స్ లోని తేనెటీగ మరో బాక్స్ లోకి వస్తే పెద్ద యుద్ధమే జరుగుతుందని అన్నారు. ఒకసారి కుటుంబం గా ఏర్పడిన తేనెటీగలు ప్రక్క కుటుంబాన్ని ఎట్టి పరిస్థితుల్లో స్వాగతించవని అన్నారు. ఇటువంటి విషయాలను రైతులు దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయ పద్ధతులకు అనుగుణంగా తేనెను సాగు చేస్తున్నప్పుడు తగు జాగ్రత్తలు మెలకువలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సందీప్ నాయక్, చింతపల్లి జీకే వీధి మండలాల రైతులు పాల్గొన్నారు.

## ఉత్సవాలకు సహకరించండి : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

### అభ్యర్థించిన ఎమ్మెల్యే,ఉత్సవ కమిటీ ప్రతినిధులు

పాడేరు,మార్చి18,ప్రభాతవార్త:



పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర మహెూత్సవాలకు అన్నివిధాలుగా సహాయసహకారాలు అందించి ఉత్సవాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి ఏటా మాదిరిగా రూ. కోటి రూపాయలు ఈ ఏడాది కూడా కేటాయించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను ఆలయకమిటీ చైర్మన్ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు,ఉత్సవ ప్రతినిధులతో కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు వినతి పత్రం ఎమ్మెల్యే అందజేసారు. అనంతరం కలెక్టర్ కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు నాయుడు, ఉత్సవ ప్రధాన కార్యదర్శులు కొణతాల ప్రశాంత్,కూడా సురేష్ కుమార్,ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఈవీఎం గొడౌన్ల తనిఖీ



పాడేరు,మార్చి18, ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఇవి ఎం గొడౌన్లను జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ మంగళవారం తనిఖీ చేసారు. 28 అరకువ్యాలీ అసెంబ్లీనియోజకవర్గం (ఎస్టి), 29 పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం (ఎస్టీ) 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గం (ఎస్టీ), అరకు వ్యాలీ పార్లమెంటు నియోజక వర్గం (ఎస్టి) గొడౌన్లకు సీలు వేసిన తాళాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరచి ఇవిఎంలను, వివి ప్యాట్, బ్యాలట్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకు ఇవి ఎం గొడౌన్ల తనిఖీలో భాగంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు గొడౌన్ల వద్ద చేపట్టిన భద్రతా చర్యలుపై సంతృప్తి వ్యక్తం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత, పాడేరు తహశీల్దార్ త్రినాధరావు, డిప్యూటీ తహశీల్దార్లు, టిడిపి, వైసీపీ, బీజేపీ, ఆప్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ జి.గౌరీశంకర్రావు నియామకం

పాడేరు,మార్చి18,ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ జి.గౌరీశంకర్రావును అల్లూరి జిల్లా ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ గా నియమిస్తూ ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ నియామక ఉత్తర్వులు మెయిల్ ద్వారా కళాశాలకు వచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ హరినాథ్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్.రసూల్ ఐక్యూఎసి కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి. రమేష్ బాబు,డాక్టర్ జానకిరామ్, సిహెచ్ అచ్యుత్, అరుకు,చింతపల్లి ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది గౌరీ శంకర్ రావు ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్య పడాల్.




చింతపల్లి మార్చి 18 ప్రభాతవార్త.

మధ్యాహ్నం భోజనం కార్మికులకు ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బోనంకి చిన్నయపడాల్ డిమాండ్ చేశారు. భోజన కార్మికుల సమస్యలపై చలో విజయవాడ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో అక్కడికి వెళ్లలేని కార్మికులు మండల కేంద్రానికి వచ్చి తమ సమస్యలను పరిష్కారం చేయాలని మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చిన్నయపడాలి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఉన్నాయన్నారు. ఒకపక్క ధరలు పెరుగుతూ పోతూ ఉంటే మరోపక్క పిల్లలకు సంబంధించిన కూరగాయలు కొనుగోలు అదేవిధంగా మరో ప్రక్క నెలల తరబడి జీతాలు పడక కూరగాయలకు పెట్టిన పెట్టుబడులు సకాలంలో రాక మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదికాక ఉపాధ్యాయులు సైతం మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే చేస్తే ఎలా అని ఆయన అసహనం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు నాలుగు నెలలుగా బకాయిలు ఉన్నాయని నవంబర్ డిసెంబర్ జనవరి నెలలకు గాను 3000 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 1000 రూపాయలు మాత్రమే ఇచ్చి 2000 రూపాయలు పెట్టారని అన్నారు. ఇప్పటివరకు ఆ జీతాలను పెట్టలేదని ఇలా అయితే మధ్యాహ్న కార్మికులు ఎలా బ్రతుకుతారని ఆయన మండిపడ్డారు. తమకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని లేదంటే చలో కలెక్టరేట్ కార్యక్రమానికి సిద్ధమవుతావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన సంఘ కార్మికురాలు జిల్లా సంఘం అధ్యక్షురాలు పసుపులేటి లక్ష్మి, మండల కార్యదర్శి ఏసుబాబు, జ్యోతి వెంకటరావు మరియు మధ్యాహ్న భోజనకార్మికులు హాజరయ్యారు.

## 22న పాడేరు గిరి కైలాస క్షేత్రంలో భగవద్గీత శ్లోకపఠన పోటీలు

పాడేరు,మార్చ్18,ప్రభాతవార్త:




శ్రీవిశ్వవసూనామ సంవత్సర ఉగాది వేడుకలు-2025, పురస్కరించుకుని అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు గిరి కైలాస క్షేత్రంలో నిర్వహిస్తున్నటువంటి భగవద్గీత శ్లోకపఠన పోటీలను ఈనెల 22వ తేదీ శనివారం సా'5 గంటల నుండి పాడేరు,శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం వద్ద జరుగనున్నాయని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట రత్నం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భగవద్గీతలో పోటీ పడవలసిన అధ్యాయము:- భగవద్గీతలోని 6 వ అధ్యాయము" ఆత్మ సంయమ యోగం శ్లోకాలపై పోటీ నిర్వహించబడునని, 5 తరగతి నుంచి 10 తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని అయన తెలిపారు.పోటీల్లో పాల్గొనే వారికి నియమ నిబంధనలు పాటించాలన్నారు. చూడకుండా రాగయుక్తంగా చెప్పాలని, గౌరవ అధ్యక్షులు, ముఖ్య సలహాదారులు తుడుము బాబురావు, న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించనున్నారని అయన తెలిపారు.మరిన్ని వివరాలకోసం బి వి కే పాఠశాల ప్రధాన ఆచార్యులు ఎం రవి కుమార్. ఫోన్ నెంబర్:9440648241 సంప్రదించాలని అయన కోరారు. తమర్ప రమేష్ కుమార్,ఎస్ సీతమ్మ, ఆలయ ధర్మకర్త: కొట్టదుల్లి సింహాచలం నాయుడు, ఉపా అధ్యక్షులు: కొట్టగుల్లి రామారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం ఫోన్:-9490084234 పోటీలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ విశ్వ వసునామ సంవత్సర ఉగాది వేడుకలు పురస్కరించుకొని ఈ నెల 30 వ తేదీ ఆదివారం సా 6 గం 30 ని'బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందనీ ఆలయ ధర్మకర్త కొట్టదుల్లి సింహాచలం నాయుడు తెలియజేసారు.

## అంగన్వాడీ కేంద్రాలు ఒంటిపూట నిర్వహణ : సిడిపిఓ ఎల్. దేవమణి



రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాతవార్త

ప్రాజెక్టు పరిధిలో గల 101 అంగన్వాడి కేంద్రాలు ఈ నెల 18వ తేదీ నుండి మే 31 తేదీ వరకూ ఒక పూట కొనసాగుతాయని సి. డి. పి. ఓ ఎల్. దేవమణి తెలిపారు. ప్రీస్కూల్ ఉదయం 8:00 నుండి 12 గంటల ఉంటుందన్నారు న ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా పిల్లలకు ప్రీస్కూల్ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించి ఇంటికి పంపిస్థామన్నారు.. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు అరుణలత, నాగజయలక్ష్మి, అమ్మిరాజు, అమ్మాజీ, యు.డి సి సత్యకుమారి, చక్రవేణి పాల్గొన్నారు.

## బ్యాంక్ ఖాతాలో సొమ్ములు దారి మళ్లింపు మహిళలు నిరసన


రాజవొమ్మంగి,మార్చి18, ప్రభాత వార్త



తంటికొండ గ్రామ పంచాయితీ వట్టిగడ్డ గ్రామంలో గల మహిళా సంఘాల రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకు ఖాతాల్లో రెండు నెలలు వడ్డీ రాయితీ సొమ్ములు ఎవరు తీసుకొన్నారో చెప్పాలని, రుణాలు ఇచ్చి ఎలా తిరిగి జమ చేసుకునారో చెప్పాలంటూ మంగళవారం రాజవొమ్మంగి వెలుగు కార్యాలయం వద్ద మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. వట్టిగడ్డ గ్రామానికి చెందిన కావేరి, సంధ్య,వనిత,దివ్య,ప్రియదర్శిని, రమ్య,సాయి తదితర గ్రూపులకు చెందిన సుమారు వందమంది డ్వాక్రా మహిళలు రాజవొమ్మంగి వెలుగు ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టారు. అయితే తమకు రుణాలు మంజూరైనట్లు గాని, లావాదేవీల్లో ఎటువంటి విషయాలు తెలియదని మాకు తెలియకుండా బ్యాంకులో ఎలా జరిగాయంటూ ఏపిఎం రామాంజనేయులు,యం.యం. ఎస్ వారిని అడగడం జరిగింది వెలుగు అధికారులను దీనిపై స్పందించి బుధవారం ఒట్టిగడ్డ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకుని చర్యలు చేపడతామని డ్వాక్రా మహిళలకు తెలపడంతో ఆందోళన నిర్మించుకున్నారు.

## అధికారులు స్పందించిన తీరును తాము అభినందిస్తున్నాం

వి.ఆర్.పురం, మార్చి18, ప్రభాతవార్త



ముంపు గ్రామాల్లో గత కొద్ది రోజులుగా ప్రజల్లో నెలకొన్న అలజడి నేపథ్యంలో చింతూరు ఐటిడిఎ పిఒ అపూర్వ.భరత్ ఆధ్వర్యంలో అధికారులు స్పందించిన తీరును తాము అభినందిస్తున్నామని, వి.ఆర్.పురం జడ్.పి.టి.సి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ.రంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పిఒ అపూర్వ.భరత్ స్దానిక తహసీల్దార్ కార్యాలయంలో, ఫేస్ - 2 గ్రామాల పి.డి.ఎఫ్.ఎస్ నుండి వి.ఆర్.పురం మండలం నుండి 510, కూనవరం మండల నుండి 503 దరఖాస్తులను తీసుకున్నారు. దీంతో ఇన్నాళ్లు పిడిఎఫ్ లో తమ పేర్లు రాలేదని ఆందోళన చెందిన నిర్వాసితుల్లో ఆశాలు చిగురించాయి. నిర్వాసితులతో సదస్సు ఏర్పాటు చేసి,వారి అనుమానాలను నివృత్తి చేసిన ఐటిడిఎ పిఒ అపూర్వ.భరత్ ను జడ్.పి.టి.సి రంగారెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు కలిసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పిఒ ను కలిసిన వారిలో కూటమి నేతలు బొర్రా.నరసింహారావు, ములకాల.సాయికృష్ణ, బొర్రా.నరేష్ కుమార్, బీరకా.సూర్య ప్రకాష్ రావు, ముత్యాల.చంద్రశేఖర రావు, ఆకొజు.రమణ తదితరులు ఉన్నారు.



# ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జిసిసి కాఫీ స్టాల్ ప్రారంభం

పాల్గొన్న సీఎం, డిప్యూటీ సీఎం, స్పీకర్




# వాలీబాల్ పోటీలలో సత్తా చాటిన స్పీకర్ అయ్యన్న

## శాసనసభ్యులకు నిర్వహించిన క్రీడాపోటీల్లో స్పీకర్ అయ్యన్న నేతృత్వంలో విజయకేతనం



**విశాఖపట్నం, మార్చి 18, ప్రభాత వార్త:** శాసనసభ్యులకు నిర్వహించిన ప్రత్యేక క్రీడా పోటీల్లో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సత్తా చాటారు. వాలీబాల్ పోటీలో అయ్యన్న చూపిన ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. ఈ మ్యాచ్‌లో స్పీకర్ అయ్యన్న కెప్టెన్‌గా ఉన్న "స్పీకర్ టీం" 25 పాయింట్లు సాధించి విజయం సాధించింది. హెూం మినిస్టర్ అనిత టీం 20 పాయింట్లతో నిలిచింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు యువకుల తరహాలో మైదానంలో చురుకుగా కదలాడి, ప్రత్యర్థి జట్టుపై ఆధిక్యత చూపించారు. వాలీబాల్ ప్లేయర్‌గా గతంలో మంచి అనుభవం కలిగిన స్పీకర్ అదే నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ తన జట్టుకు గెలుపును అందించారు. ఈ క్రీడా పోటీలు శాసనసభ సభ్యుల మధ్య స్నేహపూర్వకవాతావరణాన్ని నెలకొల్పడానికి, ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలు ఉత్సాహంగా సాగిన ఈ సందర్భంగా, గెలుపొందిన స్పీకర్ టీం సభ్యులకు అభినందనలు వెల్లువెత్తాయి.

# వైసీపీ నుంచి టీడీపీలోకి కార్పొరేటర్లు



- జీవీఎంసీలో మరింత పెరుగుతున్న కూటమి బలం
- 73 కు చేరిన కూటమి బలం
- సిపిఐ స్టాలిన్, అవంతి కుమార్తె ప్రియాంక కూటమికి మద్దతు ఇచ్చే అవకాశం
- 19న అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం



**విశాఖపట్నం , మార్చి 18 ప్రభాతవార్త** జీవీఎంసీ రాజకీయం ప్రశాంతంగా మారుతుంది. వైసిపి కి చెందిన 9 మంది కార్పొరేటర్లు టిడిపిలో చేరేందుకు మంగళవారం అమరావతికి చేరుకున్నారు. వీరిలో చల్లా రజిని, గేదెల లావణ్య, కెల్లా సునీత, భూపతి రాజు సుజాత, ముర్రు వాణి, తో పాటు మరో నలుగురు కార్పొరేటర్లు ఉన్నారు. ఇప్పటికే 12 మంది కార్పొరేటర్లు టిడిపిలో చేరగా తాజా పరిణామాలతో మరింత బలం పెరుగుతుంది. జీవీఎంసీ పరిధిలో 98 కార్పొరేట్ స్థానాలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ స్థానం ఖాళీగా ఉండటంతో 97 మంది కార్పొరేటర్ లో ఉన్నారు. గత ఎన్నికల్లో టిడిపి తరఫున 29 మంది కార్పొరేటర్లు గెలిచారు. కూటమి ప్రభుత్వం

తరువాయి 6లో..

# టైమ్ బ్యాంక్ కాన్సెప్ట్‌తో వయోవృద్ధుల్లో ఒంటరితనం పోతుంది

## ప్రత్యేక సెమినార్లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, మార్చి 18, ప్రభాత వార్త :** రాజస్థాన్‌కు చెందిన పి.సి.జైన్, అతని బృందం అభివృద్ధి చేసిన టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాన్సెప్ట్ అనే కొత్త భావన ద్వారా వయోవృద్ధులకు ఒంటరితనం పోతుందని, అవసరమైన సమయంలో తోడు దొరుకుతుందని, సాంత్వన లభిస్తుందని, సహాయకులు అండగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వయో వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విభిన్న రీతిలో కృషి చేస్తోందని, దానిలో భాగంగానే టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ సహకారంతో విశాఖను పైలట్ జిల్లాగా ఎంపిక చేసి తద్వారా వృద్ధులకు అండగా నిలిచేందుకు చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్స్ అసోసియేషన్ భవన్ లో జరిగిన ప్రత్యేక సెమినార్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వృద్ధుల సంక్షేమం, ఇతర సేవల గురించి మాట్లాడారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండటంతో సీనియర్ సిటిజన్లకు ఒంటరితనం అనే భావన ఉండేది కాదని, ఇప్పుడు పరిస్థితులు మారటం వల్ల వారు ఒంటరిగా మారుతున్నారని, రోజువారీ అవసరాలలో, వారి భావోద్వేగ అవసరాలలో ఇతరుల తోడు అవసరమవుతుందని, ఈ టైమ్ బ్యాంక్ భావనతో ఆ పరిస్థితిని మార్చుకోవచ్చని కలెక్టర్ అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశంలో దాదాపు 10.38 కోట్ల మంది సీనియర్ సిటిజన్లు, అంటే దేశ జనాభాలో దాదాపు 9% మంది ఉన్నారని, వారి సంఖ్య 2047 నాటికి దాదాపు 30 కోట్లకు చేరుకుంటుందని వెల్లడించారు. టైం బ్యాంక్ ఆఫ్ ఇండియా అనే భావనతో భవిష్యత్తులో వృద్ధులకు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు వీలు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం - 2007, దత్తత, పోషణ చట్టం- 1956 ప్రకారం వృద్ధులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. అనంతరం సంబంధిత బ్రోచర్ను ఆవిష్కరించారు.

**సేవ కోసం స్వచ్ఛందంగా.. ఉచితంగా రిజిస్ట్రేషన్**

టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాన్సెప్ట్ లో భాగంగా 18 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు వెబ్ అడ్రస్ లో టైం బ్యాంకు ఇండియా అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చని విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ జె. మాధవి చెప్పారు. రిజిస్ట్రేషన్, సేవ,

తరువాయి 6లో..

# సౌత్ కోస్ట్ రైల్వే జోన్ త్వరితగతిన ప్రారంభించాలి

## జనరల్ మేనేజర్, డివిజనల్ రైల్వే మేనేజర్ నియామకాల్ని కూడా : ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, మార్చి 18, ప్రభాత వార్త :** సౌత్ కోస్ట్ రైల్వే జోన్ త్వరితగతిన ప్రారంభించాలని ఎంపీ శ్రీ భరత్ అన్నారు.పార్లమెంటులో మంగళవారం జరిగిన రైల్వే డిమాండ్ ఫర్ గ్రాంట్స్ చర్చలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ పాల్గొని 2.5 లక్షల కోట్లు కేటాయింపు పై హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ ద్వారా ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన, సురక్షితమైన, వేగవంతమైన రవాణా అవకాశాలు కల్పించడంతో పాటు, సరుకు రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. 132 ఏళ్ల వాల్తేర్ డివిజన్‌ను రిటైన్ చేయడాన్ని మరియు దానిని విశాఖపట్నం డివిజన్‌గా పునఃనామకరణం చేయడాన్ని ఎంపీ శ్రీభరత్ హర్షించారు. అదేవిధంగా, జనరల్ మేనేజర్ కార్యాలయం నిర్మాణానికి టెండర్లు పిలవడాన్ని అభినందిస్తూ, గత అయిదేళ్లుగా రైల్వే మౌలిక సదుపాయాల ఆధునీకరణపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతను ప్రశంసించారు. భారతీయ రైల్వే ఆదాయంలో సరుకు రవాణా కీలక పాత్ర పోషిస్తున్నందున, ఎంపీ శ్రీభరత్ పలు ముఖ్యమైన చర్యలను సూచించారు. రైల్వే మొత్తం ఆదాయంలో 37% వరకు సరుకు రవాణా భాగస్వామ్యం ఉండి, సంవత్సరానికి ?40,000 కోట్లకు పైగా ఆదాయాన్ని అందిస్తుందని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. అయితే, ప్రయాణికుల టికెట్ రేట్లను తక్కువగా ఉంచడం వల్ల, సరుకు రవాణా ఛార్జీలు అధికంగా ఉండటంతో రోడ్డు రవాణా వైపు

తరువాయి 6లో..



## మేయర్ పీఠంపై వైకాపాకు పరీక్ష

కార్పొరేటర్లను కాపాడుకునే పనిలో నాయకులు

6 లో

# భయానకంగా మహిళ హత్య

- రెండు కాళ్ళు, ఒక చేయి లభ్యం
- కానరాని తల, మొండెం
- రంగంలోకి దిగిన 8 ప్రత్యేక దర్యాప్తు బృందాలు



**కశింకోట (అనకాపల్లి), మార్చి 18, ప్రభాత వార్త** కశింకోట మండలం, బయ్యవరం బ్రిడ్జి వద్ద ఒక మహిళ మృతదేహం బయటపడింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను ఎక్కడో చంపి తీసుకువచ్చి ఇక్కడ పడవేసి ఉంటారని భావిస్తున్నారు. పొట్ట దిగువ భాగం, ఒక చేయి దుప్పటిలో చుట్టి ఇక్కడ పారవేసారు. విషయం తెలుసుకున్న జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ వకుల్ జిందాల్ అనకాపల్లి జిల్లా అధికారులతో కశింకోట మండలం, బయ్యవరం బ్రిడ్జ్ వద్ద మహిళా శరీర భాగాలు లభ్యమైన ప్రదేశాన్ని వీక్షించారు. ప్రాథమిక విచారణలో భాగంగా, గుర్తుతెలియని మహిళను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేసి, ఆమె శరీరా భాగాలయిన, నడుము క్రింద భాగం (రెండు కాళ్లు) మరియు ఒక చెయ్యి వేరు చేసి, దుప్పట్లో చుట్టి పడేసినట్లుగా గుర్తించారు. ఈ ఘటనను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, జిల్లా అధికారులతో సమీక్షించి, సూచనలు ఇచ్చారు. దీనిలో భాగంగా నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయడానికి ప్రత్యేక 8 దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చుట్టుపక్క జిల్లాలకు సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. సీసీటీవీ ఫుటేజీలు, స్థానికుల



తరువాయి 6లో..

# ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ సి.ఎం రమేష్





**అనకాపల్లి, మార్చి 18, ప్రభాత వార్త :** ఢిల్లీ లో పార్లమెంటు భవనం లో మంగళవారం జరిగిన ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ బాత్రూహరి మహాతబ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఫైనాన్స్ కమిటీ మెంబర్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వియత్నం దేశ ముఖ్య ప్రతినిధులతో కలిసి పలు అంశాల మీద కమిటీ సభ్యులు తో సుదీర్ఘంగా చర్చించారు.

# మైండ్‌ఫుల్‌నెస్ ద్వారా ఒత్తిడి దూరం

## గీతంలో స్టాన్‌ఫర్డ్ నిపుణుడు ఎడ్వర్డ్



**విశాఖపట్నం, మార్చి 18, ప్రభాత వార్త :** మైండ్‌ఫుల్‌నెస్ అనేది ఆలోచనలను నియంత్రించుకోవడమే కాకుండా వత్తిడులను తగ్గించుకోవడానికి, ఏకాగ్రతను పెంచుకోవడానికి శక్తివంతమైన సాధనం అని స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నిరంతర విద్యావిభాగం శిక్షకుడు, "ప్లేఫుల్‌మైండ్‌ఫుల్‌నెస్" గ్రంధ రచయిత ఎడ్వర్డ్ రెనేడెస్‌విసర్స్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన దైనందిన జీవితంలో మైండ్ ఫుల్‌నెస్ విధానాలు అనుసరణ పై విద్యార్థులకు, అధ్యాపకులకు శిక్షణ అందించారు. శ్వాస క్రియలను, స్వల్పకాలికంగా మనస్సును ఏకాగ్రతలో ఉంచడం ద్వారా వత్తిడులు దూరం అయి సంపూర్ణ చైతన్యంతో తిరిగి విధులకు హాజరు కావచ్చునని

తరువాయి 6లో..

## స్పందన ఫిర్యాదుపై డి.ఎల్. డి.వో విచారణ



మాకవరపాలెం, మార్చి 18, ప్రభాతవార్త

మండల పరిషత్ షాపులు నిర్వహించాలం టూ చేసిన పిర్యాదు మేరకు సిఇవో అదేశాలుమేరకు విచారణ చేసారు. ఈ మేరకు మంగళవారం పిర్యాదు దారుడు పి. ఫ్రాన్సస్ అనే వ్యక్తి నివాసంలో విచారణ చేపట్టారు. విచారణ అధికారులతో పిర్యాదు దారుడు మాట్లాడుతూ షాపులు వేలం వేయాలని డిమాండు చేసాడు. దీనిపై అధికారులు స్పధించి మార్చి 22 తేది న మండలం పరిషత్ చెందిన 10 షాపులు వేలం వేయడం జరుగుతుదన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. మండలం పరిషత్ చెందిన 10షాపులకు వేలం నిర్యహించడం పట్ల పిర్యాదు దారుడు సంతృప్తి చెందినట్లు అధికారులు తెలియచేసారు. కార్యక్రమంలో ఇంచార్చ్ ఎంపిడిఓ సీతామహాలక్ష్మీ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పైడితల్లి అమ్మవారు పండుగ..



అగనంపూడి, మార్చి 18, ప్రభాతవార్త

అగనంపూడి నిర్వాసితు గ్రామాల పెద్దమడక గ్రామ ఆరాధ దేవత పైడిమాంబ అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి మహిళల అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు కుంకాల సమర్పించారు. సాయంత్రం పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు, స్థానిక కార్పొరేటర్లు, పెద్దలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కమిటీ ప్రతినిధులు కల్పించారు.

## నూకాలమ్మకు సిఎంఆర్ ఇచ్చిన విరాళం విషయంలో తనపై బురదజల్లడం సరికాదు

**నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్**




నర్సీపట్నం,మార్చి 18,ప్రభాతవార్త

నర్సీపట్నం నూకాలమ్మ ఆలయానికి సిఎంఆర్ అధినేత ఇచ్చిన రూ. 10 లక్షల విరాళంకు సంబంధించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు తనపై బురదజల్లడం సరికాదని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాల యంలో మీడియాతో మాట్లాడారు. దేవునికి ఇచ్చిన విరాళంను దోచుకోవాల్సిన అవసరం తనకు లేదన్నారు. సిఎంఆర్ సంస్థ ప్రకటించిన రూ.10 లక్షల విరాళానికి సంబంధించి లావాదేవీలన్నీ సిఎంఆర్ సంస్థ, ఆలయ చైర్మన్ ధనిమిరెడ్డి నాగు మద్యే జరిగాయన్నారు. తాను ఆలయంలో నూతన విగ్రహం కోసం రూ. లక్ష రూపాయలు ఇచ్చినట్లు చెప్పారు. విరాళాలు ఇచ్చిన సొమ్ము అకౌంట్‌లో జమా కాదని, అలా చేయాలనుకుంటే శ్మశాన వాటిక సుంధీకరణకు సిఎంఆర్ ఇచ్చిన రూ.20 లక్షల వీరారం మున్సిపల్ అకౌంట్లో ఎందుకు జమా చేయలేదని ప్రశ్నించారు. ఈ విరాళం సొమ్మును దపాదఫాలుగా ఇచ్చారని, దానికి ఆలయ నిర్మాణానికి ఖర్చు పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సివల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ మున్సిపాలిటీ వైసిసి అధ్యక్షులు ఏకా శివ పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్లను తక్షణమే లబ్దిదారులకు అందజేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు**



నర్సీపట్నం,మార్చి 18,ప్రభాతవార్త

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టంలో గల టిడ్కో ఇళ్లను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాల్టీ గల పేదలకు 1824 ఇళ్ళను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇళ్ళ నిర్మాణం పూర్తి అయినా వాటర్, సెప్టిక్ ట్యాంకులు, రోడ్లు, కరెంట్ సౌకర్యం కల్పించాల్సి ఉన్నా సుమారు. రెండేళ్లుగా మౌలిక సౌకర్యాలు నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంబించి సుమారు 10 సంవత్సరాలు కావస్తోందని, అయినా లబ్దిదారులుకు ఇళ్లను అప్పగించలేదన్నారు. పైగా లబ్దిదారులు బ్యాంకులు చెల్లించాల్సిన రుణాలు, ఇంటి అద్దెల భారం అధికమైందన్నారు. కావున మౌలిక సౌకర్యాలు నిర్మాణం పూర్తి చేసి లబ్దిదారులకు ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, రాము, శేషు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

ఆనందపురం, మార్చి18, ప్రభాతవార్త

చంద్రన్న స్వయం ఉపాధి పథకం ద్వారా సబ్సిడీతో బిసి కార్పోరేషన్ రుణాలు పొందడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎంపీడీవో వి.జానకి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ స్వయం ఉపాధి పథకం ద్వారా అర్హత కలిగిన వెనుకబడిన తరగతుల లబ్దిదారులకు యూనిట్ మొత్తంలో 50 శాతం రాయితీ అందించి 50 శాతం బ్యాంక్ రుణంగా అందజేస్తారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి 16 యూనిట్లు, బీసీ వర్గాలకు 3 ఫార్మసీ యూనిట్లు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి 3 ఫార్మసీ యూనిట్లు, చంద్రన్న స్వయం ఉపాధి పథకం కింద కాపులకు 15 యూనిట్లు చొప్పున అందించనున్నారు. బీసీ, కాపు, ఆర్థికంగా వెనుకబడిన వారు వ్యవసాయం, దాని అనుబంధ వ్యాపారాలు, రవాణా, పరిశ్రమలు, సేవలు, వ్యాపార రంగాలలో స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకోవచ్చు. జెనరిక్ ఫార్మసీలు ద్వారా స్వయం ఉపాధి పొందగోరే వారు బి.ఫార్మసీ, డి.ఫార్మసీ అర్హత ఉండాలి. కుల వృత్తులు ద్వారా స్వయం ఉపాధి పొందగోరే నిరుద్యోగ బీసీ, ఆర్థికంగా వెనుకబడిన వారు మేదర, కుమ్మరి, శాలివాహన కుటుంబాలకు చెందిన వారై ఉండాలి. అర్హత కలిగిన లబ్దిదారులు ఈ నెల 22 లోపు ఆయా గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో జానకి ఈ సందర్భంగా కోరారు.

## తునివలస గ్రామ బంగారమ్మతల్లిని దర్శించుకొన్న మజ్జి శ్రీనివాసరావు



పద్మనాభం, మార్చి 18, ప్రభాతవార్త

మండలంలో తునివలస గ్రామంలో కొలువుదీరిన బంగారమ్మతల్లి మహోత్సవాలు సందర్భంగా మంగళవారం భీమిలి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసారు. మండల ప్రజల యోగక్షేమాలను చల్లగా చూడాలని అమ్మవారిని కోరారు. ముందుగా గ్రామ సర్పంచ్ ఎస్.పైడిరాజు, వైసీపీ నాయకుడు బంగారప్పడు,ఎంపిటీసీ కె.సూర్య నారాయణ ఆలయ అర్చకులు పూర్ణకళశంతో చిన్నశ్రీనికి స్వాగతం పలికారు.అయితే అనుపోత్సవం సందర్భంగా ఆలయం భక్తులతో కళకళలాడింది. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు అమ్మవారి దర్శనానికి బారుల తీరారు.వచ్చే సంవత్సరానికి ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తారన్నారు.

## భవిత కేంద్రాల సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక

**-ఏపిఎస్సిపిసీఆర్ కమిషన్ సభ్యులు సీతారాం**



జగదాంబ, మార్చి 18, ప్రభాతవార్త

దివ్యాంగ పిల్లలను మానసిక సామాజికాభివృద్ధిలో ముందంజలో ఉంచాలన్న ప్రభుత్వ లక్ష్యాలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫార్సులు చేయనున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. మంగళవారం అక్కయ్యపాలెం ఎన్జీజీఓస్ కోలని మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలోగల ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రం భవితను ఆయన సందర్శించారు. ఈ సంధర్భంగా ఇక్కడి సిబ్బంది,అధికారులు,పిల్లల తల్లిదండ్రులతో భేటీ అయ్యారు. ఈ సంధర్భంగా సీతారాం నైపుణ్యతతో కూడిన ప్రత్యేక బోధనా విధానాలతో తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని ఆరా తీశారు. అలాగే నూతన అడ్మిషన్లు ప్రక్రియ ఎలా ఉంది. విద్యార్థుల బోధనలో డిజిటల్ టెక్నాలజీ, ఆన్లైన్ లెర్నింగ్ ఎలా ప్రోత్సహిస్తున్నదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ రమణ కుమారి, సీతమ్మ ధార మండల విద్యాశాఖాధికారులు రామారావు, బాల మణి,జీవీఎంసీ బాల్యం ప్రోజెక్ట్ కో ఆర్డినేటర్ మోహన్ ఏ.మోహన్ కుమార్, మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని లక్ష్మీ నరస,ఫిజియో థెరపిస్ట్ చంద్రకళ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



జగదాంబ, మార్చి 18 ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్యా నగర్లో వేంచేసి యున్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు సింధూర అర్చన, తమలపాకుల పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వడమాల సమర్పించారు. సన్నిధిలో సామూహికంగా భక్తులచే సుందరాకాండ పారాయణం జరిగింది. శ్రీరామనామ స్మరణతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, స్థానికులు, పరిసర ప్రాంత వాసులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## గ్రామీణ వైద్యులకు క్యాన్సర్ పై అవగాహన



ఆనందపురం, మార్చి18, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వేములవలసలో గ్రామీణ వైద్యులకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గొంతు, ప్రొస్టేట్ క్యాన్సర్లు సంభవించే పరిస్థితులపై క్యాన్సర్ వైద్య నిపుణులు వైద్యులు వి.ఎన్.శరత్ చందు, కె.ఫణి శేఖర్ గ్రామీణ వైద్యులకు అవగాహన కలిగించారు. 60 ఏళ్ల పైబడి మగ వారికి తరచూ మూత్ర విసర్జనలో మంట, తక్కువ విసర్జన, నొప్పి ఉన్నవారు వైద్యులను సంప్రదించాలని చెప్పారు. స్త్రీల వక్షోజాలలో గడ్డలు కనిపించినా, 40 ఏళ్ల పైబడిన వారికి తరచు రక్త శ్రావణం జరిగినా వెంటనే డాక్టర్ సంప్రదించాలని చెప్పారు. వీటి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామీణ వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి, జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, విశ్రాంత పారామెడికల్ అధికారి నరేంద్ర కుమార్, స్థానిక సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి, కె.ఎన్.రావు, కనకారావు, కోటేశ్వరరావు, రఘు, వినోద్, జగదీష్, రాలి అప్పారావు, కోరాడ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రెండవసారి మండల వైసీపీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కె.లక్ష్మణరావు



పద్మనాభం, మార్చి 18, ప్రభాతవార్త

పద్మనాభం మండల వైసీపీ అధ్యక్షుడుగా కోరాడ లక్ష్మణరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు భీమిలి నియోజక వర్గ వైసీపీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు అధికారికంగా ప్రకటించారు.మంగళవారం పద్మనాభం వైసీపీ కార్యాలయంలో ఎంపీపీ రాంబాబు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన నాయకుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీకి, నాయకులకు విశేష సేవలందించిన లక్ష్మణరావును రెండవసారి కూడా ఏకగ్రీవంగా ఎన్నికొన్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావును శాలువ తో ఆయనతో పాటు రాంబాబు,గిరిబాబు, మండల నాయకులు ఘనంగా సన్మానించారు. అలాగే పార్టీకి పనిచేసి, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులకు అనుబంద కమిటీలలో పదవులు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురళీరాజు, శ్రీను, ఆదిబాబు, నాయకులు సన్యాసి నాయుడు, సత్యనారాయణ, పద్దు, ఈశ్వరరావు, అప్పలరాజు, నారాయణరావు,చైతన్య పాల్గొన్నారు.

## జీవితంలో క్రీడలు ప్రత్యేక గుర్తింపునిస్తాయి..



జగదాంబ, మార్చి 18, ప్రభాతవార్త

జీవితంలో క్రీడలు ప్రత్యేక గుర్తింపునిస్తాయని సన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తి పేర్కొన్నారు. మంగళవారం సన్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు 'పవర్ ప్లే' అవుట్ డోర్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై గాలిలోకి బెలూన్ లో వదిలి క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు జీవితంలో క్రీడలపై మక్కువ సాధించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు. ప్రస్తుత తరం క్రీడలపై శ్రద్ధ వహించేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. నేటి నుంచి 22వ తేదీ వరకు పోటీలు జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యోమగామి సునీత విలియమ్స్‌కు భారత జాతీయ పతాకాలతో స్వాగతం



జగదాంబ, మార్చి 18, ప్రభాతవార్త

విజయోత్సహాలతో అంతరిక్షం నుండి భూమికి తిరిగి వస్తున్న వ్యోమగామి సునీత విలియమ్స్‌కు వివేకానంద సంస్థ సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు భారత జాతీయ పతాకాలతో విజయ నినాదాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ ఎంతో సాహసవంతంగా, మనోధైర్యంతో తొమ్మిది నెలలు అంతరిక్షంలోనే విజేతగా నిలిచిన సునీత విలియమ్స్ భారతదేశానికి గర్వకారణం అని కొనియాడారు. విజయవంతంగా భూమికి చేరుకోవాలని శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆ భారత మాతని ప్రార్దించారు.

## వారాల పైబడి దగ్గు, జ్వరం ఉంటే టీబి కావచ్చు

**యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా.కిరణ్ లలిత**



ఆరిలోవ, మార్చి 18, ప్రభాతవార్త

ఎవరికైనా వారాల పైబడి దగ్గు, జ్వరం ఉంటే అది టీబీ కావచ్చు అని, అప్రమత్తంగా ఉండి వైద్య పరీక్షలు చేసుకోవాలని డాక్టర్ కిరణ్ లలిత అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆరిలోవ ఎఫ్ ఆర్ యు టిబి యూనిట్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి వారోత్సవాలు నిర్వహించారు. ఆరిలోవ ఆఖరి బస్ స్టాప్ నుంచి దుర్గా బజార్ వరకు ఎఫ్ ఆర్ యు టీబి యూనిట్ సిబ్బంది బాలాజీ నగర్, తోటగరువు యూపీహెచ్సీ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు 'టీబీ ఓడుతుంది దేశం గెలుస్తుంది' అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వారాల పైబడి దగ్గు, జ్వరంతో బాధపడుతున్నట్లయితే టీబి యూనిట్ కి గాని, ఆరోగ్య కేంద్రానికి గాని వెళ్లి వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. టీబీ పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సూర్యనారాయణ, సీనియర్ టిబి ల్యాబ్ సూపర్వైజర్ వేములయ్య, టిబి హెల్త్ విజిటర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ఇందిరా మార్కెట్ వ్యాపారస్తులు

నర్సీపట్నం,మార్చి 18,ప్రభాతవార్త

సర్సీపట్నం మున్సిపాలిటీ ఇందిరా మార్కెట్లోని శ్రీనివాస ట్రేడింగ్ షాప్లో సోమవారం అర్ధరాత్రి షాప్ వెనుక నుంచి ప్రవేశించి షాప్ పై రేకును కట్ చేసి లోపలకి ప్రవేశించి కిరాణా సామాన్లతో పాటుగా క్యాష్ కౌంటర్లో ఉన్న నగదును కూడా దొంగిలించుకు పోయాడు. దొంగిలించబడిన సామాన్లు నగదు కలిపి విలువ లక్ష రూపాయలు ఉంటుందని షాపు యజమాని అంజూరి శ్రీనివాసరావు తెలియజేశారు. గత రెండు నెలల కాలంలో వరుసగా జరిగిన నాలుగవ పెద్దదొంగతనంగా వ్యాపారులు తెలియజేశారు. ఇప్పటికీ ఒక దొంగతనంలో కూడా పురోగతి లభించలేదని వాపోయారు. తక్షణమే పోలీసు అధికారులు స్పందించి దొంగతనాల కట్టడికి తగు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## కొత్తపల్లి, తేగాడ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



కసింకోట, మార్చి 18, ప్రభాతవార్త

కొత్తపల్లి తేగాడ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరి, నువ్వులను పంటలను వ్యవసాయ అధికారులు సందర్శించారు. వరిలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కు కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశం ఉన్నందున, నివారణకు కార్బాఫ్ హైడ్రో క్లోరైడ్ 4జి, 8కెజి ఎకరాకు 20 కెజిల ఇసుకలో కలిపి పొలమంతా సమానంగా చల్లుకోవాలన్నారు. భూ ఆధార్ కార్డు కొరకు రైతులందరూ కూడా నమోదు చేసుకోవాలి. దీనివలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలను రైతులు పొందుతారని చెప్పారు. వ్యవసాయ అధికారిణి ఎం.స్వప్న, ఎ.ఈ.ఓ ఎ.నూక శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

## సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంఘ వ్యతిరేక కార్యక్రమాలపై సైకిల్ ర్యాలీ



కసింకోట, మార్చి 18, ప్రభాతవార్త

సంఘ వ్యతిరేక కార్యక్రమాలపై సిఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం సిఐఎస్ఎఫ్ జవాన్లతో కసింకోటలో మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. దేశ రక్షణకై సముద్ర తీర ప్రాంతంలో సంఘవిద్రోహ శక్తుల నుండి దేశాన్ని కాపాడే ఉద్దేశంతో సిఐఎస్ఎఫ్ పోలీస్ బలగాలతో ర్యాలీ మంగళవారం కసం కూడా చేరుకుంది. కసింకోట శ్రీ నూకంబిక ఆలయ వద్ద నుండి 80 మంది సిఐఎస్ఎఫ్ జవానులతో సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఈసిఎస్ రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, స్థానిక డి పి ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, ఆర్ఈసిఎస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఉమా శంకర్, శివ సంఘీభావం తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎస్ తిరుపతి రావు, యశోద ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. సిఐఎస్ఎఫ్ అధికారులు మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతంలో సంఘ విద్రోహ శక్తుల నుండి దేశానికి ప్రమాదం జరగకుండా అప్రమత్తం చేయడానికి సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సైకిల్ ర్యాలీ కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు కొనసాగుతుందని కిలోమీటర్ల దూరం సైకిల్ ర్యాలీ కొనసాగుతుందని చెప్పారు. సిఐఎస్ఎఫ్ అధికారులు సీనియర్ కమాండెంట్ సతీష్ కుమార్ వాజ్పేయి, డిప్యూటీ కమాండర్ వికేశ్ సాహు, అసిస్టెంట్ కమాండర్ అమిత్ కుమార్, ఇన్స్పెక్టర్ కే కుమార్, ఏఎస్ఐ పీవీ వికె రావు, హెచ్సి కరణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించాలి

### వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి



వి.మాడుగల, మార్చి 18, ప్రభాతవార్త

ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించకపోవ డంతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. మంగళవారం మండలంలో వల్లాపురం ఘాటీ రోడ్డు కాలు పనిలో పని చేస్తున్న ఉపాధి కూలీలు మట్టి ఎత్తే ఖాళీ గిన్నెలు చూపిస్తూ బిల్లులు చెల్లించకపోతే ఏం తిని పనిచేయాలి అంటూ నిరసన తెలిపారు. గత రెండు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మర్ అలవెన్స్, పేస్లిప్పులు పెండింగ్ బకాయిల చెల్లింపులు చేయాలని నిరసనలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇరట నరసింహమూర్తి కూలీలను ఉద్దేశించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలు చేల్లింపులు సమ్మర్ అల వెన్సులు పే స్లిప్పులు ఇవ్వక పోవడంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తెలిపారు. వ్యవసాయ కార్మికులు వ్యవసాయ సంబంధిత పనులు లేక, ఉపాధి పనులు లేక ప్రతి రోజు వేలాది మంది ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వందలాది మంది నెలలు తర బడి వలసలు పోతున్నారని తెలిపారు. ప్రమాదంలో ప్రతి నిత్యం పదుల సంఖ్యలో కూలీలు చనిపోతున్నారని అన్నారు పేదల కోసం తెచ్చిన ఉపాధి హామీ చట్టం అమలు చేయడంలో చాలా లోపాలు ఉన్నాయన్నారు. కుటుంభంలో ముగ్గురు, నలుగురు పని చేయడం వల్ల 100 రోజులు త్వరగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. ఎండకాలంలో నేల గట్టిగా మారి కూలి గిట్టుబాటు కావడం లేదన్నారు. గతంలో ఇస్తున్న సౌకర్యాలన్ని ఆపే శారని, 100 రోజులు ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు,పెంచాలని సమ్మర్ అలవెన్స్ 30శాతం కలపాలని ప్రతివారం పే స్లిప్ప, పని ముట్లు, మంచినీళ్ళకు ఐదు రూపాయలు ఇవ్వాలి. మేట్లకు ప్రతి కూలిపై ఐదు రూపాయల పారి తోషికం ఇవ్వాలని, ఉపాధి హామీలో యంత్రాలు, కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలిని అన్నారు. అలాగే వ్యవసాయానికి అనుసంధానం చేయరాదని అవినీతిని అరికట్టాలని మస్టర్లను ఉపాధి సిబ్బందికి మాత్రమే ఇవ్వాలని రాజకీయ జోక్యం ఉండరాదని,వలస కార్మికులకు గుర్తింపు కార్డు లిచ్చి ఉచితంగా రవాణా సౌకర్యం, బియ్యం,గ్యాస్ బండ అందించాలని వాళ్ళ అంశాలు డిమాండ్లుగా తెలియజేశారు. ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలకు భీమా సౌకర్యం రూపాయలు ఇరువది అయిదు లక్షల నగదు, రెండెకరాల భూమి ఇవ్వాలని అన్నారు. ఇంక ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి 12 వేల రూపాయలు కూలి బందు పథకం క్రింద నగదు ఇవ్వాలని కోరారు. 3 సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి 6 లక్షల నగదుతో పాటు ప్రతి దళిత కాలనీకి 2 ఎకరాల భూమి స్మశాన వాటికకు కేటాయించాలని చెప్పారు. కాకర దేవి, కోట్ని లక్ష్మి, కోట్ని సత్యవతి, గొల్లవిల్లి కోటమ్మ, కోమరి సూరిబాబు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు.. తుంచేస్తున్న పట్టించుకోని అధికారులు...

ఎలమంచిలి, మార్చి 18, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని గాజువాక బైపాస్ నుండి కట్టుపాలెం వెళ్లే దారిలో రోడ్డుకు అటు వైపు ఇటువైపు చెట్లను నరికివేశారు. అసలే ఎండా కాలం ఎండలు ఎక్కువగా ఉండటంతో చెట్లు ఉంటే వాటి కిందన నుంచుని సేద తీర్చుకునే అవకాశం ఉండేది. కానీ మరి ఎవరి ప్రాత్బలంతో రోడ్డుకు అటు ఇటు వైపున చెట్లను నరికివేశారు. ఇవి కూడా పూర్తిస్థాయిలో నరక కుండా మొండాలుగా ఉంచారు. ఒక ప్రక్కన ప్రభుత్వం వారు రాజకీయ నాయకులు చెట్లను పెంచండి ఆక్సిజన్ ఇస్తాయి ఎండాకాలం ఎంతో ఉపయోగంగా ఉంటాదని చెబుతున్న వీటిని అన్నిటిని పక్కనపెట్టి చెట్లు నరకడం ఎంతవరకు సమంజసమని పర్యావరణ ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీలోని మున్సిపల్ చైర్ పర్సన్ గత సమావేశంలో చెట్లను నరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకుంటూ మున్సిపల్ అధికారులకు తెలియజేసిన, ఇక్కడ మాత్రం చెట్లను నరికి వేశారు. ఇప్పటికైనా అధికారులు ఈ చెట్లను నరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.



## 18 లక్షల విలువచేసే గంజాయి పట్టివేత.. ఏడుగురు నిందితులు అరెస్ట్




సబ్బవరం, మార్చి 18, ప్రభాతవార్త

సబ్బవరం ముందస్తు వచ్చిన సమాచారంతో 18 లక్షలు విలువచేసే గంజాయిని ఏడుగరిని నింది తులను సబ్బవరం పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి సోమవారం పరవాడ డి.ఎస్.పి వి విష్ణు స్వరూప్ విలేకరుల సమావేశం లో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కచ్చితమైన ముందస్తు సమాచారంతో సబ్బవరం సీఐ పి.రమణ ఎస్ఐ సింహాచలం రెండు బృందాలుగా ఏర్పడి సబ్బవరం మండలం మర్రిపాలెం ఎన్ హెచ్ 16 టోల్గేట్ దగ్గర ఉదయం 12 గంటల సమయంలో ఎస్కార్ట్గా వస్తున్న ఒక బ్రీజర్ కారు గంజాయితో వస్తున్న ఫార్చునర్ కారును చేజింగ్ చేసి పట్టుకున్నారని తెలిపారు. కారులో ఏడుగురు నిందితులు పట్టుబడగా ముగ్గురు పరారీలో ఉన్నారన్నారు. వారి వద్ద నుండి రూ.50 వేలు నగదు ఐదు సెల్ ఫోన్లు 169 ప్యాకెట్లలో 363.8 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ గంజాయి విలువ సుమారు 18 లక్షల పంతొమ్మిది వేలు ఉండగా మొత్తం వెహి కల్స్తో కలిపి సుమారు 57 లక్షల రూపాయలు ఉంటాయన్నారు. ఈ గంజాయిని ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ చింతపల్లిలో లోడి చేసుకొని మహారాష్ట్రలో పూణేకి వెళ్తుందని తెలిపారు, పట్టుబడిన వ్యక్తులో సమ్మిరెడ్డి విజయ్ 31 సంవత్సరాలు, వంతలా హరీష్ బాబు 30 సంవత్సరాలు, మాదాబత్తుల అరుణ్ కుమార్ 38 సంవత్సరాలు, సాగర్ శివాజీ గోపినే 32సంవత్సరాలు, కూర మహేష్ బాబు 32 సంవత్స రాలు, ఎం రమణ 40 సంవత్సరాలు, సరమండ అనిల్ కుమార్ 25 సంవత్సరాలు, పట్టుబడిగా మరో ముగ్గురు పరారీలో ఉన్నారని డిఎస్ పితెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## తీర ప్రాంతాలలో ప్రజల విశ్వాసాన్ని పెంచడానికి సైకిల్ యాత్ర..



ఎలమంచిలి, మార్చి 18, ప్రభాతవార్త

చొరబాటు, అక్రమ రవాణా, తీర ప్రాంత భద్రత ఉల్లంఘనలు, ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలను నిరోధించడంపై అవగాహన పెంచే ప్రయత్నంలో భాగంగా భారత హెూం మంత్రిత్వ శాఖ మార్చి 7 పశ్చిమ బెంగాల్ లోని దక్షిణ 24 పరగణాలలోని బక్కిలి నుండి సిఐఎస్ఎఫ్ జవాన్లతో కూడిన 6,553 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ (సైక్లోథాన్) ప్రారం భించారు. కానీ ఈ ర్యాలీ కేవలం సైక్లింగ్ కంటే ఎక్కువ హల్దియా, ది ఘా, బక్కలి తీర ప్రాంతాలను కలుపుకుంటూ వస్తుంది. తీర ప్రాంత భద్రత గురించి అవగాహన కల్పించడానికి అక్రమ రవాణా ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలను ఎదుర్కోవడానికి ఇది ఒక ఉద్యమమని సిఐఎస్ఎఫ్ సీనియర్ అధికారి తెలిపారు. పోస్టల్ సైక్లోదాన్ 6553 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. 14 మంది మహిళా సిబ్బంది తో సహా దాదాపు 125 మంది సిఐఎస్ఎఫ్, 11 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కలుపుకుంటూ 25 రోజుల సైకిల్ యాత్రను పూర్తి చేస్తుందని సిఐఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఈ సంవత్సరము 56 వ సిఐఎస్ఎఫ్ దినోత్సవం గుర్తు చేసుకుంటూ మేము నిజంగా ప్రత్యేకమైనదాన్ని మొట్టమొదటి సిఐఎస్ఎఫ్ పోస్టల్ సైక్లోథాన్ ప్రారంభిస్తున్నామని, సురక్షిత్ తత్, సమృద్ధి భారత్, (సురక్షిత తీరాలు, సంపన్న భారతదేశం) అనే అనే దీంతో, ఈ సైకిల్ యాత్ర కేవలం ఒక క్రీడా కార్యక్రమం కంటే ఎక్కువ అని అన్నారు. సిఐఎస్ఎఫ్ సైకిల్ మార్గాన్ సభ్యులను ఘనంగా ఎలమంచిలి పట్టణంలోకి ఆహ్వానిం చారు. వీరికి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, ఎమ్మార్వో వరహాలు స్థానిక విద్యార్థులు పూల వర్షం కురిపించారు. అనంతరం వీరి సైకిల్ మారథాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో, వైస్ చైర్మన్ గుప్త, పట్టణ ఎస్పై సావిత్రి, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, పట్టణంలో గల, ప్రభుత్వ పాఠశాలలో డిగ్రీ కళాశాల నుండి విద్యార్థులు,ఆర్యవైశ్య సంఘ సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ జాతీయ స్థాయి పోటీలు ప్రారంభం



సబ్బవరం, మార్చి 18, ప్రభాతవార్త

సబ్బవరం మండలంలో గల దామోదరం సంజీ వయ్య నేషనల్ లా యూనివర్శిటీలో క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ (సిఎస్ఐ) ఆరవ జాతీయ స్థాయి పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. డిఎస్ఎన్ ఎల్యు లీగల్ ఇంక్యుబేషన్ సెంటర్ యొక్క ప్రత్యేకమైనపోటీ దేశములోనే మొదటి సరిగా ఈ పోటీలు 2019 ప్రారంభించారు. నేరం జరిగిన ప్రాంతంలో ఆధారాలను ఎలా సేకరించాలో అంశం మీద పోటీ ఇది. నేరం జరిగిన ప్రాంతం సృష్టించి అందులోనుంచి యువ న్యాయ విద్యార్థులకు అవసరమైన ప్రాక్టికల్ అవగాహనతో బాటు, ఈ అంశంలో విద్యార్థుల పరిశోధనాత్మక నైపుణ్యాలను మెరుగుపరచడంతో బాటు ఆచరణాత్మక అనుభవాన్ని పెంపొందించు కోవచ్చు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా విశాఖ పట్నం పోలీస్ కమిషనరేట్ లీగల్ అడ్వైజర్ రామకృష్ణ రావు, విచ్చేసి మాట్లాడుతూ విచారణ దశలో నేరం జరిగిన ప్రదేశం, అక్కడ ఆధారాలు సేకరించడం ఏంటో ప్రాధా న్యత కలిగి ఉందని, ప్రతి చిన్న ఆధారం కూడాఎంతో విలువైననదని ఈవిషయం పోలీస్ ఆఫీసర్స్ అవసరమైన శిక్షణ ఎంతో ఆవసరమని అన్నారు. మారుతోన్న పరిస్థితులకు అనుకూలంగా రకరకాలైన నేరాలు వెలుగులోనికి వస్తున్నాయన్నారు. తదనుగుణంగా తగిన సాంకేతిక అంశాలమీద పోలీస్ ఆఫీసర్స్ కాకుండా, న్యాయ విద్యార్థులు అలవరచుకోవాలని సూచించారు. దామోదరం సంజీవయ్య నేషనల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డా.డి.సూర్యప్రకాశరావు స్వాగతోపన్యాసం చేస్తూ నేర పరిశోధనలోని చిక్కుముడుల పై మాట్లాడుతూ ప్రతి న్యాయవాది కేసు వాదనకు తీసుకునే సమయంలో ఒక పోలీస్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్గా వ్యవహరిస్తూ ఆధారాలను సేకరించవలసి ఉంటుందని అంటూ విద్యార్థులకు అవసరమైన ఆచరణాత్మక అనుభవాన్ని పెంపొందించుకునే ఇలాంటి పోటీలు అనేకం నిర్వ హించేందుకు యూనివర్సిటీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని అన్నారు. పరవాడ డిప్యూటీ సూపెరిండేంట్ అఫ్ పోలీస్ విష్ణు స్వరూప్ మాట్లాడుతూ దర్యాప్తు అధికారులుగా వారు ఎదుర్కొంటున్న సవాళ్లను పంచుకున్నారు. ఒక కేసులో న్యాయం జరగాలంటే ఆ కేసులో వాస్తవాలు మరియు సాక్ష్యా లను కనుగొ నడం అనేది చాల కీలకం అని అంటూ, సరైన సాక్ష్యం సేకరించలేకపోవడం అన్యాయానికి దారి తీస్తుంది. కోర్టుకు సమర్పిం చాల్సిన వాస్తవాలను కనుగొనడానికి దర్యాప్తు విధానంలోని వివిధ దశలో ఆధారాల ప్రాముఖ్యతను అయన విపులంగా ఢిల్లీ ఆరుషి ప్రధాన్ కేసును ఉదహరిస్తూ విద్యార్థులకు వివరించారు. న్యాయవాద వృత్తిలో ప్రవేశించ బోయే విద్యార్థుల నిశిత పరిశీలన పెంపొందించు కునేం దుకు క్రైమ్ సీన్ ఇన్విస్టిగేరిన్ వంటి కార్యక్రమాల ఎంతో ఉపయోకపడతాయని నేరస్థలను గుర్తింపులో కచ్చితత్వాన్ని పరిశోధించడంలో క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ కీలక పాత్రపై అయన వివరించారు. ఈ కార్యక్రమంలో డా.నందిని సిపి, ఫ్యాకల్టీ కన్వీనర్, అధ్యాపకులు డా.సిహెచ్ లక్ష్మి, డా.రిఫాత్ ఖాన్, రిజిస్ట్రార్ 1/సి డా.విశ్వచందర్ నాథ్ మాదాసు విద్యార్థి కన్వీనర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈకేవైసీ చేయించుకోపోతే రేషన్ కట్

చోడవరం, మార్చి 18, ప్రభాతవార్త:

రేషన్ కార్డు ఉన్నవారందరూ ఈ నెలాఖరు లోగా ఈకేవైసీ చేయించు కోకపోతే ఏప్రిల్ 1వ తేదీ నుంచి రేషన్ నిలుపుచేయడం జరుగు తుందని చోడవరం తహసిల్దార్ ఏ రామారావు స్పష్టం చేశారు. ఆయన మంగళవారం మాట్లా డుతూ ఐదేళ్లు పైబడి 60 సంవత్సరాలు లోపు వయసు గల వారందరూ మీకు సంబంధించిన రేషన్ డీలర్ వద్దకు వెళ్లి ఆధార్ ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ప్రతి కార్డు ఈకేవైసీ చేయించుకోవాలని చెప్పారు. ఈ విషయంలో అశ్రద్ధ వహిస్తే ఏప్రిల్ 1వ తేదీ నుంచి రేషన్ నిలిపివేయడం జరుగుతదన్నారు.



## గూడుపమ్మ తల్లిని దర్శించుకున్న 'తోట నగేష్'

నక్కపల్లి, మార్చి 18, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం రేబాక శ్రీ గూడుపమ్మ తల్లి ఆలయాన్ని మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన నేత తోట నగేష్ దర్శించు కున్నారు. ఆయన గోత్రనామాలతో ఆలయంలో పూజారి దవర సింగ్ రాంబాబు పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో తోట నగేష్కు అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటాన్ని బహుకరించారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు ప్రాంతాల నుంచి భక్తుల రేబాక వచ్చి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. బీజేపీ నాయకుడు కోసూరి శ్రీను, నక్కపల్లి కి చెందిన కోసూరి తాతబాబు, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## నాటుసారా తరలిస్తోన్న ముగ్గురు మహిళలు అరెస్ట్



పాయకరావుపేట రూరల్, మార్చి 18, ప్రభాతవార్త

పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, అనకాపల్లి ఇఎస్ టిఎఫ్ (ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్ ఫోర్స్) అధికారులు చేపట్టిన దాడుల్లో నాటుసారా తరలిస్తోన్న ముగ్గురు మహిళలు పట్టుబడగా వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామని పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు తెలిపారు. ఈదటం గ్రామానికి చెందిన ఒక మహిళ 20 లీటర్లు నాటుసారాతో పట్టుబడిందని చెప్పారు. అదేవిధంగా అనకాపల్లి ఇఎస్ టిఎఫ్ (ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్ ఫోర్స్) అధికారులు జరిపిన దాడుల్లో గోపాలపట్నం గ్రామానికి చెందిన ఒక మహిళ 5 లీటర్లు నాటుసారాతోనూ, పాయకరావుపేట గ్రామానికి చెందిన మరొక మహిళ 10 లీటర్లు నాటుసారాతోనూ పట్టుబడగా వీరినిఅరెస్టు చేసి పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కు అప్పగించారు. ఈ ముగ్గురు మహిళలను రిమాండ్ నిమిత్తం యలమంచిలి ఎజెఎఫ్ సిఎం (అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్) కోర్టు ఎదుట హాజరుపరచగా కోర్టు ఆదేశాలు మేరకు రిమాండ్ నిమిత్తం అనకాపల్లి సబ్ జైలుకు తరలించామని చెప్పారు. ఈ దాడుల్లో పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి శ్రీనువాసు, స్టేషన్ సిబ్బంది, అనకాపల్లి ఇఎస్ టిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయం



పాయకరావుపేట రూరల్, మార్చి 18, ప్రభాతవార్త

మండలంలోని పాల్మెన్ పేట పంచాయతీ, రాజయ్యపేట గ్రామానికి చెందిన పిర్ల నూకరాజు (బుజ్జి) మంగళ వారం తన పుట్టినరోజు సంధర్భంగా ఒక నిరుపేద కుటుంబానికి శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామానికి చెందిన పెంకే నాగరాజుది నిరుపేద కుటుంబం. ఆమెకు ఉండటానికి ఇల్లు కూడా లేదు. ఆమె కూతురుని కోల్పోయి తన మనవరాలు బసనబోయిన సత్యను చూసుకుంటూ బ్రతుకుతోంది. సత్య కూడా అనారోగ్యంతో ఉంది. ఆమె కూడా నిత్యం మందులు వాడుతోంది. ఈ నిరుపేద కుటుంబానికి పాయకరావుపేట మండలం, పాల్మెన్ పేట పంచాయతీ, రాజయ్యపేట గ్రామానికి చెందిన పిర్ల నూకరాజు (బుజ్జి) మంగళవారం నేరుగా ఆ కుటుంబం దగ్గరకి వెళ్లి తన పుట్టినరోజు సందర్భంగా 5000 రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులు, 5000 రూపాయలు నగదు అందజేశారు. ఈ సంధర్భంగా శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ... యువత తమ పుట్టినరోజునాడు కేకులు, పార్టీలు కాకుండా ఇలా పది మంది కడుపు నింపే సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఒక కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ పోలవరపు రాజేష్, చేబ్రోలు గ్రామ పెద్దలు బత్తుల శ్రీను, నేమాల బాబీ, పంచదార్ల శ్రీను, ఫౌండేషన్ సభ్యులు రాయుడు ప్రసాద్, నేమాల గంగాధర్ యాదవ్, పిర్ల దుర్గాప్రసాద్, అంబుజాలపు సత్యదేవ, జాన్ వెస్లీ, యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యం శిక్షణ ఉద్యోగానికి శ్రీరామరక్ష

### అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ



చోడవరం, మార్చి 18, ప్రభాతవార్త

అంతర్జాతీయ వాసవి క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలు కాకుండా విద్య ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరుద్యోగ యువకులకు శిక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణా తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో డిగ్రీ పట్టాలు ఉన్నప్పటికీ ఉద్యోగ పట్టా లెక్కించడం లేదని, చదువులో మార్పులు కొలువులు చూపించడం లేదన్నారు. నైపుణ్యం ఒకటేనని అందుకే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ విశాఖపట్నం హెచ్సీసీఎల్ స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ తో ఒప్పందం గుర్తుంచుకొని నిరుద్యోగ యువత యువకులకు శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్ణయించిందన్నారు. 18 నుంచి 27 సంవత్సరాలు వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు డిగ్రీ డిప్లమో ఇంటర్ ఐటిఐ అర్హత గల వారికి ప్రొడక్షన్ మిషన్ ఆపరేటర్, సోలార్ పివి ఇన్సిరేషన్, ఇండస్ట్రియల్ వెల్డర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రిషన్, పైపు ఫిల్టర్ వంటి వాటిల్లో మూడు నెలలపాటు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించమన్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి భోజన సౌకర్యాలు కల్పించి శిక్షణ అనంతరం నూరు శాతం ప్లేస్మెంట్ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రామకృష్ణ తెలిపారు. కాబట్టి ఈ అవకాశాన్ని ఆర్యవైశ్యులలో గల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరచుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు దర్శి శ్రీనివాస్ గుప్తా సెల్ నెంబర్ 9848 1 22242 లో సంప్రదించాలన్నారు. కాగా రానున్న రోజుల్లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు ప్రారంభించినట్టు ఆయన చెప్పారు.

## నక్కపల్లికి చేరిన సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్.!

### ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు, విద్యార్థులు

నక్కపల్లి, మార్చి 18, ప్రభాతవార్త



సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ 56వ స్థాపన దినోత్సవం సందర్భంగా, సురక్షిత తీరాలు, సమృద్ధి భారతదేశం అనే థీమ్ దేశవ్యాప్త సైక్లోథాన్ను నిర్వహిస్తున్నారు. మండలంలోని ఉద్దండ పురం గ్రామానికి విశాఖపట్నంలో మొద లుకొని కూర్మన్నపాలెం, కసింకోట మీదు గా ఎలమంచిలి చేరుకొని అక్కడి నుంచి ర్యాలీ మంగళవారం మధ్యాహ్నానికి మండలంలోని ఉద్దండ పురం గ్రామానికి చేరుకుంది. చేరుకున్న సిఐఎస్ఎఫ్ మిత్రులకు గ్రామ పెద్దలు విద్యార్థులు కోలాటాలు, తప్పెడ గుళ్ళతో ఘన స్వాగతం పలికారు. భారత తీర ప్రాంతాన్ని పూర్తిగా చుట్టేలా ఈ సైకిల్ యాత్రను రూపొందించారు. కేంద్ర హెూమ్ శాఖా మంత్రివర్యులు అమిత్ షా అరక్కోణం, తమిళనాడు నుండి సైకిల్ ర్యాలీ ని వర్చువల్ ద్వారా ప్రారంభించిన విషయం తెలిసినదే.! తీర ప్రాంత ప్రజలకు జాతీయ భద్రత పట్ల అవగాహన కల్పించడం, ఉగ్రవాదం, మాదక ద్రవ్యాలు, ఆయుధాలు పేలుడు పదార్థాలు వంటి ముప్పులపై వారికి సూచనలు తెలియజేస్తూ ఈ సైక్లోథాన్ ప్రధాన లక్ష్యం అని విద్యార్థులకు గ్రామస్తులకు వివరించారు. ఈ సైక్లోథాన్లో పాల్గొన్న సిఐఎస్ఎఫ్ వారిని ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, జనసేన సీనియర్ నాయకులు పేకేటి రాజారావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, వేంపాడు ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, స్కూల్ చైర్మన్లు, వేంపాడు సర్పంచ్ కుమారుడు ఏడిద సూర్యనారాయణ లతోపాటు పలువురు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన సర్పంచ్తో పాటు పలువురిని సిఐఎస్ఎఫ్ నిర్వాహకులు సత్కరించారు. అక్కడినుంచి బయలుదేరి కాకినాడ జిల్లా అన్నవరం కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కమాండర్ సతీష్ కుమార్ వాజ్పేయ్, డిప్యూటీ కమాండర్ వికాస్ కుమార్ సాహు, అమిత్ కుమార్, ఇన్స్పెక్టర్ కే.కుమార్తోపాటు పలువురు ఉన్నారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

ఎలమంచిలి, మార్చి 18, ప్రభాతవార్త

విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



# రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి సత్వర చర్యలు

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:




**పాడేరు,మార్చి18,ప్రభాతవార్త:**

రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ నుండి రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో రీ సర్వే, ప్రభుత్వ భూముల పరిరక్షణ, మ్యుటేషన్లు, మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ఆధునిక రికార్డు రూములు ఏర్పాటుపై నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియను తాహశీల్దారులు పర్యవేక్షించాలని సూచించారు. భూముల రీ సర్వేకు వారాంతపు లక్ష్యాలను నిర్దేశించాలని పేర్కొన్నారు. ఈనెలాఖరు నాటికి 508 గ్రామాల లో రీ సర్వేపూర్తి చేయాలని చెప్పారు. మండల వారీగా ఉన్న ప్రభుత్వ భూములను సర్వే చేయాలని అన్నారు. మ్యుటేన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలియ జేసారు. అభ్యంతరకరమైన పోరంబోకు భూములను అక్రమించిన వారికి నోటీసు జారీ చేయాలని తాహశీల్దారులను ఆదేశించారు. భూ ఆక్రమణలపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందన్నారు. ఏ మండలంలో ఇళ్ల పట్టాల కోసం ఎంత మంది అర్జీలు సమర్పించారో వివరాలు సమర్పించాలన్నారు. అనధికారకంగా ఎంత మంది ప్రభుత్వ భూములను ఆక్రమించారో నివేధించాలన్నారు. రెవెన్యూ రికార్డులను, సర్వే రికార్డులను సక్రమంగా భద్ర పరచాలని చెప్పారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసంలో స్వీకరించిన ఫిర్యాదులను ఆడిట్ చేసి పరిష్కార చర్యలు చేపట్టాలని స్పష్టం చేసారు. రైతుల రిజిష్ట్రీ చేయాలని సూచించారు. ప్రతీ సోమవారం మండల స్థాయిలో తాహశీల్దార్ కార్యాలయంలో పిజి ఆర్ ఎస్ నిర్వహించాలని చెప్పారు. మండల స్థాయి అధికారులు గ్రీవెన్సుకు హాజరు కావాలని సూచించారు. చిన్న చిన్న సమస్యల కోసం జిల్లా కేంద్రానికి వస్తున్నారని, మండల స్థాయిలోనే ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ మండలంలో వస్తున్న రెవెన్యూ ఫిర్యాదులపై సబ్ కలెక్టర్ తో చర్చించాలన్నారు. తాహశీల్దారు కార్యాలయాల్లో ఆదునిక రికార్డు రూములను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి ఆర్ ఓ కె. పద్మలత, సర్వే సహాయ సంచాలకులు దేవేంద్రుడు, పర్చువల్గా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, 22 మండలాల తాహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎపి గురుకుల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ



**పాడేరు,మార్చ్18,ప్రభాతవార్త:**

ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాలంలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈనెల 31 తేదీన 6,7,8 తరగతలులో బ్యాక్ ల్యాగ్ సీట్లు భర్తీకి, జూనియర్ ఇంటర్మీడియట్, మరియు డిగ్రీలో ప్రవేశాలకు సీట్లు భర్తీ చేస్తున్నారని చెప్పారు. అర్హులైన విద్యార్థులు వెబ్సైట్లో లాగిన్ అయి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 31 వతేదీలో దరఖాస్తు చేయాలన్నారు. ఏప్రిల్ 25 వ తేదీన రాత పరీక్ష నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపూడి ఎపి ఆర్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ జె. ఎన్. సంధ్యా భార్గవి, అసిస్టెంట్ కమీషనర్ ( ఎగ్జామినేషన్స్) శశి కుమార్, పిజిటి ప్రతిభా భారతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి గిరిజన ప్రాంత సమస్యలు

## జి సి సి చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్:



**పాడేరు,మార్చి 18,ప్రభాతవార్త:**

అమరావతి అసెంబ్లీలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జి సి సి) చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు.ఈ సందర్భంగా అరకు,పాడేరు ప్రాంతాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.ప్రధానంగా, గిరిజన రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారి ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయాల కల్పించాలన్నారు.అలాగే ఆరోగ్య మరియు విద్యా సేవలు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే గిరిజనులు ఆర్థికంగా మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను చైర్మన్ శ్రావణ్ కోరారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ఉత్పత్తి చేసే కాఫీ,మిరియాలు ఇతర ఆర్థిక పంటలకు న్యాయమైన ధరలు లభించేలా చూడాలని అదే విధంగా మార్కెట్ సదుపాయాలను మెరుగుపరచాలని, మారుమూల గిరిజన ప్రాంతాలలో రోడ్లు మరియు మంచి నీటి సదుపాయాలను కల్పించాలని అయన కోరారు. అనంతరం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ శానుకూలంగా స్పందిస్తూ గిరిజనుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని,వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. అరకు,పాడేరు ప్రాంతాల్లో విద్యా మరియు ఆరోగ్య సేవలను మెరుగుపరచడంలో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశం గిరిజనుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో మరియు వారి సంక్షేమానికి సంబంధించిన చర్యలకు వేగవంతం చేయడంలో కీలకంగా నిలిచిందని చైర్మన్ అన్నారు.

# సాంప్రదాయ ఆహార పంటలతో ఆరోగ్యం



**దుంబ్రిగుడ, రూరల్, మార్చి18ప్రభాత వార్త:**

సాంప్రదాయ ఆహార పంటలతో ఆరోగ్యకరంగా ఉండడానికి దోహాపడుతుందని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. మండలంలోని లక్కలో సీపీఎఫ్ సంస్థ ఆధ్వర్యాన ఆదివాసీ సాంప్రదాయ ఆహార పంటల పండుగను నిర్వహించారు. చిరు, తృణధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు, పప్పు దినుసులు, చిరుధాన్యాలతో చేసిన పిండి వంటకాలతోపాటు అటవీ ఫలసాయలు, దుంపలు, ఆకుకూరలు, ఔషధ వనమూలికల ప్రదర్శనను చేపట్టారు. సాంప్రదాయ బద్ధంగా పరిడించే దినుసులలో పోషకాలు మెండుగా ఉంటాయని సీపీఎఫ్ సంస్థ పీఓ నాగమణి అన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయలు, సాంప్రదాయ పంటల సాగుకు ఊతమివ్వాలని ఆమె కోరారు. అనంతరం సంగీత వాయిద్య పరికరాలను గ్రామస్థులకు అందజేశారు. చింతూరు, భద్రచలంకు చెందిన ఆ సంస్థ ప్రతినిధులు రాము, పీసీలు గాసినాయుడు, కమల, సీసీలులక్ష్మి, మాలతి, గిరిజనులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి..

## ఐటీడీఏ ఇన్చార్జి పీవో, జెసి డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ



**పాడేరు, మార్చి18, ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి జన్ మన్ ప్రోగ్రాంలో రూ.1 కోటి 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రెండు మల్టీపర్పస్ కేంద్రాలను ఐటిడిఏ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి, జె సి డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ మంగళవారం పరిశీలించారు. పాడేరు మండలం ముంతమామిడి, రణం బడి గ్రామాల్లో పర్యటించి భవన నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రణం బడి మల్టీపర్పస్ సెంటర్ ను రెండు నెలల పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ముంతమామిడి మల్టీపర్పస్ కేంద్రాన్ని రెండు వారాల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాలలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని సూచించారు. ఒక్కొక్క భవనానికి రూ 60 లక్షలు వ్యయం చేస్తున్నామని చెప్పారు . నాణ్యతలలో ఎక్కడ రాజీ పడొద్దు అని స్పష్టం చేశారు. మల్టీ పర్పస్ కేంద్రాల్లో హెల్త్ సెంటర్, అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిఈ రవికుమార్, ఏ ఈ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెదలబుడు గ్రామంలో సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర

**పెదలబుడు గ్రామంలో చెక్ డ్యామ్ మరమ్మత్తు చేసి పూడిక తీయాలి.**

**నువ్వగూడ లింబగూడ గ్రామాల రైతులకు రీసర్వే చేసి జీరాయితి పట్టాలు మంజూరు చేయాలి సీపీఎం పార్టీ**

**అరకు రూరల్, మార్చి, 18 ప్రభాతవార్త:-**



సీపీఎం ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా అరకువేలి మండలం పెదలబుడు గ్రామంలో చెక్ డ్యామ్ మరమ్మత్తులు చేసి పూడిక తీయాలని నువ్వగుడ లింబగూడ గ్రామాలలో ఆదివాసి రైతులు సాగు చేస్తున్న భూములకు రీసర్వే చేసి జిరాయితి పట్టాలు మంజూరు చేయాలని పెదలబుడు -1 సచివాలయంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడమైనది. సీపీఎం జిల్లా మండల నాయకులు పొద్దు బాలదేవ్ కిల్లో జగనాథం మాట్లాడుతూ పెదలబుడు గ్రామంలో వ్యవసాయానికి ప్రధానంగా సాగునీరు అందించే కర్ణగడ్డ నీరునిల్వ గల చెక్ డ్యామ్ మట్టితో పూడుకుపోయి ఆనకట్టు, రక్షణ గోడ కోతకు గురైందని తక్షణమే నీటిపారుదల శాఖ,గ్రామీణా ఉపాధి హామీ అధికారులు స్పందించి రక్షణగోడ మీటరు ఎత్తుకు పెంచి మరమత్తులు పూడికతీత పనులు చేపట్టాలని ఈ చెక్ డ్యామ్ ద్వారా 100 మంది ఆదివాసీ రైతులు సుమారు 250 ఎకరాలు సాగుచేటున్నారని తెలిపారు. నువ్వగుడ, లింబగుడ గ్రామాల్లో ముత్తాతల కాలం నుండి సాగు చేస్తున్న భూములకు 1970 సంవత్సరంలో సెటిల్ మెంట్ హక్కు పత్రాలు ఉన్నాయని సాగు భూములకు జిరాయితీ పట్టాలు ఇస్తామని ఇప్పటికీ రెండుసార్లు ప్రభుత్వ అధికారులు సర్వేలు నిర్వహించి నేటికి పట్టాలు ఇవ్వలేదని. స్పేర్ అడంగల్ సర్వేలో రైతుల వివరాలు నమోదు కాలేదని అధికారులు చెబుతున్నారు వెంటనే రీసర్వే నిర్వహించి 35 మంది రైతులకు సాగు చేస్తున్న భూములకు జిరాయితీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు హరి పెదలబుడు ఆనకట్టు సంఘం నాయకులు సద్దునాయుడు,ప్రసాద్, రాజారావు, నువ్వగుడ లింబగుడ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కారం కోరుతూ ధర్నా

**అరకులోయ మార్చి 18 ప్రభాతవార్త :-**



గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండలంలోని చొంపి సచివాలయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. పంచాయితీ పరిదిలో మంచినీరు, ఇల్లు, ఇల్ల స్థలాలు, డ్రైనేజీ తదితర సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ఉందన్నారు. చొంపి, కొత్తవలస గ్రామాల్లో తాగునీటి పరిష్కారం నిమిత్తం గతం లో ట్యాంకులు నిర్మించి, పైప్ లైన్ ఏర్పాటు చేసి మధ్యలోనే నిలిపివేశారని చెప్పారు. అధికారులు తక్షణమే స్పందించి , ఆ పనులను ప్రారంభించి, మంచి నీటి సమస్య పరిష్కరించాలన్నారు. అలాగే గ్రామాల్లో జనాభా పెరుగుతుండడంతో ఇల్ల సమస్య ఏర్పడిందని, ప్రభుత్వం మోడల్ కాలనీలు మంజూరు చేసి అర్హులందరికీ ఇల్లు, ఇల్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నిలుపుదల చేసిన గెమ్మెలివలస రోడ్ పనులను వెంటనే ప్రారంభించాలని, పంచాయితీ పరిదిలో అన్ని గ్రామాలకు డ్రైనేజీ, సీసీ రొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. చొంపి శాఖ కార్యదర్శి జి.జగన్నాథం మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పొడుపట్టలు ఇవ్వాలని, చెరువుల్లో పేరుకు పోయిన పూడికలు తియించాలని, లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు మెంబర్ బి.కాగేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు ఎస్.నాగేంద్ర, ప్రభుదాస్, బుద్ధ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నుండి కాపాడుకోవాలి

**హుకుంపేట, మార్చి 18, ప్రభాతవార్త:**



పశువులకు గాలికుంటు టీకాలు వేయించి రోగాల బారి నుండి పశువులను కాపాడాలని జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ నంసింహులు రైతులను కోరారు. మంగళవారం హుకుంపేట మండలం సూకురు నిజాయితీ ములుసోభ గ్రామంలో నిర్వహించిన గాలికుంటు టీకాల కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 1 నుండి31 రాష్ట్ర పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవా లన్నారు. ఈ టీకాలు పశువులకు తప్పనిసరిగా వేయించి రోగాల నుంచి కాపాడగలిగితే పశుసంపద మరింత పెరిగి ఆర్థిక అభివృద్ధి అందిస్తుందన్నారు. పశు సంపద రైతులకు ఆర్థిక అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తుందని అటువంటి పశువులకు రోగాలు రాకుండా చూసుకునే బాధ్యత తీసుకోవాలని కోరారు. పశువులకు ఎటువంటి వ్యాధులు సోకిన గ్రామాలలో సందర్శిస్తున్న పశు సిబ్బందిని వెంటనే సంప్రదించి సక్రమమైన మందులు అందించి బదులునివారించాలని కోరారు. వరకు మండలంలో 13332 తులకు గాలికుంటు టీకాలు వేయబడిన ఆయన తెలిపారు. క్రమంలో హుకుంపేట పశు వైద్యాధికారి కే చరణ్, విఎ సిహెచ్ ప్రశాంత్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం జన్మన్ పీవీటీజీ ల హౌసింగ్ రెండో విడత బిల్లు సకాలంలోచెల్లించాలి : సిపిఎం పార్టీ



**అరకు రూరల్, మార్చి, 18 ప్రభాతవార్త:-**

బొండం గ్రామం సచివాలయంలో సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా పంచాయతీలో గుర్తించిన సమస్యలు పరిష్కారం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఎం పార్టీ మండల నాయకులు గత్తుం బుజ్జి బాబు మాట్లాడుతు ఈ నెల 8 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బొండం పంచాయతీలో ప్రజాలు ఎదుర్కొంటున్న సమస్యల పై సిపిఎం పార్టీ బృందం పర్యటన చేసిందని అందులో ప్రధానంగా గుర్తించినవి. పీవీటి జి ల గ్రామాల్లో పీఎం జన్మన్ హౌసింగ్ లబ్ధిదారుల కు మొదటి విడత వేసిన బిల్లు డబ్బులు పునాది వరకే సరిపోయేయని తమ దగ్గర డబ్బులు లేకపోవడంతో రెండో విడత బిల్లుకు ఎదురు చూస్తున్నరు.అది చెల్లించే వరకు ఇల్లు పనులు ప్రారంభించలేని స్థితిలో ఉన్నారు. నాన్ పీవీటిజి ల జనరల్ కుటుంబాలకు మంజూరు చేసే 2.0 హౌసింగ్ సర్వే గడువు ముగిస్తుండటంతో సర్వే చేయించుకోలేని గ్రామాల లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.2.0 హౌసింగ్ సర్వే సకాలంలో పూర్తి చేయాలని.అలాగే రంపుడు వలస గ్రామంలో జల్ జీవన్ మిషన్ ద్వారా వేసిన బోరు కు ట్యాంక్ ఏర్పాటు చేయకుండా పాత ట్యాంక్ కు కనెక్షన్ ఇచ్చారని. అలాగే అవసరం అన్న చోట కొళాయిలు ఏర్పాటు చేయకుండా తక్కువ కుళాయిలు ఏర్పాటు చేసి పూర్తి అయినట్లు బోర్డు పెట్టేసారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఫారెస్ట్ అధికారులు అభ్యంతరాలు తెలపడంతో నిలిపి వేసిన బొండం గ్రామసచివాలయం నుండి కొత్త వలస వరకు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని, అలాగే కొత్తవలస,రేగా,కొలియగూడ,రంగిని గుడ, రంపుడు వలస, కరకవలస, గ్రామాలకు సాగు నీరు అందించుటకు చెక్ డ్యామ్ లు నిర్మించాలని అలాగే, సీసీ రోడ్డులు, డ్రైనేజీలు సదుపాయాలు కల్పించాలన్నారు. బొండం గ్రామ సచివాలయం డిఏ కమల కుమారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కె. బుజ్జి బాబు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గొల్లోరి డొంబు గ్రామస్తులు ఎస్. చైతన్య గొల్లోరి దెబో కె. గోపాల్ ఎమ్ ఇందోర్, జి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఒకేషనల్ పరీక్షకు ఇద్దరు విద్యార్థులు

**రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాత వార్త**

మంగళవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల గురుకుల కళాశాల పరీక్ష కేంద్రంలో ఇంటర్ రెండో సంవత్సరం ఒకేషనల్. పరీక్షకు ముగ్గురుకి ఇద్దరు మాత్రమే పరీక్షలను వ్రాసారని చీఫ్ సూపరిండెంట్ సంతోషికుమారి తెలిపారు. ఇద్దరు కోసం ఇన్విజిలెటర్లు, పోలీసులు, వైద్య సిబ్బంది విధులను నిర్వహించారని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అన్నారు. ఇంటర్ పరీక్షలు ముగిసాయన్నారు.

# మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు.

**హుకుంపేట, మార్చి 18, ప్రభాతవార్త:**



మత్తు పదార్థాలతో విద్యార్థుల భవిష్యత్ నాశనం చేసుకోవద్దని హుకుంపేట సి ఐ సన్యాసినాయుడు విద్యార్థులను కోరారు. మంగళవారం మండలంలో గల సూకురు డి టి డబ్ల్యు ఓ పాఠశాలలొ సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఐజీ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ప్రతి స్కూలు మరియు కాలేజీలలో ఈ సంకల్ప ద్వారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో యువత ఎక్కువమంది గంజాయి కి బానిసై వాటి ద్వారా మత్తు పదార్థాలు సేవించి తన జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని తెలిపారు. కొన్ని పాఠశాలలో మరియు కాలేజీలలో విద్యార్థులు గంజాయి కి బానిసై చదువులను దూరం చేసుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. గంజాయి మరియు డ్రగ్స్ సేవించడం వలన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మరణం సంభవించే ఆస్కారం ఎక్కువ ఉందని కావున మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువులపై శ్రద్ధ పెట్టి తమ భవిష్యత్తును దిద్దుకోవాలని సూ చించారు. ప్రతి పాఠశాలల సంకల్ప కార్యక్రమం ద్వారా మత్తు పదార్థాలు మరియు పోక్సో చట్టాల కోసం అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నా రన్నారు .

# గాంధలో తాగునీటి సౌకర్యం కల్పించాలి.

## సిపిఎం జిల్లా కార్యదర్శి పి అప్పల నర్స.

**దుంబ్రిగుడ, రూరల్, మార్చి 18,ప్రభాత వార్త :**



మండలంలోని కితలంగి పంచాయతీ మారుమూల గ్రామమైన గాందలో తాగునీటి సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్ప నర్స డిమాండ్ చేశారు. సిపిఎం చేపడుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం కితలంగి పంచాయతీ గాంధ గ్రామంలో సందర్శించి ప్రజలతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకుని, కాలి బిందెలతో రోడ్డుపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధ గ్రామంలో 70 కుటుంబాలు ఉండగా సుమారు 350 మంది జనాభా కలిగి ఉన్నారని, మంచినీరు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని చెప్పారు.ప్రభుత్వం, అధికారులు వెంటనే జోక్యం చేసుకొని తక్షణమే మంచినీరు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రోడ్డు సౌకర్యం కూడా లేనందున మధ్యలో ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలను ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ఐక్యంగా ముందుకు కదలాలని ఆయన పిలుపునిచ్చారు. తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అపార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్.బి. పోతురాజు, ఆ పార్టీ నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

# వింతగా పశువులు మృతి



**రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాత వార్త**

మారేడుబాక పంచాయితీ ఊర్లకులపాడు గ్రామంలో కోసూరి సోమరాజు అనే గిరిజన రైతుకు చెందిన తెల్ల జాతి పశువు ఆకస్మాత్తుగా మంగళవారం మరణించింది. ఈవిషయంపై రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా. తరుణ్ కుమార్ ను ప్రభాత వార్త ఫోన్ లో వివరణ కోరగా అధిక మోతాదుల్లో పొలాలకు ఎరువులు, పురుగుమందులు వినియోగం వల్ల గడ్డి కూడా కలుషితం అయ్యి ఆమేత వల. పశువులకు సకాలంలో నీరు లేక మరణిస్తున్నట్లు అయన వెల్లడించారు.

# బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలి

**చింతపల్లి మార్చి 18 ప్రభాతవార్త.**




గిరిజన ప్రాంతాల్లో బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టాలని దీనిపై పూర్తిస్థాయిలో గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని వాస్తవ్య మహిళా మండలి అల్లూరు జిల్లా ప్రోగ్రాం సమన్వయకర్త బి .సుబ్బారావు అన్నారు. మంగళవారం బాల్య వివాహరహిత భారతదేశం కార్యక్రమంలో భాగంగా చింతపల్లి సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నీ విద్యార్థులకు ఆయన అవగాహన కార్యక్రమం కల్పించారు .గిరిజన ప్రాంతాల్లో నిరక్షరాస్యత అవగాహన లేమీ వంటి కారణాలవల్ల ఇప్పటికే బాల్యవివాహాలు జరుగుతున్నాయన్నారు. వీటిపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. బడి మధ్యలో మానేయకుండా డ్రాప్స్ ఔట్స్ పైన కూడా అవగాహన కార్యక్రమాన్ని కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సమన్వయకర్తలు అలేఖ్య, శ్రీదేవి , స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.


**ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ మరియు ఎక్స్ అఫీసియో జాయింటు కలెక్టరు**
**పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం.**
**నోటిఫికేషన్**

తేదీ: 18.03.2025

శ్రీయుత జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు వారి Rc.No.625/2022/DT-Admin/Dt.24.01.2025 అనుసరించి అల్లూరి సీతారామ రాజు జిల్లా నందు గల ఆర్ & ఆర్ కార్యాలయములు, రంపచోడవరం, ఏటపాక, చింతూరు నందు తేదీ. 24.07.2026 వరకు విధులు నిర్వర్తించుటకు ఆశక్తి గల అర్హులైన అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరుతూ ఈ దిగువ తెలిపిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగములకు నోటిఫికేషన్ జారీచేయడమైనది.

| వ. నెం | పోస్ట్ వివరములు | అల్లూరి సీతారామ రాజు జిల్లా ఖాళీలు సంఖ్య | వయస్సు | వేతనము | విద్యా అర్హత/ అనుభవము | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | సీనియర్ అసిస్టెంట్ | 1 | 18-42 (18.09.2024 నాటికి) | As per G.O.M.s. No.7 Finance (HR.I-Plg. & Policy) Department,Dt .17.01.2022 | ఏదైనా డిగ్రీ | అల్లూరు సీతారామరాజు జిల్లాకు చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు |
| 2 | వర్క్ ఇనస్పెక్టర్ | 2 | | | డిప్లొమో ఇన్ సివిల్ ఇంజనీరింగ్/బి.టెక్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ | |
| 3 | డేటా ఎంట్రీ ఆపరేటర్ | 2 | | | బి.సి.ఏ/యం.సి.ఏ/బి.టెక్ ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఏదైనా డిగ్రీ (కంప్యూటర్స్) | |
| 4 | ఆఫీస్ సబార్డినేట్ | 1 | | | 10వ తరగతి (లేక) దానికి సమానమైన విద్యా అర్హత | |
| మొత్తము ఖాళీలు | | 6 | | | | |

సదరు ఔట్ సోర్సింగ్ పోస్టులకు శ్రీయుత జిల్లా కలెక్టర్, అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు వారు జారీచేసిన రోస్టర్ పాయింట్స్ ఈ క్రింది విధముగా కలవు:

| వ.నెం | పోస్ట్ వివరములు | రోస్టర్ పాయింట్ నెం | రిజర్వేషన్ కేటగిరి |
|---|---|---|---|
| 1 | సీనియర్ అసిస్టెంట్ | 7 | S.C. |
| 2 | వర్క్ ఇనస్పెక్టర్ | 8 | S.T.- మహిళా |
| | | 9 | O.C. |
| 3 | డేటా ఎంట్రీ ఆపరేటర్ | 24 | B.C.-B |
| | | 25 | S.T. |
| 4 | ఆఫీస్ సబార్డినేట్ | 17 | O.C. - మహిళా |

కావున, అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత ధృవపత్రములతో జతచేసి (గెజిటెడ్ అధికారి వారితో అటెస్టెడ్ చేయబడిన విద్యా అర్హత, స్టడీ ధృవపత్రములు, కుల ధృవీకరణ ధృవపత్రము, నివాస ధ్రువపత్రము, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో & ఇతరములు) లను జత చేసి తమ దరఖాస్తులను తేదీ: 07.4.2025 సాయంత్రం 5.00 గం.ల లోపు ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, సి.ఆర్.పి, గెస్ట్ హౌస్, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ నందు నేరుగా అందచేయవలెను.

**ఎంపిక విధానము:**

| వ.నెం | పోస్ట్ వివరములు | ప్రక్రియ |
|---|---|---|
| 1 | సీనియర్ అసిస్టెంట్, వర్క్ ఇనస్పెక్టర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ | వ్రాత పరీక్ష & ఇంటర్వ్యూ |
| 2 | ఆఫీస్ సబార్డినేట్ | విద్యార్హతలో మెరిట్ & పని అనుభవము ఆధారముగా |

ఎంపిక కాబడిన అభ్యర్థులు ఆర్ & ఆర్ కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రంపచోడవరం, చింతూరు మరియు ఏటపాక యూనిట్స్, అల్లూరి సీతా రామరాజు జిల్లా నందు పనిచేయవలసి ఉంటుంది.

**గమనిక :** 1. దరఖాస్తునకు తగిన అర్హత ధ్రువపత్రములు జతచేయని యెడల వారు దరఖాస్తులను తిరస్కరించబడును మరియు ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు .
2. పై తెలిపిన ఖాళీల సంఖ్య తాత్కాలికమైనవి మరియు డిపార్ట్ మెంట్ అవసరాన్ని బట్టి పెంచడానికి లేదా తగ్గించడానికి అవకాశం ఉంది.
3. అల్లూరు సీతారామరాజు జిల్లాకు చెందిన అభ్య ర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ &
ఎక్స్ అఫీసియో జాయింటు కలక్టరు,
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్,
రాజమహేంద్రవరం.

## శ్రీహరిపురంలో ప్రముఖ వైద్యులు అజ్ఞాతంలోకి

గాజువాక, మార్చి 18, ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసి 60వ వార్డు శ్రీహరిపురం ప్రధాన మార్గంలో పేదలకు వైద్యం అందిస్తున్న ప్రముఖ వైద్యులు తిరుమల్ రావు గత కొన్నాళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన వ్యక్తిగత విషయాలు వలన వైద్యం చేయకుండా ఉండిపోవడంతో ప్రజలు అలాంటి వైద్యులు రావాలి అంటూ కోరుతున్నారు. రోగులకు 30 రూపాయలు వైద్యం మొదలుపెట్టి నేటికీ పేదలకి 100 రూపాయలకే వైద్యం అందిస్తున్న వైద్యులు. అతను అస్వస్థత మందివిని పారిశ్రామిక ప్రాంతంలో ఎలాంటి రోగానికైనా చికిత్స చేస్తూ రోగులు ప్రశంస పొందుతున్నారు. కొన్నాళ్లుగా అజ్ఞాతంలో ఉండిపోవడం వల్ల రోగులు పారిశ్రామిక ప్రాంతంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం. బయట ఎన్ని రకాలుగా అనుకున్న పేదల ఆరోగ్యానికి సంజీవిని లాగా ఆయన వైద్యం అందించడం ప్రజా మెప్పు పొందడం గమనార్హం. మరికొందరు ఆయన గురించి ఇలా అనుకుంటున్నారు పెద్ద మొత్తంలో అప్పులు చేసి తీర్చలేక ఉడయించాడని బయట పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. వాస్తవాలు ఎలా ఉన్నా అలాంటి వైద్యులు రావాలి అంటూ ప్రజలు కోరడం గమనార్హం.అధిక మొత్తంలో రోగులు ఆయనకి చరవాణి ద్వారా సంప్రదిస్తున్నారని సమాచారం. అతి త్వరలో తన క్లినిక్ ద్వారా సేవలు కొనసాగించేందుకు వస్తారని విశ్వసనీయ సమాచారం.

## బంగారమ్మతల్లిని దర్శించుకున్న టీడీపీ సీనియర్ నాయకుడు రాజుబాబు



పద్మనాభం, మార్చి 18, ప్రభాతవార్త

మండలంలో తునివలస గ్రామంలో మంగళవారం జరుగుతున్న బంగారమ్మతల్లి అనుపోత్సవం సందర్భంగా భీమిలి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకుడు కోరాడ రాజుబాబు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసారు. ఆయనతో పాటు నాయకులు బుచ్చిపతులు, మహేష్, నందిని, సుమంత నాయుడు, సురేష్, సంగుశ్రీను అమ్మవారికి పూజలు చేసారు.

## హాస్టల్ భవనానికి రూ. 4.50కోట్లు మంజూరు



భీమిలి, మార్చి 18, ప్రభాతవార్త

భీమిలి కుమ్మరిపాలెంలోని ఆంధ్రప్రదేశ్ ఎస్ బాలుర హాస్టల్ కొత్త భవన నిర్మాణానికి రూ. 4.50కోట్ల నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతమున్న భవనం శిధిలావస్థకు చేరుకోవడ ంతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కొత్త భవనం కోసం ప్రతిపాదించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుని నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం ఈ హాస్టల్ లో 100మంది విద్యార్థులు ఉంటున్నారు. నిధులు కేటాయింపు విషయాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయ స్వామి లేఖ ద్వారా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలియజేశారు. హాస్టల్ భవన నిర్మాణంత్వరితగతిన పూర్తి చేయాలని ఆ లేఖలో కోరారు. అయిదేళ్ల వైసీపీ హయంలో అభివృద్ధి జాడ లేకుండా పోయిన నియోజకవర్గానికి వస్తున్న నిధుల పట్ల స్థానికులు, కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## చిలుకూరు బాలాజీని సందర్శించిన శ్రీ మాతృక కల్చరల్ అసోసియేషన్ సభ్యులు

విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సాంఘిక, సామాజిక సాంస్కృతిక సేవా కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం మాతృక కల్చరల్ అసోసియేషన్ సభ్యులలో హైదరాబాద్‌లోగల చిలుకూరు బాలాజీ స్వాములు వారికి తులసి మాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాతృక కల్చరల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రభావెంకటరామకృష్ణ పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో ప్రతినిధులు పిళ్ళా సన్యాసిరావు, వరదానాచార్యయ, ప్రభావెంకట లక్ష్మణకృష్ణ, వంకాయల మారుతి ప్రసాద్, కురుటి సత్యనారాయణలకు సహకారాలు అందించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రేషన్ కార్డ్ సభ్యులందరికీ ఈకేవైసీ తప్పనిసరి

గొలుగొండ మార్చి 18, ప్రభాతవార్త



రేషన్ కార్డులో ఉన్న ఐదు సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని గొలుగొండ తహశీల్దార్ పి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 25వ తేదీలోగా ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. గ్రామాల్లో హాయ్ ఆ రేషన్ షాప్‌లో డీలర్ల వద్ద ఈకేవైసీ చేయించుకోవాల్సిన సభ్యుల జాబితాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరు ఆయా రేషన్ షాపుల డీలర్ వద్దకెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కేవైసీ పూర్తికాని సభ్యులకు రేషన్ షాప్ ద్వారా అందే సరుకులను పొందే అవకాశం ఉండదని, కావున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి చైనులు, సివిల్ సప్లై డిటి చందన రేఖ పాల్గొన్నారు.

## మాడుగుల మసీదు కమిటీ అధ్యక్షుడిగా షేక్ మస్తాన్ నియామకం

వి.మాడుగుల, మార్చి 18, ప్రభాతవార్త



మాడుగుల మసీదు కమిటీ అధ్యక్షుడిగా మస్తాన్ నియం మితులైనట్లు మంగళ వారం ప్రకటన ద్వారా తెలిపారు. మండల కేంద్రం లో గల జామియా మసీదు కమిటీ అధ్యక్ష పదవికి ఎందరో అభ్యర్థులు ఉండగా సోమ వారం విశాఖ జిల్లా వక్స్ బోర్డ్ కార్యాల యంలో జిల్లా అధికారి అహ్మద్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం అందుకున్నట్లు షేక్ మస్తాన్ ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర వోక్స్ బోర్డ్ కార్యాలయం నుండి ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయని మస్తాన్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి సహకారంతో మాడుగుల జామియా మసీదు అభివృద్ధి మరియు స్థానిక ముస్లింల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. షేక్ మస్తాన్ కు పలువురు ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆపరేషన్ కగార్ దమనకాండను నిలుపుదల చెయ్యాలి




విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త

దేశంలో అభి"ఆపరేషన్ కగార్" పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న దమనకాండను నిలుపుదల చెయ్యాలనివృద్ధి నమూనా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని ప్రముఖ సామాజికవేత్త ఆచార్య జి.హరగోపాల్ అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విశాఖ పౌర గ్రంథాలయంలో మంగళవారం "ఆపరేషన్ కగార్" పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న దమనకాండను నిలుపుదల చెయ్యాలని డిమాండ్ చేస్తూ సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంపద కొందరి చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని, అభివృద్ధిలో సమానత్వం లేదని అన్నారు. మానవీయత, సమిష్టి కోణాల్లో అభివృద్ధి ఉండాలన్నారు. ప్రపంచంలో "నీకోసమే నువ్వు జీవించు" అన్న కాన్సెప్ట్ వస్తోందని, సంక్షేమం అనేదాన్ని మనిషి ఆలోచనల నుంచి తీసివేసేందుకు ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. ఇలాంటి పరిస్థితులు సమాజాన్ని విధ్వంసం వైపు తీసుకెళ్తాయన్నారు. చత్తీస్గడ్‌లోని బస్తర్‌లో అభివృద్ధి పేరుతో అణిచివేత జరుగుతోందని విమర్శించారు. ఎవరు వ్యతిరేకించినా రాష్ట్రంలో ఖనిజాల తవ్వకాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తామని ఛత్తీస్గడ్ ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారని చెప్పారు. బస్తర్ ప్రాంతంలో పోలీస్ క్యాంపుల వెనుక అక్కడి కనీస సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే కుట్ర ఉందన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో కొన్ని ప్రత్యేక చట్టాలు ఉన్నాయని ఆమేరకు ఆదివాసీల వ్యతిరేకతతో వేదాంత కంపెనీ వెనక్కి వెళ్ళిపోయిందని చెప్పారు. ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడమే మావోయిస్టుల ఏరివేత వెనక ఉన్న అసలు ఉద్దేశమని చెప్పారు. తమ సంస్కృతిని ధ్వంసం చేయడాన్ని ఆదివాసీలు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరన్నారు. స్వాతంత్రోద్యమంతో పాటు అనేక పోరాటాల్లో పాల్గొన్న చరిత్ర ఆదివాసీలకు ఉందన్నారు. ఆపరేషన్ కగార్ ఒక్క బస్తర్ ప్రాంత సమస్య కాదని దేశం మొత్తానికి సంబంధించినదని అన్నారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకుడు విఎస్ కృష్ణ మాట్లాడుతూ మావోయిస్టు ఉద్యమాన్ని రాజకీయంగా పరిష్కరించే దృష్టి ప్రభుత్వాలకు లేదన్నారు. రాజ్యాంగంలో సక్రమించిన హక్కులు, ప్రభుత్వాలు చేసిన భూసంస్కరణల వంటి చట్టాలను అమలు చేస్తే మావోయిస్టుల సమస్య ఉత్పన్నం కాదన్నారు. మావోయిస్టులపై ప్రజల హక్కులకు లోబడి పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి విరుద్ధంగా బూటకపు ఎన్ కౌంటర్లు, గ్రామాలను ధ్వంసం చేయడం, లైంగిక అత్యాచారాలకు, వ్యక్తులను అదృశ్యం చేయడం వంటి చర్యలకు పాల్పడుతూ ఉద్యమాన్ని క్రిమినలైజ్ చేశారని అన్నారు. 2005లో సల్వాజుడుంని తీసుకొచ్చి విధ్వంసానికి పాల్పడ్డారని, హక్కుల సంఘాల పోరాటంతో 2011లో కోర్టు సల్వాజుడుం రాజ్యాంగ విరుద్ధమని ఇచ్చిన తీర్పుతో దాన్ని రద్దు చేశారన్నారు. ఆతరువాత గ్రీన్ హంట్, ప్రస్తుతం ఆపరేషన్ కగార్ ల పేరుతో మావోయిస్టు లను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారన్నారు. 2009లో గిరిజనులతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డిఆర్జీ) ఏర్పాటు చేశారని తాజాగా మహిళా విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ఘర్షణల్లో సాధారణ ప్రజలు బలి కాకూడదన్నదే మానవ హక్కుల వేదిక ఉద్దేశమని, మావోయిస్టుల పేరుతో అనేకమంది సామాన్యులను పోలీసులు చంపేశారని అన్నారు. ఆదివాసీ ప్రాంతంలో గిరిజనులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా నాలుగు లైన్ల రహదారులను నిర్మించడం దేనికని ప్రశ్నించారు. బస్తర్ ఆదివాసీ ప్రాంతాల్లో 3300 పోలీసు క్యాంపులు ఉన్నాయని తెలిపారు. ఛత్తీస్గడ్ బస్తర్ ప్రాంతంలో విలువైన ఎన్నో ఖనిజాలు ఉన్నాయని వాటిని కొల్లగొట్టడమే ప్రభుత్వాల లక్ష్యమని అన్నారు. ప్రజల హక్కులకు విఘాతం కలుగుతోందని దీనికోసం జాతీయ స్థాయిలో సివిల్ సొసైటీ అవసరమని అభిప్రాయపడ్డారు పోలీసుల పాల్పడుతున్న అకృత్యాలపై న్యాయవ్యవస్థ పర్యవేక్షణలో విచారణ జరపాలన్నారు. బస్తర్ ప్రాంతంలో ఖనిజాల తవ్వకాలకు కుదుర్చుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. సదస్సుకు అధ్యక్షుత వహించిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా పెద్ద ఎత్తున రహదారులు నిర్మిస్తున్నారని, మనరుల దోపిడీకే ప్రయత్నిస్తున్నారని చేపట్టారు. రాజమండ్రి నుంచి విజయనగరం వరకు ఆదివాసీ ప్రాంతాల మీదుగా నాలుగు లైన్‌ల రహదారిని నిర్మించబోతున్నారని చెప్పారు. మౌలిక సదుపాయాలు కల్పించకుండా భారీ రహదారులు ఎందుకని ప్రశ్నించారు? జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు తరువాత 2.40 లక్షల ఎకరాలు భూములు అన్యాక్రాంతమైనట్టు ముఖ్యమంత్రి ప్రకటించారని వాటిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారాన్నారు. మణిపూర్ లో 30 వేల ఎకరాలను అదానికి కట్టబెట్టారని, జాతుల మధ్య ఘర్షణ సృష్టించి ఒక తెగను అక్కడి నుంచి తరిమేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ సదస్సులో పర్యావరణవేత్త గంజివరపు శ్రీనివాస్, ఆదివాసి హక్కులనేత రామారావు దొర తదితరులు ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో సిపిఐ సీనియర్ నాయకుడు, పూర్వ శాసనసభ్యుడు మానం ఆంజనేయులు, ప్రముఖ న్యాయవాది వృద్ధుల కల్యాణ రామారావు, వామపక్ష నేతలు ఎం పైడిరాజు, వై కొండయ్య, డి లలిత, ఎ విమల, పద్మ, ఎం లక్ష్మి, ఎం వెంకటేశ్వర్లు, జిఎస్ జె అత్యతరావు, కె సత్యనారాయణ, ఎస్ కె రెహమాన్, పి చంద్రశేఖర్, ఎం మన్మధరావు, సి ఎన్ క్షేత్రపాల్ రెడ్డి, జి రాంబాబు తదితరులతో పాటు వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, పలువురు అభ్యుదయ వాదులు పాల్గొన్నారు.

## ప్రాచీన కళలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి




మాధవధాం, మార్చి 18, ప్రభాతవార్త

ప్రాచీన కళలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఉత్తర నియోజకవర్గం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సనపల బంగారు రాజు అన్నారు.మురళి నగర్ వైశాకి స్పోర్ట్స్ పార్కులో గత మూడు రోజులుగా జరిగిన నాటకోత్సవాలకు నిర్వహించారు. ఈ బంగారు రాజు ఆర్థికంగా సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయనను హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. కళలు మనుగడ సాగించాలంటే కళాకారులకు దాతల సహకారం ముఖ్యమన్నారు. మన కళలు పదికాలాలపాటు వర్ధిల్లాలంటే నేటియువతకు మాతృభాషపై మమకారాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో హార్బర్ అండ్ పోర్ట్ ఫన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు, కార్యదర్శి పి శివ ప్రకాష్,సనపల ప్రభాకర్ రావు, ప్రముఖ వ్యాపారవేత్త సనపల అనిల్ కుమార్, గోండు భాస్కరరావు,నాటకోత్సవాల కన్వీనర్ ఈటి రాంబాబు, చంద్రరావు, రమణ, కె.వి.ఆర్ మూర్తి, దుర్యోధన రావు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ యర్రం నాయకుడుకి ఆత్మీయ సత్కారం

ఆరిలోవ, మార్చి 18, ప్రభాతవార్త

విశాఖ రెండో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు చేపట్టిన వివిసిఎం యర్రం నాయుడుని విశాలాక్షినగర్ లో గల పలు సంక్షేమ సంఘాలు అభినం దనలు తెలియ జేస్తూ మంగళవారం ఘనంగా సత్కరించాయి. విశాలాక్షినగర్ జ్యోతి ఆర్కేడ్ కార్యక్రమంలో నిర్వహించిన అభినందన సభకు అధ్యక్షత వహించిన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ యర్రం నాయుడు విధి నిర్వహణలో నిజాయతి, నిబద్ధతగల పోలీస్ అధికారి అని కొనియాడారు. శాంతి భద్రతలు నిర్వహిణలోను, ప్రజలకు న్యాయం చేయడంలో తన దైన శైలి న్యాయం చేసే అధికారి అన్నారు. నగరంలో టూ టౌన్ స్టేషన్ పరిధిలో మరెన్ని విశేష మైన సేవలు చేసి ప్రజల మన్ననలు పొందగోరుతారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సిఐ యర్రం నాయుడు ను జిఎస్ఎన్ రాజు, తెన్నేటి లాఫ్టర్ క్లబ్ సభ్యులు కొమ్మిన సత్యనారాయణ, బి. అప్పలరాజు, సారిపల్లి శ్రీనివాస్ రావు, కే. ఎస్. ఆర్. బ్యాట్మెంటన్ అకాడమీ అధ్యక్షులు, కైలాసగిరి హెల్త్ అరేనా వాకింగ్ క్లబ్ అధ్యక్షులు కలిదిండి సుందర రామ రాజు తదితరులు కలసి సీఐ యర్రం నాయుడుకి దుసశాలువా కప్పి పుష్ప గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సిఐ యర్రం నాయుడు మాట్లాడుతూ చట్ట పరిధిని ఉల్లాంఘించకుండా ప్రజలకు సమాన న్యాయం చేస్తానని పేర్కొన్నారు.ఇంత ఘనంగా సత్కరించి అభినందన తెలియ జేసిన సీనియర్ సిటిజెన్లకు కృతజ్ఞతలు తెలిపారు. సత్కర సభలో కొణతలా రామాంజనేయులు, పెంటికోట ప్రకాష్ రావు, ధనరాజు, వీర్రాజు, రాజ శేఖర్, బొబ్బిలి అప్పలరాజు,ఎస్. మాణిక్యాల రావు, వెంకట రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంఘ వ్యతిరేక కార్యక్రమాలపై సైకిల్ ర్యాలీ




కసింకోట, మార్చి 18, ప్రభాతవార్త

సంఘ వ్యతిరేక కార్యక్రమాలపై సిఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో మంగళవారం సిఎస్ఎఫ్ జవాన్లతో కసింకోటలో మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. దేశ రక్షణకై సముద్ర తీర ప్రాంతంలో సంఘవిద్రోహ శక్తుల నుండి దేశాన్ని కాపాడే ఉద్దేశంతో సిఐఎస్ఎఫ్ పోలీస్ బలగాలతో ర్యాలీ మంగళవారం కసం కూడా చేరు కుంది. కసింకోట శ్రీ నూకంబిక ఆలయ వద్ద నుండి 80 మంది సిఐఎస్ఎఫ్ జవానులతో సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఇసిఎస్ రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, స్థానిక డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, ఆర్ఇసిఎస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్స్ ఉమా శంకర్, శివ సంఘీభావం తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎస్ తిరుపతి రావు, యశోద ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ అధికారులు మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతంలో సంఘ విద్రోహ శక్తుల నుండి దేశానికి ప్రమాదం జరగకుండా అప్రమత్తం చేయడానికి సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సైకిల్ ర్యాలీ కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు కొనసాగుతుందని 6553 కిలోమీటర్ల దూరం సైకిల్ ర్యాలీ కొనసాగుతుందని చెప్పారు. సిఐఎస్ఎఫ్ అధికారులు సీనియర్ కమాండెంట్ సతీష్ కుమార్ వాజ్పేయి, డిప్యూటీ కమాండర్ ఎస్ కే సాహు, అసిస్టెంట్ కమాండర్ అమిత్ కుమార్, ఇన్స్పెక్టర్ కే కుమార్, ఏఎస్ఐ పీవీ వి కె రావు, హెచ్ సి కరణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్లతో నిఘా





పాయకరావుపేట రూరల్, మార్చి 18, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకు పాయక రావుపేట పట్టణంలో 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్లతో పఠిష్ఠమైన నిఘా ఏర్పాటు చేశామని సిఐ గంట్లాన అప్పన్న తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పఠిష్ఠమైన పోలీసు బందోబస్తు చేపట్టడంతో పాటు 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నా మన్నారు. శ్రీ ప్రకాష్, కనోస్సా, పట్టణంలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ వంటి ప్రధాన పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్లను వినియోగించి నిఘా పెట్టామన్నారు. అనుమతి లేని వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్దకు రాకుండా చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. పరీక్షా కేంద్రాల సమీ పంలోని జిరాక్స్, ప్రింటింగ్ సెంటర్లను మూసివేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, పర్యవేక్షణ చేసే స్కూల్ సిబ్బందిని మాత్రమే అనుమతించడం తో పాటు ఇతరుల ప్రవేశాన్ని పూర్తిగా నిరోధించామన్నారు. ఈ నిఘా, భద్రతా చర్యలు ప్రశాంతమైన, నిష్పాక్షికమైన పరీక్షా వాతావరణాన్ని సమకూర్చేలా పోలీసులు కృషి చేస్తున్నారని సిఐ అప్పన్న తెలిపారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC-1 (05251), పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్,
సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

**ఋణగ్రహీత చిరునామా: శ్రీమతి జోస్పిన్ గణ్రెడ్డి,** భర్త : గణ్రెడ్డి అప్పలనాయుడు, ఇ.నెం.34-11-44/3, హోలీ క్రాస్ వీధి, జ్ఞానాపురం, విశాఖపట్నం - 530009. **వేరొక చిరునామా: శ్రీమతి జోస్పిన్ గణ్రెడ్డి,** భర్త : గణ్రెడ్డి అప్పలనాయుడు, డి.నెం.15-14-44/1సి/7, ఫ్లాట్ నెం.301, వుడా లే అవుట్, సుస్మిత రెసిడెన్సీ, మద్రిపాలెం, విశాఖపట్నం - 530018. **శ్రీ గణ్రెడ్డి అప్పల నాయుడు,** తండ్రి : గణ్రెడ్డి అప్పల నరసయ్య, ఇ.నెం.34-11-44/3, హోలీ క్రాస్ వీధి, జ్ఞానాపురం, విశాఖపట్నం - 530009. **వేరొక చిరునామా: శ్రీ గణ్రెడ్డి అప్పల నాయుడు,** తండ్రి : గణ్రెడ్డి అప్పల నరసయ్య, డి.నెం.15-14-44/1సి/7, ఫ్లాట్ నెం.301, వుడా లే అవుట్, సుస్మిత రెసిడెన్సీ, మద్రిపాలెం, విశాఖపట్నం - 530018.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 15-11-2024న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.15-11-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం**రూ.58,26,984/-** (అక్షరాల యాభై ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.16.11.2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.24.01.2025న** స్వాధీనం చేసుకున్నారు, సదరు స్వాధీనత నోటీసును **తేది. 26-01-2025న (వార్త: విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు)** మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.15-11-2024న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్ల సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్, ద్వారకా నగర్, మద్రిపాలెం గ్రామం, సర్వే నెం.107, మద్రిపాలెం వుడా లే అవుట్ మంజూరు చేసిన లే అవుట్ ప్లాన్ లోని ప్లాట్ నెం.ఎమ్ఐజి-32 వద్ద 737 చ॥గు॥లు లేదా 616.22 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **స్థలం హద్దులు: తూర్పు :** ఓపెన్ స్పేస్, **పడమర :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.ఎమ్ఐజి - 31, **దక్షిణం :** ప్లాట్ నెం. ఎమ్ఐజి - 34.

దీనిలో 59 చ॥గు॥లు లేదా 49.33 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలో "సుస్మిత రెసిడెన్సీ" రెండవ అంతస్తు నందు 1455 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలతో సహా), స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల ఒక కార్ పార్కింగ్ సదుపాయంతో గల ఫ్లాట్ నెం.301 ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.1317/2015, తేది.21.04.2015 ప్రకారం శ్రీ గణ్రెడ్డి అప్పల నాయుడు మరియు శ్రీమతి జోస్పిన్ గణ్రెడ్డి, భర్త : గణ్రెడ్డి అప్పల నాయుడు గార్లకు చెందినది. ఈ సేల్ డీడ్ ద్వారా అమ్మకందారులచే కొనుగోలుదారులకు విక్రయించబడినది. **రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.301 హద్దులు : తూర్పు:** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** ఓపెన్ స్పేస్, **పడమర :** లిఫ్ట్, మెట్లు & కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్.

తేది: 29-01-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి గొంపక్రిష్ణ



**శృంగవరపుకోట, మార్చి 18 ప్రభాతవార్త**

ఎస్.కోట వివేకానంద కళాశాలలో విశాఖ ఎంపీ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొంపక్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదీన తొమ్మిది గంటల నుంచి జాబ్ మేళాను నిర్వహించనున్నామని హైదరాబాద్ తిరుపతి ప్రాం తాల్లో ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగవకాశాలు కల్పించ నున్నామన్నారు. ఉద్యోగ అర్హతలు పదవ తరగతి నుంచి డిగ్రీ వరకు కలిగి ఉండాలన్నారు. ఇంటర్వ్యూకు వచ్చినప్పుడు విద్య అర్హత పత్రాలు, ఆధార్, పాన్ కార్డ్, బ్యాంకు బుక్ జెరాక్స్ తీసుకురావాలని తెలిపారు. ఈఅవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని గొంపక్రిష్ణ తెలిపారు.

## 91 మందికి ఉచిత కంటి పరీక్షలు

**దత్తిరాజేరు, మార్చి 18 ప్రభాతవార్త**




మండలంలోని కోరపు కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో శంకర ఫౌండేషన్ ఆసుపత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఎల్ ఎల్ ఎన్ మూర్తి ఎస్ శాంతి ఆధ్వర్యంలో కంటి సమస్యలు ఉన్న 91 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా అందులో వివిధ రకాల కంటి సమస్యలున్న 39 మందికి కంటి ఆపరేషన్లు పడతాయని కంటి వైద్యులు తెలిపారు వారికి ఉచితంగా విశాఖపట్నం లో కంటి ఆపరేషన్లు చేసి మందులు ఉచితంగా ఇస్తారన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటెడ్ గిరిబాబు మురళి పాల్గొన్నారు.

## ఆకతాయిలా..అనుమానితులా.. పాఠశాలలో అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు

**చీపురుపల్లి, మార్చి 18 ప్రభాతవార్త**



చీపురుపల్లి పట్టణ పరిధిలోని ఆర్డీవో కార్యాలయానికి సమీపంలో గల రామాంజనేయ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం ఆకతాయిల పనా.. లేదా ఎవరైనా కావాలని ఈ పాపపు పనికి పాల్పడ్డారా అన్న అనుమానాలపై స్థానికంగా పలు కథనాలు వినిపిస్తున్నాయి. పాఠశాల గది తలుపులు కిటికీల రెక్కల మరీ ధ్వంసం చేసి గదిలోకి చొరబడి నిప్పు అంటించవలసిన పరిస్థితి ఎవరికి ఉంటుంది అనే అంశంపై పోలీసులు ఉపాధ్యాయులు తలలు పీక్కుంటున్నారు. ఊరికి చివర్లో నిర్మానుష్య ప్రదేశంలో ఈ పాఠశాల ఉండడంతో ఆకతాయిలకు వారి విన్యాసాలకు ఈ ప్రాంతం అడ్డాగా మారింది. ఈ నేపథ్యంలో రోజు చాలామంది ఈ ప్రాంతాన్ని వారు సరదాల కోసం వాడుకోవడం సహజమే అయినప్పటికీ తాజాగా పాఠశాల భవనంలో అగ్నిప్రమాదం జరగడంతో ఈ ప్రమాదానికి కారకులు ఎవరు అంటూ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాఠశాలలో 127 మంది విద్యార్థులు ఉండగా వారికి సుమారు ఏడుగురు ఉపాధ్యాయులు విద్యా బోధనలు అందజేస్తున్నారు. ప్రమాదం సంభవించిన తర్వాత విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య ఏదైనా విభేదాలు ఉన్నాయా, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు మధ్య ఏదైనా మనస్పర్ధలు ఉన్నాయా అనే అంశం పైన కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. పాఠశాల గది తలుపులు విరగగొట్టి మరి లోపలికి చొరబడ్డ దుండగులు దొంగలే అయితే లోపల గల వస్తువులను అపహరించుకుపోవాలి గాని వాటిని ఎందుకు తగలబెడతారంటూ పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు కూడా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గడిచిన విద్యా కమిటీ ఎన్నికలలో పాఠశాల విద్యా కమిటీ మార్పు జరగడంతో పాటు అప్పటివరకు మధ్యాహ్న భోజనాన్ని నిర్వహిస్తున్న ఇంప్లిమెంట్ కమిటీ లో కూడా మార్పులు జరిగినట్లు తెలుస్తుంది. మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించే పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఏర్పాటు చేసిన తర్వాత పాఠశాల నిర్వాహకులకు కమిటీకి మధ్య విభేదాలు తలెత్తినట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చీపురుపల్లి మండలం లో ఎన్నడూ లేని విధంగా మొదటిసారిగా పాఠశాల భవనంలో అగ్నిప్రమాదం సంభవించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సహసంగా కక్షలు కార్పన్యాలు ఉంటే ఇల్లు లేదా గడ్డివాములు లేదా పంట పొలాలను తగలబెట్టుకోవడం చూస్తూ ఉంటాం వింటూ ఉంటాం.. కానీ దీనికి భిన్నంగా పాఠశాలలోని స్కూలు రికార్డులను ధ్వంసం చేయడం, స్కూలు సామాగ్రిని అగ్నికి ఆహుతి చేయడం వంటి సంఘటన స్థానికంగా పలు అనుమానాలకు తావి స్తుంది.. ప్రమాదం జరిగిన స్థలంలో మద్యం సీసాలతో పాటు కాల్చి పారేసిన సిగరెట్ పీకలు కూడా పోలీసులకు లభ్యం కావడంతో వాటి నుంచి క్లూస్ టీం ఆధారాలను సేకరించే ప్రయత్నంలో కేసు దర్యాప్తు మమ్మరంగా కొనసాగుతుంది. ఈ ప్రమాదంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన నిత్యవసర సరుకులు కూడా అగ్నికి ఆహుతి కావడం గమనార్హం.. దొంగలు లేదా ఆకతాయిల పని అయితే పాఠశాల లైబ్రరీలో పుస్త కాలు, మధ్యాహ్న భోజన పథకం బియ్యం పప్పులు, ఉప్పులు నూనెలు ఎందుకు తగలబెడతారు అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, దొంగల పనే అయితే విలువైన వస్తువులను దొంగ లించికి పోతారు తప్ప పాఠశాలకు నిప్పు పెట్టరంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల అగ్నిప్రమాదం వెనుక ఇతరత్న కారణాలు ఏమైనా ఉన్నాయా ఆ దిశగా పోలీసులు దర్యాప్తు జరిపితే నిందితులు బయటపడతారంటూ పలువురు సూచిస్తున్నారు, పాఠశాల ఉన్న పరిధి గరివిడి పోలీస్ స్టేషన్‌కి రాగా, పాఠశాలకు సంబంధించిన విద్యాశాఖ విధులు అన్ని చీపురుపల్లి మండల విద్యా శాఖ నుండి నిర్వహిస్తుంటారు, వాస్తవానికి ఆ పాఠశాల చీపురుపల్లి పట్టణ పరిధిలోని రామాంజనేయ కాలనీలో ఉండేది, అక్కడ నుండి గతంలో అధికారులు కొండ ప్రాంతానికి తరలించారు., ప్రస్తుతం ఆ పాఠశాలలో సుమారు 127 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తుండగా, 7 గురు ఉపాధ్యాయులు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు, పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మధ్య ఏమైనా విభేదాలు ఉన్నాయా, లేదా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు మధ్య ఏమైనా విభేదాలు ఉన్నాయా, ఈ దశలో కూడా అధికారులు విచారణ జరిపితే వాస్తవాలు వెలుగు చూసే అవకాశం ఉందంటూ పలువురు సూచిస్తున్నారు. ఈ సంఘటన పైన మండల విద్యాశాఖ అధికారి బూసి నాయుడు, విజయ్‌కుమార్‌లు మంగళవారం నాడు పాఠశాలల సందర్శించి ఉపాధ్యాయులతో చర్చించారు. ఇదిలా ఉండగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది గోపి గరివిడి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన పైన హెచ్‌ఎం గోపి మాట్లాడుతూ సంఘటన ఎలా జరిగిందో తనకే అర్థం కావడం లేద అన్నారు. ఆకతాయిలు వదిలి వెళ్ళేసిన సిగరెట్ పీకల కారణంగా ప్రమాదం సంభవించి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. పాఠశాలలో తమకు ఎవరితోని విభేదాలు లేవని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## ఫామ్‌పాండ్‌లతో రైతులకు మేలు : ఎంపీడీవో

**మక్కువ మార్చి 18 ప్రభాతవార్త**



మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఫారం పాండ్ లను తవ్వించడం జరుగుతుందని ఎంపీడీవో డిడి స్వరూపారని తెలిపారు. మండలంలో మొత్తం 459 ఫారం పాండ్లను సాంక్షన్ చేయగా 98 వాటిని పూర్తి చేశామని ఆమె అన్నారు. 104 ఫారం పాండ్లు వేతన దారులు ఇంకా తవ్వుతున్నట్లు ఆమె అన్నారు. మార్కొండ పుట్టి పంచాయతీ తెలగడ వలస గ్రామంలో తవ్వుతున్న ఫారం పాండ్ ను ఆమె పరిశీలించారు. వేతనదారులతో ఆమె మాట్లాడుతూ ఫారం పాండ్ల ద్వారా భూమి నీటి ద్వారా రీఛార్జ్ అవుతుందని ఆమె అన్నారు. ఫారం పాండ్లను తీర్చుకునేందుకు రైతులు ముందుకు రావాలని స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలియజేస్తే నివేదికలను పంపించి సాంక్షన్లు తీసుకువస్తామని రైతులతో అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కోన అప్పారావు పాల్గొన్నారు.

## నాడు రాత్రి బడులు నేడు ఉల్లాస్ : ఏపిఎం జయమ్మ

**సాలూరు, మార్చి 18 ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో స్టేట్ గవర్నమెంట్ వయోజన విద్యశాఖ లో భాగంగా వయసు పై బడిన చదువు కోలేని నిరక్షరాశులకు గ్రామాలలో ఎడ్యుకేషన్ వాలంటర్లతో విద్యా పాటలు నేర్పించే ఉల్లాస్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని ఏపిఎం జయమ్మ తెలిపారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం వెలుగు కార్యాలయంలో టెలీకాన్ఫరెన్స్ లో జయమ్మ విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం ఆమె వివరాలు మేరకు మండలంలో ఉన్న గ్రామాలలో 15 ఏళ్ళ నుండి 60 సంవత్సరాల లోపు చదువులేని వారిని గుర్తించి వారికి విద్య నేర్పడానికి 40 మంది వాలంటీర్లకు ట్రైనింగ్ ఇచ్చి నియమించామన్నారు. అలాగే ఈనెల 23వ తేదీన వయోజన విద్య నేర్చుకున్న వారికి ఎగ్జామ్ ఉంటుందని తర్వాత వారికి సర్టిఫికెట్ అందిస్తామని తెలిపారు. వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల క్రీడలలో కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి

**కురుపాం, మార్చి 18 ప్రభాతవార్త**



విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ క్రీడల్లో ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ 2025లో ఇతర మంత్రులతో, ఎమ్మెల్యేలతో కురుపాం నియోజకవర్గం శాసనసభ్యురాలు ,ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి క్రీడ పోటీలో పాల్గొన్నారు. మొదటగా మహిళ వాలీబాల్ క్రీడలో ఆమె పాల్గొన్నారు.

## సహజ ఎరువులతో భూమికి మేలు రైతుకు మిగులు డబ్బులు ఆదా



**పాచిపెంట, మార్చి 18 ప్రభాతవార్త**

వేసవికాలంలో సహజ ప్రకృతి ఎరువులను తయారు చేసుకుని అవసరమైనప్పుడు వినియోగించుకుంటే రైతులకు డబ్బు ఆదా అవ్వడమే కాకుండా నేల స్వభావం బాగుపడి భూమిలో జీవ వైవిధ్యం పెరుగుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో మంగళవారం పాంచాలి గ్రామంలో ప్రకృతి సేద్య ము తయారుచేసిన ఘన జీవామృతం తయారీలో పాల్గొంటూ ఎకరానికి 200 కేజీల పొడి ఘన జీవామృతాన్ని దుక్కిలో వేసుకుంటే తర్వాత పంట కాలంలో ఎకరానికి 200 లీటర్ల ద్రవ జీవామృతాన్ని రెండు లేదా మూడు సార్లు పారించుకుంటే ఎలాంటి రసాయన ఎరువులు వాడాల్సి న అవసరం లేదని రసాయన ఎరువులపై వెచ్చించే ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఒక్కసారి తయారుచేసిన ఘనజీవామృతం ఆరు నెలల పాటు నిల్వ ఉంటుందని 200 కేజీల ఆవు పేడకు రెండు కిలోల బెల్లం రెండు కిలోల శెనగపిండి కొంచెం పుట్ట మట్టి కలిపి కొద్ది కొద్దిగా ఆవు మూత్రం కలుపుతూ ఉండలుగా తయారుచేసి చెట్టు నీడన ఆరబెట్టుకుని 15 రోజుల తర్వాత బస్తాలో నిల్వ ఉంచుకుని ఆరు నెలల వరకు వాడుకోవచ్చు అని తెలిపారు. ప్రస్తుత వేసవి కాలంలో రైతులకు పొలం పనులు ఉండవు కాబట్టి ప్రకృతి ఎరువుల తయారీకి సమయాన్ని వెచ్చించినట్లయితే డబ్బు ఆదాతో పాటుగా భూమిని బాగు చేసుకోవచ్చని ఘనజీవామృతం వేసిన భూమిలో జీవ వైవిధ్యం పెరుగుతుందని నీటి నిల్వ సామర్థం పెరుగుతుంది అన్నారు. రైతులు ప్రకృతి ఎరువుల దిశగా దృష్టి సారించాలని కోరారు. అనంతరం సహజ నాడెప్ కంపోస్ట్ పెట్టును పరిశీలించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఈదిబిల్లి శ్రీను రైతులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తుల స్వీకరణ ఎంపీడీవో ఉమామహేశ్వరి

**కురుపాం, మార్చి 18 ప్రభాతవార్త**



అర్హులైన ప్రతి ఒక్కరికి స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలను మంజూరు చేస్తున్నట్లు కురుపాం ఎంపీడీవో జె ఉమామహేశ్వరి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 21 నుండి 60 సంవత్సరాల లోపు గల బీసీ ఈ బీసీ అర్హత గల అభ్యర్థులు ఈనెల 22 లోపు సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవచ్చని, ఆన్లైన్ ద్వారా కూడా తమ దరఖాస్తులు చేయవచ్చునని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఏర్పాటుపై విద్యార్థినిలు హర్షం



**లక్కవరపుకోట, మార్చి 18 ప్రభాతవార్త :**

మండలములోని జమ్మదేవిపేట గ్రామ కేంద్రంగా నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతి బా పూలె బి సి బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్ధీన్లను సోమవారం నుంచి జరుగుతున్నా పబ్లిక్ పరీక్షాకేంద్రాలకు తీసుకు వెళ్లి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వము ఉచిత ఆర్ టి సి స్పెషల్ బస్ ఏర్పాటు పై విద్యార్ధీనులు హర్షం వ్యక్తం చేయడం తో పటు సీఎం చంద్ర బాబుకి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి కృతజ్ఞతలు తెలిపారు విద్యార్థుల కష్టాన్ని ముందే గ్రహించి ప్రభుత్వము ఇటువంటి ముందస్తు చర్యలు తీసుకోవడం ఎంతో గొప్ప విషయంగా ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్రో పేర్కొన్నారు.

## బంకురువలసలో అక్రమ మైనింగ్

### చూసిచూడనట్లు అధికారులు

**బొబ్బిలి, మార్చి 18 ప్రభాతవార్త**

బొబ్బిలి మండలం పారాది హేమలైట్‌విలేజిలో అక్రమ మైనింగుకు పాల్పడుతున్న అధికార్లుకు తెలిసి తెయనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో ఇదే మైనింగుకు అనుమతులు లేవంటు విజిలెన్స్ ఏడి సిజ్ చేయడం జరిగింది. ప్రస్తుతం ఏవిదమైన అనుమతులు లేకపోయినా ఇక్కడ యథేచ్చగా మైనింగ్ చేయ డంతో అదికార్లపై అనేక ఆరోపణలు వస్తున్నాయి, అనుమతులు ఉంటే ప్రభుత్వంకు పన్ను చెల్లించి రశీదు తీసుకోవాల్సి ఉంటుంది. అయినా కొంతమంది రాజకీయనాయకులు తన కను సన్ననలో ఎమ్మెల్యేను అయితే ప్రక్క తోవ పట్టిస్తున్నారనడంలో సందేహం లేదు. ఎలాగైనా పనులు చకచకా సాగిం చేయందుకు సదరు పెద్దలు పెద్దలాభియింగ్ సాగిస్తున్నారు. అనుమతులు లేంకుడా ఎలా తవ్వకాలు జరుపుతున్నారని అడిగితే విఆర్ఓ రవి అప్పారావు. మైనింగు చేసినవారిని తీసుకువచ్చు ఎమ్మార్ఓకుఅప్ప చెప్పానని నేను చేయవలసింది అంతేఅని అన్నారు. బొబ్బిలి రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాంకుమార్‌ను వివరణఅడిగితే వాటిఎక్కడ అనుమతులు ఇవ్వలేదని బదులిచ్చారు. ఇలా ఎవరికి వారు తిప్పించుకొని అక్రమ మైనింగు చేసేవారిపై చర్యలు తీసుకోకుండా ఉన్నారంటే ఎవరి వాటా ఎంత అని పలు ప్రశ్నలకు తావిస్తోంది. దీనిపై జిల్లాఅధికార్లు చొరవ తీసుకొని చర్యలుతీసు కొవాలని గ్రామ్తులు కొరుతున్నారు.

## బెల్లం తయారీలో రసాయనాలు వాడోద్దు

**బొబ్బిలి, మార్చి 18 ప్రభాతవార్త**



బెల్లం తయారీలో రసాయనాలు వాడోద్దని డివిజనల్ వ్యవసాయాదికారి ఎం సోమసుందర్ అన్నారు. మంగళవారం పొలంబడి కార్యక్రమంలో భాగంగా పెంట గ్రామంలో చెరుకు క్రషర్స్ దగ్గర బెల్లం తయారీ విధానం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. ముఖ్యంగా బెల్లం తయారీలో క్రషర్ల దగ్గర రసాయనాలు ఎక్కువగా కలుపుతూ బెల్లం నాణ్యత కోసమని లేదా బెల్లము రంగు కోసం కొన్ని వాడకూడని రసాయనాలు వాడుతూ బెల్లం మంచి రంగు వచ్చేటట్టు తయారు చేస్తున్నారు. కానీ ఆ విధముగా రసాయనాలు కలపడం వలన అవి మానవుని ఆరోగ్యంపై విపరీతమైన దుష్ప్రభావాలు కలుగుతాయి.. ముఖ్యంగా వీటివలన క్యాన్సర్ అదేవిధంగా గుండె జబ్బులకు కారణం కాబట్టి ఎటువంటి రసాయనాలు వాడకుండా క్రషర్లో నాణ్యమైన బెల్లం తయారు చేయుటలో తగు చూచనలు రైతులకు సూచించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయసహాయకరాలు రేణుక రైతులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్ష నిర్వహణ కేంద్రాల పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్నం తరగతులు

**గరివిడి, మార్చి 18 ప్రభాతవార్త**

పదోతరగతి పరీక్షలు జరుగుతున్న ఉన్నత పాఠశాలల కేంద్రాల్లో గల 1 నుండి 9 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నం తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎం ఓ పి.రామారావు తెలిపారు..మండల లోగల కోనూరు, కొండపాలెం, గరివిడి ఉన్నత పాఠశాలల్లో టెన్త్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయా పాఠశాల విద్యార్థులు మధ్యాహ్నం పూట తరగతులకు హాజరవ్వాలని ఆయన సూచించారు.

## అమ్మవారి కరుణ ప్రజలందరిపైన ఉండాలి

### వైఎస్సార్ పార్టీ జిల్లా ప్రచారం విభాగం అధ్యక్షులు

**చీపురుపల్లి, మార్చి 18 ప్రభాతవార్త :**



సంతాన లక్ష్మి అమ్మవారి కరుణ ప్రజలందరు పైన ఉండాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు కొలిరెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు. చీపురుపల్లి పట్టణం నడిబొడ్డున వెలిసియున్న చల్లని దయగల తల్లి శ్రీ శ్రీ శ్రీ శీతలాదేవి (సంతాన లక్ష్మి) అమ్మవారి 41 వ జాతర సందర్భంగా నిర్వాహకులు ఆహ్వానం మేరకు అమ్మవారిని మంగళవారం నాడు ఆయన దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు జుజ్జురు వర్మ, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, ప్రభాత్ కుమార్, మహంతి మురళి, పొడిమిటీవలస గణేష్, దబ్బాద ఆనంద్, వెంకీ, గణపతి తదితరులు పాల్గొన్నారు. అమ్మవారికి ఆలయ అర్చకులుతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ కమిటీ వారు కండువా వేసి సత్కరించారు, అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం అందజేశారు.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన స్టేట్ మోనటరింగ్ అధికారి

**నెల్లిమర్ల,మార్చి 18 ప్రభాతవార్త**



మండలంలోని సతివాడ ఆదర్శ పాఠశాలను ఆదర్శ పాఠశాలల రాష్ట్ర అకడమిక్ మోనటరింగ్ అధికారి డాక్టర్ కె.ధర్మకుమార్ మంగళవారం సందర్శించారు. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ పద్మలతతో, ఉపాధ్యాయులతో సమావేశమై పలు అంశాలపై సమీక్ష చేశారు. పదో తరగతి విద్యార్దులకు పరీక్షలనేపద్యంలో ప్రత్యేక తరగతులు నిర్వహణ, ఇంటర్ విద్యార్దుల ప్రగతి, మద్యాహ్న భోజన పధకం నిర్వహణ , ఆరో తరగతి, ఇంటర్ ప్రవేశాల కోసం వచ్చిన అప్లికేషన్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ అంశాల కు సంబంధించి పాఠశాలలో ఏ విధమైఎస చర్యలు చేపడుతున్నారో ప్రిన్సిపాల్ పద్మలత ఆయనకు సమగ్రంగా వివరించారు. అన్ని విషయాలను పరిశీలించిన అసంతరం విద్యా ప్రమాణాలు పెంపుదల చేసేందుకు, ప్రవేశ దరఖాస్తులు పెంచేందుకు పలు సూచనలు అందజేశారు. పాఠశాల సక్రమ నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## శ్రీ ధన్వంతరి నారాయణ హోమం కరపత్రాలు విడుదల..


**విజయనగరం, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి**



సర్వరోగాలను హరించే శ్రీ ధన్వంతరి హోమం మొట్టమొదటిసారిగా విజయనగరంలో ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్ట్ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వర ప్రసాద్ (పండు)తెలిపారు. మంగళవారం గ్రూప్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో బొడ్డు పండు మాట్లాడుతూ లోక కళ్యాణార్ధం విశ్వశాంతి కోసం హోమం నిర్వహిస్తున్నట్లు, హోమంలో పాల్గొనడం వలన సమస్త రోగ నివారణ కలిగి, ప్రజలు ఆరోగ్యంతో జీవిస్తారని అన్నారు. మార్చి 27వ తేదీ గురువారం కొత్తపేట శ్రీమన్నార్ రాజగోపాల స్వామి వారి దేవాలయం వద్ద హోమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 60 మంది రుత్వికులు, 162 మంది దంపతుల సమక్షంలో హోమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సురేష్, రమేష్, గోపాల్, జగదీశ్, కొప్పరపు కృష్ణ, రవ్వా వెంకటేశ్వరరావు, నారాయణం లక్షణరావు తదితరులు పాల్గొన్నారు.

## యాభైయేళ్ళకే పెన్షన్ -మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి**



పెన్షన్లకు సంబంధించి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. పెన్షనర్ల తగ్గింపు, యాభయ్యేళ్ళకే పెన్షన్ హామీపై శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిపై మంత్రి కొండపల్లి స్పందిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు యాభయ్యేళ్ళకే నెలకు నాలుగు వేల రూపాయల చొప్పున పెన్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోందని సమాధానమిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని వెయ్యి రూపాయలకు పెంచేందుకు ఐదేళ్ళు సమయం తీసుకుందని చెబుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకేసారి పెన్షన్ మొత్తాన్ని వెయ్యి పెంచిందని స్పష్టం చేశారు.

## ఇళ్ళ కోల్పోయిన బాధితులను ఆదుకోవాలి

**దత్తిరాజేరు, మార్చి 18 ప్రభాతవార్త**

మండలంలోని పెదమానాపురంలో రైల్వే మూడో లైన్ నిర్మాణ పనులు కోసం 28 ఇల్లులు కోల్పోయిన కుటుంబాలును ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి శ్రీనివాస్ తెలిపారు. బాధిత కుటుంబాలతో తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేశారు అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు స్థలాలు కొనుగోలు చేయడం బడ్జెట్లో కేటాయించి ఇచ్చినట్లయితే బాధితులకు ఇళ్ల స్థలం కొనుగోలు చేసి కొత్తగా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు బాధితులు స్పందించి ఫిబ్రవరి 7వ తేదీన మీరు పై అధికారులతో మాట్లాడిన పిదప స్పష్టమైన హామీ ఇచ్చారని ప్రస్తుతం మాట మార్చడం సరైన కాదని తెలిపారు ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలపై ప్రత్యేక బడ్జెట్ కేటాయించేటట్లు దాని తగ్గ తగు చర్యలు తీసుకోవాల్సి న పూర్తి హామీ ఇచ్చిన బాధ్యత తాసిల్దార్ ధే బాధ్యతని స్పష్టం చేశారు రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు మంజూరులో భాగంగా ఇస్తామని మాట మార్చడం సరైనది కాదని బాధ్యతలు ఆవేదన వ్యక్తం చేశారు అలాగే వంద రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీని పక్కనపెట్టి మాట్లాడటం అంటే బాధ్యతలను నిలువునా ముంచడమేనని వారు తెలిపారు కాంట్రాక్టర్ పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ఇల్లును కూల్చివేసి నిలువు నీడ లేకుండా చేసి ఇప్పుడు స్థలం కొనుగోలు చేయడంలో తాసిల్దార్ స్పష్టత ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు బాధితులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని భవిష్యత్.లో పోరాటాలకు అధికారులు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గేదెల రామసత్యం, చిల్ల గోవింద గణేష్ వెంకటరమణ సతీష్ మహేష్ సరోజిని గౌరమ్మ పాల్గొన్నారు.

## అరకు కాఫీ రుచి ప్రపంచ స్థాయికి సీఎం కృషి

**సాలూరు, మార్చి 18 ప్రభాతవార్త**



మంచి రుచికి ప్రాచుర్యం పొందిన అరకు కాఫీ ప్రపంచ స్థాయికి చేరాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని మహిళ శిశు గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలియజేశారు. మంగళవారం ఉదయం అమరావతి శాసనసభ ఆవరణలో అరకు కాఫీస్టాల్‌ను శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా ప్రారంభించారని మంత్రి సంధ్యారాణి చరవాణి వాట్సాప్ ద్వారా స్థానిక విలేకరులకు తెలియజేశారు. అలాగే ఈ స్టాల్ ప్రారంభోత్సవానికి సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారని తెలిపారు. అంతేకాకుండా గిరిజన ఉత్పత్తులను ప్రపంచ స్థాయికి తీసుకెళుతున్నందుకు ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు

## ఓటరు నమోదులో మార్పులు చేర్పులపై సూచనలు తెలపాలి.. ప్రత్యేక అధికారి

**శృంగవరపుకోట, మార్చి 18 ప్రభాతవార్త**



ఓటరు నమోదు ప్రక్రియలో మార్పులు చేర్పులుపై సూచనలు సలహాలు తెలపాలని ఎస్.కోట నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి ఇ.మురళి తెలిపారు. మంగళవారం ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు పార్టీల ప్రతినిధులు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ప్రత్యేక పోలింగ్ బూత్‌లు ఏర్పాటు, ఓటరు నమోదు ప్రక్రియలో మార్పులు చేర్పులుపై సూచనలందించారు. తహశీల్దార్ అరుణ కుమారి, ఎలక్షన్ డీటీ సునీత, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విధులకు గైర్హాజరవుతున్న హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలి

### నిరసన తెలియజేస్తున్న గిరిజనులు

**వేపాడ, మార్చి 18 ప్రభాతవార్త**



విధులకు గైర్హాజరవుతూ ప్రభుత్వాన్ని మోసం చేసి జీతం తీసుకుంటున్న హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. వేపాడ మండలం గిరిజన గ్రామమైన మారికలో హెచ్‌ఎం శ్రీకాంత్ ఏడాదికి నాలుగు రోజులు మాత్రమే వస్తూ సంతకాలు పెట్టి జీతం తీసుకుంటున్నారని దీంతో తమ పిల్లలు చదువులకు దూరమైపోతున్నారని మంగళవారం సిపిఎం నాయకుడు చల్లా జగన్, చలుమూరి శ్యామ్ ఆధ్వర్యంలో గిరిజనులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఏడాదిలో 4 నాలుగు రోజులే మారిక బడికి వెళ్లి, 12 నెలలు జీతం తీసుకుంటున్న మహానుభావుడు మారిక పాఠశాల హెచ్‌ఎం శ్రీకాంత్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. మండలంలో విద్యాభివృద్ధి కోసం ఇద్దరు లీనివీ లు ఉన్నా ఈ పాఠశాల పట్ల చిన్నచూపు చూస్తూ హెచ్ ఎం కు మాత్రం జీతం పువ్వుల్లో పెట్టి ఇస్తున్నారని, ఈ సంఘటనకు బాధ్యులైన ప్రతి ఒక్కరిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పాత మారికలో 14 మంది, కొత్తమారికలో 14 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో ఉండగా చదువు చెప్పేవారు లేక విద్యకు దూరమైపోతున్నారని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చల్లా జగన్ మాట్లాడుతూ స్కూలుకు వెళ్లకుండా జీతం తీసుకుంటున్న టీచర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు కలెక్టర్ వెంటనే కలుగజేసుకొని వెంటనే సస్పెండ్ చేసి పనిచేయని కాలం మొత్తానికి జీతం రికవరీ చేయాలని డిమాండ్ చేశారు అమాయక గిరిజన పిల్లల చదువుతో ఆటలాడుకోవడం అన్యాయం అన్నారు వెంటనే ఇంకో టీచర్ ను నియమించి గిరిజన పిల్లలను ఆదుకోవాలని కోరారు ఈ ఆందోళనలో గ్రామ పెద్దలు కిల్లో ఆనంద్ , బాబురావు, అప్పలనాయుడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంపై స్థానిక ఎంఈఓ బాలభాస్కర్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా హెచ్‌ఎం గైర్హజవుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని దీనిపై విచారణ జరిపి జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు.

# ధాన్యం కొనాలంటే రైతులు కమీషన్లు ఇవ్వాలా?

## సొంత శాఖను పట్టించుకోని మంత్రి అచ్చెన్నాయుడు

నందిగాం, మార్చి 18 ప్రభాతవార్త

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తన సొంత నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు విషయంలో దళారీలు ఇచ్చిన కమిషన్లకు కక్కుర్తిపడి పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ ఆరోపించారు. టెక్కలిలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిమ్మాడ, కోటబొమ్మాళి క్యాంపు కార్యాలయాలను కమీషన్ల దందాకు అడ్డాలుగా చేసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు రైతులు కమీషన్లు ఇస్తే తప్ప ధాన్యం కొనుగోలు చేయరా అని ప్రశ్నించారు. సన్నరకాలు పండిస్తే అధిక ధరలు వస్తాయని నమ్ముకుంటే ఈ రోజు సాధారణ రకంతో పాటు సన్నరకాలు సైతం కొనుగోలు చేయడంలో వ్యవసాయ శాఖమంత్రిగా అచ్చెన్నాయుడు విఫలమయ్యారన్నారు. ఖరీఫ్ సీజన్‌లో నియోజకవర్గంలో బ్రోకర్లును పెట్టుకుని దందాలు చేసుకున్నారని ధ్వజమెత్తారు. రబీ సీజన్‌లో రైతులకు సాగునీరు ఇస్తామని చెప్పి [illegible] నీరు అందజేయలేని దుస్థితిలో ఉన్నారన్నారు. రైతుల పరిస్థితిపై జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. మరో పక్క మంత్రి పేరు చెప్పుకుని మద్యం మాఫియా విచ్చలవిడిగా సాగుతోందన్నారు. అచ్చెన్నాయుడు ఫోటోలను పెట్టుకుని బెల్టు దుకాణాలు కొనసాగిస్తున్నారని దీనికి అధికారులు సైతం [illegible] వ్యవహరిస్తున్నారన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సత్తారు సత్యం, పట్టణ అధ్యక్షుడు తమ్మన్నగారి కిరణ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎ.రాహుల్, నాయకులు యు.తమ్మయ్య, ఆర్.జయమోహన్, ఎం.గణపతిరావు ఉన్నారు.

# బొల్లు కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్

బూర్జ, మార్చి 18 ప్రభాతవార్త



బూర్జ మండలం ఉప్పపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు బొల్లు సూరిబాబు, తన కుమార్తె గతంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.92వేల రూపాయలను మంజూరు చేశారు. ఆ నిధులకు సంబంధించిన మంజూరు పత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే సతీమణి కూన ప్రమీల, ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ నాయుడు చేతుల మీదుగా బొల్లు సూరిబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం ద్వారా ఇంత పెద్ద మొత్తాన్ని అందించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

# వయస్సు పెరుగుతున్న వారిలో ఆస్టియో ఆర్థరైటిస్

టెక్కలి, మార్చి 18 ప్రభాతవార్త

ఒకప్పుడు వృద్ధుల పరిస్థితిగా భావించే ఆస్టియో ఆర్థరైటిస్ ఇప్పుడు 25-40 ఏళ్ల మధ్య వయస్కులపై ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ఎముకుల చివరలను కుషన్ చేసే రక్షిత మృదులాస్థి కాలక్రమేణా క్షీణించినప్పుడు సంభవించే పరిస్థితి ఇది. ఆస్టియో ఆర్థరైటిస్ ఏదైనా ఉమ్మడిని దెబ్బ తీసినప్పటికీ, ఇది ఎక్కువగా చేతులు, మోకాలు, తుంటి, వెన్నెముకలోని కీళ్లను ప్రభావితం చేస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని మావెన్ మెడికల్ సెంటర్ సీనియర్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ బాలాజీ పటేల్ కోలా మాట్లాడుతూ నిశ్చల జీవనశైలి ఈ ప్రమాదకర ధోరణికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ

ఎచ్చెర్ల, మార్చి 18 ప్రభాతవార్త

రుతుక్రమ పరిశుభ్రతలో ప్రముఖ బ్రాండ్ అయిన స్టేఫ్రీ, రుతుక్రమ విద్యపై దృష్టి సారించి వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ అయిన మెన్‌స్ట్రుపీడియాతో భాగస్వామ్యంలో ఒక ముఖ్యమైన కార్యక్రమం రూపొందించినట్లు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. స్టేఫ్రీ మెన్‌స్ట్రుపీడియా కలిసి పాఠశాలలో ఋతుక్రమ విద్యను అందించడానికి 10వేలు మందికి పైగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చాయన్నారు. ఋతుక్రమ ఆరోగ్యాన్ని బాగా అర్థం చేసుకునేందుకు అంగీకరించేందుకు, సాధారణీకరించేందుకు,యువతుల భవిష్యత్తును సానుకూలంగా రూపొందించే వాతావరణాన్ని పెంపొందించడానికి పది లక్షల కంటే ఎక్కువ మంది బాలికలకు రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

# కొత్తకొత్తూరు స్వర్గధామం సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

కొత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త



మండలంలోని కూర్మదాసుపురం (కొత్తకొత్తూరు) గ్రామంలో స్మశానవాటికకు సీసీ రోడ్డుకు మండల ప్రజా పరిషత్ నుంచి నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు సోమవారం కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా లోతుగెడ్డ మాట్లాడుతూ మండలంలో మండల పరిషత్ నిధుల కేటాయింపుతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శ్రీకారాలు, భూమిపూజలు ద్వారా అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో కొత్తూరు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ లోతుగెడ్డ తాతబాబు, కొయిలాపు సంజీవరావు, రేగేటి కన్నయ్యస్వామి, లోతుగెడ్డ కృష్ణ, చోడవరపు రాము, పాలక రామ్మోహన్, సవర వరాలయ్య, కొనర కాంతారావు, సీపాన శ్రీనివాస స్వామిలతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతాంగం ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించాలి


కొత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త



రైతులు తమక్ను మొత్తం విస్తీర్ణంలో పూర్తిస్థాయి ప్రకృతి వ్యవసాయ సాగు దిశగా ముందుకు పోవాల్సిన సమయం ఆసన్నమైందని కొత్తూరుమ ండల పరిషత్ వైస్ ఎంపీపీ, వ్యవసాయ సంబంధిత పలువురు అధికారులు రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మండల మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ, వ్యవసాయశాఖ మరియు సెర్ప్ (వెలుగు) మూడు విభాగాల కన్వర్జెన్సీ (సమన్వయ సమావేశం) జరిగింది. ఈ సమన్వయ సమావేశంలో 2025 ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక (కేఏపి) మండలం వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, కొత్తూరు డివిజన్ ఏడీఏ బొడ్డేపల్లి రాజ్‌గోపాల్, కొత్తూరు డివిజన్ ఇన్‌చార్జ్ ఎన్‌ఎఫ్‌ఎ గోవింద్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా భూమి ఆవశ్యకత గురించి వీడియో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం మండల వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు మాట్లాడుతూ రైతులందరూ తమకున్న మొత్తం విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని అన్నారు. ప్రతి రైతు మొత్తం విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేయించాలని సిబ్బందికి ఆయన సూచించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జయమ్మ మాట్లాడుతూ ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ర్యాలీకి, గ్రామ సభల్లో ప్రతి ఒక్క సంఘ సభ్యురాలు, వీఓఏలు, గ్రామ సంఘం లీడర్లు హాజరయ్యే విధంగా బాధ్యత వహించేలా ఎంఎంఎస్ తరపున ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఆమె భరోసా ఇచ్చారు. ఏడీఏ బొడ్డేపల్లి రాజగోపాల్ మాట్లాడుతూ రైతులకు కావల్సిన పీఎండిఎస్‌కి పచ్చిరొట్ట విత్తనాలు ప్రతి రైతు సేవా కేంద్రాల్లో రైతులకు మరియు ఏపీసీఎన్‌ఎఫ్ సిబ్బందికి అందుబాటులో ఉంటాయని, అందుకు కావల్సిన ఏర్పాట్లుతో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు సహకరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాద్, ఏడీఏ బొడ్డేపల్లి రాజ్‌గోపాల్, ఎన్‌ఎఫ్‌ఏ గోవింద్‌రెడ్డి, డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణతో సహా వెలుగు సీసీలు, వీఏఏలు, ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జులు ఐసిఆర్‌పిలు హాజరయ్యారు.

# ఎంజీఆర్ సమక్షంలో తెదేపా కండువాలను ధరించిన కొత్తూరు నేతలు

కొత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న సూపర్‌సిక్స్ పథకాలు స్థానికుడు, సామాన్యుడు, సేవా తత్పరుడైన ఎమ్మెల్యే ఎంజీఆర్ పనితీరుపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు కొత్తూరు మండల మాజీ వ్యవసాయ కమిటీ అధ్యక్షులు గోగుల వరప్రసాదరావు నాయుడు అన్నారు. మంగళవారం విజయవాడలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు సమక్షంలో కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, పారాపురం మాజీ ఎంపీటీసీ కుంచాల తవిటినాయుడు, వార్డు సభ్యులు నారాయణరావు, కొమనాపల్లి హేమంత్‌కుమార్, మూకళ్ల జనార్ధన, కొల్లి శంకరరావు తదితరులతో కలిసి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి తెలుగుదేశంపార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే పాతపట్నం నియోజకవర్గానికి ముఖ్యంగా కొత్తూరు మండలానికి కీర్తిశేషులు గోగుల చల్లంనాయుడు చేసిన సేవలు ఎనలేనివని ఎంజీఆర్ కొనియాడారు. కీర్తిశేషులు చెల్లంనాయుడు కుమారుడు సోదర సమానుడు వరప్రసాద్ నాయుడు టీడీపీలో చేరడం ఆనందంతో పాటు పార్టీ మరింత బలోపేతమైందని ఎంజీఆర్ అన్నారు. కార్యక్రమంలో మాతల గాంధీ, అగతముడి మాధవరావు, అగతముడి అరుణ్‌బాబు, టోంపల తిరుపతిరావు, చింతాడ కోటి తదితరులు పాల్గొన్నారు.

# డిడి కార్యాలయం తరలింపు మార్గం సుమగం



సీతంపేట, మార్చి 18 ప్రభాతవార్త

సీతంపేటలో నిర్వహిస్తున్న జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు (డిడి) కార్యాలయం శ్రీకాకుళం తరలింపునకు మార్గం సుగమం అవుతుంది. పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో రెండు డిడి కార్యాలయాలు నిర్వహించడం వలన తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సబ్‌ప్లాన్ మండలాలకు చెందిన ఆదివాసీలు గత 5 సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో అమరావతిలో తమ నిరసన వ్యక్తం చేశారు. మరో పక్క మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ తరుణంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మెళియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఈ ప్రకటన ఆ ప్రాంతానికి చెందిన ఆదివాసీల్లో మరింత బలాన్ని చేకూర్చింది. మరో పక్క విజయవాడలో ఆదివాసీలు 48 గంటల ధర్నా చేపట్టారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. డిడి కార్యాలయాన్ని శ్రీకాకుళంలో ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హామీ ఇచ్చినట్లు ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు స్పష్టం చేశారు. దీంతో సీతంపేటలో ఉన్న డిడి కార్యాలయం తరలింపుకు మార్గం సుగమం కానున్నది.

# ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు హేమసుందరరాజు

కోటబొమ్మాళి, మార్చి 18 ప్రభాతవార్త



ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను కూటమి ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు హేమసుందర రాజు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారని, కళాశాలకు ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులు సర్టిఫికేట్లు కూడా తీసుకోలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో 2018-19కి సంబంధించిన రూ.1880 కోట్లు ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ఉంటే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2019-20 ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులతో పాటు మొత్తం రూ.4.200 కోట్లు ఒకేసారి జమ చేయడం జరిగిందన్నారు. తర్వాత క్రమం తప్పకుండా విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను విద్యార్థులకు, కళాశాలలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చెల్లించిందని ఆయన గుర్తు చేశారు. గడచిన ఐదేళ్ల వైకాపా పాలనలో ఫీజుల కోసం ఏ విద్యార్థి ఇబ్బందులు పడలేదని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు ఏడాది గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా విద్యార్థుల ఫీజులు చెల్లించలేదని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికైనా విద్యార్థుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని సూచించారు.

# శ్రీవెంకటేశ్వర ఆలయ హుండీ లెక్కింపు

సీతంపేట, మార్చి 18 ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సీతంపేటలో నిర్వహిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం భక్తులు వేసిన కానుకలు హుండీ లెక్కింపు నిర్వహించారు. ఏడు నెలలకు సంబంధించి రూ.7లక్షల రూపాయలకు పైగా హుండీలో కానుకలు భక్తులు సమర్పించారు. గిరిజన ప్రాంతాల్లో భక్తులను ఆలయ దర్శనం పెంపొందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఈఓ జగన్మోహనచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయానికి సీసీ రోడ్డు నిర్మాణం

వీరఘట్టం, మార్చి 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి నూతనంగా సుమారు పది లక్షల రూపాయలు వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులు ప్రారంభమై చకచక జరుగుతున్నాయి. ఎంపీపీ ధమలపాటి వెంకటరమణనాయుడు ఆదేశాల మేరకు ఎంపీడీఓ బి.వెంకటరమణ పర్యవేక్షణలో పనులు వేగవంతమయ్యాయి. పంచాయతీరాజ్ ఏఈ కళ్యాణదుర్గ దగ్గరుండి ఈ పనులను నాణ్యతతో జరిపిస్తున్నారు. ఇంత వరకు ఎంపీడీఓ కార్యాలయానికి సరైన రహదారి లేకపోవడంతో వర్షాకాలంలో బురదలోనే వెళ్లవల్సి వచ్చేది. దీంతో ఇటు వాహనదారులు, అటు ప్రజలు అనేక ఇబ్బందులు పడవల్సి వచ్చేది. వీటిని ఎంపీపీ గుర్తించి ఈ పనులకు శ్రీకారం చుట్టారు. వీటి నిర్మాణం పూర్తయితే కష్టాలన్నీ గట్టెక్కినట్టే రహదారి నిర్మాణంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చలివేంద్రాలను ఏర్పాటు చేయండి

వీరఘట్టం, మార్చి 18 ప్రభాతవార్త



మండలంలోని ప్రతి పంచాయతీ లోనూ చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ సూచించారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని అలాగే నీటి ట్యాంకులు సక్రమంగా పని చేసేటట్టు చూడటమే కాకుండా బ్లీచింగ్ వేసి తరచూ శుభ్రపర్చాలని అన్నారు. అదే విధంగా ఇంటిపన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉండేటట్టు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి టి.రమణమూర్తినాయుడు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలిండియా పరీక్షల్లో డిగ్రీ విద్యార్థుల సత్తా


ఇచ్ఛాపురం, మార్చి 18 ప్రభాతవార్త



రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆలిండియా జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మ్యాథ్స్ (జామ్) పరీక్షల్లో సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి చెప్పారు. ట్రిబుల్ ఐటి కెమిస్ట్రీలో బాకి ఈశ్వరి 467వ ర్యాంకు, గుడియా జ్యోతి 786 ర్యాంకు, బాడిత్య పూజిత 1333 ర్యాంకు సాధించినట్లు చెప్పారు. ఎంసి కెమిస్ట్రీ పరీక్షల్లో ర్యాంకులు సాధించడం పట్ల 12వేల రూపాయల విలువైన బహుమతిని విద్యార్థులకు అందించారు. కెమిస్ట్రీ లెక్చరర్ శివకుమార్, దుర్యోధన, నాగేశ్వరరావు, త్రిపాఠి, సంతోష్‌కుమార్, ఆనందరావు, మోహనరావు, ఈశ్వర్, బృందావనం, వరప్రసాద్, తదితరులు అభినందనలు తెలియజేశారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి మూడు నామినేషన్లు

ఆముదాలవలస, మార్చి 18 ప్రభాతవార్త



ఆముదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి మూడు నామినేషన్ పత్రాలు వచ్చినట్లు ఎన్నికల అధికారి సాధు ధనుంజయ రావు తెలిపారు. మంగళవారం నామినేషన్ పత్రాలు చివరిరోజు కావడంతో అధ్యక్ష పదవికి పీవీ నరసింహులు, చింతాడ సత్యనారాయణ, కణితి విజయలక్ష్మిభాయి నామినేషన్లు దాఖలు చేశారు. కార్యదర్శిగా బగాది గోవింద రాజులు, వైస్ ప్రెసిడెంట్‌గా బి.లక్ష్మణరావు, జాయింట్ కార్యదర్శిగా బొడ్డేపల్లి మోహన రావు, కూన గణపతిరావు నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారి ధనుంజయరావు తెలిపారు. ఈ కార్యవర్గంలో కార్యదర్శి పదవి ఏకగ్రీవం. అలాగే వైస్ ప్రెసిడెంట్ బి.లక్ష్మణరావు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. జాయింట్ కార్యదర్శికి కూడా ఎవరో ఒకరు విత్‌డ్రా అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. 27న ఎన్నికలు జరగనున్నట్లు ఎన్నికల అధికారి ధనుంజయరావు తెలిపారు. ఇందులో విజయలక్ష్మిభాయి నాలుగోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కింతలి త్రినాధరావు, తమ్మినేని అన్నమనాయుడు, కె.వి.రమణమూర్తి, హనుమంతు అచ్చెన్నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# అక్రమంగా తరలిస్తున్న పశువులు స్వాధీనం

కోటబొమ్మాళి, మార్చి 18 ప్రభాతవార్త

మండలం నారాయణవలస గ్రామ సమీపం నుంచి లారీలో 27 ఆవులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో మంగళవారం పోలీసులు మాటు వేసి వాటిని పట్టుకున్నారు. అలాగే జాతీయ రహదారి జర్జంగి సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ఏడు ఆవులను సిబ్బందితో కలిసి పట్టుకున్నామని ఏఎస్సై శంకరరావు తెలిపారు. రెండు చోట్ల పట్టుకున్న 34 ఆవులను సింహాచలం గోశాలకు తరలించి, ఆవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# ఏప్రిల్ 13న అపోటా మేధా సమ్మాన్ ప్రతిభ పరీక్ష

కవిటి, మార్చి 18 ప్రభాతవార్త



సహలాలపుట్టుగ ఉన్నత పాఠశాలలో మంగళవారం అపోటా కవిటి మండల శాఖ అధ్యక్షుడు కేశవపురియా అధ్యక్షతన మండలస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దోళాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో ఒడియా విద్యపరమైన సమస్యలపై సమగ్రంగా చర్చించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ అశోక్‌బాబుకు ఒడియా ప్రజలు మరియు ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఒడియా ప్రజలపై ఎమ్మెల్యే ప్రేమ, మమకారం వెలకట్టలేనిదని కొనియాడారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న అపోటా జిల్లాస్థాయి మేధా సమ్మాన్ ప్రతిభ పరీక్ష ఏప్రిల్ 13న జరుగుతుందని ప్రతి పాఠశాల నుంచి ఐదుగురు 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల పేర్లు ఈ నెల 25వ తేదీలోగా మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులకు పంపించాలని పరీక్ష రోజు పిల్లలకు వసతి, త్రాగునీరు, మజ్జిగ, భోజనం సౌకర్యాలు కల్పించాలని, పరీక్షలు సజావుగా జరిగేటట్లు చూడాలని మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులకు సూచించారు. ఈ సందర్భంగా అపోటా మండల శాఖ అధ్యక్షుడు కేశవ పురియా మాట్లాడుతూ ఈ సంవత్సరం ఏప్రిల్ 13న జరిగే జిల్లా స్థాయి మేధా సమ్మాన్ ప్రతిభ పరీక్ష సహలాలపుట్టుగ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామని, ఆరోజు మండలంలో పని చేస్తున్న ఒడియా ఉపాధ్యాయులు తమ పాఠశాల నుంచి పరీక్షకు హాజరయ్యే పిల్లలతో ఉదయం ఎనిమిది గంటలకు హాజరు కావాలని, పరీక్ష కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అపోటా మండల శాఖ అధ్యక్షుడు కేశవ పురియా, కార్యదర్శి మనోజ్‌కుమార్ మహారణ, సంయుక్త కార్యదర్శి త్రిలోచన పొల్లాయి, ప్రమోద్ కుమార్‌పాడి, బి.దేవదాసు, కిరణ్‌కుమార్, తులస ప్రధాన్, గిరిధర్ ప్రధాన్, శ్రీధర సామంత్, సుమంత్ పాడి, జి.విజయకుమార్, లింగరాజ్ బెహరా తదితర ఒడియా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నవోదయం 2 పేరుతో నాటుసారా నియంత్రణపై విస్తృత ప్రచారం

రాజాం/వంగర, మార్చి 18 ప్రభాతవార్త



వంగర మండలం కోదుల గుమడ గ్రామంలో రాజాం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఆర్.జైభీమ్ ఆధ్వర్యంలో నవోదయం 2 పేరుతో నాటుసారా నియంత్రణపై విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జైభీమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవోదయం 2 కార్యక్రమాన్ని చేపట్టడంతో అదే దిశలో గ్రామాల్లో తిరుగుతూ నాటుసారా అమ్మకాలను నిర్మూలించే క్రమంలో ప్రచారాలను చేపడుతన్నామని తెలిపారు. అలాగే నవోదయం 2 గోడపత్రికలను అతికించడంతో పాటు, కరపత్రాలను అందిస్తున్నామని తెలిపారు. అనంతరం నాటుసారా సేవించడం వలన కలిగే అనర్ధాలను గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా నాటుసారా తయారు చేసి అమ్మకాలు చేపట్టి పట్టుబడితే వారికి చట్టపరంగా ఏఏ శిక్షలు ఖరారు చేస్తారో వాటి వివరాలను క్లుప్తంగా వివరించడం జరిగిందని తెలియజేశారు. గ్రామాల్లో ఎవరైనా నాటుసారా తయారు చేసి విక్రయించిన యెడల తమ సిబ్బందికి సహకరించి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరడమైందని తెలిపారు. అలాగే చెప్పిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి.మాన్యాలు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 21 కిలోల గంజాయితో వ్యక్తి అరెస్ట్

ఇచ్ఛాపురం, మార్చి 18 ప్రభాతవార్త



ఎం.తోటూరు ఎల్‌సి గేటు వద్ద 21 కిలోల గంజాయితో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు కాశీబుగ్గ డిఎస్పీ వి.వి.అప్పారావు చెప్పారు. ఒడిశా లువ గ్రామానికి చెందిన తపన్ సమాన్ అలియాస్ తుపాన్ అనే వ్యక్తి తమిళనాడుకు చెందిన ముత్తు రాజు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి కిలో గంజాయికి 15వేల రూపాయలు ఇస్తానని చెప్పగా దలపాడు గ్రామంలో 7500లకు కొని గుంటూరులో దాబాల వద్ద లారీ డ్రైవర్లకు అమ్మేందుకు తరలిస్తుండగా రూరల్ ఎస్సై శ్రీనివాసరావుకు అందిన సమాచారం మేరకు అరెస్ట్ చేసి సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఈసమావేశంలో సీఐ చిన్నంనాయుడు పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్ / ఇండియన్ బ్యాంక్

నరసన్నపేట బ్రాంచ్
కేరాఫ్ : కామేశ్వరి కాంప్లెక్స్, ఎల్ఐసి ఆఫీస్ క్రింద, కాలేజ్ రోడ్డు ఎదురుగా, నరసన్నపేట, శ్రీకాకుళం - 532421

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, నరసన్నపేట బ్రాంచ్, శ్రీకాకుళం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.25-04-2025న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, నరసన్నపేట బ్రాంచ్, శ్రీకాకుళంకు బకాయి మొత్తం ది.17-03-2025 నాటికి రూ.9,42,333/- (అక్షరాల తొమ్మిది లక్షల నలభై రెండు వేల మూడు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రము) + తేది.18.03.2025 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత: మెస్సర్స్ ఇండియన్ గ్రేస్ మెన్స్ వేర్, ప్రొప్రయిటర్ : శ్రీ సింగారపు కృష్ణారావు, ఫ్లాట్ నెం.2, 1వ ఫ్లోర్, మెయిన్ రోడ్డు, శ్రీదేవి నగర్ కాలనీ, సత్యనారాయణ కాంప్లెక్స్, కేరాఫ్ : గాడ్స్ గ్రేస్ ట్రెండీ & ట్రెడిషనల్స్, నరసన్నపేట, శ్రీకాకుళం - 532421, మరియు హామీదారు & తనఖాదారు : శ్రీమతి జరజాన నీలవేణమ్మ (అలియాస్ సింగారపు నీలవేణమ్మ) భర్త: అప్పలరాజు, డి.నెం.1-150, పెద్దదూగం, జలుమూరు, శ్రీకాకుళం - 532474.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
| --- | --- | --- | --- | --- |
| ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట సబ్-రిజిస్ట్రార్, నరసన్నపేట మండలం, గొట్టిపాటి రెవెన్యూ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, శ్రీ వెంకట సాయి నగర్ లే అవుట్, ఫ్లాట్ నెం.102, ఎస్.నెం.11/3లోని మొత్తం 100 చ॥గ॥లు లేదా 84 చ॥మీ॥ల విస్తీర్ణంలో తూర్పు నుండి పడమర 18 అ॥లు లేదా 5.49 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం 50 అ॥లు లేదా 15.25 మీ॥లు. కొలతలుగా గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. స్థలమునకు హద్దులు: తూర్పు: కుర్రా సరస్వతి గారికి చెందిన ఫ్లాట్ నెం.103 ఖాళీ స్థలం, దక్షిణం: మన్నెం పాపారావు గారికి చెందిన ఫ్లాట్ నెం.115 ఖాళీ స్థలం, పడమర : శాంతిలత శతపతి గారికి చెందిన ఫ్లాట్ నెం.101 ఖాళీ స్థలం, ఉత్తరం : లే అవుట్ రోడ్డు. అస్తి ఐడి నెం.: IDIB3339312006 | రూ. 8.10 లక్షలు (అక్షరాల ఎనిమిది లక్షల పది వేల రూపాయలు మాత్రమే) | రూ. 0.81 లక్షలు (అక్షరాల ఎనభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | 25-04-2025 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.24.04.2025 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.psballiance.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయుటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. అస్తి వివరాలు మరియు అస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : శ్రీకాకుళం
తేది : 17-03-2025

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

# 'గులాబీ' లాంటి అందానికి ..



**రంగురంగుల గులాబీలను చూస్తే మనసుకు ఆహ్లాదంగా అనిపిస్తుంది. అయతే సౌందర్య పరిరక్షణలోనూ గులాబీల పాత్ర ఎంతో ఉందంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం?**

నల్లటి వలమాలె దూరం.. కళ్ల కింద నల్లటి వలయాల సమస్యకు చెక్ పెట్టడానికి గులాబీలను ఉపయోగించవచ్చు. కొద్దిగా రోజ్‌వాటర్‌ని తీసుకొని అందులో కాటన్‌ను ముంచి కళ్ల కింద మృదువుగా వర్దన చేయాలి. ఇలా కనీసం రెండు రోజులకోసారి చేస్తే ఫలితం ఉంటుంది. గులాబీ రేకల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మంపై వచ్చే దురద, మంటను తగ్గిస్తాయి.

**క్లెన్సర్‌గానూ...** రోజ్ మంచి క్లెన్సర్‌గా కూడా పనిచేస్తుంది.



రోజ్ వాటర్ మన ముఖంపై పేరుకున్న జిడ్డు, మురికిని తొలగించి చర్మాన్ని తాజాగా మార్చుతుంది. అంతేకాదు.. గులాబీ రేకుల్లోని సహజసిద్ధమైన నూనెలు చర్మాన్ని తేమగా ఉంచేందుకు సహకరిస్తాయి. అందుకే స్నానం చేసే నీటిలో కొద్దిగా రోజ్ వాటర్ లేదా కొన్ని గులాబీ రేకులను వేస్తే చర్మం మెరుస్తుంది.

**విటమిన్ సి పుష్కలంగా..!** గులాబీల్లో విటమిన్ సి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి అతినీలలోహిత కిరణాల నుంచి రక్షణ కల్పిస్తుంది. అందుకే ఎండలోకి వెళ్లే ముందు రోజ్ వాటర్ అప్లై చేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. రోజ్ ట్యాన్ ను కూడా తొలగిస్తుంది.. ఇందుకోసం కీర దోస, గులాబీ, గ్లిజరిన్ కలిపిన ప్యాక్‌ను ధరిస్తే ఫలితం ఉంటుంది.

**. జుట్టు ఆరోగ్యానికి ...** గులాబీల్లో ఉండే సహజ కండిషనింగ్ గుణాలు జుట్టును మెరిసేలా చేస్తాయి. దీని కోసం, మీరు షాంపూ లేదా కండీషనర్‌లో కొన్ని చుక్కల రోజ్ వాటర్ జోడించినట్లయితే. లేదా గులాబీ రేకుల పేస్ట్ ను జుట్టుకు, తలకు పట్టించి కాసేపటి తర్వాత తలస్నానం చేస్తే జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ❐

# మిస్ వరల్డ్ పోటీలకు సిద్ధంగా..



పదేళ్ల పిల్లలకు చదువు, ఆటలు తప్ప వేరే ధ్యాసం ఉండదు. కానీ అంత చిన్న వయస్సులో, తన కెరీర్ లక్ష్యం ఏమిటో నిర్ణయించుకుంది, 'మిస్ ఇండియా 2023 విజేత నందిని గుప్తా. ఐశ్వర్యరాయ్‌ని వెండితెరపై చూసి.. ఆమె అందాలకు ఆకట్టుకున్న ఈ రాజస్థానీ అమ్మాయి.. ఆమెలాగే అందాల కిరీటాన్ని అందుకోవాలనుకుంది. రెండేళ్ల క్రితం తన కలను నెరవేర్చుకున్న ఈ క్యూటీ త్వరలో హైదరాబాద్‌లో జరిగే 'మిస్ వరల్డ్' పోటీలకు సిద్ధమవుతోంది. ఆమె ప్రజా దరణతో, ఆమె మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిం చాలని లక్ష్యంగా పెట్టు కుంది.చాలా మంది తమ జీవితం విజయానికి ముందు, తర్వాత అని చెబుతుంటారు. నా కథ కూడా దీనికి మినహాయింపు కాదు. రెండేళ్ల క్రితం వరకు నేను మామూలు అమ్మాయినే. కానీ 2023లో 'మిస్ ఇండియా' కిరీటం గెలిచిన తర్వాత.. అప్పటి నుంచి బాధ్యతాయుతమైన మహిళగా మారాను. ఈ కిరీటం నన్ను ఒక వ్యక్తిగా, శక్తిగా మార్చింది. నా స్వంత పాపులారిటీతో, నా చుట్టూ ఉన్నవారి జీవితాల్లో మార్పు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాను.

**.ఆమె కలే నా కలైంది!**

**...**అప్పుడు నా వయసు పదేళ్లు. ఒకరోజు అమ్మతో కలిసి టీవీలో 'దేవాస్' సినిమా చూస్తున్నాను. మా అమ్మ గారికి చాలా ఇష్టమైన సినిమా అది. అందులో ఐశ్వర్యరాయ్ బ్యూటీ, పర్ఫార్మెన్స్ చూసి షాక్ అయ్యారు. వెంటనే మా అమ్మని 'ఎవర్ అందగత్తె' అని అడిగాను. 'ఆమె ఐశ్వర్యారాయ్.. ప్రపంచ సుందరి' అని చెప్పింది. ఆపై, 'మిస్ వరల్డ్ కిరీటం గెలవాలంటే నేనేం చేయాలి?' అని అతడు అడగ్గా, ఆమె వెంటనే 'ఈ అంతర్జాతీయ కిరీటం గెలవాలంటే ఏం చేయాలి; అరి అడిగా తను వెంటనే బదులిస్తూ.. ఈ అంతర్జాతీయ కిరీటం గెలవాలంటే ముందు మిస్ ఇండియా పోటీల్లో విజయం సాధించాలి. అని బదులిచ్చింది. అంతేకాదు.. 'ఒకప్పుడు అందాల కిరీటం గెలవాలని కలలు కన్నాను. కానీ అప్పటి పరిస్థితుల వల్ల అది కుదరలేదు..'' అంటూ తన దాగిన కోరికను బయట పెట్టింది. అది విన్నాక అమ్మ కోరిక తీర్చాలనిపించింది. అందుకే పదేళ్లకే 'అందాల కిరీటం' నా లక్ష్యం. అడుగునా అమ్మ ప్రోత్సాహం తోడైంది.'మిస్ ఇండియా' పోటీలో విజయం సాధించానో అర్థం కాలేదు. అంతేకాకుండా ప్రస్తుతం 'మిస్ వరల్డ్' పోటీలకు సిద్ధమవుతున్నా. ఐశ్వర్య ప్రియాంక చోప్రా, సుమన్ రావ్, సినీ శెట్టి వంటి ముద్దుగుమ్మల స్ఫూర్తి కూడా ఎంతో పరోక్షంగా వీళ్ల అందించిన స్ఫూర్తితోనే ప్రస్తుతం ' మిస్ వరల్డ్ పోటీలకు సిద్ధమవుతున్నా.



**ముందు మనం మారాలి !** తమ మాటలతో, చేతలతో ఈ ప్రపం చాన్ని మార్చాలని అనుకుంటారు. అయితే ఎదుటి వారిలో మార్పు రావాలంటే మనం మార్చుకుని చూపించాలి. మొదట నేను మార్చుకుంటాను మరియు తరువాత వాటిని మార్చడానికి ప్రయత్నిస్తాను. దీనివల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయి. సమాజ సేవ చేయడం ఇష్టం. ఈ క్రమంలో 'ఏక్తా ఫౌండేషన్' ద్వారా దీన్ని ఆచరణలో పెట్టాం. ప్రత్యేక అవసరాలు ఉన్న వారికి ఉపాధి నైపుణ్యాలను నేర్పించడం, ఉద్యోగావకాశాలు కల్పించడం, మహిళలకు ఉపాధి అవకాశాలు చూపడం ఈ ఎన్జీవో ప్రధాన లక్ష్యం. అలాగే, పిల్లల సంక్షేమం కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థలకు సహాయం చేయాలనుకుంటున్నాను. అందుకే సమాజంలో మార్పు కోరుకునే వారు. ముందు ఆచరించి చూపించాలి. తర్వాత అందరూ మారతారు. ❐


# అలా ఇచ్చేయకండి..



ఈ రోజుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏది అడిగినా ఇవ్వడం గొప్పగా భావిస్తున్నారు. శ్రమ లేకుండా కోరుకున్నవన్నీ పొందితే భవిష్యత్తులో కష్టాలు తట్టుకోలేకపోవచ్చు. వారు ఎప్పుడైనా వారు కోరుకున్నది పొందకపోతే, వారు తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవచ్చు మరియు వాటిని సాధించడానికి ఇతరులను బెదిరిస్తారు. ఇంకేం చెయ్యాలి

- కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలు తాము పడిన కష్టాలు పడకూడదని అనుకుం టారు, అందుకే వారు అడగకముందే ప్రతిదీ చేస్తారు. ఇది మంచి విషయమే అయినా అవసరాలకు మించిన సుఖాలు, విలాసాలకు అలవాటు పడితే అది భవిష్యత్తుకే ముప్పు. ముఖ్యంగా కష్టం విలువ తెలియక, సర్దు బాట్లు అర్థం చేసుకోక, ఒక్కోసారి ప్రాణం కోల్పోవాల్సి వస్తుంది కాబట్టి ఏ వయసులో ఏం చేయాలి? నేను ఎంత ఇవ్వాలి? అన్నది పెద్దలు తెలుసుకోవాలి.
- ఒకసారి పిల్లలు తాము అడిగినది చేయాలని పట్టు బట్టారు. మీరు అంగీకరించడం ప్రారంభిస్తే, అతను దానిని తేలికగా తీసుకునే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మీరు ఖరీదైన వస్తువులను లేదా వినోదాన్ని ఎంచుకుంటే... మీ స్థాయికి తగ్గ ప్రత్యామ్నాయాలను చూపండి. తక్కువతో ఎక్కువ సంతృప్తిని పొందే మార్గాలను పరిచయం చేయండి. అప్పుడే పిల్లలకు జీవితం విలువ అర్థమవుతుంది.
- ఏ కారణం చేతనైనా పిల్లలు ఇవ్వమని అడిగితే వెంటనే వదులుకోకండి. చిన్నదైనా, పెద్దదైనా... ఊరికే ఇవ్వకండి. ఒకవేళ అంగీకరించాల్సి వస్తే... షరతులు పెట్టండి. దాన్ని సాధించేందుకు... వారికి లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. పూర్తి చేస్తే అందుతుందని చెప్పండి. అప్పుడే. మీకు ఏదైనా కావాలంటే, మీరు కష్టపడి పనిచేయాలి. ❐

# టీనేజీ ఆకర్షణలు దాటి...



యవ్వనంలోకి అడుగు పెట్టగానే రెక్కలు విప్పి సీతాకోకచిలుకలా స్వేచ్ఛగా ఎగరాలనిపిస్తుంది. మన స్వంత నిర్ణయాలు తీసుకోవచ్చు, మనకు వ్యక్తిగత స్వేచ్ఛ అవసరం. మరోవైపు,హార్మోన్ల ప్రభావంతో, మనస్సు మరియు శరీరం ప్రభావితమవుతాయి. ప్రస్తుతం తల్లిదండ్రులు విధించిన ఆంక్షలు, సమాజం విధించిన కట్టుబాట్లు కలవరపెడుతున్నాయి. ఎలాగైనా ఏదో ఒకటి చేయాలనే తపన. 'గర్ల్స్ విల్ బి గర్ల్స్' సినిమాలో పదహారేళ్ల మీరా (ప్రీతి. పాణిగ్రాహి) పరిస్థితి ఇది! బోర్డింగ్ స్కూల్ స్టూడెంట్, స్కూల్ టాపర్, హెడ్ ప్రిఫెక్ట్ కూడా. అయితే తోటి విద్యార్థి శ్రీనివాస్ తో స్నేహం, ఆకర్షణ ఆమెనుకొత్త ఆలోచనలకు దారితీస్తున్నాయి. స్వేచ్ఛ మరియు ప్రేమను సాధించే ప్రయత్నంలో, అతని తల్లి అనిల (కాని కుశ్రుతి)తో అతని సంబంధం సంక్లిష్టంగా మారుతుంది. ఈ క్రమంలో వారి మధ్య జరిగే సంఘటనలు... ఒకదానికొకటి కనెక్ట్ అయి భావోద్వేగాలను పంచుకుంటాయి. వాటి మధ్య అసహజ పోటీ, సామాజిక అణచివేతలు కొత్త కోణాలను తాకుతున్నాయి. తను అనుభవించిన జీవితాన్ని కూతురు అనుభవించకూడదని తల్లిగా అనిలు తీసుకున్న నిర్ణయాలు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. ఆ తర్వాత హాస్టల్‌లో జరిగిన ఓ సంఘటనతో మీరా తన తల్లి త్యాగాలను, తన భావాలను ఎంత చిన్నచూపు చూసిందో అర్థమవుతుంది. 'గర్ల్స్ విల్ బి గర్ల్స్' సినిమాలో పాశ్చాత్య 'కమింగ్ ఆఫ్ ఏజ్' సినిమాల ప్రభావం కనిపించినా.. టీనేజ్ ఆకర్షణలను అధిగమించే మార్గాలను, తల్లీ దండ్రుల మానసిక సంఘర్షణను వివరిస్తూ తల్లీ కూతుళ్ల బంధాన్ని చాలా సహజంగా, హృదయానికి హత్తుకునేలా చూపించారు. ఇది సన్డాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆడియన్స్ అవార్డుతో పాటు స్పెషల్ జ్యూరీ అవార్డును గెలుచుకుంది. ❐


# ప్రోటీన్లతో అలసట మాయం !



**ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులతో క్షణం తీరిక ఉండదు. మరోవైపు ఆఫీసులో ఒత్తిడి , అలసటతో సతమతమవుతాం.** ఇలాంటి బిజీ లైఫ్ స్టైల్‌తో ఎదురయ్యే అలసటను దూరం చేసుకొని చురుగానగ మారాలంటే ప్రోటీన్లు నిండిన ఆహార పదార్థాలను రోజువారీ డైట్‌లో చేర్చుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

ప్రోటీన్లు శరీర కండర వ్యవస్థను దృఢం చేస్తాయి. ఫలితంగా అలసట దూరమవుతుంది. అంతేకాదు.. ఈ పోషకాలు గుండె ఆరోగ్యాన్ని, రోగ నిరోధకశకినతని పెంపొందించేందుకూ దోహదం చేస్తాయి. ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఫలితంగా బరువునూ అదుపులో ఉంచుకోవచ్చు.

**నట్స్ ...** ప్రోటీన్లతో నిండిన బాదం పప్పు, పిస్తా, అక్రోజ్.. వంటి గింజలను ప్రతిరోజూ మితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయి. సలాడ్లు,ఉడికించిన కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్ లో క్యాలరీలు కూడాఎకునకవగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలి.



**పాలు, పాల పదార్థాలు ...** కండరాల నిర్మాణనికి తోడ్పడే ప్రోటీన్లు పాలు, పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు అదుపులో ఉంచడానికీ తోడ్పడతాయి. ఈ క్రమంలో తక్కువ కొవ్వులుండే పాల పదార్థాలను తీసుకోవాలి.



**సోయాబీన్స్ .....** సోయాబీన్స్ లో ప్రోటీన్ల మోతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫై రూపంలోనూ తీసు కోవచ్చు. మామూలు పాలలో మాదిరి గానే సోయా పాలలోనూ ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇవి కొందమందికి పడకపోవచ్చు. అలాంటి వారు వీటిని తీసుకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.

**.. ఇవి కూడా !** 1. బఠాణీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రోటీన్ ఉంటుంది.

2. చేపల్లో ప్రోటీన్లతో పాటు గుండెకు మేల చేసే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి.

3. మాంసాహారంలోనూ ప్రోటీన్లు మెండుగా ఉంటాయి. అయితే వీటిలో కొవ్వులు కూడా ఎక్కువగా ఉంటాయి కాబట్టి మితంగానే తినాలి. 4. కోడి గుడ్డులో కూడా ప్రోటీన్ ఉంటుంది. కానీ కొలెస్ట్రాల్ ఎకునకవగా ఉన్నవారు, గుండెజబ్బు, మదుమేహం.. వంటి సమస్యలున్న వారు రోజుకు ఎన్ని గుడ్లు తినచ్చో డాక్టర్ సలహా తీసుకోవాలి.



# వంటింట్లో మ్యాట్లు



వంటింట్లో ఎక్కువ సేపు నిబడాల్సి ఉంటుంది. దానికి తోడు ఆ గదిలో తడి ఎక్కువగా ఉంటుంది. నిల్చున్నప్పుడు కాళ్లు, మడమలపై భారం ఎక్కువగా పడుతుంది. అలా కాకుండా నొప్పి నుంచి ఉపశమనం కలిగించడంతో పాటు తడి పీల్చుకోవడానికి వంటగట్టుకు వారగా వేసు కొనేందుకు కిచెన్ మ్యాట్లు వస్తున్నాయి. చూడ్డానికీ బాగుంటున్నాయి. ❐



# హాఫ్ మూన్ పీ



వోలెస్నోయ్, వ్లై, మరియు గోడో2 కప్పులు, ఉప్పు: 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు: తగినంత, ఉడికించిన నీటి కప్పు, ఉడికించిన చికెన్‌అరకిలో, పచ్చిమిర్చి ఆరు, వెల్లుల్లి రెబ్బలు, నాలుగు, మిరియాలు, రెండు, ఉల్లిపాయలు: ఒకటి, స్వీట్‌బెర్రీ, కప్పు,టీస్పూన్, కొత్తిమీర: తగినంత, తెల్లపాస్మో కోసం: వెన్న: కప్పు, పిండి, 2 టేబుల్ స్పూన్ల పాలు.

**తయారీ :** పచ్చిమిర్చి, వెల్లుల్లిని మెత్తగా రుబ్బాలి... అరచేతికి వెన్న రాసి అది కరిగిన తర్వాత మైదా వేసి కలపాలి. తర్వాత కొద్దిగా పాలు పోసి కలుపుతూ ఉడికించాలి. పాలు మరిగించి చిక్కని పేస్ట్‌లా చేసి స్టవ్ ఆఫ్ చేసి మిరియాల పొడి, ఉప్పు చల్లాలి... బాణలిలో నూనె వేసి ఉల్లిపాయలు వేయించాలి. సన్నగా తరిగిన చికెన్ ముక్కలు, ఉప్పు, పచ్చిమిర్చి మిశ్రమం వేసి ఉడికించాలి. కూర దాదాపు ఉడికిన తర్వాత, వైట్ సాస్ జోడించండి. పిండికి వెన్న వేసి కలపాలి. తర్వాత ఉప్పు, వేడినీళ్లు వేసి కలపాలి. ఒక్కొక్కటి చపాతీలు చేసి, గుండ్రంగా మూత పెట్టి, అందులో కాస్త కూరను వేసి, ఎనామిల్ పేస్ట్ తో అతికించండి, అది అర్ధ చంద్రాకారంగా మారుతుంది, అంటే ఇది కజ్జికాయలా మడవదు. ఇలా చేసి వేడి నూనెలో వేయించాలి.

# కాకరతో అందం



❖ .కాకరకాయరసము రోజూ ఒక చెంచా సేవించటం వలన చర్మం నున్నగా వుండి మొటిమలు రాకుండా అరికడుతుంది.
❖ కొంచెం వేపాకు మెత్తగానూరి దానికి చందనంంపొడి కలిపి మొటిమల మీద పూసి గంటతర్వాత స్నానం చేయండి. మొటిమలు పోతాయి.
❖ పుదీనా ఆకులను మెత్తగా నూరి ప్రతిరోజు రాత్రిపూట ముఖానికి రాసి ప్రొద్దుట గోరుమెచ్చని నీటితో కడిగివేయాలి. ఈ విధముగా చేయడం వలన మొటిమలు మచ్చలు పోతాయి.
❖ మందుల షాపులలో లభించే క్లియరాసిల్ అయింట్‌మెంట్ ప్రతీరోజూ రాత్రిపూట రాసుకొని ఉదయం గోరుమెచ్చని నీటితో కడగండి. మొటిమలు నివారణ అవుతాయి. ❐

# ఆనందంగా జీవించాలి

ఆధ్యాత్మికం



ధర్మరాజు మాయలో ఓడిపోయాడు. నిబంధనల ప్రకారం, అతను తన సోదరులతో కలిసి అరణ్యవాసం మరియు వనవాసం పూర్తి చేశాడు. తదుపరి కార్యక్రమాలన్నీ పూర్తయ్యాయి. వారంతా తాము పడిన కష్టాల గురించి చెబుతుంటే ధర్మరాజు మనం ఎన్ని కష్టాలు పడ్డా చివరికి ధర్మమే గెలిచింది.. కష్టం వెనుక ఆనందం ఉంది. మోహం వల్ల సంతోషం కలుగుతుందన్నది నిజమే కానీ అది శాశ్వతం కాదు, అనిపించిన వెంటనే మాయమైపోతుంది అన్న పెద్దల మాటలను గుర్తు చేసుకున్నారు. కీచకుడు ద్రౌపది అందానికి కీచకుడు మోహానికిలోనయ్యాడు. ఆమెను సొంతం చేసుకోవాలనే భ్రమతో వెంటపడి వేధిం చాడు. అది చూసి భీమసేనుడు యుద్ధానికి దిగాడు. కీచకుడు చంపబడ్డాడు. అభిరుచితో నిండిన అభిరుచి అతనితో ముగిసింది. సీతమ్మను వధించిన తర్వాత రావణుడు గొప్ప ఘనకార్యం చేశానని ప్రగల్భాలు పలికాడు. నిత్యం అశోకవనానికి వెళ్లి శ్రీరాముని నిందిస్తూ ఆనందించేవాడు. కానీ రాముడు వానరసేనుడితో కలిసి లంకకు వెళ్లాడు. రావణాసురుడిని సంహరించాడు. అక్కడ లంకేశ్వర గర్వం ముగిసింది. చిన్న సంతోషం కంటే శాశ్వతమైన సంతోషం కోసం ప్రయత్నించాలి.పార్వతీ దేవి పరమశివుని భార్యగా పొందేందుకు కఠోర తపస్సు చేసింది. బలవంతులైన పురుషులకే సాధ్యమైన మహా తపస్సు అని సప్తరుషులు స్త్రీ అయిన పార్వతిని కొనియాడారు. ఆమె అద్వైత సుఖం కోసమే తపస్సు చేసిందని కాళిదాసు చెప్పాడు. కుమారసంభవ వివరించారు. ధర్మము శ్రేష్ఠమైనది. లెజెండ్. ❐

# కీళ్లనొప్పులకు ఔషధం



**జనపనార సంచులు కుడతారని అందరికీ తెలుసు, కానీ మనలో చాలా మందికి జనప నార గింజలు తినవచ్చని తెలియదు. అంతే కాదు అవే బెస్ట్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు**

❖ మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, సోడియం, కాల్షియం, ప్రోటీన్లు, ఫైబర్, ఫ్యాటీ యాసిడ్స్, ఐరన్, జింక్, రైబోఫ్లేవిన్, థయామిన్, ఫోలేట్, బికె, ఇవిటమిన్లు, జనపనార గింజలు మంచి పోషకాహారం.
❖ ఇవి మెదడును రక్షిస్తాయి. ఇది పార్కిన్సన్స్ మరియు అల్జీమర్స్ వంటి సమస్యలను దూరంగా ఉంచుతుంది.
❖ ఇవి కాలేయానికి మేలు చేస్తాయి.
❖ టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులను నివారిస్తుంది.
❖ పొడి చర్మం. మృదుత్వం వస్తుంది... కీళ్లనొప్పుల నుంచి విముక్తి పొందవచ్చు.!! ఇవి మాంసాహారులకు ప్రత్యామ్నాయాలు.
❖ జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. ఆకలి పెరుగుతుంది.
❖ బరువు తగ్గాలనుకునే వారు వీటిని వెంటనే తింటే ప్రయోజనం ఉంటుంది.
❖ రక్తంలో చక్కెర స్థాయి సక్రమంగా ఉంటుంది.
❖ ధర్మాలు ఎన్ని ఉన్నా కొందరికి సరిపోకపోవచ్చు. వైద్యుల సలహాతో మాత్రమే.
❖ జనపనార గింజల పొడిని మఫిన్‌లు, పాన్‌కేక్‌లు, కుకీలు, బ్రెడ్, బర్గర్‌లు, ప్రోటీన్ షేక్స్, మీట్‌బాల్స్‌లో ఉపయోగిస్తారు. దీన్ని వంటలో బ్రెడ్‌క్రంబ్‌లకు బదులుగా ఉపయోగించవచ్చు. ఈగింజలతో తయారు చేసిన పాలు అద్భుతమైనవి. ❐

# 'గాడ్ ఆఫ్ మాసెస్' రీరిలీజ్

'గాడ్ ఆఫ్ మాసెస్'

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన సినిమా ఆదిత్య 369. ప్రసిద్ధ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించగా, గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మాణ్యం సమర్పణలో శ్రీదేవి మూవీస్ సంస్థ నిర్మించిన చిత్రమిది. ఆదిత్య 369 రీ రిలీజ్ సందర్భంగా శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రసాద్స్ డిజిటల్ టీం ఆరు నెలల పాటు శ్రమించి చక్కటి అవుట్ పుట్ ఇచ్చారు. 34 ఏళ్ళ క్రితం జూలై 18, 1991న విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల్లో ఇప్పటికీ ఎంతో క్రేజ్ ఉంది. రీ రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేయగానే ఎంతో మంది విడుదల తేదీ కోసం ఆసక్తిని కనబరిచారు. అప్పట్లో ఇది చాలా అడ్వాన్స్ సినిమా. ఇప్పటి ట్రెండ్‌కి కూడా కనెక్ట్ అయ్యే సినిమా. ఆదిత్య369 చిత్రాన్ని నేను నిర్మించడానికి నాకెంతో సహకరించిన ఎస్పీ బాలసుబ్రహ్మాణ్యంకి జీవితాంతం రుణపడి వుంటాను. ఇంత గొప్ప ప్రాజెక్టు నాకు ఇచ్చి నిర్మాతగా నన్ను ఎన్నో మెట్లు ఎక్కించిన నందమూరి బాలకృష్ణకి, సింగీతం శ్రీనివాసరావుకి ఇలా రీ రిలీజ్ చేస్తున్నామని చెబితే చాలా ఎగ్జైట్‌అయ్యారు. అప్పట్లో నేను కొత్త నిర్మాత అయినా సరే నన్ను నమ్మి ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన బాలయ్య బాబు గారికి సదా కృతజ్ఞుడిని. శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణ కుమార్‌గా... రెండు పాత్రల్లోనూ ఆయన అద్భుతమైన నటన కనబరిచారు. సినిమాలో చాలా అందంగా కనపడతారు. ఆయన నటనలో రాజసం ఉట్టిపడుతుంది. కథకుడిగా, దర్శకుడిగా సింగీతం శ్రీనివాసరావు అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిత్రమిది. ఇటువంటి కథా ఆలోచనఆయనకు రావడమే కాదు, తెలుగు తెరపై అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ నభూతో నభవిష్యత్ అనే రీతిలో ఈ సినిమాని తీర్చిదిద్దారు. అప్పట్లో ఈ సినిమా విడుదల సమయంలో నేను ఎంత ఎగ్జైట్ అయ్యానో, ఇప్పుడు రీరిలీజ్ సమయంలోనూ అంతే ఎగ్జైటెడ్‌గా ఉన్నాను.



విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల మన్ననలు అందుకున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 11న గ్రాండ్ రీ రిలీజ్ చేస్తున్నారు.

# 19న 'కన్నప్ప' మూడో సాంగ్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప నుంచి థర్డ్ సింగిల్ అప్డేట్ వచ్చింది. "మహాదేవశాస్త్రి పరిచయ గీతం"ను మార్చి 19న డాక్టర్ ఎం. మోహన్ బాబు పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఆవిష్కరించనున్నారు. మోహన్ బాబు ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మించడమే కాకుండా మహాదేవ శాస్త్రి పాత్రను కూడా పోషించారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ పాటను విడుదల చేయనున్నారు. డాక్టర్ ఎం. మోహన్ బాబుతో పాటుగా ఈ చిత్రంలో విష్ణుమంచు, ప్రీతి ముకుందన్, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్, ముఖేష్ రిషి, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ప్రఖ్యాత సంగీత దర్శకుడు మిస్టర్ స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన పాటలు ఇప్పటికే శ్రోతలను అలరించాయి. ఇక ఇప్పుడు మూడో పాటగా మహా దేవ శాస్త్రి పరిచయ గీతాన్ని విడుదల చేయనున్నారు. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై డా. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రాన్ని ముకేష్ కుమార్ సింగ్ తెరకెక్కించారు. ఏప్రిల్ 25న ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.





ఐశ్వర్య శర్మ
నయా లుక్

# ఏప్రిల్ 18న 'సారంగపాణి జాతకం'

శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటిలది సూపర్ హిట్ కాంబినేషన్. జెంటిల్‌మన్, సమ్మోహనం విజయాల తర్వాత వాళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న మూడో చిత్రం సారంగపాణి జాతకం. ఇందులో ప్రియదర్శి హీరోగా నటించారు. వేసవిలో థియేటర్లలో వినోదాలు పంచేందుకు ఈ సినిమా సిద్ధమైంది. ఏప్రిల్ 18న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. సారంగపాణి జాతకంలో ప్రియదర్శి సరసన తెలుగమ్మాయి రూప కొడువాయూర్ కథానాయికగా నటించారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన టైటిల్ సాంగ్ సారంగో సారంగా, సంచారి సంచారీ పాటలు ట్రెండ్ అవుతుండగా, టీజర్‌లోని మాటలు, హాస్య సన్నివేశాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. సారంగపాణి జాతకం గురించి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, ఫస్ట్ కాపీతో సహా సారంగపాణి జాతకం సినిమా రెడీ అయ్యింది. త్వరలో సెన్సార్ పూర్తి చేస్తాం. ఏప్రిల్ 18న థియేటర్లలోకి సినిమాను తీసుకొస్తున్నాం. వేసవిలో హాయిగా కుటుంబ సమేతంగా ఎంజాయ్ చేసే చిత్రమిది. మా దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి అద్భుతంగా తీశారు. ఇటీవల విడుదలైన టీజర్‌లో ప్రేక్షకులకు మా సారంగపాణి ప్రపంచం ఎలా ఉంటుందో పరిచయం చేశాం. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది అని అన్నారు. ప్రియదర్శి పులికొండ, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ సినిమాలో నరేష్ విజయకృష్ణ, తనికెళ్ళ భరణి, శ్రీనివాస్ అవసరాల, వెన్నెలకిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, అశోక్‌కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూప లక్ష్మ, హర్షిణి, కె.ఎల్.కె, మణి, ఐమ్యాక్స్ వెంకట్ ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి మేకప్ చీఫ్: ఆర్.కె వ్యామజాల, కాస్ట్యూమ్ చీఫ్: ఎన్. మనోజ్ కుమార్, కాస్ట్యూమ్ డిజైనర్స్: రాజేష్ కామర్సు అశ్విన్, మార్కెటింగ్: టాక్ స్క్యాప్, పీఆర్వో: పులగం చిన్నారాయణ, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్: కె. రామాంజనేయులు (అంజి బాబు) పి రషీద్ అహ్మద్ ఖాన్, కో డైరెక్టర్: కోట సురేష్ కుమార్, పాటలు: రామ జోగయ్య శాస్త్రి, స్టంట్స్: వెంకట్ వెంకటేష్, ప్రొడక్షన్ డిజైనర్: రవీందర్, ఎడిటర్: మార్తాండ్ కె. వెంకటేష్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: పీజీ విందా, సంగీతం: వివేక్ సాగర్, లైన్ ప్రొడ్యూసర్: విద్య శివలెంక, సహ నిర్మాత: చింతా గోపాలకృష్ణా రెడ్డి, నిర్మాత: శివలెంక కృష్ణప్రసాద్, రచన దర్శకత్వం: మోహన కృష్ణ ఇంద్రగంటి.



# 21న 'కాలమేగా కరిగింది'

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి ఫీల్ గుడ్ లవ్ సాంగ్ ఖిదరీ దాటిన మోహం.. విడుదల చేశారు. దరీ దాటిన మోహం.. పాటకు డైరెక్టర్ శింగర మోహన్ బ్యూటిఫుల్ లిరిక్స్ రాశారు. మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్ మరో మంచి ట్యూన్ అందించారు. సింగర్స్ సాయి మాధవ్, ఐశ్వర్య దరూరి ఆకట్టుకునేలా పాడారు. దరీ దాటిన మోహం.. పాట ఎలా ఉందో చూస్తే, దరీ దాటిన మోహం దేహమే కదా, ఎదుటే నిలిచేనూ, ఆ యదపై తాకేనూ, చెలీ వీడినా మోనం, మర్మమే కదా, కథలై కదిలేనూ, ఆ కబురై పాకేనూ.. అంటూ లవ్ ఫీల్‌తో సాగుతుందీ పాట. మ్యూజికల్‌గా మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది "కాలమేగా కరిగింది" సినిమా. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన తను జతగా.., ఊహాలోన ఊసులాడే.. సాంగ్స్ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటున్నాయి. నటీనటులు: వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార, తదితరులు. టెక్నికల్ టీమ్: రచన-దర్శకత్వం: సింగార మోహన్, ప్రొడ్యూసర్: మరే శివశంకర్, బ్యానర్: సింగార క్రియేటివ్ వర్క్స్
డీవోపీ: వినీత్ పబ్బతి, ఎడిటర్: రా యోగేష్, మ్యూజిక్ డైరెక్టర్: గుడప్పన్, పీఆర్ ఓ జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్).



# సంజీవని క్రియేషన్స్ నుంచి కొత్త సినిమా

సుశాంత్ అనుమోలు తన ప్రాజెక్టులతో చాలా సెలెక్టివ్‌గా ఉన్నారు. తన మైల్ స్టోన్ 10వ మూవీ ఎస్ఎ10ని సుశాంత్ పుట్టినరోజు సందర్భంగా అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి పృథ్వీరాజ్ చిట్టేటి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. సంజీవని క్రియేషన్స్ బ్యానర్‌పై వరుణ్ కుమార్, రాజ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా అనౌన్స్ మెంట్‌ని స్ట్రైకింగ్ పోస్టర్ ద్వారా చేశారు. పోస్టర్‌లో సుశాంత్ రెండు డిఫరెంట్ లుక్‌లలో ఆసక్తిని పెంచారు. పోస్టర్‌పై భాగంలో అతను స్టైలిష్, ఇంటెన్స్ అవతార్‌లో కనిపించారు. నేలపై పుర్రెలతో చుట్టుముట్టబడి, పిల్లి అతనిని చూడటం టెర్రిఫిక్‌గా వుంది. దీనికి డిఫరెంట్‌గా పోస్టర్ దిగువ బాగం వుంది. ఇది హీరో క్యారెక్టర్ మరో కోణాన్ని ప్రజెంట్ చేస్తోంది. ఇక్కడ సుశాంత్ ఎమోషనల్‌గా గర్జిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇది అతను పోషించే పాత్ర వెర్సటైల్ నేచర్‌ని సూచిస్తుంది. పోస్టర్ సూచించినట్లుగా, ఎస్ఎ10 సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్, దీనిలో సుశాంత్ ఎక్సర్సిస్ట్ పాత్రను పోషిస్తాన్నారు. ఇది తెలుగులో ఫస్ట్ ఆఫ్ ఇట్స్ కైండ్ ఫిల్మ్. ఈ పాత్ర కోసం సుశాంత్ మేకోవర్ పోస్టర్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ చిత్రానికి అనిరుధ్ కృష్ణమూర్తి స్క్రీన్‌ప్లే రాయడంతో పాటు, దర్శకుడు పృథ్వీరాజ్ చిట్టేటితో కలిసి డైలాగ్స్ అందించారు. వైవిబి శివ సాగర్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. ఆశిష్ తేజ పులాల ఆర్ట్ డైరెక్టర్. సినిమా గురించి మరిన్ని ఆసక్తిరమైన వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. నటీనటులు: సుశాంత్ అనుమోలు, సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ హౌస్: సంజీవని క్రియేషన్స్, నిర్మాతలు: వరుణ్ కుమార్ రాజ్ కుమార్
కథస్క్రీన్ ప్లేదర్శకత్వం: పృథ్వీరాజ్ చిట్టేటి, స్క్రీన్ ప్లే డైలాగ్స్: అనిరుధ్ కృష్ణమూర్తి
డీవోపీ: వైవిబి శివ సాగర్
ఆర్ట్ డైరెక్టర్: ఆశిష్ తేజ పులాల
కాస్ట్యూమ్ డిజైనర్: సుమయ్య తబస్సుమ్, పబ్లిసిటీ డిజైనర్: ధని ఏలే.
మార్కెటింగ్: హాస్టాగ్ మీడియా.
పీఆర్వో: వంశీ శేఖర్.



# 'మ్యాడ్ స్క్వేర్' నుంచి సాంగ్

బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా రూపొందుతోన్న మ్యాడ్ స్క్వేర్ కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. టీజర్‌లోని సంభాషణలు సామాజిక మాధ్యమాల్లో తెగ చక్కర్లు కొడుతున్నాయి. అలాగే మ్యాడ్ స్క్వేర్ నుంచి విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి పాటలు కూడా మారుమోగిపోతున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి మూడో గీతం వచ్చాగ్రోయ్ విడుదలైంది. మ్యాడ్ గ్యాంగ్‌కి తిరిగి స్వాగతం పలకడానికి సరైన గీతం అన్నట్టుగా వచ్చాగ్రోయ్ ఎంతో ఉత్సాహభరితంగా ఉంది. లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి పాటల బాటలోనే.. వచ్చాగ్రోయ్ కూడా విడుదలైన నిమిషాల్లోనే శ్రోతల అభిమాన గీతంగా మారిపోయింది. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో స్వరపరచి, ఈ పాటను స్వయంగా ఆలపించగా.. ప్రతిభావంతులైన దర్శకుడు కె.వి. అనుదీప్ సాహిత్యం అందించడం విశేషం. భీమ్స్ సిసిరోలియో తనదైన ప్రత్యేక శైలి సంగీతంతో మరోసారి కట్టిపడేశారు. భీమ్స్ సంగీతం, గాత్రం ఈ పాటను చార్ట్ బస్టర్ గా మలిచాయి. ఇక కె.వి. అనుదీప్ సాహిత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "ఏసుకోంగ్రా మీమ్స్, చేసుకోంగ్రా రీల్స్, రాసుకోంగ్రా హెడ్ లైన్స్.. ఇది మ్యాడ్ కాదు మ్యాడ్ మ్యాక్స్" వంటి పంక్తులతో అందరూ పాడుకునేలా గీతాన్ని రాశారు. యువత కాలు కదిపేలా ఉన్న ఈ గీతం, విడుదలైన కొద్దిసేపటిలోనే సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ త్రయం.. మ్యాడ్ స్క్వేర్‌లో అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు. మ్యాడ్‌లో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక జవాల్కర్, మురళీధర్ గౌడ్, కె.వి. అనుదీప్ కీలక పాత్రలలో అలరించనున్నారు. అలాగే, రెబా మోనికా జాన్ ప్రత్యేక గీతంలో సందడి చేయనున్నారు. మ్యాడ్ స్క్వేర్ చిత్రానికి ప్రముఖ ఛాయగ్రాహకుడు శామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల సమిష్టి కృషితో.. మొదటి భాగానికి రెట్టింపు వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్ అందించనుంది.



# 27న 'ఎల్2ఇ ఎంపురాన్' రిలీజ్

ఎన్నో సూపర్ డూపర్ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను తెలుగు ప్రేక్షకులకు అందించనుంది. ఆ చిత్రమే 'ఎల్2ఇ ఎంపురాన్'. మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమార్ తెరకెక్కించిన లూసిఫర్‌కు సీక్వెల్‌గా 'ఎల్2ఇ ఎంపురాన్'ను రూపొందించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మార్చి 27న రిలీజ్ చేయబోతోన్నారు. మురళి గోపి అందించిన ఈ కథను లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై సుబాస్కరన్, ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని మార్చి 27న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. మోహన్ లాల్ ఖురేషిఅబ్రామ్ అలియా స్టీఫెన్ నెడుంపల్లిగా మరోసారి మాస్ అవతార్‌లో మెప్పించబోతున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో పృథ్వీరాజ్ సుకుమారన్, టోవినో థామస్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ ఫేమ్ జెరోమ్ ఫ్లిన్, అభిమన్యు సింగ్, ఆండ్రియా తివాదర్, సూరజ్ వెంజరమూడు, ఇంద్రజిత్ సుకుమారన్, మంజు వారియర్, సానియా అయ్యప్పన్, సాయికుమార్, బైజు సంతోష్, ఫాజిల్, సచిన్ ఖేదేకర్, నైలా ఉష, గిజు జాన్, నందు, శివాజీ గురువాయూర్, ఎస్ మణికుట్టన్, మణికుట్టన్, మణికుట్టన్ ఉన్నారు. ఒఖినెల్, ఎరిక్ ఎబౌనీ, మిఖాయిల్ నోవికోవ్, కార్తికేయ దేవ్ తదితరులు ఇతర ముఖ్య పాత్రలను పోషించారు. ఫరీదాబాద్, సిమ్లా, లేహ్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, చెన్నై, గుజరాత్, హైదరాబాద్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ముంబై, కేరళతో సహా పలు ప్రదేశాలలో షూటింగ్ జరిగింది. 1:2.8 రేషియోతో అనమోర్ఫిక్ ఫార్మాట్‌లో ఈ చిత్రాన్ని రూపొందించారు. సినిమాటోగ్రాఫర్ సుజిత్ వాసుదేవ్, ఎడిటర్ అఖిలేష్ మోహన్, ఆర్ట్ డైరెక్టర్ మోహన్‌దాస్, స్టంట్ డైరెక్టర్ స్టంట్ సిల్వా, క్రియేటివ్ డైరెక్టర్ నిర్మల్ సహదేవ్, మ్యూజిక్ డైరెక్టర్ దీపక్ దేవ్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ కానున్నారు. జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజ్ చేసిన టీజర్ అందరి నీ ఆశ్చర్యపరిచింది. ఫిబ్రవరి 9న సినిమాలోని పాత్రను పరిచయం చేస్తూ వదిలిన గ్లింప్స్ అందరినీ మెప్పించింది. ఆశీర్వాద్ సినిమాస్, లైకా ప్రొడక్షన్స్ యూట్యూబ్ ఛానెల్‌లలో గత కొన్ని రోజులుగా సినిమాలోని అన్ని పాత్రలను రివీల్ చేస్తూ వదిలిన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది.



# 'పాంచ్ మినార్' నుంచి సాంగ్ విడుదల

యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ 'పాంచ్ మినార్'. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై మాధవి, ఎంఎస్ఎం రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ సినిమా ఫస్ట్‌సింగిల్ మిడిల్ క్లాస్ ఆంథమ్ ఏం బతుకురా నాది సాంగ్ రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. స్టార్ కంపోజర్ శేఖర్ చంద్ర ఈ సాంగ్‌ని క్యాచి ట్యూన్‌గా కంపోజ్ చేశారు. దినేష్ రుద్ర ఈ పాటని పాడిన స్టయిల్ ఎట్రాక్టివ్ గా వుంది. హీరో క్యారెక్టర్‌ని ప్రజెంట్ చేస్తూ అనంత్ శ్రీరామ్ రాసిన లిరిక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సాంగ్‌లో రాజ్ తరుణ్ డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. అందరినీ కనెక్ట్ అయిన ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో రాశి సింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఆదిత్య జవ్వాది డీవోపీ కాగా ప్రవీణ్ పూడి ఎడిటర్. 'బేబీ' సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: రాజ్ తరుణ్, రాశి సింగ్, అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ, సుదర్శన్, కృష్ణ తేజ, నంద గోపాల్, ఎడ్విన్ లక్ష్మణ్ మీసాల, జీవా, అజీజ్ తదితరలు
సాంకేతిక సిబ్బంది: బ్యానర్: కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్‌పి, సమర్పణ: గోవింద రాజు, రచన అండ్ దర్శకత్వం: రామ్ కడుముల, నిర్మాతలు: మాధవి, ఎంఎస్ఎం రెడ్డి, సంగీతం: శేఖర్ చంద్ర, డీవోపీ: ఆదిత్య జవ్వాది, ఎడిటర్: ప్రవీణ్ పూడి, ఆర్ట్ డైరెక్టర్: 'బేబీ' సురేష్ భీమగాని డైలాగ్స్: గోరిజాల సుధాకర్, కోడైరెక్టర్స్: పుల్లారావు కొప్పినీడి అండ్ టి రాజా రమేష్, పీఆర్వో: వంశీ శేఖర్.



19-3pg10.qxd:19-3pg10.qxd 1/1/02 5:51 AM Page 1



ఆట

## ఇండియన్ వెల్స్ టెన్నిస్ టోర్నీలో..

# విజేతగా రష్యా టీనేజ్ స్టార్ మీరా

వరల్డ్ నంబర్ వన్ సబలెంకాపై సంచలనం



**న్యూఢిల్లీ:** ఈ ఏడాది తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ రష్యా టీనేజ్ టెన్నిస్ స్టార్ మిరా ఆండ్రియెవా రెండో టైటిల్‌ను హస్తగతం చేసుకుంది. మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) సర్క్యూట్‌లో గ్రాండ్‌స్లామ్ టోర్నీ తర్వాత ఉన్నత శ్రేణి టోర్నీ అయిన 1000 సిరీస్‌లో ఆమె వరుసగా రెండో టైటిల్‌ను దక్కించుకుంది. గత నెలలో దుబాయ్ ఓపెన్-1000 టోర్నీలో టైటిల్ సాధించిన ఆండ్రియెవా తాజాగా ఇండియన్ వెల్స్ ఓపెన్-1000 టోర్నీలో చాంపియన్‌గా అవతరించింది. కాలిఫోర్నియాలో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో 17 ఏళ్ల ఆండ్రియెవా 2-6, 6-4, 6-3తో ప్రపంచ నంబర్ వన్, టాప్ సీడ్ అరీనా సబలెంకా (బెలారస్)ను బోల్తా కొట్టించింది. ఈ ఏడాది బ్రిస్బేన్ ఓపెన్, ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీలలో సబలెంకా చేతిలో ఎదురైన రెండు పరాజయాలకు ఈ గెలుపుతో ఆండ్రియెవా బదులు తీర్చుకుంది.

2 గంటల 4 నిమిషాలపాటు జరిగిన తుది పోరులో సబలెంకా తొలి సెట్‌ను సొంతం చేసుకుంది. అయితే తన లోపాలను సరిదిద్దుకొని రెండో సెట్ నుంచి ఆండ్రియెవా విజృంభించింది. మూడో గేమ్‌లో సబలెంకా సర్వీస్‌ను బ్రేక్ చేసిన ఆండ్రియెవా నాలుగో గేమ్‌లో తన సర్వీస్‌ను నిలబెట్టుకొని 3-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత ఆండ్రియె వా తన సర్వీస్‌ను కాపాడుకొని సెట్‌ను 6-4తో దక్కించుకొని మ్యాచ్‌లో నిలిచింది. నిర్ణాయక మూడో సెట్‌లో ఆండ్రియెవా మూడో గేమ్‌లో, తొమ్మిదో గేమ్‌లో సబలెంకా సర్వీస్‌ను బ్రేక్ చేసి 6-3తో సెట్‌తో పాటు, మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. విజేతగా నిలిచిన ఆండ్రియె వాకు 11,27,500 డాలర్ల (రూ.9 కోట్ల 77 లక్షలు) ప్రైజ్ మనీతో పాటు, 1000 ర్యాంకింగ్ పాయింట్లు, ఇక రన్నరప్ సబలెంకాకు 5,99,625 డాలర్ల (రూ.5 కోట్ల 19 లక్షలు) ప్రైజ్ మనీతో పాటు, 650 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. ఇండియన్ వెల్స్ టైటిల్‌తో ఆండ్రియెవా తన కెరీర్ బెస్ట్ ర్యాంకుకు చేరుకుంది. ఐదు స్థానాలు ఎగబాకిన ఆండ్రియెవా ఆరో ర్యాంకును అందుకుంది.

# బ్యాడ్మింటన్ చాంపియన్‌గా యంగ్

### హోరా హోరీ పోరులో వాంగ్ జి ఓటమి



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ విభాగంలో ప్రపంచ నంబర్ వన్, దక్షిణ కొరియాకు చెందిన ఆన్ సె యంగ్ చాంపియన్‌గా నిలిచింది. ప్రపంచ రెండో ర్యాంకర్, చైనాకు చెందిన వాంగ్ జి యి తో బర్మింగ్హామ్‌లో జరిగిన ఫైనల్లో ఆన్ సెయంగ్ 13-21, 21-18, 21-18తో విజయం సాధించింది. 95 నిమిషాల పాటు ఆద్యంతం హోరా హోరీగా జరిగిన ఈ తుది సమరంలో ఆన్ సెయింగ్ కీలక దశలో పాయింట్లు గెలిచి కెరీర్‌లో రెండోసారి ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. 2023లో తొలిసారి ఆన్ సెయింగ్ ఈ టైటిల్‌ను సాధించింది. కాగా పురుషుల సింగిల్స్ విభాగంలో చైనా ప్లేయర్, ప్రపంచ నంబర్ వన్ షియుకీ రెండోసారి ఈ టైటిల్‌ను దక్కించుకున్నాడు. తొలిసారి 2018లో విజేతగా నిలిచిన షియుకీ ఫైనల్లో 21-17, 21-19తో చైనీస్ తైపీకి చెందిన లీ చియా హావోపై నెగ్గాడు.విజేతగా నిలిచిన ఆన్‌సెయింగ్, షియుకీలకు 1,01,500డాలర్ల (రూ.88లక్షలు) చొప్పున ప్రైజ్ మనీ లభించింది.

# ఐపిఎల్‌లో పాక్ క్రికెటర్లు

## బ్యాన్ ఉన్నా షరతులు వర్తిస్తాయి

### వివిధ ఫ్రాంచైజీల తరపున ముగ్గురు ఆటగాళ్లు

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన రెండో లీగ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 టోర్నమెంట్ మరో 74 గంటల్లో ప్రారంభం కాబోతుంది. ఈ నెల 22వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ కొనసాగుతుంది. దాదాపు 75 రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్ కోసం అందరూ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ టోర్నమెంట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే 10 ఫ్రాంచైజీలకు చెందిన జట్లు ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాయి. తమ హోమ్ గ్రౌండ్ లో గంటల తరబడి ప్లేయర్లందరూ ప్రాక్టీస్ చేస్తున్నారు. ఇటీవల కాలంలోనే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ కు సంబంధించిన మెగా వేలంలో చాలామంది ప్లేయర్లు భారీ ధర పలికారు. ఈ నేపథ్యంలో ఈసారి ఐపీఎల్ పైన అందరూ చాలా అంచనాలు పెట్టుకున్నారు. ఇక ఈ ఐపీఎల్ టోర్నమెంటులో పాకిస్తాన్ ప్లేయర్లు ఎవరు ఆడడం లేదన్న సంగతి తెలిసిందే. వాళ్లపై భారత క్రికెట్ నియంత్రణ మండలి బ్యాన్ విధించింది. 2008 సంవత్సరంలో జరిగిన ముంబై ఉగ్రవాదుల అరాచకాల నేపథ్యంలో పాకిస్తాన్ ప్లేయర్లను ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి తొలగించారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆ బ్యాన్ కొనసాగుతోంది. అయితే పాకిస్తాన్ ప్లేయర్ల పైన బ్యాన్ ఉన్నప్పటికీ కొంతమంది ప్లేయర్లు మాత్రం ఐపీఎల్ ఆడుతున్నారు. పాకిస్తాన్‌లో పుట్టినా ఆ తర్వాత విదేశాల్లో స్థిరపడ్డ వాళ్లు మాత్రం ఐపీఎల్ ఆడుతున్నారు. వాళ్లకు పాకిస్తాన్ పౌరసత్వం కాకుండా వేరే దేశాల పౌరసత్వం ఉంది కాబట్టి భారత క్రికెట్ నియంత్రణ మండలి పర్మిషన్స్ ఇచ్చింది. అటువంటి వారిలో పాక్‌లో పుట్టి విదేశాలకు వెళ్లి స్థిరపడ్డ ప్లేయర్లలో ఇమ్రాన్ తాహిర్ ఉన్నాడు. లాహోర్ లో పుట్టిన ఇమ్రాన్ తాహిర్ 2011 ప్రపంచ కప్ తర్వాత సౌతాఫ్రికా పౌరసత్వం తీసుకున్నాడు. ఈ తరుణంలోనే 2014 సంవత్సరంలో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున అవకాశం దక్కించుకున్నాడు ఇమ్రాన్ తాహిర్. ఆ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కూడా ఆడాడు. అలాగే సికిందర్ రాజా కూడా పాకిస్తాన్ లోనే పుట్టాడు. కానీ జింబాబ్వే వారసత్వాన్ని దక్కించుకున్నాడు. పాకిస్తాన్ లోని సియాల్ కోటలో రాజా జన్మించినట్లు చెబుతున్నారు. కానీ బతుకుదెరువు కోసం పాకిస్తాన్ వదిలి జింబాబ్వే వెళ్లారట. ఈ నేపథ్యంలోనే 2023 సంవత్సరంలో పంజాబ్ కింగ్స్ తరఫున ఐపిఎల్ లో బరిలోకి దిగాడు. మరో క్రికెటర్ ఉస్మాన్ కవాజా కూడా పాకిస్తాన్ వాడే. ఇస్లామాబాదులో జన్మించిన ఉస్మాన్ 2016 సంవత్సరంలో ఐపిఎల్ లోకి వచ్చాడు. రైజింగ్ పూణే సూపర్ జెంట్స్ జట్టు తరఫున ఆడిన ఉస్మాన్ కవాజా ఆ తర్వాత ఐపీఎల్‌కు దూరమయ్యాడు. అటు పాక్ మాజీ ఆటగాడు మహ్మద్ అమీర్ కూడా ఐపీఎల్ 2026 లో ఎంట్రీ ఇస్తాడట. బ్రిటీష్ పౌరసత్వం తీసుకున్న మహ్మద్ అమీర్ ఐపీఎల్‌లో ఆడేందుకు ఆసక్తి చూపిస్తున్నాడు.











# ఒలింపిక్స్‌లో బాక్సింగ్‌కు ఓకే

**న్యూఢిల్లీ:** సుదీర్ఘ వివాదాలు, పరిపాలన గందరగోళాల అనంతరం బాక్సింగ్‌ను 2028 లాస్ ఏంజిలెస్ ఒలింపిక్స్‌లో అధికారికంగా చేర్చేందుకు మార్గం సుగమం అయింది. ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ప్రెసిడెంట్ థామస్ బాచ్ ఈ విషయాన్ని ప్రకటించారు. ఐఓసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు 2028 ఒలింపిక్ ప్రోగ్రామ్‌లో బాక్సింగ్‌ను చేర్చేందుకు అనుమతిని ఇచ్చింది. ఈ వారంలో సుమారు 100 మంది ఐఓసీ సభ్యుల నుంచి తుది ఆమోదం వచ్చే అవకాశం ఉన్నాయి. కాగా 2019లో పరిపాలన, ఆర్థిక వివాదాల కారణంగా రష్యా ఆధ్వర్యంలోని ఇంటర్నేషనల్ బాక్సింగ్ అసోసియేషన్ (ఐబీఏ)తో ఐఓసీ సంబంధాలు తెంచుకుంది. 2023లో ఐబీఏను ఒలింపిక్ గేమ్స్ జాబితా నుంచి పూర్తిగా తొలగించింది. టోక్యో, పారిస్ ఒలింపిక్స్లో ఐఓసీ స్వతంత్రంగా బాక్సింగ్ ఈవెంట్లను నిర్వహించింది. ఈ క్రమంలో కొన్ని దేశాలు కలిసి వరల్డ్ బాక్సింగ్ అనే కొత్త పరిపాలనా సంస్థను ఏర్పాటు చేశాయి. ఇటీవలే వరల్డ్ బాక్సింగ్‌కు ఐఓసీ అధికారిక గుర్తింపు ఇచ్చింది. దీనికి అమెరికా, బ్రిటన్, ఇండియా, చైనా తదితర ప్రధాన ఒలింపిక్ దేశాలు దీనికి మద్దతు పలికాయి. రష్యా, స్పెయిన్‌తో పాటు,కొన్నిఆఫ్రికన్ దేశాలు ఈ ఫెడరేషన్లో చేరలేదు. ఈ ప్రతిపాదనకు ఐఓసీ సెషన్ ఆమోదం తెలుపుతుందని నాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రపంచంలోని బాక్సర్లంతా తమ నేషనల్ ఫెడరేషన్ వరల్డ్ బాక్సింగ్‌నుంచి గుర్తింపుపొందేలా చేస్తే 2028 లాస్ ఏంజిలెస్ ఒలింపిక్స్‌లో పోటీపడే అవకాశం లభిస్తుందని ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ప్రెసిడెంట్ థామస్ బాచ్ తెలిపారు.

# చిత్తుగా ఓడిన పాకిస్థాన్

### రెండో వన్డే: న్యూజిలాండ్ 5 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ఐదు టీ20లు,మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న పాక్ క్రికెట్ జట్టుకు మరో పరాభవం ఎదురైంది. టీ20 సిరీస్‌లో భాగంగా మంగళవారం జరిగిన రెండో మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు పాకిస్తాన్ 5వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. వర్షం కారణంగా 15 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 9 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. 46 పరుగులు చేసిన కెప్టెన్ సల్మాన్ అఘా టాప్ స్కోరర్గా నిలువగా, షాదా బ్ ఖాన్ (26), షాహీన్ అఫ్రిది (22 నాటౌట్), మహ్మద్ హారీస్ (11), ఇర్ఫాన్ ఖాన్ (11), అబ్దుల్ సమద్ (11) రెండంకెల స్కోర్లు చేశారు. పాక్ ఇన్నింగ్స్‌లో హసన్ నవాజ్ (0), ఖుష్దిల్ షా (2), జహన్దాద్ ఖాన్(0), హారీస్‌రౌఫ్(1) దారుణంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో జేకబ్ డఫీ, బెన్ సియర్స్, జిమ్మీ నీషమ్, ఐష్ సోధి తలో 2 వికెట్లు తీసి పాక్‌ను దెబ్బకొట్టారు. అనంతరం ఓ మోస్తరు లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్ ఆది నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు టిమ్ సీఫర్ట్ (22 బంతుల్లో 45), ఫిన్ అలెన్ (16 బంతుల్లో 32) చెలరేగిపోయారు. వీరద్దరి ధాటికి న్యూజిలాండ్ 4 ఓవర్లలోనే 50 పరుగుల మార్కును తాకింది. పాక్ స్టార్‌పేసర్ షాహీన్ అఫ్రిదివేసిన ఇన్నింగ్స్ 3వఓవర్లో టిమ్ సీఫర్ట్ శివాలెత్తిపోయాడు. ఈ ఓవర్లో సీఫర్ట్ ఏకంగా 4 సిక్సర్లు బాదాడు. అంతకు ముందు మొహమ్మద్ అలీ వేసిన రెండో ఓవర్లో ఫిన్ అలెన్ కూడా చెలరేగాడు. ఈ ఓవర్లో అలెన్ 3 సిక్సర్లు కొట్టాడు. వీరిద్దరూ క్రీజ్‌లో ఉండగా మ్యాచ్ 10 ఓవర్లలోనే ముగిస్తుందని అంతా అనుకున్నారు. అయితే పాక్ బౌలర్లు ఒక్కసారిగా ఫామ్‌లోకి రావడంతో న్యూజిలాండ్ 31 పరుగుల వ్యవధిలో 4 వికెట్లు కోల్పోయింది. మార్క్ చాప్‌మన్ (1), డారిల్ మిచెల్ (15), జిమ్మీ నీషమ్ (5) తక్కువ స్కోర్లకే ఔట్ కాగా, మిచెల్ హే (21 నాటౌట్), కెప్టెన్ బ్రేస్‌వెల్ (5 నాటౌట్) న్యూజిలాండ్‌ను విజయతీరాలకు చేర్చారు. దీంతోన్యూజిలాండ్ 13.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. పాక్ బౌలర్లలో హారీస్ రౌఫ్2, మొహమ్మద్ అలీ, ఖుష్దిల్‌షా,జహన్దాద్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. ఈగెలుపుతో న్యూజిలాండ్ 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి వెళ్లింది.



# వాణిజ్యం

# గోల్డ్ ఇటిఎఫ్‌లకు పెరుగుతున్న డిమాండ్

**ముంబై, మార్చి 18:** సెంట్రల్ బ్యాంకులు, గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఇటిఎఫ్) పెట్టుబడిదారులు 2025లో బంగారం డిమాండ్‌కు కీలక చోదకులుగా మారతారని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో పాటు ఆర్థిక అనిశ్చితులు బంగారం ధరలను పెంచుతాయని భావిస్తున్నారు. అయితే కేంద్ర బ్యాంకుల చర్యలు బంగారం ధరలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ నివేదిక ప్రకారం, 2024లో భారతదేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచే పెట్టుబడి ఎంపికల్లో బంగారం తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుంది.

2024లో బంగారం ఏకంగా పెట్టుబడిదారులకు 21 శాతం రాబడిని అందించింది. భారత మార్కెట్ బంగారంపై బలమైన పెట్టుబడి ఆసక్తిని కనబరిచింది.

ముఖ్యంగా గోల్డ్ ఈటీఎఫ్‌లలో రికార్డు స్థాయిలో పెట్టుబడులు రావడం వల్ల ఈ స్థాయి వృద్ధి నమోదైంది 2024లో భారతీయ గోల్డ్ ఈటీఎఫ్‌లు 112 బిలియన్ల నికర పెట్టుబడులను నమోదు చేశాయి. 2024 సంవత్సరం చివరి నాటికి 57.8 టన్నులకు చేరుకుంది. ఈ వృద్ధి సంస్థాగత, రిటైల్ పెట్టుబడిదారుల నుంచి బలమైన డిమాండ్‌ను సూచిస్తుందని నివేదికలు పేర్కొంటున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా బంగారం నిల్వల ధోరణిని కొనసాగించింది. 2024లో దాని నిల్వలకు 72.6 టన్నుల బంగారాన్ని జోడించింది. దీనితో దాని మొత్తం నిల్వలు 876 టన్నులకు చేరుకున్నాయి. ఏడో ఏడాది ఆర్‌బీఐ నికర బంగారం కొనుగోలుదారుగా నిలిచింది. బంగారం ఇప్పుడు ఆర్‌బీఐ విదేశీ మారక నిల్వలలో 10.6 శాతంగా ఉంది. అధిక ధరలు ఆభరణాల డిమాండ్‌ను ప్రభావితం చేసినప్పటికీ భౌతిక బంగారం, ముఖ్యంగా కడ్డీలు, నాణేలకు పెట్టుబడి డిమాండ్ బలంగా ఉంది. అధిక ధరల కారణంగా 2024లో డిమాండ్ తగ్గినప్పటికీ వివాహాల సీజన్ కొనుగోళ్ల కారణంగా జనవరి మధ్యలో క్రమంగా కోలుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ కోలుకోవడంలో ధరల స్థిరత్వం కీలక అంశంగా ఉంటుంది. వెండి విషయానికి వస్తే గత నాలుగు సంవత్సరాలుగా సరఫరాలో నిరంతర లోటు ఉందని, డిమాండ్ సరఫరాను మించిపోయిందని, దీనివల్ల వెండి ధరలు కూడా పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. 2020 నుంచి వెండికి పారిశ్రామిక డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. ఇది ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా చైనాలో తయారీ, పారిశ్రామికకార్యకలాపాలు మరియు గ్రీన్ టెక్నాలజీలలో సంభావ్య వృద్ధి కారణంగా ఈ స్థాయి వృద్ధి నమోదవుతుంది. అయితే వెండి బంగారం కంటే ఎక్కువ అస్థిరంగా ఉంటుంది. భారతీయ ఈక్విటీల మాదిరిగానే ధరల హెచ్చు తగ్గులను చూపుతుంది. అందువల్ల పోర్ట్ ఫోలియోలలో బంగారం దీర్ఘకాలిక వ్యూహాత్మక ఆస్తిగా ఉపయోగపడుతుంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, మార్చి 18:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు దేశీయంగా ఫైనాన్షియల్, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో వరుసగా రెండోరోజూ సూచీలు లాభపడ్డాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1200 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 22,800 ఎగువన ముగిసింది. అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 74,608.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,169.95) లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,385.76 గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1131.31 పాయింట్లు లాభపడి 75,301.26 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 325.55 పాయింట్ల లాభంతో 22,834.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 27 బలపడి 86.54గా ఉంది. జొమాటో, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టాలు చవిచూశాయి. అమెరికా మార్కెట్లతో పాటు, ఆసియా మార్కెట్లలో ర్యాలీ కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లలోనూ అది ప్రతిబింబించింది. చైనా ఉద్దీపన చర్యల కారణంగా హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 2 శాతం మేర లాభంతో మూడేళ్ల గరిష్ఠానికి చేరింది. అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో చైనా తీసుకున్న ఉద్దీపన చర్యలకు దిగింది. వినియోగాన్ని పెంచేందుకు అక్కడి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీంతో ఆ దేశం నుంచి మెటల్‌కు డిమాండ్ పెరుగుతుందనే అంచనాలతో ఆ రంగ స్టాక్స్ లాభపడ్డాయి. వాణిజ్య యుద్ధభయాలతో చాలాకాలంగా మార్కెట్లు నష్టాల్లోనే ట్రేడయ్యాయి. వరుస నష్టాల నేపథ్యంలో చాలా కంపెనీల స్టాక్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని విశ్లేషకులు తమ అభిప్రాయాలు వ్యక్తంచేయడం మార్కెట్‌కు కలిసొచ్చింది.



# ఐపిఒకు అమెజాన్!

**వాషింగ్టన్, మార్చి 18:** అమెరికాకు చెందిన ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ దేశీయంగా తొలి పబ్లిక్ ఇష్యూకు (ఐపిఒ) రావాలని యోచిస్తోంది. తన భారత్ యూనిట్‌ను స్టాక్ మార్కెట్లో లిస్ట్ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. దీనికోసం చర్చలు ప్రారంభించిందని కొన్ని కథనాలు వెలువడుతున్నాయి. జేపీ మోర్గాన్‌తో పాటు, భారతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులతో అమెజాన్ చర్చలు ప్రారంభించిందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనికోసం గత వారంలో 810 బ్యాంకులను ఆహ్వానించిందని సమాచారం. దేశీయ ఇకామర్స్ సంస్థలు మాత్రమే ఇన్వెంటరీ మోడల్‌ను కలిగి ఉండడానికి భారత్ నిబంధనలు అనుమతిస్తాయి. అప్పుడు వేగంగా డెలివరీలను పూర్తి చేసేందుకు, షిప్పింగ్ ఖర్చుల్ని ఆదా చేసేందుకు వీలు పడుతుంది. విదేశీ సంస్థలు కొనుగోలుదారులు, విక్రేతల మధ్య మధ్యవర్తిగా పనిచేసే మార్కెట్‌ప్లేస్ మోడల్‌గా మాత్రమే వ్యవహరించాల్సి ఉంటుంది. ఐపీఓకు రావడం ద్వారా డేటా లోకలైజ్ చేయడంతో పాటు, ఇన్వెంటరీ మోడల్‌ను కూడా కలిగిఉండొచ్చన్నది అమెజాన్ ఆలోచనగా ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. భారీ లాభాల్లో సూచీలు.. సెన్సెక్స్ 900 పాయింట్లు జంప్ మరోవైపు ఇ-కామర్స్ మార్కెట్ వాటాలో ఫ్లిప్‌కార్ట్ కంటే అమెజాన్ కాస్త వెనకపడి ఉంది. ముఖ్యంగా మెట్రోయేతర నగరాలపై దృష్టిసారించడం ద్వారా ఫ్లిప్‌కార్ట్ కస్టమర్ల బేస్‌ను పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. అలాగే, 2025 చివరిలో లేదా 2026 ప్రారంభంలో ఐపీఓకు రానుంది. అందులో భాగంగా తొలుత తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. ఈనేపథ్యంలో అమెజాన్ పబ్లిక్ ఇష్యూ కోసం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇంకోవైపు క్విక్‌కామర్స్ స్టార్టప్‌లైన ఇన్‌స్టామార్ట్, బ్లింకిట్, జెప్టో నుంచి అమెజాన్ పోటీని ఎదుర్కొంటోంది. దీంతో కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌ను వేగంగా డెలివరీ చేసేందుకు తాజాగా బెంగళూరులోఅమెజాన్ నౌ పేరిట క్విక్ కామర్స్ సర్వీస్‌లను ప్రారంభించింది.




# రూ.750 కోట్లతో రియాల్టీ కంపెనీ కొనుగోలు

**ముంబై, మార్చి 18:** దేశీయ రియల్టీ కంపెనీ కోల్టేపాటిల్‌ను కొనుగోలుచేస్తున్న గ్లోబల్ పెట్టుబడుల దిగ్గజం బ్లాక్‌స్టోన్ తాజాగా సాధారణ వాటాదారులకు ఓపెన్ ఆఫర్ ప్రకటించింది. ఇందుకు షేరుకు రూ.329 ధరలో దాదాపు రూ.759 కోట్లు వెచ్చించనుంది. తొలుత ప్రమోటర్ల నుంచి 25.7 శాతం వాటా సొంతం చేసుకోనున్నట్లు గత వారం ప్రకటించిన విషయంవిదితమే. ఇందుకు రూ.750 కోట్లు కేటాయించనుంది. మరోవైపు ప్రిఫరెన్షియల్ పద్ధతిలో దాదాపు 1.27 కోట్ల ఈక్విటీ షేర్ల కోసం రూ.417 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. దీంతో మరో 14.3శాతం వాటా చేజిక్కించుకోనుంది. వెరసి 40శాతం వాటాకు రూ.1,157 కోట్లు వెచ్చించనుంది. ఈ బాటలో సాధారణ వాటాదారుల నుంచి మరో 26శాతం వాటా కొనుగోలుకి తాజాగా ఓపెన్ ఆఫర్ ప్రకటించింది. బ్లాక్‌స్టోన్ గ్రూప్ సంస్థలు పబ్లిక్ వాటాదారుల నుంచి 2.3 కోట్ల షేర్లు కొనుగోలు చేసేందుకు ఓపెన్ ఆఫర్ ప్రకటించినట్లు కోల్టే పాటిల్ తాజాగా స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచార మిచ్చింది. షేరుకి రూ.329 ధరలో ఆఫర్ ఇచ్చినట్లు తెలియచేసింది. దీంతో కంపెనీలో బ్లాక్ స్టోన్ మొత్తం 66శాతం వాటాను సొంతం చేసుకోనున్నట్లు పేర్కొంది. ఇందుకు రూ.1,800 కోట్లు ఇన్వెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించింది. గత రెండు దశాబ్దాలలో దేశీయంగా 50 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసిన బ్లాక్‌స్టోన్, పెట్టుబడులను 100 బిలియన్‌డాలర్లకు పెంచనున్నట్లు ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో తాజా కొనుగోలుకి ప్రాధాన్యత ఏర్పడింది. కాగా కోల్టే పాటిల్‌లో ప్రస్తుతం ప్రమోటర్లకు 69.45శాతం వాటా ఉంది. దేశీయ పెయింట్ల బిజినెస్‌ను విక్రయించే ప్రణాళికల్లో ఉన్న డచ్ దిగ్గజం ఆక్జో నోబెల్‌కు తాజాగా బ్లాక్‌స్టోన్ నాన్‌బైండింగ్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది.




# పెరగనున్న టాటా మోటార్స్ ధరలు

**ముంబై, మార్చి 18:** 2025, ఏప్రిల్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాలతో సహా తన ప్రయాణీకుల వాహన ధరలను పెంచాలని యోచిస్తున్నట్లు టాటా మోటార్స్ మంగళవారం తెలిపింది. పెరుగుతున్న ఖర్చుల ప్రభావాన్ని పాక్షి కంగా భర్తీచేయడానికి ఈధరల సర్దుబాటు చేపట్టబోతున్నట్లు సంస్థ పేర్కొంది. మోడల్, వేరియంట్‌ను బట్టి పెంపు పరిధి మారుతుందని టాటా మోటార్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది జనవరి లోనే, కంపెనీతన ప్రయాణీకుల వాహన పోర్ట్‌ఫోలియో ధరలను 3 శాతం వరకు పెంచింది. టాటామోటార్స్ వివిధ రకాల ప్యాసింజర్ వాహనాలను విక్రయిస్తోంది. వాటిలో రూ.5 లక్షల నుంచి రూ.25.09 లక్షల ధరల (ఎక్స్ షోరూమ్ ఢిల్లీ) వరకు ఎలక్ట్రిక్ వాహనాలు కూడా ఉన్నాయి. టాటా మోటార్స్ తన వాణిజ్య వాహనాల శ్రేణి ధరలను సైతం వచ్చే నెల నుంచి 2 శాతం వరకు పెంచనున్నట్లు సోమవారం తెలిపింది. మారుతి సుజుకీ ఇండియా కూడా తన మొత్తం మోడల్ శ్రేణి ధరలను వచ్చే నెల నుంచి 4 శాతం వరకు పెంచాలని యోచిస్తున్నట్లు ఇప్పటికే తెలిపింది.




# స్టార్‌లింక్‌కు భారత్‌లో స్పెక్ట్రమ్ పన్ను!

**న్యూఢిల్లీ, మార్చి 18:** శాటిలైట్ ఇంటర్నెట్ సేవల కోసం అపరకుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో దేశీయఅగ్రగామి టెలికాంసంస్థలు ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో మరికొద్ది రోజుల్లో భారత్‌లో స్టార్‌లింక్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. అయితే, దీనికి అనుమతులి చ్చేందుకు కేంద్రం కఠిన షరతులు విధించినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. తాజాగా 'పన్ను' సవాళ్లు కూడా ఎదురవుతున్నట్లుతెలుస్తోంది. భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు స్పెక్ట్రమ్ పన్ను విధించే అవకాశాలు న్నట్లు సమాచారం. ఈ పన్ను విధిస్తే దేశంలో శాట్‌కామ్ వెంచర్‌కు సర్వీస్ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. దేశీయ నెట్‌వర్క్ ప్రొవైడర్లయిన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాకు కొన్నేళ్లక్రితమే ఈస్పెక్ట్రమ్ పన్నును రద్దు చేసిన సంగతి తెలిసిందే. దేశంలో స్టార్‌లింక్ సేవల ద్వారా కంపెనీకి వచ్చే సర్దుబాటు చేసిన స్థూల ఆదాయం (ఏజీఆర్)పై దాదాపు 3శాతం స్పెక్ట్రమ్ వినియోగ రుసుము విధించే అంశంపై కేంద్రం యోచిస్తున్నట్లు కథనాలుపేర్కొన్నాయి. "వేలానికి బదులుగా శాటిలైట్ ఆపరేటర్లకు నేరుగా స్పెక్ట్రమ్‌ను కేటాయిస్తున్నందున.. ఈ వినియోగ ఛార్జీలు వర్తిస్తాయి. అంటే.. టెల్కోలు చెల్లించే 8శాతంలైసెన్సు ఫీజు మాత్రమే కాకుండా.. శాట్ కామ్ ఆపరేటర్లు స్పెక్ట్రమ్ కోసం అదనపు ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. అది ఏజీఆర్‌పై 3శాతం కంటే ఎక్కువ కూడా ఉండొచ్చు. ఇందుకు సంబంధించిన తుది రేట్లపై చర్చలు జరుగుతున్నాయి" అని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఈ ఛార్జీలు, శాటిలైట్ స్పెక్ట్రమ్ కేటాయింపు కాలవ్యవధి వంటి అంశాలు ట్రాయ్‌వద్ద చర్చల దశలో ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.